Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

శ్రీ వైశ్య పురాణము

చెన్నపురి, 1920

Record no. 94

Śrī Vaiśya Purāṇamu

Cennapuri, 1920

Record no. 94

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, వావిళ్ల.
శ్రీ వైశ్య పురాణము (పద్యకావ్యము) / చెవావిళ్ల రామస్వామిశాస్త్రులు అమడ్ సన్స్.- న్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1920.
140 p. ;21 cm.
Record no. 94

Rāmasvāmiśāstrulu aṃḍ Sans, Vāviḷla.
Śrī Vaiśya purāṇamu (padyakāvyamu) / Vāviḷla Rāmasvāmiśāstrulu amaḍ Sans.- Cennapuri: Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1920.
140 p. ;21 cm.
Record no. 94

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:


PAID

శ్రీరస్తు.

శ్రీ వైశ్య పురాణము

పద్యకావ్యము.

7,457

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే బ్రకటితము.

1920.

All Rights Reserved.

శ్రీగణేశాయనమః.

శ్రీశారదాంబాయైనమః.

శ్రీ వైశ్యపురాణము.

పీఠిక.

కంఠుఁడు జగదేకనాథుఁ డభవుఁడు శీతాంశు రేఖాధరుఁ
డాకౌకఃప్రవరార్చితాంఘ్రికమలుఁడు నానాగుణాధారు లీ
లాకైలాసనివాసు శైలతనయోల్లాసప్రదుఁడు భక్తర
క్షాకారుణ్యకటాక్షుఁ డీశ్వరుఁడు మహైశ్వర్యుఁడు ప్రశంసించెదన్. 1

ఉ. ఫాలవిలోచనాగ్ని కణబంధురమై ఖరిఁ జక్రరూపమై
వ్రాలిన 1 చాపమధ్యమున వర్తిలుచుండెడి వేమధ్యమ
శ్రీలలితేందులీలఁ బురజేత శుభంబుల నిచ్చు నెప్పుడున్
లోలత నాగలోకసురలోకవచఃపురిపూర్ణకర్ణుఁడై. 2

సీ. అఖిలవిశ్వములకునాధార 2 మైతగు, తనువు నిశ్చలపురథంబు గాఁగ
కమలోత్పలంబు లొక్కటముదంబుగఁ జేయఁ, జాలిననిజదృష్టి చక్రములుగ
బ్రహ్మదేవునిసత్యభాషలై విలసిల్లు, నిశ్వాసపవనంబు లశ్వములుగ
వేల్పుమూకలకెల్ల వీడుపట్టైయున్న, ఘనతరకుధరంబు ధనువు గాఁగ

తే. చారుఫణిమయదివ్యభూషణము గుణము, దనరఁ దనయంత నితరసాధనము లేక
ప్రకట 3 దైత్యాహితామోఘబాణమునను, త్రిపురదనుజులఁ గెలిచిన దేవుఁ గొల్తు

శా. శ్రీరాజన్మహిమానుభావుఁ గరుణాసింధుఁడు గజేంద్రాస్యు వి
ద్యారంభప్రతిభావు దాససులభుఁడు ధ్యాతవ్యు దేవాధిపుఁ
హారగ్రీవుఁ ద్రినేత్రు నైందవకళావ్యాసంగకోటీరు వి
శ్వారాధ్యాంఘ్రియుగుఁడు మహాగణపతిన్ బ్రార్థింతు నెల్లప్పుడున్. 4

శ్రీగణపతి నభివాంఛిత, భోగప్రదు సకలలోకపూజ్యుని వరదున్
భోగీశ్వరోపవీతు హిమ,మాగసుతాధీశపుత్రుఁ బ్రార్థన చేతున్. 5

---

1 నభోంతరంబునను. 2 మగుతన. 3 దైత్యకులాహిత.

సీ. దేవకీసుతు వసుదేవమనోహరు, నందగోపవ్రజానందకరుని
సమధికపూతనాస్తన్యరుచిజ్ఞుని, శకటాసురాంతకచరణకమలు
ప్రాచుర్యగోవర్ధనాచలోద్ధారకుఁ, దోయజాసనసుతస్తుత్యచరితు
కాళియాహిఫణాగ్రకలితరంగస్థలీ, నర్తనసంక్రీడనప్రచారు

తే. సబలచాణూరమల్లశిక్షాప్రవీణుఁ, గంసగర్వాపహారణవిక్రమసమర్థు
భక్తవత్సలు రుక్మిణీప్రాణనాథుఁ, గొల్తు శ్రీకృష్ణమూర్తిని గుశలబుద్ధి.

క. నిద్దపుఁ దొలుపల్కులు గల, పెద్దని తను మునులుపొగడఁ బెనుజదువులచే
బుద్ధులప్రోవై వారిపె, న్నుద్దై తగు బ్రహ్మదేవు నురుమతిఁ గొల్తున్.

ఉ. వాణికి మ్రొక్కెదన్ మధురవాణికి నిత్యకృపాభిరక్షితేం
ద్రాణికి షట్పదవ్రజవిరాజితసౌరభపుష్పమాలికా
వేణికిఁ గింకిణీగణనవీనగుణక్వణనాంకమేఖలా
శ్రోణికి వల్లకీకమలశోభితపుస్తకకీరపాణికిన్. 8

ఉ. శ్రీరమణీమనోహరవిరించిశతక్రతువీతిహోత్రపం
కేరుహమిత్రచంద్రబుధకీర్తితమూర్తిని భక్తవత్సలున్
గౌరవ మొప్ప వైశ్యులకుఁ గామితసంపద లిచ్చుదేవునిన్
హీరపటీరవర్ణు నగరేశ్వరు నీశ్వరు నాశ్రయించెదన్. 9

క. తలఁతు జనార్దనదేవునిఁ, గలుషమహాతిమిరపటలఖండనకేళీ
జలరుహబాంధవు దానవ, బలశిక్షాదక్షు విమలపద్మదళాక్షున్. 10

శా. శ్రీలావణ్యశరణ్యుఁ బుణ్యుఁ గరుణాశృంగారు సంరక్షిత
క్ష్మాలక్ష్మీవిభుభారతీశశుభవాక్యశ్లాఘ్యు విశ్వంభరున్
బాలేందూజ్జ్వలశేఖరున్ శిఖరికన్యామాన్యవామాంగునిన్
మూలస్థానముమల్లికార్జునశివున్ మోదంబునన్ గొల్చెదన్. 11

ఉ. శ్రీరమణీశశంకరవిరించిరమాతుహినాద్రిపుత్రికా
భారతులన్ భజించి గణపాలకుఁ బ్రార్థన చేసి షణ్ముఖాం
భోరుహమిత్రులం గొలిచి భూరిరసార్ద్రకవిత్వతత్త్వల
క్ష్మీరమణీయులన్ గవులఁ జిత్తమునన్ గొనియాడి వేడుకన్. 12

సీ. పదపదార్థజ్ఞానభాషావిశేషముల్, వ్యంగ్యనానావస్తువర్ణనములు
బహువిధాలంకారభావక్రమంబులు, శబ్దప్రయోగరసజ్ఞతలును
ఛందోవిశేషలక్షణలక్ష్యభేదముల్, కవిసమయము చమత్కారములును
గ్రహశత్రుమిత్రవర్గగ్రహఫలములు, రీతిశయ్యాపాకజాతివిధులు

తే. గద్యపద్యచతుర్భద్రఖడ్గచక్ర, మురజగోమూత్రికా 1 ముఖ్యముఖరనియతి
కావ్యరచనల నెగడినఘనుల నాది, కవుల నభినుతి చేసి తత్కారుణ మెఱసి. 13

వ. మఱియు మద్గురునాథకటాక్షవీక్షణప్రథితానుగ్రహంబున నేతద్దేవతాప్రార్థనం బొనరించి వసిష్ఠాత్రిగౌతమపరాశర వేదవ్యాసముఖమహామునీంద్రులను భక్తిఁ దలంచి కాళిదాస బాణ మయూర మాఘ భారవిశివభద్రమల్హణప్రముఖ నిఖిల కవీశ్వరకృపారసధారాప్రవర్ధమానవచోవిలాసభాసమానుండనై యొక్క ప్రబంధంబు రచియింపం దలంచుచున్న సమయంబున నష్టాదశపట్టణంబులఁ గల నూటరయేఁబండ్రు నగరస్వాములు పెనుగొండపట్టణంబున నగరేశ్వరునిముఖమంటపంబున ధర్మసింహాసనాసీనులై కులాచారప్రతిష్ఠాధురంధరులై మహాప్రతిభ నొనర్చి కులాచారనిర్ణీతసమయబహిష్కృతులై పఱచినకమ్మదరవ గోవ తూర్పునాటి దుష్కృతుల దూషితులఁ జేయుచుఁ దథావిధప్రతాపప్రకాసనకనకస్తంభంబు నగరేశ్వరశ్రీమన్మహాదేవుని సమీపంబునఁ బ్రతిష్ఠించి యున్నసమయంబున. 14

క. తారాగణములలోపలఁ, దారాపతిఁ బోలి యున్నధన్యుని సభలో
భూరిప్రజ్ఞఫణీంద్రుని, గౌరవమున భాస్కరార్యుఁ గనుఁగొని యంతన్. 15

క. గుమిఁగూడి వైశ్యసంఘము, రమణతఁ గులగురువు భాస్కరార్యపదాంభో
జములకు సాఁగిలి మ్రొక్కెడి, క్రమ మొప్పఁగ లేచి నిటలఘటితాంజలులై. 16

సీ. ద్విజవర్యవైశ్యు లాయజునూరుజన్ములై, ధాత్రికేతెంచినతద్విధంబు
తపముచే నీశ్వరుకృపచేతఁ గైలాస, వాసంబు గంధర్వవైశ్యవరుల
శాపంబు శైలజద్వాపరవేళ వై, శ్యులను భూలోకంబు చొర ననుపుట
ద్వినవపట్టణముల విభవాధిపత్యంబుఁ, బుత్రకామేష్టిచేఁ బుత్త్రుఁ గనుట

తే. కుసుమసెట్టిని వాసవకోమలాంగి, నధిపుఁ డడుగుట నూటమూఁ డనలగుండ
ములను బడి వైశ్యులత్తఱి ముక్తిఁ గనుట, విప్రకులముఖ్య మా కిది విస్తరింపు.

సీ. వల్మీకభవుఁ డగువాల్మీకి చెప్పిన, రామాయణము లోకరమ్య మయ్యె
వ్యాసమహాముని వాసికెక్కఁగఁ జేసెఁ, బాండవేయులపేర భారతంబు
వరుస నార్గురుచక్రవర్తులు రాజులు, పదియునార్వురపేరఁ బరగెఁ గృతులు
నట్టి పురాణంబు లతిభక్తి విన్నను, బఠియింప లిఖియింపఁ బాపహరము

తే. లైనవిధమున మాకు నియమలవాక్య, కావ్య మబ్బిన రవిసుధాకరధరాబ్ధి
తారకాద్రీంద్రు లెందాఁకఁ దనరియుండు, నంతకాలంబు సత్కీర్తి నలరుభువిని.

క. బుధజనులు వొగడఁ గవితా, మధురసుధారసవిభాసమానంబై భూ
మిధవులు మెచ్చఁగఁ దెనుఁగగు, విధమున రచియింపు కృతి నవీనప్రౌఢిన్. 19

---

1 నాగముఖ్యబంధ.

క. ధర ధననిక్షేపంబును, సురభవనముఁ జెర్వు బావి సూనుఁడు వనముల్
గరిమను గృతులం బొందుట, సరసత నివి యెల్ల సప్తసంతానంబుల్. 20

గీ. సుతనిధానంబు గుడియు భూసురప్రతిష్ఠ, వనతటాకము కృతులను వార్ధి సంఖ్య
యుర్వి నెందుండునందుండునొక్క కృతియు, నెక్కుడైదిక్కులందెల్లఁ బిక్కటిల్లు.

ఉ. భారతరామసత్కథలు భాగవతంబుఁ దెనుఁగు సేయఁగా
నేరరె సత్కవీశ్వరులు నేర్చి రచించినసత్కవిత్వముల్
మీఱుఁ దెనుంగుబాస నిల మెచ్చగ నొక్క తెనుంగుగ్రంథ మిం
పారఁ బ్రసిద్ధిసేయు మహిమండలి నొప్పఁగఁ బండితాగ్రణీ 22

క. అని తనశిష్యులు వేఁడిన, జనితానందంబు నొంది సాలంకాయం డను
ముని చెప్పినకైవడి, వినిపించద వినుఁ డటంచు వికచాననుఁడై. 23

క. చెప్పెద సుకవులచెవు లల్, జిప్పల నమృతంపుసోన ఛిలికినమాడ్కిన్
గప్పురమును విరిపొట్లము, విప్పినక్రియ నొకరికొకరివిప్పగుకీర్తుల్. 24

క. అని తనమనమునఁ బొంగుచు, మనమున నొకచింత నొంద మానసవీథిన్
గనుఁగొని వైశ్యులు గురులను, వినుతించుచు మ్రొక్కి లేచి వినయాన్వితులై. 25

చ. కలియుగవేళ గానఁ దగఁ గన్యక కట్టడరీతి సేయదో
చలమున నొక్కఁడే నతనిజాడను బెద్దలు బుద్ధిహీనులై
మెలఁగిన నెట్లు దీర్తు రని మీమది నుండెడిభంగిఁ దోఁచె నీ
కుల మనువార్ధికిన్ సుగుణకోవిద! చెల్లెలికట్ట యెవ్వరో. 26

ఉ. రాజవరుల్ శపించుతఱి రమ్మని మమ్మిటు చేరఁ బిల్చి యం
భోజదళాక్షి వాసవియు బోరున మేఘసుగర్జితంబుగాఁ
బూజితు లెల్లకాలమున ముఖ్యపురోహితు లౌటఁ గట్టడం
దేజ మెలర్పఁ జేసితని చెప్పినబుద్ధుల నాలకింపరే. 27

క. కొట్లాడ రాదు మార్పడి, మాట్లాడఁగ రాదు వీరు మనగురువులు మే
మెట్లాగు సేయుకట్టడ, యట్లాగున నడపవలయు నర్భకులారా. 28

చ. మాకులమందుఁ బాసిచను మర్త్యులు మేల్పరజాతులున్ దొరల్
ప్రాకటమైనవస్తువులు భక్తి నొసంగిన నాదరించిన
న్నీ కది నీతిగాదు గన నీకును మేమును మాకు మీరు నై
యేకతమై చరింపుఁ డని యీశ్వరు పాదము లంటఁ జెప్పదే. 29

ఉ. అలసిన లేవకున్న నెదురాడినఁ దిట్టినఁ గోపగించినన్
సాలసియు లేదటంచు పృథుసుద్దులు చెప్పిన మ్రొక్కకుండినం
బలుకక యుండినం గినుక వడ్డ హాతుం డగునంచుఁ గన్య దా
నలని శపింపవద్దనుచు నంఘ్రులపైఁ బడి సమ్మతింపదే. 30

శా. కన్యారత్నముతోడ నిట్లు వినుతు ల్గావించి ప్రార్థించినన్
ధన్యత్వంబున నొప్పగించి మము నీదారిం జనం ద్రోతురే
సన్మాన్యస్సైన వితంతురాలు వణిజై సత్ప్రాణియై రాజుచే
మాన్యం బైనను మీకు వర్తనలిడన్ మర్యాద గావించెదన్. 31

ఉ. సూర్యకులేందువంశ నృపసోముల కర్థి వసిష్ఠధౌమ్య లా
చార్యపురోహితు ల్పలె నృపసత్తమ మీరు పురోహితుల్ కులా
చార్యులు మీవచస్థ్సితులజాడ జరింపక యొండుచేసి రే
నార్యులు మెత్తురే యతఁడు నర్యుఁడె యార్యవరుండు ప్రోచునే. 32

ఉ. ధర్మయుగంబునం దగవుదప్పి యయాతి వరించె భార్గవి
న్నేర్మిని నాంబికేయుఁడును బెండిలియాడెను వైశ్యకన్యక
న్నిర్మలవిష్ణువర్ధనుఁడు నిఱుగ నేగురు నూఱురెండున
త్కర్ము లకారణత్వముగఁ గల్పఁగ మీకును విన్నవింపదే. 33

మ. ఘనవంశంబులవార లిట్లు నడువం గల్యాదిముం జెట్లొకో
మనుజుల్ ద్రోహులు క్రూరు లల్పకులజుల్ మర్త్యేశులై చొచ్చిరే
వనఘా యీ తెగు వెందుసుం గలుగునే యానాఁటి కేత్రోవా మీ
ఘనవిద్యాకుశలత్వరం గుల ముపేక్ష ల్లేక రక్షింపరే. 34

ఉ. కావున మచ్చరిత్రమును గన్యక సాహసకౌశలంబులుం
దేవప్రబంధరూపముగఁ దెల్లముగాఁగ సవిస్తరంబుగా
భూవలయంబున న్నెగడి పూర్ణత దిక్కులు పిక్కటిల్లఁ గా
భావజరూప మీ తెలుఁగుఁబల్కుల మాకులవార్థి యుబ్బదే. 35

మ. తెనుఁగుం గావ్యముఁ జెప్పరయ్య మృదువై దేశీయమై భవ్యమై
వినసొంపై సరసత్వమై విరళమై విఖ్యాతమై కీర్తిమై
జనతామోదకహృద్యపద్యయుతమై సద్ధర్మమై చోద్యమై
తనరం బల్కవె చింత యేల యనుచున్ ధర్మజ్ఞ భాషింపదే. 36

ఉ. వాసవకన్యకామణియు వైశ్యులు నూటొక రర్థిఁ జేయునా
భాసురమైనకట్టడ ప్రపంచము గల్గినయంతకాలమున్
మీసముఖంబు వారడుగ మేము సమర్పణ సేతు మయ్య యా
చేసినకట్టడ ల్సరకుసేయనిద్రోహి కులంబు కర్తఁడే. 37

చ. అనఘుస్వకర్మదర్శయుగమాద్దిక క్రాంతి ప్రతోపవాసత
ద్దినముల మిమ్ముఁ బేరడుగఁ దేర్చినకైనడి సేతుమయ్య మీ
యనుమతి లేక యోగ్యుఁ డని యావల వేటొక విప్రకేయ న
ద్దినములు నిష్టదేతలు దిట్టఁగ రౌరవమందుఁ గూలరే. 38

చ. ఇప్పుడు నిన్ను వేఁడెదము ఎన్నికమీఱఁగ నీ ప్రబంధముల్
ఒప్పుగ శాస్త్రసంగతి మృదూక్తిఁగఁ జేసిన సత్తసంతతు
ల్విప్పగు మాకు నంచు బహువిశ్రుతవాక్పరితిభాధురీణు లై
కప్పురము న్సుచేలములు గర్ణవిభూషలు నిచ్చియంతటన్. 39

వ. వినయం బొనరించిన నమ్మహానుభావుం డిట్లనియె. 40

శా. మీకన్యామహిమంబు మీదునడతల్ మీదివ్యచారిత్ర మ
ర్లాకైలాసపదంబునందలికథ న్సాంతంబుగాఁ జెప్పెదన్
లోకు ల్మెచ్చఁ గవీంద్రకోటి విని యాలోకించి మేల్మేలనన్
ఆకల్పాంతము నుండు మీను చరితం బాచంద్రతారార్కమై. 41

వ. అని మఱిమఱి యాదరించి పలికి పరమానందకందళితహృదయారవిందుండ నై
గుణవంతు లగువైశ్యవరులఁ గృతి కథినాయకులంజేసి వైశ్యచరిత్రోపరచనోప
క్రమంబునకుతూహలి నగుట. 42

క. నగరేశజనార్దనులను, నగజను నాకోనకమల నవ్యాసవినిన్
దగ నెంచి తత్కృపారస, మగణితముగఁ గ్రోలి కావ్య మారంభింతున్. 43

క. బుధజనులు వొగడఁ గవితా, మధురసుధారసవిభాసమానం బై భూ
ప్రథితులు మెచ్చఁగఁ దెనుఁగగు, విధమున రచియింతుఁ గృతి నవీనప్రౌఢిన్. 44

శా. ఆపస్తంబమహాముని శ్వరజగద్వ్యాప్యైకసూత్రుండ వి
ద్యాపాథోనిధి గౌతమాఖ్యమునిగోత్రాధిన్యుఁడం బ్రోల్లస
చ్ఛాపానుగ్రహవాక్యమర్దిత నృపశ్లాఘ్యుండఁ బెన్గొండపూః
శ్రీపుణ్యాద్యనివాసభాసితుఁడ ధాత్రీదేవతామాన్యుఁడన్. 4

క. సల్లలితలక్షణోక్తుల, నుల్లసితకవిత్వతత్త్వయుక్తుఁడ సుమనః
పల్లవితకీర్తిలతికో, ద్వేల్లితహరిదంతరుఁడ ధృతిన్ భాస్కరుఁడన్. 4

వ. అని తన్ను నభివర్ణనంబు చేసికొని సద్గుణమణిరత్నాకరంబు లగువైశ్యవరులపురవర
బభివర్ణించెద నెట్లనిన. 4

సీ. ఏపురంబున నుండు నెలమి మూలస్థాన, మల్లికార్జునుఁడు శ్రీమండితుండు
ఏపట్టణంబున గోపికాపతి దైత్య,మర్దనుం డుండు జనార్దనుండు
ప్రవహించు నేవీటిప్రాగ్భాగమున బెట్టు, కడలిరాయనికొమ్మ గౌతమమ్మ
ఏవీటఁ జెలువొందు నేప్రొద్దుఁ గరుణతో, విశ్వనాథునిదేవి వింధ్యనిలయ

తే. విప్రబాహుజవిట్శూద్రవిమలహర్మ్య, కూటసంస్థాపితస్వర్ణకుంభదీప
జాలభాసితబ్రహ్మాండగోళకంబు, ధరణిస్వర్గంబు పెనుగొండపురవరంబు. 4

సీ. ప్రవహించు నేవీటిప్రాగ్భాగమున మించి, శ్రీమత్తరంగ వాసిష్ఠగంగ
దర్పించు నేవీటదక్షిణంబున దుగ్ధ, కాసారపురమేలుఘనుఁడు శివుఁడు

పాలించు నేవీడుపశ్చిమంబునను గౌ,రీశ్వరుం డైనరామేశ్వరుండు
యోజించు నేవీటికుత్తరంబున నుండి, యంబుజాక్షుండు జనార్దనుండు
అట్టిపురవర మఖిలవిద్యాధురీణ, వైశ్యవంశపరాక్రమానర్ఘనీయ
సముచితాక్షరసంపూర్ణశాసనాగ్ర,కీర్తనీయంబు అమ్మహాగిరివరంబు. 49

వ. మఱియు నభ్రంకష ప్రభూత శుభ్రశాతకుంభకుంభ శుంభత్సుధా ధవళ ప్రాసా
దవివిధబంధబంధురంబును, గంధసింధుర ఘటాకటతటీ ఘటిత గళన్మదధారాక
దంబజంబాలితరాజమార్గంబును, నిరర్గళశోభాశోభితంబును, దీర్ఘకాలంఘన
జంఘాలవిశుద్ధసత్త్వలక్షణలక్షితోత్తమతురంగమప్రకరబంధురంబును గౌతమీ
స్నానవిధూతనిఖిలకలుష విరహిత సత్కర్మానుష్ఠాననిష్ఠాగరిష్ఠ వేద శాస్త్ర పురా
ణేతిహాసాఖ్యాయికాఖ్యాన కావ్యాలంకార నిరవద్యవిద్యావైశద్యవైదుష్యమేధా
ధురీణధరాసురవరాకీర్ణంబును, శరణాగతభరణాధికరక్షావిచక్షణదుష్టశిక్షాకరణ
ప్రవీణశౌర్యాదిగుణరాజివిరాజమాన మహాబలీవరాజన్యమాన్యంబును, గర్పూర
కస్తూరికాది సమస్తవస్తువిస్తారితచీనిచీనాంశుకప్రకరసుకరక్రయవిక్రయప్రకరణ
నిర్వహణచణవైశ్యజనంబును, మధురవాక్యకవితాసమర్థసుకవిసార్థమనోహరం
బును, రంభోర్వశీసదృశలావణ్యవిభ్రమకళాకుశలగాణిక్యమండితంబును, వికచ
ప్రసవసుగంధబంధురమదాంధపుష్పంధయనసూమధురనిరంతరఝంకారశ్రవణలో
లుపపుష్పలావికానికాయనికేతనంబును, నవోత్కంఠకలకంఠశుకచంచరీకమనో
హరరసాలతమాలహింతాలనారికేళచంపకప్రముఖభూరుహోద్యానహృద్యంబును,
కుముదకువలయారవిందసౌగంధికసౌగంధ్యపరిమళమిళితశీతలసరోవరవిరాజితంబును
బరిపంథిభయదప్రాకారసముచ్ఛ్రయపరివేషగండూషితబ్రహ్మాండమండలంబును,
గూలంకషాఖాతవిషమపరిఖాశ్లాఘనీయంబును, రంగత్తరంగమంగళసముత్తుంగ
గంగాతరంగిణీపశ్చిమతటప్రసిద్ధకపిలమల్లేశ్వరాగణ్యభక్తజనశరణ్యకారుణ్యకటా
క్షరక్షితంబును, నిఖిలసంపదావాసభాసురంబును నై యొప్పు నప్పెనుగొండపుర
వరంబునందు. 50

క. రాజకళాధరభక్తులు, రాజోపమమాన్యయూథరంతలు విద్యా
భోజులు దనరిరి వసుధన్, రాజితపెనుగొండనగరరాజద్వైశ్యుల్. 51

సీ. శ్రీనగరేశ్వరశీతాంశుశేఖర, పాదసరోరుహభ్రమరమతులు
గోగజహయతిలభూగృహముఖ్యషోడశ మహాదానాదివిశదమతులు
దేవగేహారణ్యదీర్ఘికాకాన్యని, ధానాదిసప్తసంతానఘనులు
వాణిజ్యకృషివృద్ధిపరధేనురక్షణ, చతురాఢ్యజీవనశాలియశులు

తే. యజనదానాధ్యయనకర్మభజనపరులు, జగతిఁ బెనుగొండపురవరశాసనాంక

లనుచు సన్నుతిఁ గాంచి నిరంతరంబు, నలరుదురు వైశ్యు లతిధర్మనిరతు లగుచు. 52

సీ. వితరణగుణధైర్యవిశ్రుతభుజశౌర్య, విభవమహైశ్వర్యవిజయయుతులు
ధర్మకర్మాధారనిర్మలవ్యాపార, సతతమహోదారశాంతమతులు
వినయదశామూల విశదయశోలోల, విపులగుణాపాలవిమలమతులు
పరమసత్యజ్ఞానభవ్యవిద్యాస్థాన, పటుబుద్ధిధనమానభాగ్యఘనులు
తే. నాఁగఁ బెనుగొండ యనుమహానగరమందు, నలరుదురు వైశ్యులతిధర్మనిరతు లగుచు
సకలగుణముల దానవిశ్వాసనియతి, ధర్మదాక్షిణ్యగుణములఁ దరమె పొగడ. 53

క. రాజితమూర్తిజనార్దన, రాజీవోదరునిపాదరాజీవాళుల్
భ్రాజితసాత్త్వికులు ధరన్, రాజితపెనుగొండనిలయరాజద్వైశ్యుల్. 54

షష్ఠ్యంతములు.

క. ఆంధ్యనివారణచణులకు, సంధ్యాజపహోమముఖ్యసత్కర్మలకున్
వింధ్యావాసినిపదసం,బంధ్యామోదాభిలోలబంభరములకున్. 55

క. కరుణాకరులకుఁ బండిత, వరపారంపర్యభాగ్యవర్ధనులకు ని
ర్భరకీర్తిసతీప్రియులకు, సరసగుణాఢ్యులకు నీతిచాతుర్యులకున్. 56

క. నగరేశ్వరభక్తులకును, నగరాధీశులకు సర్వనగరాఢ్యులకున్
నగరాంకస్థిరమతులకు, నగరస్వాములకు బాలనగరాఖ్యులకున్. 57

క. శివపూజాతత్పరులకు, వివిధపురాణేతిహాస వేత్తలకును స
త్కవిగాయకకల్పకులకు, నవరసరసికులకు బాలనగరాఖ్యులకున్. 58

క. భవ్యులకును నీతికళా, కావ్యులకు సుధాంబురాశి గంభీరులకున్
దివ్యాధిపవైభవులకు, నవ్యయశస్కులకు బాలనగరాఖ్యులకున్. 59

క. ధన్యుల కూరుజకులమూ, ర్ధన్యులకు సమస్తవస్తుధనధాన్యరమా
ధాన్యాగ్రహారబహుతర, కన్యాదానప్రవీణ కరుణాత్ములకున్. 60

ప్రథమాశ్వాసము.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నారచియింపంబూనిన వైశ్యపురాణంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన సర్గప్రతిసర్గవంశ మన్వంతరవంశానుచరితంబు లనుపంచలక్షణంబులు పురాణంబునకుఁ గారణంబులు కావున మున్ను నైమిశారణ్యంబున ననేకమునిగణంబులు గొలువ సుఖాసీనుం డగు శాలంకాయనమునీశ్వరునకు వైశ్యమునులు సాష్టాంగనమస్కారంబు లొనరించి కృతాంజలులై మదీయవంశవృద్ధానుచారవిశేషలక్షణంబు లశేషంబును గృపాయత్తం బగుచిత్తంబునం గ్రొత్తక్రొత్త లగు సుధాసదృశకథాపూరంబులు తిరంబులుగా నానతీయవలయు ననిన నమ్మహానుభావుండు భూతభవిష్యద్వర్తమాన జ్ఞానమహనీయుం డగుటం జేసి మున్ను గీర్వాణభాషం బురాణరూపంబుగా నుపన్యసించె నాపురాణంబు నఖిలజనవేద్యంబుగా నాంధ్రభాషం బ్రబంధంబు నిర్మించెద నందు సృష్టిప్రకారం బెట్టిదనిన. 61

శా. సర్వోత్కృష్టుఁడు సర్వనేత్రుఁడు మహాశబ్దాదిసంయుక్తుఁడా
శర్వుం డవ్యయుఁ డీశ్వరాఖ్యుఁడు ప్రపంచం బెల్లఁ గల్పించుచున్
దుర్వారుం డయి సంహరింపుచు మహాస్థూలాతిసూక్ష్మప్రభా
ఖర్వజ్ఞానధురంధరుండు గలఁ డోంకారాత్ముఁ డీశుం డనన్. 62

వ. అమ్మహానుభావుని మహనీయప్రభావం బచింత్యం బగమ్యం బమేయం బవ్యక్తంబు వేదంబులు నవాఙ్మానసగోచరం బగుటం జేసి చిక్కువడి భయంబునఁ దద్వ్యావృత్తింబలుకుఁ గావున నస్మదాదులకుఁ దత్ప్రభావం బెఱుంగ నశక్యం బగనశక్యం బగుట సంధియంబులే దైనను భక్తవత్సలుం డన్నవాక్యపరిపాటిం జేసి పరబ్రహ్మవేత్త లగుమునీంద్రు లుపన్యసించిన చిరంతనకథాశ్రవణజనితజ్ఞానవిశేషంబునం జేసి సంక్షేపమార్గంబునం జెప్పెద వర్తమానసౌరమానసంవత్సరంబులు కృతయుగంబునకుఁ బదునేడులక్షలు నిరువదెనిమిదివేలు, త్రేతాయుగంబునకుఁ బండ్రెండులక్షలుందొంబదియాఱువేలు, ద్వాపరయుగంబునకు నెనిమిదిలక్షలు నఱువదినాలుగువేలు, కలియుగంబునకు నాలుగులక్షలు ముప్పదిరెండువేలు. ఈ యుగచతుష్టయంబుఁ గూడ నొక్కమహాయుగం బమ్మహాయుగంబులు డెబ్బదియొక్కటి చనంగా నొక్కమన్వంతరం బీమనువులు పదునలుగురు చన నొక్కయింద్రకల్పం బయ్యింద్రకల్పంబు లిర్వది చనంగా బ్రహ్మ కొక్కదివసం బగు నేతద్దివారాత్ర

క్రమయుక్తం బగువత్సరశతం బతనిపరమాయుష్యంబు శతబ్రహ్మకల్పంబులు చన దీర్ఘాయుష్యుం డనుమునీంద్రున కొక్కదినం బగు నమ్మునీంద్రు లిరువదికోట్లు చన [1] రోమహర్షున కొక్కరోమం బూడు నారోమజులు ముప్పదికోట్లు చనన్ నాదిమీనంబునకుం బొరచిప్ప దొలఁగు మీనంబులు పదికోట్లు చనంగా నష్టావక్రున కొక్కదొంకు చక్కనగు నష్టావక్రు లెనుబదికోట్లు చనఁ బాదలోచనునకు నొక్కనిముసమాత్రం బగు నాపాదలోచను లేఁబదికోట్లు చన శ్రీమన్మహాదేవునకు నిముసమాత్రం బగుననిన నమ్మహాత్ముండు కాలాతీతుం డగుట కేమిసందియంబు? అతండు సృష్టిసంపాదనాయత్తచిత్తుం డై నిజజ్ఞానానలభస్మీభూతపంచభూతప్రపంచుండై సగుణత్వంబునఁ బ్రసన్నుం డగుచు సంకల్పించిన తదనంతరంబ. 63

చ. వెరవగునీశ్వరాజ్ఞఁ బ్రభవించిరి బ్రహ్మయు విష్ణుదేవుఁడున్
హరుఁడు చరాచరాత్మకచయంబుల కుద్భవరక్షణక్రియా
హారణగరిష్ఠులై తనయహంకృతి మించి విరించి లోకముల్
పరగ సృజింపఁగాఁ దలఁచి భవ్యమహత్త్వముఁ జూపునయ్యెడన్. 64

చ. శిరమున నంబరస్థలముఁ జిత్తమున న్విధుఁ డాననంబునన్
సురపతి వహ్నివిప్రులను సూర్యుఁడు గన్నుల సర్వదిక్కులన్
బరువడిఁ గర్ణరంధ్రములఁ బ్రాణములన్ బవనుండు బాహులం
దరయఁగ రాజరాజియు సమంచితనాభి మహాంతరిక్షమున్. 65

క. ఊరుతలంబుల వైశ్యులుఁ, జారణనుతినొప్పుచరణసరసిజములన్
భూరమణియు సచ్ఛూద్రులు, గారవమునఁ బుట్టి రట్టిఘనతరమహిమన్. 66

వ. మఱియు నీభూతధాత్రి నలన నతల వితల సుతల రసాతల పాతాళ నాగ భూర్భువస్సువర్మహాజన తప స్సత్యాదిలోకంబులును త్రయస్త్రింశత్కోటిదేవతలును ద్వాదశాదిత్యులు, నేకాదశరుద్రులు, నవబ్రహ్మగ్రహనిధానంబులు, నష్టదిక్పాలకవసుదిగ్గజంబులును, సప్తమాతృకమహాముని సాగరశైలద్వీపంబులును మహానదీనదంబులును, షడుత్తరపంచాశద్దేశంబులును, రక్షఃపక్షియక్షగంధర్వసిద్ధవిద్యాధర కిన్నర కింపురుషాది నానాఖేచరవిశేషంబులును భూజలవనకుధరాంతరిక్షచరాచరాత్మకంబు లగుసమస్తస్థావరజంగమాదివిశేషంబులు గలిగె నని సాలంకాయనమహామునీంద్రుం డానతిచ్చిన విని యత్యంతసంతుష్టాంతరంగు లై యవ్వైశ్యమునులు సాష్టాంగనమస్కారంబు లొనరించి ముకుళితకరకమలులై బ్రహ్మోరుసంభవు లగువైశ్యు లెందఱు? వారిసతు లెందఱు? వారికి జాతకర్మాదివిధానంబు లెవ్వరొనరించిరి? తదనంతరకథావిశేషంబు లేరూపంబు లానతీయవలయు నని యడుగుటయు. 67

1 రోమజు, లేక రోమశు.

ఆశ్వాసాంతము.

ఉ. హీరమరాళకాశవృషభేశఫణీశ్వరశర్వరీశవా
క్పారదమేఘనారదసుగంధసమున్నతపుష్పమాలికా
హారపటీరమారహరయాదవరామసుధాంబురాశిడిం
డీరవిశాలకీర్తులు వణిక్ప్రవరుల్ మహిమాఢ్యు లిమ్మహిన్. 68

మాలిని:—
నిజకులభవకన్యానిర్జితారాతిభవ్యుల్
సుజననివహసేవ్యుల్ శోభనోత్సాహదివ్యుల్
కుజననివహదూరుల్ కుంఠితారిప్రచారుల్
నిజకులహితకర్ముల్ నిర్మలుల్ బాలవైశ్యుల్. 69

గద్యము. ఇతి శ్రీ సరస్వతీచరణకమల నిష్యందమకరందబిందుసందోహ మధురధురీణ మధుకరాయమానమానస సరసకవితావిలాస శ్రీ భాస్కరాచార్యనామధేయప్రణీతం బయిన వైశ్యపురాణంబునందు దేవతాప్రార్థనంబును సృష్టినిర్మాణంబును వైశ్యకులసంభవంబు నన్నది ప్రథమాశ్వాసము.

శ్రీగణేశాయనమః.

శ్రీశారదాంబాయైనమః.

శ్రీవైశ్యపురాణము.

ద్వితీయాశ్వాసము.

రాజరాజవిలసద
గాఁగులు దుగ్ధాంబురాశిగంభీరులు జం
భారిసమభోగధీరులు
నారీమన్మథులు బాలనగరప్రవరుల్. 1

వ. ఆకర్ణింపుం డని సాలంకాయనమునీంద్రుండు వైశ్యర్షుల కిట్లనియె. 2

మ. ఎలమిన్ బద్మజుదక్షిణోరుతలమం దేర్పాటుపడ్డన్నల్గు రు
జ్జ్వలమూర్తుల్ మనుజోత్తముల్ తదితరస్థానోరులం దండమై
జలజాక్షు ల్వాణవర్ణినీమణు లతిస్వచ్ఛాంగశృంగారిణుల్
కులశీలాన్విత లుద్భవించి శెలమిన్ గోత్రావళీరక్షకై. 3

ఉ. ధాతయుఁ బుత్త్రమోహజనితప్రియభంగుల జాతకర్మముల్
చాతురి నామధేయములు చౌళవిధానములున్ ఘటించి వి
ఖ్యాతశుభోపనీతులుగ గౌరవనీతికళారసజ్ఞతా
ధీతసమస్తవేదు లగుధీరులుగాఁ గరుణించి యంతటన్. 4

క. ఆద్యానుక్రమగతి నన, వద్యస్థితి వర్తమానవనితాతతులన్
విద్యానిధు లగువైశ్యుల, కుద్యోగతఁ బెండ్లిచేసె నుత్కంఠ తగన్. 5

క. అత్తత చతుర్థశోత్తర, సప్తశతఖ్యాతగోత్రజంపతులకు సం
గుప్తిగ విలసిల్లెడునా, దీప్తవ్యవహారసరణి ధీరతఁ దెల్పెన్. 6

క. వరకృషిగోరక్షణములు, నిరతముగా ధనసమృద్ధి నిగుడించి మదిన్
గరుణయు వితరణగుణమును, సరసీరుహాగర్భుఁ డొసఁగె సంతోషమునన్. 7

వ. మఱియు యజనాధ్యయనదానకర్మత్రయంబును గర్భాదానపుంసవననామకరణా
న్నప్రాశనచౌలోపనయనవివాహాదిషోడశకర్మమర్మజ్ఞానంబును, దేవబ్రాహ్మణతటా
కవననిక్షేపాది సప్తసంతానమహాధర్మంబులును, ఘనమాత్రపదార్థసంచయ (ప్రవ

ర్తన) నిష్ఠాకౌశలంబును, మహావ్యవహారక్రియాగాంభీర్యధైర్యంబులును, నిఖిల
పట్టణాంగణప్రచారప్రచురసమస్తవిస్తారితప్రభావంబును వైశ్యాన్వయయోగ్యం
బు లగుధనకనకమణివస్తువాహనాదివివిధాధిక పరీక్షాధికారిత్వంబును నుపదేశించి
భూలోకంబునఁ బ్రతిష్ఠించిన. 8

సీ. బ్రహ్మాజ్ఞఁ దలమోచి భార్యాసమేతులై, భూమండలంబునఁ బూర్ణముగను
సకలజనానందసంపదైశ్వర్యంబు, లవ్యాహతఖ్యాతి పతిశయిల్ల
వివిధనీతివిశేషవిద్యాప్రభావంబు, లారూఢవాక్పౌఢి లచ్చుపడఁగ
సప్తసంతానాదిచారుధర్మంబులు, సత్కీర్తిమహితులఁ జతురముగను
తే. వెలయ నొనరించి బహుమానవివిధగతుల, సత్యసంధాధురీణు లైసర్వమాన్యు
లగుచు సౌభాగ్యభోగవిహారు లగుచు, నధికయౌవనసౌఖ్యంబు లనుభవించి. 9

చ. కొడుకులు కూఁతులున్ సఖులు కూరిమి బాంధవు లాప్తవర్గ మిం
పడరఁగ నెల్లవేళల నిజాజ్ఞవహించి వశప్రదీప్తులై
చిడిముడిపాటు లేక తమసేవ యొనర్పఁగ సంపదాఢ్యులై
వడిగలవాఁడె చిత్తము శివస్థిరభక్తిని గూర్పఁగాఁ దగున్. 10

చ. [1]తనుజులు దుర్మదంబునఁ బదంపడి భార్యలు బుద్ధిచెప్పిన
న్వినుచు విభక్తులై మిగుల వేసరి కష్టపుఁగూడు వెట్టఁగా
[2]మునుగుచు నాత్మపత్ని తను మాతులు మంప నశక్తకార్యుఁడై
చెనఁటితనంబునం బడక శేషవిభూషణుఁ గొల్చు టొప్పగున్. 11

క. జర యరయఁ బాపరూపిణి, జర యెట్టిబలాఢ్యు నైన జవహీనునిఁగా
ధరఁ జేయుఁ గానఁ దలఁపున్, హరచరణాంబుజములందు నర్పింపఁ దగున్. 12

గీ. అనుచు నిశ్చయించి యంగనాసహితు లై, కనకగర్భుకడకు నేగి
యతనిపాదములకు నతిభక్తితో మ్రొక్కి, విన్నవించి రధికవినయ మెసఁగ. 13

క. శరణము కమలాసన మీచరణము మా కనుచు మిమ్ము సమ్మతిఁ గోరన్
వరగురుమతిఁ బనివింటిమి, పరమకృపా శివునిఁ గొల్చుపథ మెట్లనినన్. 14

క. విని బ్రహ్మదేవుఁ డిట్లను, ఘను నప్పరమేశుఁ దలఁపఁగను నితరవ్మూ
వనజోదరాదు లైనను, మనములఁ దలఁపోయరానిమహిమలవానిన్. 15

క. వినను నిజపరభక్తా, ధీనుం డగుఁ గాన మీకుఁ ద్రినయనుఁ డచల
ధ్యానాస్పదుఁ డగు భక్తిం, బూని మహామునులసేవ పుణ్యాత్మకులై. 16

---

1 తనయులు దమ్ములున్ సతులుఁ దమ్మునెదిర్చియు బుద్ధసెప్పఁగా, వినకతి
మూర్ఖులై.

2 మునుకొనియాత్మపత్నితనుమాతులు కొడ్వ నశక్తకార్యుఁడై.

క. నిజభక్తాధీనుం డగు, త్రిజగన్నుతుఁ డైనశివుని ధీరసమాధిన్
భజియించిన గోచరుఁ డగు, విజయముతో మునులరీతి వెలయుఁడు హితులై. 17

గీ. మంత్రవిధులఁ దెలిసి మహితాత్మవంతులై, గురుకటాక్షభంగిఁ గొమరు మిగిలి
ఘనతపస్సమృద్ధిఁ గనవచ్చు శివుకృప, ననిన నట్లకాక యనుచు మ్రొక్కి. 18

వ. బ్రహ్మజ్ఞానవిశేషముం గైకొని యమ్మహాత్ములకు సాష్టాంగనమస్కారంబు లాచ
రించి తదాజ్ఞావిశేషంబున. 19

మ. చని సందర్శన మాచరించిరి మనస్సంపూర్ణపుణ్యాపగా
వనజోద్యన్మకరందబిందులహరీ వర్షప్రకర్ష స్ఫుర
ద్వనబృందాంతరమందమందపవనవ్యాపారలీలోల్లస
న్మునికన్యానటనాభిశోభితతపోముఖ్యాశ్రమశ్రేణులన్. 20

వ. మఱియు నమ్మహామునీశ్వరవరతపఃప్రభావదీపితపావనాపగాసమీపబంధురసంధ్యా
మండపంబులును సమిత్కుశఫలాహారస్ఫుటపటుక్రీడారూఢమహానోకహచ్ఛా
యానిషణ్ణమృగనాభిశోభితధ్యానస్థానప్రదేశంబులును, నానామునికుమారికాని
కరకరకిసలయకలితకనకకలశసలిలాభిషేకవర్ధమానపల్లవితకోరకితకుసుమితఫలిత
వివిధద్రుమవిశ్రాంతశుకపికమయూరమధుకరమిథునవిహరణనిపుణతరుణమ
లయపవనకంపిచ్చలితవికచప్రసవవిసరపరిమళమిళితబహుళమహీధరగుహాగేహంబు
లును మునికుమారోదితఋగ్యజుస్సామాథర్వణశిక్షాకల్పవ్యాకరణనిరుక్తచ్ఛందో
జ్యోతిషవివిధతర్కతత్త్వజ్ఞానశాస్త్రఘోషఘుమఘుమాయమానసువర్ణవర్ణోదీర్ణాభ్య
ర్ణపర్ణశాలాజాలస్థానంబులును నిరంతరాహుతిగంధగంధితహోమధూమపావనవచ
నోపచారప్రచురత్త్థిక మధ్యదర్భాసనాసీనయమనియమాసనప్రాణాయామప్ర
త్యాహారధ్యానధారణసమాధ్యష్టాంగయోగనిరతకశ్యపాత్రిమౌద్గల్యశ్రీవత్సమా
ర్కండేయగౌతమాంగిరసనారదపారాశర్యవాలఖిల్యవామదేవసుతీక్ష్ణపులస్త్య
దుర్వాసోమాండవ్యశాండిల్యఋష్యశృంగవసిష్ఠభరద్వాజసాలంకాయనప్రముఖముని
సంఘంబులం గనుంగొని వినయభక్తిపూర్వకంబుగా సాష్టాంగనమస్కారంబులా
చరించి ముకుళితకరకమలులగుచు, వారలనుద్దేశించి యిట్లనిరి. 21

క. వెలయుఁ గృతార్థుల మైత్రిమి, సలలితముగ వైశ్యకులము సాఫల్యంబై
వెలసె సుకృతాదిగతులం, గలిగె భవద్దర్శనమున ఘనతరభంగిన్. 22

గీ. సకలదురితహరము సద్భక్తిసుకృతంబు, పూర్వజన్మమహితపుణ్యఫలము
భావిభోగభాగ్యపరకృపా సంప్రీతి, తరము బ్రహ్మమునుల దర్శనంబు. 23

వ. అనుచు ననేకప్రకారంబుల నమ్మహానుభావు లగుమునుల మనఃప్రీతిగా వినుతించిన.

క. విని తద్భాషారచనలు, మన మలర ననుగ్రహించి మన్నించి తగన్
మునినాయకులును వైశ్యుల, ఘనముగ నాశీర్వచించి కరుణ దలిర్పన్. 25

క. ఏకారణ మిట్లు వచ్చితి, రేకాలము పుణ్యవిధుల కిరవగుపురుషుల్
మీ కాగమఫలభాగ్యము, చేకుఱుఁ బరమార్థ మనినఁ జెప్పిరి భక్తిన్. 26

శా. భూలోకం బతిగర్వదుర్వహమహాభూతవ్యథాక్షోభము
శ్రీలావాలము రోగసంశయభయోత్సేధంబునై శూన్యకృ
జ్జాలాభీలము మత్సరాగ్రహమహాశాపాశబంధంబులన్
జాలిం బొందెడి మర్త్యకోటికి శివజ్ఞానంబు సౌఖ్యం బిలన్. 27

క. హాలాహలవిషవర్ష, జ్వాలాభీలాగ్నిఁ దనరి సంభ్రమదివిష
జ్జాలాక్రందన ముడుపం, జాలిన శివుఁ గొల్చుగతిఁ బ్రసాదింపుఁ డొగిన్. 28

వ. అని వైశ్యఋషులు విన్నవించిన మునివరు లనంతితప్రేమంబునఁ దమవాక్యంబు
లంగీకరించినఁ బ్రమోదభరితహృదయులై దినదినంబును వారలకు శుశ్రూషావిశే
షంబు లొనరించుచుఁ గ్రమక్రమంబున సేవించిన వారలభక్తియు సదాచార
నియమంబును బరీక్షించి సంతోషించి వైశ్యులను శివుండు ప్రత్యక్షం బగునట్లుగాఁ
బంచాక్షరీమంత్రం బుపదేశించి తత్సాధనమంత్రపూజాసంతర్పణ జపహోమ
చక్రోద్ధారణవిధులను నవచక్రంబులను సప్తమండలంబులను దశాక్షరరహస్యం
బులు మొదలగు పరమయోగరహస్యజ్ఞానంబులు దెలిపిన నిజగురుకారుణ్యలబ్ధజ్ఞాన
సమన్వితులై యమ్మునులచే వైశ్యర్షులు పుణ్యనదీనదసప్తకులమహీధరనైమిశార
ణ్యాదిపుణ్యవనస్థానంబులకుం జని విహితాష్టాంగయోగనిరతులై శ్రీమన్మహాదేవు
నుద్దేశించి తపం బొనరింపం దొడంగిరి. 29

ఉ. కొందఱు వన్యమూలములఁ గొందఱు రాలినశుష్కపర్ణముల్
కొందఱు వాయుతోయములఁ గొందఱు పక్వఫలప్రకాండముల్
కొందఱు పంచగవ్యములఁ గొందఱు శాకములన్ భుజించుచుం
గొందఱు భక్తితత్పరతఁ గొందలమందక ధీరచిత్తులై. 30

క. నాలుగుదిక్కుల మంటలు, [1]నాలుక లాగిఁ గ్రోసి మండి నటనలు సలుపం
దూలక రవిమండలమునఁ, గీలించినదృష్టి [2]సంప్రకీర్తన మెఱయన్. 31

సీ. తేఱిచూడఁగరాని తీవ్రాతపంబునఁ, బర్వతాగ్రంబులఁ బ్రతిభ దనర
నుఱుఁగనిజడివాన లడరంగ బెగడైన, పెనుమ్రానినీడల బెండువడక
వడి వహ్నినైనను వడఁకించుచలిలోన, నిండినకొలఁకుల నేపుమీఱ
నాహారనిద్రలు ననిశంబు వర్జించి, విఘ్నకారులచేత బెగడుఁవడక.

1 లాగిఁజాఁచి. 2 తోఁబ్రకీర్ణత.

తే. సురమహీరుహశాఖలఁ జరణయుగము, లలరఁ గీలించి యుగ్రతఁ దలయుఁ గ్రిందు
గాఁగఁ జేతులు గ్రాలంగఁ గణఁగి ఘోర, తపమొనర్చిరి పరమేశుఁ దలఁచి యచట.

వ. మఱియు ననేకప్రకారంబుల ఘోరతపం బాచరించి మృడుం గానక సకలవన
పుణ్యకులకుధరస్థానంబులనుండి తపంబుసేయువారలందఱుం గూడి విచారణ
కర్తలై యిట్లని వితర్కించిరి. 33

క. సంతోషప్రదుఁ డగుచును, జింతింపఁడు మనల శివుఁడు చిత్తములోనన్
ఇంతేల తడవుసేసెనొ, యెంతయు నెఱిఁగింపవలయు నిది గురువులకున్. 34

వ. అని వైశ్యమునులందఱుఁ జింతాతత్పరులై కదలి మునిసంఘంబులకడకుం జని
యిట్లని విన్నవించిరి. మహాత్ములారా! మీ రానతిచ్చినవిధంబునఁ బరమరహస్యోప
దేశంబునఁ దపంబు చేసినఁ బరమేశ్వరుండు కరుణింపని తెఱం గెఱింగింపు డనిన
నమ్మహామునులు దివ్యజ్ఞానంబునం జూచి యిట్లనిరి. 35

క. మీమీయిష్టార్థంబులు, మామందఱఁ బ్రతినచేయ మాననియతితోన్
మీమీనిష్ఠకు మెచ్చుచు, సామీప్యపదం బొసంగు శంభుఁడు వేగన్. 36

వ. అని మఱియు నిట్లనిరి. 37

క. మీకులమువారికెల్లను, నీక్రియ నార్జింపకున్న నిహపరసుఖముల్
ప్రాకటముగఁ బ్రాపింపవు, శ్రీకలిమియు లేదు మిగుల సిద్ధం బరయన్. 38

వ. అని మునీంద్రు లానతిచ్చిన వాక్యకాకయని యంగీకరించిన నందఱు నాశీర్వదించి
మీకుఁ బరమేశ్వరుండు పరమకృపాయత్తచిత్తుండై వేగంబ ప్రత్యక్షంబుగావుత
మనిన వైశ్యమునులు సంతోషించి పుణ్యంబు లగునిజతపస్స్థానంబులకు నరిగి ఘోర
తపం బాచరించిన. 39

సీ. పద్మాసనస్థులై పాయకుండుటఁ జేసి, 1పెట్టెను బుట్టలు నిట్టలముగఁ
2బుట్టలఁ గోళ్లను బుట్టిన కీచక, సంధిరంధ్రంబులఁ జతురముగను
వర్షధారలు సొచ్చి వాటమై ముఖనేత్ర, నాసాశ్రవస్సుల నటనఁ దాఁకఁ
బొడమిన గర్భాగ్ని భుగభుగధ్వనులతో, దొరఁగెడి మిణుఁగుఱుల్ తొంగలింప.

తే. విపులఁ జిచ్చురకోలలవిధము దోఁప, మింటఁ బుంఖానుపుంఖము లంట మెఱసి
కడిమి సుడివడి ఘనతారకములఁ దాఁకఁ, దపమొనర్చిరి తరుణేందుధరునిఁ గూర్చి.

వ. మఱియు నాతపంబునవలన. 41

క. 3మృడుఁ గొలుచు నుగ్రతపమున, జడిసెం గులగిరులు సప్తజలధులుఁ గలఁగెన్
4గడిమి నుడుగణము సెదరెను, గడువడి సుడిగొనుచు ధరణి గడగడ వడఁకెన్.

1 పెట్టెఁబుట్టలను బిపీలికములు. 2 పుట్టగొప్పులలోనఁ బుట్టినకీటక. 3 మృడుఁ గూర్చి సేయుతపమున. 4 వడినుడుగణములురాలెన్, గడువడితోఁ బుడమియంత.

వ. అయ్యవసరంబున నాఖండలుండు వైశ్యమునులతపంబున కదరిపడి యంగారపా
షాణకంటకసర్పసింహగజవ్యాఘ్రంబులు మొదలుగాఁగలవానిచే విఘ్నంబు లాచ
రించినఁ దద్విఘ్నంబులం జలింపక యున్నంత నాఖండలుండు చలించి నిజగురు
వగునంగిరసుపుత్రు వీక్షించిన నతండు తనయోగదృష్టిచేత వారలసమాచార
మెఱింగి శచీవల్లభున కిట్లనియె. నయ్యా వా రూరుజులు, శంకరునిగూర్చి మోక్షా
ర్థులై తపం బాచరించుచున్నవా రనిన విని యతండు కొంతకాలం బూరకుండి
మనంబున సంశయించి దిక్పాలసమేతుండై కదలి కైలాసంబునకుం జని యందు
దేవర్షిప్రమథగణసహితుండై యున్నశంకరునకు నమస్కరించి కరకమలంబులు
ముకుళించి నిలిచె. అంత శంకరుం డూరవ్యులతపంబునకుఁ బ్రసన్నహృదయుండై
బ్రహ్మవిష్ణుదేవర్షిప్రమథగణంబులు దిక్పాలకులు మొదలుగాఁగలవారికిఁ గామరూ
పంబులిచ్చిన నందఱు నన్నిరూపులై రట్టిసమయంబున. 42

క. అందఱయాశ్రమభూముల, నందఱువైశ్యులకు వరదుఁ డయ్యెడికొఱకున్
అందఱు దివిజులు గొలువఁగ, నందఱకును నన్నిరూపు లరుదుగ నయ్యెన్. 43

సీ. శార్దూలచర్మంబు మార్దవచేలంబు, భూతియుఁ గస్తూరి పూలుపుమిగులఁ
బాములహారము ల్పద్మారిఖండంబు, సీమంతరేఖయుఁ జెలువుదనర
మిన్నేటినటనయు మేలిమినేసయు, ఫణికుండలము దంతపత్త్రికయును
సూక్ష్మస్తనంబు విస్ఫురితకుచంబును, మహనీయసౌందర్యమహిమ లలర

తే. నర్ధనారీశ్వరాకృతి నమరఁ దాల్చి
పరఁగ శూలాంకుశాభయవరదహస్త
సరసిజాతుం డగుచు మించి సదమలమతిఁ
జూరు తేజోమయుం డైనశంకరుండు.

గీ. వెండికొండభంగి విశదకాంతుల మించు
నందికేశు నెక్కి నటన మెఱయ
వరకృపామృతార్ద్రవరకటాక్షంబులు
భక్తవరులమీఁదఁ బరఁగి చెలఁగ. 45

వ. మఱియు, విఘ్నేశ్వర నందినాథభృంగిరిటమహాకాళవీరభద్రకుమారచండీశ్వరాం
గదచారుకర్ణవిజయకర్ణవీరకర్ణఘంటాకర్ణప్రముఖచతుర్ముఖపంచముఖానేకముఖైక
కరద్వికర దశకరశతకరసహస్రకరసింహముఖాద్యనేకప్రమథగణసమేతుండై
హరిబ్రహ్మేంద్రప్రముఖదిక్పాలకసురగణపరివృతుండై త్రయస్త్రింశత్కోటిదేవ
తాగణంబులును యక్షరాక్షస పక్షిగరుడగంధర్వసిద్ధసాధ్యకిన్నరకింపురుషులును
రంభాద్యప్సరస్త్రీనికాయంబులు గొలువఁ జండీశ్వరతుంబురునారదాదులు కైవా
రంబులు సేయ భూనభోంతరాళంబులు గ్రందుకొన నిఖిలవేదవేదాంగసంగతజయ

జయధ్వానంబులు చెలంగ వజ్రవైడూర్యగోమేధిక పుష్యరాగ మరకత మౌక్తిక ప్రవాళకనకపుష్పవర్షంబులు గురియ ఘంటాశంఖకాహళ మృదంగనిస్సాణభేరీ విశేషఘోషంబులు మెఱయ నవాఙ్మానసగోచరుం డైనయప్పరమేశ్వరుండు వైశ్య ఋషులకుఁ బ్రత్యక్షం బైన వారు వల్మీకంబులనుండి వెలువడి పరమానందకందళిత హృదయారవిందు లగుచు సవినయంబుగా సాష్టాంగనమస్కారంబు లాచరించి, కరకమలంబులు ముకుళించి నిటలతటంబులం జేర్చి యిట్లని వినుతించిరి. 46

దండకము. శ్రీమన్మహాదేవ దేవాధినాథా భవానీమనోనాథ లోకత్రయాధార సర్వేశ్వరా సర్వ సర్వజ్ఞ సర్వాత్మకా నిర్వికల్పప్రభాభాసర్వ దోర్గర్వదుర్వార సర్వం సహారథ వ్యోమకేశాదినేశాయుతస్వప్రకాశాధికభ్రాజితాడంబరా! యీశా మహేశా పరప్రీర మాయాంధకారాతి ధీశా నిరీశా నిలింపానుకంపా సుధా గాంగసత్సంగగానప్రియా పంచవక్త్రప్రకాశా మహాదేవ పంచాక్షరీమంత్ర నిష్ఠావది ష్ఠాహిభూషా మణివ్యక్త భక్తప్రియా నీమహత్త్వం బచింత్యం బనంతం బభేద్యం బనాద్యం బమేయం బజేయం బపారం బఘోరంబు చోద్యంబు నీపాద పద్మంబు లేదైవము ల్గానఁగానేర్తురే ముందు గోవిందుఁడుం బ్రహ్మదేవుండు నాద్యంతశోధక్రియాబుద్ధిఁ గ్రోడంబు హంసంబునై మేదినీమండలవ్యోమభాగం బులం జొచ్చి శోధింపఁగా విశ్వబాహుండ వై విశ్వనేత్రుండవై విశ్వవక్త్రుండవై విశ్వదేహుండ వై యెద్దియుం గానరానీక విశ్వంబునెల్లం బదాంగుష్ఠకోణంబునం ద్రొక్కి నెక్కొన్న నీయొక్క చిత్రప్రభావంబు లేశంబునుం గానఁగాలేక యత్యంత చింతాభరక్రాంతి సంక్రామితస్వాంతులై యెద్దెసం గానఁగాలేక యుష్మ త్కృపామేయమాయాంధకారంబులో బ్రుంగుఁడై సంగడం బేది యన్యోన్యరూ పంబులుం గానఁగాలేక శంభో శరణ్యా నమశ్శంకరా యాక్షరా యాక్ష యాయ స్వభూ విశ్వకర్త్రే నమో విశ్వరూపాయ హర్త్రే నమో విశ్వహర్త్రే నమో విశ్వవిశ్వంభరాయ ప్రసిద్ధాయ ప్రభాభవ్యనవ్యస్వరూపాయ భీమాయ తుభ్యం నమః కాలకాలాయ కామప్రకామాయ కారుణ్యరూపాయ తుభ్యం నమో. శిత్రివేషాయ నీహారశూకాణురేఖాతి సూక్ష్మప్రభాభావదివ్యస్వభావాయ తుభ్యంనమో ధూర్జటే నీలకంఠా త్రయీరక్షణా క్షీణకళ్యాణమూర్తే నమో. దీవ్యత్కృపా యాతికోపాయ నిశ్శేషజన్మత్రయత్రాణలింగాయ దీవ్యచ్ఛరచ్చంద్రకోటి ప్రకాశాంతరేశం నిరీశం మహేశం భజే నీలకంఠం భజే యన్నఁ బ్రత్యక్షదేవుండవై కాచి రక్షింపఁగా నేర్తు వెల్లప్డు నీవే భవత్తత్త్వ మెవ్వాఁడు గానన్సమర్థుండు మృత్యుంజయా నీప్రసాదంబునకా జన్మ సాఫల్యమయ్యెక్ ధరా

వాయుతోయాభ్రిసోమార్కవైశ్వానరాత్మాష్టమూర్తే కృపాసాంద్ర నాగేంద్ర భూషోజ్జ్వలా మామకాభీష్టసిద్ధుల్ ప్రసాదించి రక్షింపు శ్రీవిశ్వనాథా నమస్తే నమస్తే నమః. 47

క. అని సంస్తుతించి పలికిన, విని సంతోషించి శివుఁడు విశ్వాధీశుం
డను నెద్ది యభీష్టము మీ, కనయుంగాఁ గోరుఁ డిత్తు నేవర మైనన్. 48

వ. అని సకలలోకాధీశ్వరుం డైనయీశ్వరుం డానతిచ్చినఁ బరమానందకందళితహృదయారవిందు లై యవ్వైశ్యులు మునుముందఱుఁ బునఃపునః ప్రణామంబు లాచరించి నిటలతటఘటిత కరకమలు లై నమస్క్రియాపురస్సరంబుగా నిట్లనిరి. 49

క. మాకులమువారి కెల్లను, నీకరుణయ కలుగనిమ్ము నిత్యస్థానం
బౌ కైలాసనివాసముఁ, జేకొను మావిన్నపంబు శీఘ్రమె యభవా. 50

వ. అని యిట్లు వేఁడినవైశ్యర్షులం గాంచి మీరు ధర్మార్థకామంబులు కోరక మోక్షాపేక్షు లగుటకు సంతోషించితి నని కుబేరునిం గని వీరికి సాలోక్యసామీప్యం బొసంగితి వీరలం దోడ్కొని రజతశైలంబునకు రమ్మనిన నతండు వల్లే యని పుష్పకవిమానంబున నెక్కించుకొనిపోవ దానిం దలంచి యాకర్షించి. 51

సీ. ఖచితమహారత్నకనకసౌధంబులు, ధగధగద్ధగయని దనరి వెలుఁగ
దివ్యభూషణఘోషదివ్యకాంతానంద, ఘనలసత్కంకణధ్వనులు నెలుఁగ
ఘణఘణధ్వనిజుష్ట ఘంటోరునుంమఖి, ఘుమఘుమారావంబు ఘూర్ణముగను
పటునటత్కామినీపదమంజరీమణి, ఝుణఝుణత్కారపుంజములు మెఱయఁ

తే. బుష్పవర్షంబు గురిసెడు బుష్పకంబు
నందు వైశ్యులనెల్లను నమర నిలిపి
శివుని కైలాసశిఖరికిఁ జిత్రగతులఁ
గొనుచు విచ్చేసె నాశ్చర్యఘోష మమర. 52

వ. అపుడు వైశ్యమునిసంఘంబులు పుత్రమిత్రకళత్రబాంధవులతో దివ్యదేహంబులు దాల్చి యప్పరమేశ్వరుని దివ్యశ్రీపాదంబులు గొలుచుచుఁ గైలాసంబున వసియించి రని సాలంకాయనమునీంద్రుఁ డానతిచ్చిన యవ్వైశ్యవరుల వివిధకథావృత్తాంతం బడుగుటయును. 53

చ. హరిహరపద్మగర్భ చరణాంబుజలోలుప చంచరీకముల్
ఖరకరతేజులాశ్రితనికాయనిధానము లంబికామనో
హరకరుణావిరాజితులు యాచకపాలనకామధేనుని
ర్భరఘనదానబాలనగరప్రవరుల్ సువిచారు లిష్టహితా. 54

మాలిని. పరిభవగుణదూరుల్ భావజాకారసారుల్
నరవరజనమాన్యుల్ న్యాయవిజ్ఞానధన్యుల్
వరనుతపటుకీర్తుల్ సవ్యగంభీరమూర్తుల్
పరహితసమవశ్యుల్ వర్ణితాచారవైశ్యుల్. 55

గద్యము. ఇది శ్రీసరస్వతీచరణవిలాసరసీరుహనిష్యందమకరందసందోహమాధురీధురీణ మధుకరాయమానమానససరసకవితావిలాసవిభాసమాన భారత సౌభాగ్యభాగ్యోదయబొల్లనాచార్యపుత్ర భాస్కరాచార్యనామధేయప్రణీతం బైన వైశ్య పురాణం బనుమహాప్రబంధంబునందు బ్రహ్మదక్షిణవామోరువుల నేడునూట పదునలుగురు సతీయుక్తులై వైశ్యులు జనించుటయు వారలు బ్రహ్మపంపునం దపంబున కరుగుటయు మునిదర్శనంబును బంచాక్షరీమంత్రోపదేశంబును నీశ్వరానుగ్రహంబును గైలాసంబున కరుగుటయు ననుకథలం గల ద్వితీయాశ్వాసము.

శ్రీగణేశాయనమః.

శ్రీశారదాంబాయైనమః.

శ్రీవైశ్యపురాణము.

తృతీయాశ్వాసము.

రజతాద్రీశపదాం
భోరుహ మదచంచరీకముఖ్యులు కరుణాం
భోరాసు లార్యు లనఘులు
నారాయణనుతులు బాలనగరప్రౌఢుల్.

వ. ఏకచిత్తంబున నాకర్ణింపుం డని సాలంకాయనమునీశ్వరుం డవ్వైశ్యబుషుల కిట్లనియె, న ట్లమ్మహాదేవుండు వారలఁ గైలాసంబున నుండుం డనిన వారద్దేవుని దివ్యచరణధ్యానపరాయణు లగుచు మందారవనసమూహమధ్యస్థలంబులను జంద్రకాంతశిలానికేతనస్థానంబులను సురాపగాతటసికతస్థలంబులను నిరంకుశవృత్తిఁ జరించుచు దేవమునిగంధర్వసిద్ధవిద్యాధరాదిమహాప్రమథవరులతోడ సఖ్యంబు లొనర్చుచుఁ బుత్రపౌత్రకళత్రయుతులై యుండి రిట్లు బహుసహస్రాబ్దంబులు చనిన యనంతరంబున నొక్కనాఁడు. 2

సీ. చిత్రకంతుండనఁ జెలువారుగంధర్వుఁ, డభవుని సేవింప నరుగుచుండి
సోమకాంతాఖ్యవైశ్యునిపుత్రిఁ ద్రిభువన, కీర్తనీయచరిత్రఁ గీర్తికన్యఁ
బథమునఁ గనుఁగొని పంచాస్త్రపంచాస్త్ర, నిర్భిన్నహృదయుఁడై నేర్పు దక్కి-
తమకంబుతోడ న త్తరలాక్షి వెంటనె, ధామంబునకు నేగి దానితల్లి

తే. దండ్రులను గాంచి తనయాప్సితంబు చెప్పి, కన్య నిమ్మన్న వారు నాఖచరవరుని
యాత్మ నొప్పింపఁజాలక యాప్తులకును, జెప్పి యిచ్చెద మనియాశఁ ద్రిప్పి రతని.

గీ. ఇట్లు త్రిప్పిత్రిప్పి రేచి యవ్వైశ్యుండు, ఖచరనాథు [illegible]
గూడ దరుగు మనిన గురుతరక్రోధర, క్తాక్షుఁ డగుచు నప్డు డాతఁ డనియె.

గీ. ఓరి పాపకర్మ యూరుజాధమ నీవు, నిన్నుఁ గూడుబంధునిచయములను
గలుఁ దుర్వి కేగి కన్యతో నొక్కరా, జన్యకలన ననుభ[illegible]........

క. శాపంబు నొంది యాతఁడు, కోపాటోపమున నోరి గుణహీన దురా
లాపము లఱచితి వీ వాభూపాలుఁడ వై జనింపు భూలోకమునన్. 6

వ. అని యవ్వైశ్యవరుండు మఱియు నిట్లనియె, నిక్కన్యకనిమిత్తంబున భూలోకం
బున రాజవై పుట్టి వైశ్యులశాపంబునం బొలియు మని ప్రతిశాపం బిచ్చె నంతఁ
గొంతకాలంబునకుఁ బరమేశ్వరుండు గౌరీకళ్యాణం బవధరించె నాసమయంబున.

ఉ. శ్రీనుతవజ్రరత్నమణిచిత్రసువస్తువు లెల్ల నాదిగాఁ
గానుక లర్థిఁ దెచ్చి శుభకారణవైభవ మొప్పఁ జేయుచు
న్నానుగఁ గొల్చియున్న జనమాన్యుల నొక్కకలోకవాసులం
బూని కటాక్షదృష్టిఁ బరిపూర్ణులఁ జేసి యనంతరంబునన్. 8

చ. నిరతము సేవచేయుచును నిచ్చలుఁ దైనకుబేరుఁ జూచి యీ
వరుస సమస్తలోకములవారు నుపాయనదత్తహస్తులై
కర మనురక్తిఁ గొల్చి నిజకార్యఫలాఢ్యతఁ బొంది వేచనన్
ధరణి జనంబు లిట్లు భుజదర్ప మెలర్పఁగ రా రదేటికో. 9

వ. అని యానతిచ్చినం గుబేరుం డిట్లనియె. 10

క. గురుతరకాంచనవాహన, వరమణివాసోవిశేషవస్తువిశేషా
స్థిరమతిమంతులు వైశ్యులు, ధరణీస్థలి నెందు లేరు తరుణేందుధరా. 11

గీ. మిమ్ము మెచ్చఁ గొల్చి మీపాదపద్మంబు, లమర సేవఁ జేసి యమరు లగుచు
ఘనవచస్సమృద్ధిఁ గైలాసవాసులై, యున్నవారు వైశ్యు లుర్వి లేరు. 12

వ. అని విన్నవించిన నప్పరమేశ్వరుండు నిజవివాహోచిత సమస్తవస్తుపరికరంబు లొసఁ
గూర్చుచున్నయవ్వైశ్యబుధులం జూచి యథోచితంబుగా ననుగ్రహించి నానా
మణివాహనవస్తువితాన పరిశోభితులై భూలోకం బున్నది గావున మీ రచ్చ
టికిం జని సుఖంబుండవలయు నని యానతిచ్చిన. 18

గీ. అట్లు కాక యనుచు నత్యంతభక్తితోఁ, నలరి వైశ్యవర్యు లర్థితోడ
శంభుపాదములకు సాష్టాంగనతులై, విన్నవించి రధికవినయ మెసఁగ. 14

చ. తరుణశశాంకశేఖర విధాతృముఖామరరాజరాజికిం
దిరముగఁ జేరరానిభవదీయపదాంబుజయుగ్మసేవ మా
కిరవుగ నిచ్చినాఁడవు మహేశ్వర ధాత్రిఁ జరింపనేర్తుమే
సురతరుపుష్పగుచ్ఛముల సొక్కిన తేఁటికి జిల్లెడేటికిన్. 15

వ. అని విన్నవించిన వైశ్యబుధుల కంబికామనోహరుండు నగి యిట్లనియె మున్ను
మీకరవిందభవుండు సెప్పినరహస్యప్రకారంబునను గంధర్వునిశాపంబునను వచ్చి
నకీడు మేలగు మదీయస్థానంబున నుండుటం జేసి మీ వెంబడి వచ్చి నగరేశ్వరుండ
నై యుండెద నిందుసందియంబు లేదు నమ్ముం డని మఱియు నిట్లనియె. 16

గీ. భక్తు లెచట నున్న బద్ధానురక్తితోఁ, నచట మేము నుందు మహరహంబు
గాన మీరు ధరకుఁ గమనీయగతి నేగి, మహితభక్తియుక్తి మనుఁడు మిగుల. 17

సీ. భూమండలంబునఁ బుణ్యాలయం బైన, శుద్ధదేశంబున సొంపుదనరఁ
బురములు నిర్మించి వరరత్నహాటక, వివిధగేహంబుల విక్రమించి
వాణిజ్యకృషివృద్ధి పర్యగోరక్షణ, జీవనభంగులఁ జెన్ను మిగిలి
సంతతవిశ్రాణసంపత్ప్రదావాస, బహువైభవంబులఁ బ్రబలు లగుచు

తే. మమ్ము భక్తిని సేవించి మనుఁడు మీరు, నగరులను పేరఁ బాత్రలో నెగడుఁ దెలమి
మేము నగరేశ్వరఖ్యాతి మించి మిమ్ము, ఘనతఁ బాలింతు మేవేళఁ గరుణతోడ.

వ. అనుచు నప్పరమేశ్వరుండు బ్రహ్మస్థానస్థాయంబునకుఁ బరమేష్ఠియు సకలవస్తు
నిర్మాణంబునకు విశ్వకర్మయు నఖిలధర్మవ్యవహారాధ్యక్షంబులను ధనదుండును మీకు
సహాయం బగునట్లు చేసెదము మీరు నందికేశ్వరుకర్ణరంధ్రమార్గంబునం బ్రవేశించి
వెడలి భూలోకంబునకుం జనుం డని యానతిచ్చిన వైశ్యవరు లప్పుడు. 19

వైశ్యవరులు భూలోకంబున కరుగుదెంచుట.

క. గోకర్ణరంధ్రపథమున, గోకర్ణాభరణునాజ్ఞఁ గుశలయమునకున్
గోకర్ణజు లటు గదలిరి, గోకర్ణేశుండు బ్రహ్మఁ గూర్మిం బలికెన్. 20

గీ. నీవు నిత్యమహిమ నిపుణత్వమున మించి, విశ్వకర్మధనదవిభులు గొలువఁ
బుష్పకంబు నెక్కి పొలుపార వైశ్యుల, భువికిఁ గొనుచుఁ జనుము బుధులు పొగడ.

వ. అనిన బ్రహ్మదేవుండు మహాప్రసాదం బని తదాజ్ఞావిశేషంబున. 22

సీ. మహితహాటకరత్న మహనీయకుట్టిమ, ప్రాకారతోరణప్రబల మగుచు
వజ్రగోమేధిక వైదూర్యమణిశిల, ముక్తాఫలశ్రీసమూహ మగుచు
వివిధాద్భుతాపాది విపులవాతాయన, ఘనకుటీసౌందర్యకలిత మగుచు
సంగీతశృంగారసంగరంగోజ్జ్వల, కాంచన మయరత్నకలిత మగుచు.

తే. మహిమచే మించి దేదీప్యమాన మగుచు, నున్న పుష్పక మందున్న యారుజాలను
నిలుపుకొని వచ్చి ధాత్రికి నరుదెంచె, భవుఁడుఁ దక్కిన్నయు నస్థపతియుఁ గలున.

పర్వతద్వీపనదీనదవిస్తారవర్ణనము.

మ. ఇలలో నేఁబదియాఱుదేశములలో నేపారునంధ్రస్థలిం
జెలువొందు న్నవఖండసారము మహాశ్రీగౌతమీవాహినీ
ఫలితానేకపదార్థభూమి వరఁగుం బ్రాగ్వారిభాగంబునన్
జలధిప్రాంతమునందు నొక్కసరసీసారంబు తీరంబునన్. 24

వ. పుష్పకంబు డిగ్గి భారతీవల్లభుండును విశ్వకర్మయుఁ గుబేరుండును వైశ్యసంఘంబు
లును నత్యంతకుతూహలస్వాంతులై పదాఱువన్నెపసిండి యిక్కల చొక్కంబు

లై బిసకిసలయస్థలీరభసంబు లగుహంసంబులు పద్మినీకుచద్వయప్రాయంబు లగు చక్రవాకంబులును మహాజలచరంబు లగుమకరంబులును బరిభ్రమణవిభ్రాజితచ్ఛవిజితంబు లగురాజీవంబులుం గలిగి కావుల కింపగుచెలువు గావింప నింపొదవు నక్కొలనివలన వివిధాశ్చర్యంబులు గనుంగొనుచుఁ దన్మధ్యస్థలంబున. 25

చ. కమలిని నేకనాళమునఁ గాంచనదీధితు లుల్లసిల్లుచు
న్విమలము లైనపువ్వులు వేడ్కఁ ద్రయంబటు గానవచ్చినం
దమకము నొంది చిత్తమని తద్వణిగన్వయనాథు లబ్బునం
గమలజ యీవిధం బయినకారణ మే మిది యానతీఁదగున్. 26

వ. అని పరమేష్ఠిని నీపితామహుం డడిగె ననినవిని యబ్బాలనగరంబువారలు సాలంకాయనమహామునీంద్రున కిట్లనిరి. మహాత్మా! యిమ్మహాప్రాదం బేమునీశ్వరతపఃప్రభావంబున నగాధోదకంబును నతివిస్తీర్ణంబును నత్యద్భుతంబును నయ్యె నది యటుండఁగాక మాపూర్వులు కైలాసంబుననుండి భూలోకంబునకు వచ్చి రనియాన తిచ్చితిరి కైలాసంబు లెన్ని యేయేభూధరంబులు గనుంగొనిరి భాగీరథీప్రవాహంబు లెన్ని నగంబులలో నేనగంబునకుఁ బర్వతరాజనామధేయంబు గలిగె నీసందేహంబు దొలంగ నానతీవలయు నని యడిగిన వారల కమ్మునివరుం డు చెప్పందొడంగె. భూలోకంబునకు ముప్పదిరెండుకోట్ల యోజనంబులపొడవు పరాత్పరుం డగుశివుండు వసియించుకైలాసంబు కర్బురనగంబుమీఁదను ద్రిమూర్తులపురంబులలో నొక్కటి కైలాసంబు మేరువునకుఁ బశ్చిమంబునఁ గైలాసం బనంబరంగిన దొక్కటియు నీతెఱంగున మూఁడుకైలాసంబులు గలవు భాగీరథీనదులు సహస్రంబులు బ్రహ్మలోకంబున నుండి సితకేసరకుధరంబునకు లంఘించి యచ్చటనుండి గంధమాదనపర్వతంబుపైం బడి యిలావృతకింపురుషవర్షంబుల కడగల్గి భద్రాశ్వవర్షంబునకు వచ్చి హిమవత్పర్వతవిదారణం బొనరించి యచ్చట మోక్షద్వారం బనం బ్రఖ్యాతిం గాంచి దక్షిణముఖం బై వరణ అసి సరయువు లనునదుల నతిక్రమించి వచ్చి యమునాసరస్వతీపుణ్యనదులం గలసి త్రివేణీసంగమం బనం బరఁగి యచ్చటనుండి తూర్పుజలనిధిని సహస్రముఖంబులై కలసిన భాగీరథీప్రవాహమహిమం బిది యని వినిపించిన వారును మహానందభరితు లై పుణ్యకుధరంబులానతిం డనిన వినుం డని ముని చెప్పందొడంగె ప్రాక్పశ్చిమసముద్రంబుల నంటి లక్షయోజనంబులనిడుపు గలిగి సపాదలక్షకుధరంబులలో పేరుపడి నెగడినట్టి హిమవన్నగంబును నిషధమహీంధ్రంబును వింధ్యభూధరంబును మాల్యవంతంబును పారియాత్రంబును గంధమాదనంబును హేమకూటంబు ననంబడుసప్తకులపర్వతంబులు దధిక్షీరజలనిధిమధ్యంబున మానసోత్తరం బనుకుధరంబుమీఁద నింద్రాగ్నియమనైరృతి వరుణవాయుకుబేరేశానపురంబులు గలవు మేరువున కూర్ధ్వభాగం

బున నధోభాగంబునఁ బదునాలుగులోకంబులు నుండు నీధరణీధరంబులలో మేరువు సమధికంబు. వీనియావల నన్నింటి నాక్రమించినచక్రవాళపర్వతంబు గలదు వీనియన్నిటియందు హిమవంతంబు ప్రఖ్యాతి గాంచె ననిన విని యమ్మహామునిశేఖరునకు బాలనగరంబు లిట్లనిరి. హిమవన్నగంబున కేమినిమిత్తంబున నాధిక్యంబు గలిగె ననిన వారలకు నమ్ముని యిట్లనియె. తుహినభూధరంబు దేవకార్యంబునకు హితంబాచరించెఁ గావున ఖ్యాతివహించె ననిన విని యాకథ యానతీవలయు ననిన నమ్ముని వారల కిట్లనియె.

హిమవత్పర్వతమహిమానువర్ణనము.

మ. కలఁ డత్యుత్తముఁ డుత్తరక్షితిదెసం గైలాసవాసోన్నతుం
డలఘూద్యద్గుణదేవతాత్ముఁ డగునీహారాచలాధీశ్వరుం
డలరుం ధాత్రికి మానదండ మనఁగా నవ్యాహతఖ్యాతిసాం
పులఁ బూర్వాపరసంధిసింధుల మహాపూర్ణాంగుఁడై యెప్పుడున్. 28

క. అక్షయరత్నోత్పత్తికి, దక్షుం డగునతనిసొంపు దనరంగ హిమం
బక్షయ మగుటైందనకళ, లక్షణ మలరం గరంగి లఘువగుభంగిన్. 29

క. ధరఁ దాల్పఁజాలు ననియును, గరముగ యజ్ఞాంగవస్తుకారణ మనియుం
బరికించి శైలరాజ్యము, నరుదుగ యజ్ఞాంగఫలము నజుఁ డిచ్చెన్. 30

మ. హిమవంతుం డచలేశ్వరుం డగుమహాహృద్యోన్నతప్రాప్తితో
సుమహత్వప్రతిభాస్వభావమహితస్ఫూర్తిప్రతాపప్రభా
సమజాసిద్ధవిహారకందరకుటీసర్వౌషధీకల్పక
ద్రుమకామస్థితకామధేనుకనకోరుస్వర్ణణిశ్రేణిచేన్. 31

శా. కాంతారత్నము భక్తవత్సల జగత్కల్యాణి రుద్రాణి వే
దాంతార్థస్మృతితత్త్వనిశ్చితకృపావ్యాసంగచిత్తాబ్జ నే
కాంతస్థానమున న్మహానియతుఁడై యాత్మప్రజాప్రార్థన
స్వాంతుం డై మదిలోఁ దలంచుచుఁ దపోవర్ధిష్ణుఁ డైనంతటన్. 32

పార్వతీపరమేశ్వరులు తపంబు సలుపుట.

క. లీలన్ హిమగిరినాయకు, పాలిటఁ గృపగల్గి పాలపాపయుఁ బోలెన్
మేలై శర్వాణి నవీ, నాలసగతితోఁ బ్రసన్న యయ్యెం గడఁకన్. 33

వ. అంత నప్పార్వతియు లబ్ధోదయయై చంద్రరేఖయుంబోలె దినదినప్రవర్ధమానయగుచు సిద్ధసాధ్యనికాయంబులు గొలువఁ జెలువు మిగిలియున్నసమయంబున.

చ. తొడుగనిభూషణంబు తనుతుష్టికి సమ్మదకారణంబు సొం
పడరెడు చిత్తజాతకలితాపఘనప్రసవంబు మేలుసం

పడ మగు మార్దవంబు కృతభావవిధానమనోజ్ఞభంగితోఁ
బెడఁగగు జవ్వనంబు దగు పెంపునఁ బార్వతి యుండె నింపుగాన్. 35

వ. వినుతవిశేషమై తగినవీథుల నిర్ఝరకేళిఁ దేలుచున్
ఘనమృగనాభిగంధములఁ గప్పునిగాడ్పులు చల్ల చల్లనై
తనరిన శైలరాజసుత ధామమహాస్థలియందుఁ దన్నుఁదాఁ
గనుఁగొను వేడ్కనందె శితికంఠుఁ డుపక్రమవిక్రమోన్నతిన్. 36

వ. తదనంతరంబ పరమజ్ఞానవంతుం డగుహిమవంతుండు సఖీసమేత యగుపార్వతిని పరమేశ్వరునకు శుశ్రూషావిశేషంబు లొనరింప నియోగించిన సంతోషితస్వాంత యగుచు ననేకప్రకారభయభక్తియుక్తహృదయారవింద యై యమ్మహాదేవు నుపచరించుచున్న సమయంబున. 37

ఉ. తారకదానవుండు భుజదర్పమెలర్ప జగత్త్రయంబు సం
హారము సేయఁబూనినభయంబున బెగ్గిరి యింద్రముఖ్యబృం
దారకు లబ్జసంభవుని డగ్గఱి మ్రొక్కుచు సంస్తుతించి వి
స్తారనిజోగ్రబాధలు పదంపడి సర్వము విన్నవించినన్. 38

వ. వినిపద్మాసనుండును బద్మామనోహరుని మనంబున నిలుపుకొని యాదానవుండు షణ్ముఖునిచేతం గాని హతుండు గాఁడని దివ్యదృష్టి నెఱింగి వారల కిట్లనియె.

క, హరునకు శైలతనూజకుఁ, బరువడి జన్మించునతనిబాహాటోప
స్ఫురణం దారకుఁ డడఁగును, మరుచేఁ దద్యోగవిధము మానుగఁ గల్గున్. 40

వ. అని కమలగర్భుం డానతిచ్చిన విని సర్వదేవతాసహితుండై యాఖండలుండు నిజపురంబునకరుగుదెంచి యప్సరోగణంబులు గొలువ సుఖాసీనుండై పేరోలగం బుండి సురాచార్యు రావించి యతనికిఁ దమవృత్తాంతం బెఱింగించినవాఁడై సుమశరు రావించిన. 41

మన్మథుండు శివతపోభంగంబునకై వచ్చుట.

ఆ. చిలుకతేజి నెక్కి చెఱకువింగిణి పుష్ప, శరధి సంధిలంగ సరసగతుల
రతివసంతు లలర రథసంబు పెంపున, మనసిజుండు వచ్చె మహిమ మెఱయ. 42

క. వచ్చిన సురపతిఁ గనుఁగొని, యచ్చపుఁగృపతోడఁ జూచి యర్ధాసన మీ
వచ్చిన మ్రొక్కుడు నతఁడుం, జెచ్చెర నేకాంత మాడఁ జేయమఁ బలికెన్. 43

మ. త్రిదశాధీశ్వర జంభభంజన భవద్దివ్యత్పదాంభోజము
ల్మదమందం గనుఁగొంటి నంచితకృపాముఖ్యుండ నై మించితి
న్మది నూహించినకార్య మెద్ది నను నేమాడ్కిం దలంపయ్యెనో
యిదె కొల్వం బనివింటిఁ జేతు నిఁక నేనేయానతైనం దగన్. 44

క. నీపదము గోరి యెవ్వఁడు, తాపసుఁడై నియతభంగిఁ దప మొనరించుం
గోపప్రస్ఫురితాధర, కోపనలం బట్టి వారిఁ గ్రొవ్వడఁగింతున్. 45

మ. తగునీనిత్యకృపావిశేషమహిమన్ ధన్యుండ నా కిప్పుడీ
జగతిన్ సాటివసంతుఁ డొక్కసఖుఁడుం జాలు న్సహాయంబుగా
నొగిఁ బుష్పాస్త్రము లిక్షుచాపమును నేనున్ జృంభణం గూర్చి వే
తెగి తూలింతుఁ బినాకితాల్మియును నాదీప్తుల్ ప్రకాశింపఁగాన్. 46

క. అనునామన్మథుపల్కులు, విని మనమున సంతసిల్లి వేగ సుమాయు
క్తునిఁగా నప్పరమేశ్వరు, నని సాధింపుము మదర్థ మని హరి పలుకన్. 47

గీ. అట్లకాక యనుచు నాజ్ఞావిశేషంబు
శిరమునందుఁ దాల్చి చెలువు దనరఁ
గణఁగి కొంతమేర కినుకతోఁ జనఁజన
మతి గలంగుచు రతి మదను కనియె. 48

శా. జిష్ణుం డానతి యిచ్చె నంచు మదిలోఁ జింతింప కిట్లేగిన
న్విష్ణుప్రీతియుఁ గాదు పుష్పశరముల్ త్ర్యక్షాగ్నిభస్మీభవ
ద్విష్ణుం డైన మహేశు నొంపఁ గలవా ధీశక్తి నూహించి తే
యుష్మత్పంబునఁ గట్టవచ్చునె మదవ్యాధోగ్రవేదండమున్. 49

వ. అని యనేకభంగుల వాచాకౌశలంబున మరుండు జయంబు గోరి నయంబుగా బల్కిన నారతిపలుకులు చులుకనగాఁ దలంచి కినుకవొడమినమనంబున వినక తనపతికార్యంబు నిశ్చయంబుగా నవలంబింపవలయు నని యెట్టకేలకు నొడంబడఁ బలికి వసంతుం జూచి మనబలంబుల సన్నాహం బొనరించి శుకస్యందనం బతిత్వరితగతిం దెమ్మనిన నట్లు చేయుడు నతనుండు విజృంభించుసమయంబున. 50

మ. పగిలెం దాపసధైర్యదుర్గములు కంపంబందెఁ బాంథావళుల్
వగలం దూలె వియోగినీజనమనోవర్ధిష్ణువర్గంబు వే
చిగురెత్తెన్ హిమశైలనాయకవనశ్రేణీతతు ల్పిక్కిలిన్
దిగులొందెం జెదరెం గలంగెఁ దగఁ దన్వీపూరుషస్వాంతముల్. 51

వ. అని సాలంకాయనముని యానతిచ్చిన తరువాతివృత్తాంతం బెట్లయ్యె ననవైశ్యబుషు లడుగుటయు. 52

ఉ. సామజవైరివిక్రములు సంపదనందనపౌరసార్గ్రహ
శ్రీమహిమాభిరామఘనశీలురు పండితవర్గపాలకుల్
స్వామిజనార్దనాంఘ్రిపదసారసమత్తమధువ్రతంబు లా
శామహనీయకీర్తిఘను లర్యులు వైశ్యవరేణ్యు లిమ్మహిన్. 53

మాలిని. మధురమృదులవాచామంజులశ్రీవిచారుల్
బుధనుతగుణశీలుల్ పూర్ణసంపత్ప్రకారుల్
మధురిపుపదభక్తుల్ మంగళాచారసక్తుల్
విధురుచిదరహాసుల్ వేద్య పెన్గొండవాసుల్. 54

గద్య. ఇది శ్రీసరస్వతీచరణసరసీరుహమకరందనిష్యందసందోహమాధురీధురీణమధుకరాయమాణమానసరసకవితావిలాసబొల్లనాచార్యపుత్ర భాస్కరాచార్యనామధేయప్రణీతం బైనవైశ్యపురాణంబునందు శివునికటాక్షంబున వైశ్యులు కైలాసంబున సంచరించుటయుఁ జిత్రకేతుం డనుగంధర్వుండు వైశ్యులశపించుటయు వైశ్యు లతనికిఁ బ్రతిశాపం బిచ్చుటయు వైశ్యులు భూలోకంబున కరుగుదెంచుటయుఁ బర్వతద్వీపనదీనదవిస్తారవర్ణనంబును హిమశైలోత్కర్షయుఁ బార్వతీపరమేశ్వరులతపోమహిమయుఁ దారకాసురబాధాకథనంబును మదనుండు పరమేశుతపంబు చెఱచుటకై వచ్చుటయు ననుకథలం గలది తృతీయాశ్వాసము.

శ్రీగణేశాయనమః.

శ్రీశారదాంబాయైనమః.

శ్రీ వైశ్యపురాణము.

చతుర్థాశ్వాసము.

రామామణిహృదయాం
భోరుహభాసురమురారిభూనుతపాద
శ్రీరాజవరులు లోల
న్నారీమన్మథులు బాలనగరప్రవరుల్. 1

వ. ఆకర్ణింపుఁడు సాలంకాయనమునీంద్రుండు వైశ్యఋషుల కిట్లని చెప్పిన. 2

ఉ. ఆర్యమవర్య యిట్లనుచు నామునితోడను బల్కె రామహా
ధైర్యమహార్యగహ్వరముదగ్రతఁ జని యంత మాఱుఁ డే
కార్య మొనర్చె వేగ వినఁగావలె నానతియి మ్మటన్నఁ జా
తుర్యము మీఱఁ బల్కెను గుతూహలవృత్తిని దేవె లోల్కఁగన్. 3

క. వినుఁ డని పల్కెను మాఱుం, డనుమానము మనములోన నత్యుగ్రమై
పెనుచుచు ముప్పిరిగొనఁగాఁ, జని గౌరీభర్గు లున్నచక్కికిఁ జెలువన్. 4

ఉ. విద్రుతపత్రసత్త్వవనవీథిఁ గనుంగొనె భర్గు దేవదా
రుద్రుమవేదికన్ భయదరూపమృగాజినవర్మవాసునిన్
శాద్రభుజంగరాడ్వలయరమ్యకపర్దుఁ ద్రినేత్రశోభితున్
భద్రసముద్రయోగజయభాస్వరముద్రుని నాదిరుద్రునిన్. 5

వ. అంత నక్కంతుండు సంతోషితస్వాంతుండు గాక ఓట్టులికిపడి నట్టేటఁ బుట్టి మునింగినభంగి నిట్టట్టు తొలంగరాక కిట్టునట నున్న యక్కంటికి జక్కటిచాయ నుండనోపక యోసరిల్లి యుల్లంబు జల్లనఁ గరపల్లవంబులు జల్లనై సొంపొదవు పొదరింట్లఁ దూఱి నేదదేఱు సమయంబున నంటికయుఁ బంటినకేల్కఁ దర్పంబకున కంబుజంబుల నభిరామంబగుదామంబు సమర్పించుచున్నయెడ. 6

క. ఆసందునఁ బుష్పాస్త్రుఁడు, వేసూటిగ నాటఁ జెఱకువింటను దంటై
భాసురగతి శివుధైర్యము, నాసించి మనోజుఁ డేసె నద్భుతభంగిన్. 7

వ. అప్పుడు. 8

గీ. శివుఁడు గిరిజమోము చెలువంబుఁ దగఁ జూచె, శివుని శివయుఁ జూచి సిగ్గువడఁగ
హరుఁడు వటకుమున్న యాత్మసత్వంబును, దాల్మి నూలుకొలిపెఁ దత్క్షణంబ. 9

వ. శివుండుతపోవిఘ్నకారణం బెఱింగియత్యుగ్రకోపంబున. 10

—— మన్మథుఁ డీశ్వరునిచే దహింపఁబడుట. ——

లయగ్రాహి.—
ఫాలశిఖిలోచనపుజ్వాలలు రయంబున విశాలముగ మిణుఁగురులు రాలి దివిఁ గ్రాలన్
దీలువడి తొట్టి లయకాలఘనమహాశనులు ప్రేలిపడి తాఁకుగతి జాలి దనుదాఁకన్
గాలె మరుఁ డంతటను గోటపడి దేవతలు కాలగళ కాలహర చాలు శరణన్నన్
తూలగతి నాపదను దూలును మహాభయతఁ దేలి రతిమూర్ఛుకొని సోలి ధరఁ గూలెన్.

క. హరుఁ డన్నంతట నందీశ్వరభృంగిరిటప్రముఖ్యసర్వగణంబుల్
వరజయఘోషము లులియఁగఁ, గరముగఁ గైలాసగిరికిఁ గడఁకం జనిరొగిన్. 12

వ. అంతటఁ గొంతతడవున కారతీకాంత చింతాక్రాంత యగుననసరంబున వసంతుండు
తెలిపినఁ దెలిసి గద్గదస్వరంబున. 13

క. చిలుకలరథమును జెలువగు,నలరమ్ములుఁ జెఱకువిల్లు నళినీగుణమున్
జలమునఁ బ్రోగై క్రాఁగిన,బలుపగుభస్మంబుఁ జూచి పడఁతుక పలికెన్. 14

—— రతీదేవివిలాపించుట. ——

క. శైవద్రోహము చేసిన, నేవలనఁ బ్రమాద మగుట యెఱుఁగుదు వెఱిఁ గా
కానని దివిజులమాటలు, భావంబునఁ బట్టి యిట్టిపాపం బయ్యెన్. 15

వ. అనుచు ననేకప్రకారంబుల శోకాయత్తచిత్తయై కొంతతడవునకు దీనానన
యగుచు నమ్మహానుభావు నుద్దేశించి యిట్లనియె. 16

క. కరుణాకర శివ శంకర, శరణాగతరక్షణాంక శరణము శరణం
బరుదుగ ద్రోహము చేసితి, మఱియున్ శమియించు రోషమంతయుఁ బెలుచన్.

క. హర గంగాధర కరుణాకర కైలాసేంద్ర వైరిఖండన భక్త
గ్రసికరక్షణ కల్మషహర సురవినుత దయఁ బ్రోవు మభవ పురారీ. 18

వ. అని వినుతించుచు దుఃఖార్ణవమగ్న యై యున్నరతి కాకాశవాణి యిట్లనియె. 19

గీ. భర్గుకోపభంగిఁ బొట్టెల్లె నింతెయు, దుఃఖముడుగు మింత తూలనేల
ఘనుఁడు శివుఁడు వేగ మనసిజు బ్రదికింప, నమ్మువాఁడు నమ్ము వనజనయన. 20

వ. అనిన రతీకాంత శోకంబుడిగి తదేకనిష్ఠాగరిష్ఠయై శివునిరాక కెదురుచూచుచున్న
సమయంబున. 21

క. వనజభవుం డింద్రుండును, మనసిజసతినుతికి మానిమండలి గొలువన్
గనికరమున వే శర్వుఁడు, వనితామణికడకు వచ్చె వాత్సల్యమునన్. 22

వ. ఇట్లువచ్చినశివుం గనుంగొని ప్రణమిల్లి దీన యగుచు నుతియించి రతీదేవి యమ్మ
హాత్మున కిట్లనియె. 23

క. ఆచక్రవాళిమధ్యధ, రాచక్రములోన భర్గ రక్షించు పరున్
ఖేచరు లెంచగ నిను, నాచంద్రార్కముగఁ గీర్తి యలరున్ ధాత్రిన్. 24

వ. మఱియును శర్వ సర్వజ్ఞ సర్వేశ్వరా త్రిపురాంతకా యని యనేకవిధంబుల
స్తుతియించిన రతీదేవిని గరుణించి శివుం డిట్లనియె. 25

గీ. ఏడ్వకేడ్వ కబల యీరేడుజగముల, వినుతికెను మెచ్చి మునులఁ గూడి
వచ్చినాఁడ నిప్పు డిచ్చెద నీప్రాణ, నాయకునను నాము నాయకముగ. 26

—— ఈశ్వరానుగ్రహంబున మన్మథుండు జీవించుట. ——

వ. అని మఱియు. 27

చ. హరుఁడు కృపావిశేషమహిమాస్పదుఁడై సురరాజరాజవా
క్పరిణతచిత్తవృత్తిపరిపాటి మనోజుఁ బ్రతిష్ఠ సేసి సొం
పరుదుగఁ బ్రాణవంతునిగ నద్భుతసత్వసమేతుఁ గాగ నిం
పరుదుగ సర్వమాన్యునిగ నర్థిఁ బాలన చేసి నిల్పినన్. 28

గీ. చిలుకరథము నెక్కి చెఱకుసింగిణిఁ బుష్ప, శరములు ధరియించి చతురగతుల
రతివసంతు లలర రమణమై వర్ధిల్ల, శివుపదాబ్జయుగముఁ జేరి మ్రొక్కె. 29

వ. నిలిచిన వారిం గనుంగొని కరుణాయత్తచిత్తుండై మన్మథుని దీర్ఘాయుష్మంతుగా
ననుగ్రహించి శివుం డంతర్ధానంబు చేసె నని సాలంకాయనముని వైశ్యఋషుల
కుం జెప్పిన విని వారలు వందనంబు లాచరించి యవ్వలికథ యెఱింగింపు మనిన
వారల కమ్మునివరుం డిట్లనియె. 30

క. మదనునిచేతకు నప్పుడు, మదనారాతియుఁ గలంగి మానినివహముల్
ముదమందఁగఁ గైలాసము, సదనమునకుఁ జేరి మిగులఁ జెలఁగిత్తుండై. 31

గీ. అమ్మహాదేవుఁ డారీతి నరిగినపుడు
మంచుగుబ్బలికూఁతురు మదిఁ గలంగి
చెలులఁ గికురించి తిరుగంగఁ దెలియరైరి
తెలియరేకున్న వారు నద్దేవిఁ జూచి. 32

పార్వతి తపం బాచరించుట.

వ. అమ్మహాదేవి తలిదండ్రులు సనుదెంచినం గని నిజవాంఛితం బెఱింగించి వారియనుమతంబున సఖీసహితయై వనంబున కరిగి ఘోరం బగుతపంబు సేయుచున్నఁ బెద్దకాలంబునకు నీశ్వరుండు ప్రసన్నుండై రూపాంతరంబు దాల్చి. 33

సీ. బంగారుతీఁగెలు బాగుగాఁ బెనిచిన, ముప్పిరిగొని యొప్పుముంజిఁ జుట్టి
చెంగావినునుగెంపు శృంగార మలరిన, గట్టికౌపీనంబు కడఁకఁ జుట్టి
దగదగ యనిమించి దట్టమై తనరిన, పసిఁడిజందెము క్రొత్తబాగు దనర
నమితతేజస్స్ఫూర్తి నధికమై వెలసిన, కృష్ణాజినము మేనఁ గీలుకొనఁగ
తే. భూతిరుద్రాక్షలు ధరించి పొలుపు మిగులఁ, జారుదండకమండలుధారి యగుచుఁ
గపటవటువేషభావంబు గడలుకొనఁగ, శంకరుఁడు వచ్చెమిగుల నాశ్చర్య మెసఁగ.

క. వచ్చినఁ గనుఁగొని పార్వతి, యచ్చపుభయభక్తు లలర నర్ఘ్యాదివిధుల్
చెచ్చెర నొనరించిన మది, మెచ్చుచు నట విశ్రమించి మెల్లనఁ బలికెన్. 35

గీ. తగినపురుషుఁ గూర్చి తప మొనర్చెదవేని, దగును దపము నీకుఁ దథ్య మరయఁ
దృణము వెదకఁ జనరు మణులనె వెదకుదు, రనఁగ జగతి వినవె యబలనీవు. 36

క. తరుణీ మృదులశరీరవు, భర మగునతిఘోరతపము భామలకేలా
వరయౌవనసమయంబునఁ, గరమున భోగించుకంటెఁ గలవే తపముల్. 37

వ. అనిచెప్పిన వటువునకు గిరిజ యిట్లనియె. 38

గీ. తపము చేయుచున్నఁ దగినట్టిపురుషుండు, గలుగునే సతులకు ఘనమునీంద్ర
శివుఁడు ప్రాణవిభుఁడు శివభక్తి సులభుండు, పరఁగ నతఁడు నాకుఁ బ్రాణవిభుఁడు.

వ. అనిన నమ్మహాదేవుం డంబిక కిట్లనియె. 40

గీ. శంభుఁ డన్యయుండు సంగంబు లొల్లఁడు, నిస్పృహుండు హృదయనిశ్చలుండు
మదనసంహారుండు మహోగ్రనేత్రుండు, సాధ్యుఁ డనఁగరాదు చాలుఁ దపము.

సీ. కుల మిట్టి దనరాదు గుణవంతుఁ డనరాదు, పుట్టు వెన్నఁడు లేనిభూతవిభుఁడు
శాంతాత్ముఁ డనరాదు సౌందర్యమా లేదు, విషము కుత్తుకనుండు వీతదయుఁడు
పాణిస్థలంబున బ్రహ్మకపాలంబుఁ, బట్టి భిక్షం బెత్తు భాగ్యమూర్తి
కట్టఁ గోకయు లేనిఘనసంపదాఢ్యుండు, మూఁడుకన్నులవాఁడు ముసుక తబిసి
తే. ముసలియెద్దెక్కువేదురుమోమువాఁడు, పునుకపేరులు గళమునఁ బూర్ణమైన
వేషధారిని బతియన వెఱుగుపడుచు, జనులు హాస్యంబు సేయరే జలజనయన. 42

వ. అని యనేకప్రకారంబుల నీశ్వరుఁ డూషించిన నప్పార్వతి కర్ణపుటంబులు మూసికొని నమశ్శివాయ యనుచు నవ్వటువును వారింపుం డనుచుఁ దనసఖులకు సంజ్ఞ చేసిన నతం డచ్చటనుండక చని. 43

సీ. నందికేశ్వరు నెక్కి నటన సొంపారంగ, నాగభూషణములు నవ్యముగను
వ్యాఘ్రాజినాంశుకవ్యక్తి సొంపారంగఁ, బాణిపద్మంబులఁ బరఁగు పరము
నభయంబు శూలంబు నద్భుతడమరువును, విలసిల్ల శృంగారవిభవ మెసఁగఁ
జంద్రకళాజాత సౌందర్యమొప్పార, నమితతేజస్స్ఫూర్తి నపహసింప
తే. దివ్యవిభ్రమకాంతులు తేజరిల్లి, నిఖిలభూషణలాంఛన నియతుఁ డగుచుఁ
బ్రమథతతిగొల్వ నెంతయుఁ బ్రమద మెసఁగ, హరుఁడుగిరిజకుఁ బ్రత్యక్షమయ్యె నంత.

వ. అయ్యవసరంబున నప్పార్వతీకాంత మహాదేవుని గనుఁగొని పరమసంతోషంబున నిట్లని వినుతించె. 45

క. జయజయ విశ్వాధీశ్వర, జయజయ సర్వజ్ఞ భర్గ శాశ్వతమూర్తీ
జయజయ శంకర పాలయ, జయజయ విశ్వప్రకాశ శర్వ నమస్తే. 46

వ. అనుచుఁ బ్రణమిల్లిన. 47

చ. వినుతు లొనర్పఁగా వినుచు విశ్వగురుండు సదాశివుం డను
న్వనజదళాక్షి పార్వతి భవద్ఘననిత్యతపోనిరూఢికిన్
మనమున సంతసించితిని మత్పటుమూర్తి విశేషలీలని
వనిశము నర్ధభాగమున నత్యనురక్తి వసింపు మింపుగాన్. 48

వ. అని పలికి సబహుమానంబుగా నంబికను దనకరాంబుజంబునం జేరం బిలిచినఁ బరమానందంబు నొందుచు నప్పార్వతి లజ్జాతిశయంబునఁ బ్రణామపూర్వకంబుగఁ గృతాంజలియై మదీప్సితం బెఱింగిన సర్వజ్ఞుండవు నీకు విన్నవింపం బనిలేదైనను మదీయజనకుం డైనహిమగిరిం బ్రార్థించి నన్నుఁ గల్యాణం బవధరించి యనంతరంబ తోడ్కొని కైలాసంబునకు విచ్చేయుఁడనిన శివుం డొడంబడి యట్లసేయంగలవాఁడ నని నిజస్థానంబున కరిగె నంతఁ బార్వతియు సఖీజనసహితయై నిజనివాసంబునకుం జనియె నంత నిక్కడ. 49

క. ఆరీతి గౌరితోడను, నోరూరఁగ విన్నమాట నువ్విళ్లూరన్
పేరోలగమై కొలువునఁ, దారాద్రివిభుఁడు మౌనితండముఁ బిలిచెన్. 50

వ. అట్లు పిలిచిన మహాప్రసాదం బని వారలు వచ్చినం గనుఁగొని. 51

గీ. భర్గుఁ డపుడు తనకుఁ బార్వతీకన్యను, మహిమ మిగులఁ బెండ్లిమాట లాడ
సప్తఋషులఁ బంపె సంభ్రమం బేపార, శుభమనోరథంబు సొంపు దనర. 52

శా. ఆరీతిం జని యంత నమ్మునులు నీహారాద్రికిన్ వేగ సొం
పార న్వచ్చుచుఁ గాంచి రభ్రమున గంగాంభఃప్రఘోషోన్నత
స్ఫారోత్తుంగతరంగసంకులమహాచాతుర్యముల్ మిక్కుటం
పారం బర్వెడిఁ బర్వఁగాఁ గదలి రాయాకాశమార్గంబునన్. 53

మ. పరమోత్సాహముతోడ వచ్చుచును సొంపై యున్న యయ్యద్రిఁ జే
రిరి చేరంగను నన్నగాధిపుఁడు వారిన్ వేడ్కఁ దోడ్కొంచుఁ బెం
పరు ధారన్ నిజమందిరంబుకడ వింతై యున్న సౌధంబుద
గ్గఱ సింహాసనచక్రమధ్యమున బంగారంపు టీరంబునన్. 54

క. మించినభక్తిని వారల, నుంచుచును గిరీంద్రుఁ డనియె నోహో భాగ్యం
బంచితముగ ఫలియించె ను, దంచితముగ ననుచు వారి నందఱ వరసెన్. 55

గీ. అర్ఘ్యపాద్యవిధుల నర్చించి వేవేగ, సముచితాసనముల సరస నొసఁగి
మహితశాంతగతి నమస్కారములఁ జేసి, విన్నవించె నధికవినయ మెసఁగ. 56

ఉ. మీరు మహానుభావులరు మీకు నసాధ్యము లేద యెచ్చటన్
భూరికృపావిశేషమునఁ బుణ్యునిగా నను గారవించి మీ
రారయవచ్చినారు దయ నానతియిం డది యిష్టమెయ్యదో
నేరుపుతో నొనర్చెదను నిశ్చలభక్తిదయానురక్తులన్. 57

వ. అనిన నగ్గిరిసార్వభౌమునకు నమ్మహామును లిట్లనిరి. 58

శా. కైలాసాచలవాసుఁ డూర్జితమహాకారుణ్యపుణ్యుండు నా
ఫాలాక్షుం డకలంకుఁ డర్ధపసఖభ్రాజిష్ణుఁ డుద్యత్కళా
శ్రీలావణ్యుఁడు నైనయీశ్వరునకుం జెన్నొంద మీపార్వతిన్
వాలాయంబుగ నిచ్చి కీర్తిమహిమ న్వర్ధిల్లు మశ్రాంతమున్. 59

వ. అనిన విని యమ్మహీధరవల్లభుండు సంతసిల్లి నిజభార్యాయుక్తుండై యింతకంటె మనకు భాగ్యం బెయ్యది యని యమ్మహేశునకుం దనతనయ నిచ్చుట కియకొనియె నంత నమ్మహర్షు లానందంబు నొంది కైలాసంబున కరిగి తద్వృత్తాంతం బంతయు సదాశివునకు విన్నవించిన సంతసిల్లి యమ్మహాదేవుండు నందికేశ్వరు నవలోకించి వైవాహికోచితద్రవ్యంబులు సంపాదింపు మనిన నతం డట్లసేయ నుద్యోగించె నిక్కడ హిమవంతుండు నిజపురంబు విచిత్రంబు సేయించి నిజకుమారీవివాహోచితసకలసామగ్రిసంపాదన ప్రయత్ననిశ్చయుం డయ్యె నంత. 60

శా. శ్రీనందీశ్వరుఁ డర్థిఁ గూర్చ విలసచ్ఛృంగారభంగీమహా
స్వానందప్రమథాధినాథులు నిజాహంకారము ల్మీఱంగా
నానావాహనవాహితాత్ము లగుచున్ నాగేంద్రభూషాంగు లై
యానిత్యప్రభుఁ గొల్చి నిల్చిరి శుభవ్యాసంగ చిహ్నంబులన్. 61

చ. గరుడుని నెక్కి శార్ఙ్గి కడఁకం జను దెంచె రమాసమేతుఁ డై
సురుచిరశంఖచక్రపరిశోభిగదాధరహస్తపంకజ

స్ఫురితగుచిప్రకాశితప్రసిద్ధపురందరనీలదేహుఁ డై
పరమమునీంద్రసంఘము లపారము గొల్వఁగ శంభుపెండ్లికిన్. 62

వ. తదనంతరంబ సాంగవాహనాయుధశక్తిభూషణశృంగారులై బ్రహ్మాదిదేవతాగణంబును దిక్పాలురును రంభోర్వశీమేనకాద్యప్సరసలును గొలిచి నర్తనంబులు సలుపఁ బంచమహావాద్యంబులు మ్రోయ నందివాహనారూఢుండై వివిధరత్నమయకనకకిరీటకేయూరాదిసమస్తభూషణభూషితుండై చండీశాదిప్రమథులు కైవారంబులు సేయ సదాశివుండు కదలుటయుఁ దద్భారంబునకు ధరాచక్రం బుత్తరంబు గ్రుంగినఁ గుంభసంభవుం గనుంగొని దక్షిణమలయపర్వతంబునఁ దద్భారనిర్వాహణార్థంబు పొమ్మని నియమించి తాను వచ్చునంతకు నిక్కడ హిమవన్మహీధరంబు. 63

ఉ. మేరువు గంధమాదనము మేచకము న్నిషధంబు వింధ్యమున్
వారణచందనాచలశివప్రియరోహణరత్నపుష్పభూ
భారవహాదిశైలములు భాగ్యపరంపర లుల్లసిల్ల మున్
ధీరతఁ గల్పవృక్షసురధేనుసమూహము గొల్వ భక్తితోన్. 64

క. ఎదు రేగుదెంచి శివునకు, ముదమున మ్రొక్కుచును శీతభూభృత్పతి స
మ్మదమునఁ గానుక లొసఁగెను, సదమలనవరత్నకనకసందోహములన్. 65

వ. అప్పు డమ్మహాజనసంకులం బత్యద్భుతం బయ్యె, నంత నమ్మహాదేవుఁ దోడ్కొని వచ్చి నిజమందిరసౌధప్రదేశంబున నునిచె శుభముహూర్తం బాసన్నం బగుటయు. 66

గౌరీకల్యాణము.

శా. కల్యాణోచితసర్వలక్షణకళాకాంతోరుభూషల్ జగ
త్కల్యాణిన్ హిమశైలరాజతనయం గాంతామణిం బార్వతిన్
గల్యాణార్థి వివాహ మయ్యె శివుఁ డాకౌతూహలోత్సాహకృ
త్కల్యాణాధ్వను లుల్లసిల్ల శుభమాకల్పాంతరస్థాయిగాన్. 67

వ. అట్టిమహోత్సవంబున సురలు కుసుమవర్షంబులు గురియించిరి దేవదుందుభినినదంబులు మ్రోసె త్రయస్త్రింశత్కోటిదేవతాగణంబులుం దక్కినసమస్తజనంబులు బరమానందంబుం బొంది యాసమయంబున వేదాంతోపనిషద్వచనంబుల నమ్మహాదేవుని స్తుతియించి రనంతరం బమ్మహీధరనాథుండు సవినయంబుగా సమస్తంబు నీశ్వరునకు సమర్పించినఁ జేకొని పార్వతీసహితుండై సర్వదేవమునిగణంబులు గొలువ నందివాహనారూఢుం డై మహావిభవంబునఁ గైలాసగిరిం జేరి పరమానందంబుం బొందియుండె మఱునాఁడు నానాదిగీశులుం దెచ్చిన కట్నం

బుల పరీక్షాధికారంబునకుఁ గుబేరు నియోగించి మందర హరిసురజ్యేష్ఠులకుఁ
గట్నంబు లిచ్చి యితరజనంబుల కొసంగుటయుఁ గుబేరముఖంబుగా నడచె నంత
మీవారు వచ్చినం జూచి ఘనముం డెటింగి శివున కిట్లనియె. 68

శా. ఊరవ్యుల్పరమేశ నీపదమున న్స్నాహించి నిష్ఠాపరే
ష్టారూఢిం దప మాచరించి కరుణాత్మా ధర్మ నీచిత్త
మె ట్లేరీతి న్నను నట్ల చేయు మన నెంతేప్రొద్దు చింతించి గౌ
రీ[illegible]మాపతి నాయకుం డనియె వారిం జూచి యుప్పొంగుచున్. 69

వ. పరమేశ్వరుండు దరహసితవదనారవిందుండై సమస్తజనంబులు విన నిట్లనియె. 70

క. పరమపదస్థానం బగు, వరకైలాసంబునందు వర్తింపంగా
గురుతీవ్రఖచరచాపం, బిరవుగ నీవైశ్యమునుల కెల్లను గలిగెన్. 71

గీ. అట్టిశాపమహిమ నబ్జభవవచనంబు, తెలిసి వీరి ధాత్రి నెలవుకొలువ
బుద్ధి పుట్టె నాకుఁ బూర్వపురాకృత, కర్మ మెట్టివారుఁ గడపరాదు. 72

క. అనినను విని శివశివశివ, యనుచును వందనము చేసి రందఱు విని యు
ప్వవజభవాదుల కైనను, గని విని తెలియంగరాని కైవల్యంబున్. 73

క. వెరవొప్ప నిచ్చి యిపుడా, ధరణిస్థలి కేగుమనుట దయదప్పుట మీ
చరణయుగవిహితసేవకు, మరగినమా మనను ధరకు మరగదు రుద్రా. 74

వ. అని మీవార లప్పరమేశునకు విన్నవించిన. 75

క. అచ్చటికథ మునుపే మీ, కచ్చుపడం దెలిపి తనిన నామునితోడన్
సచ్చరితు లిట్టు లనిరమ, యచ్చట శివుతోడ నప్పు డాడినమాటన్. 76

గీ. తెలియఁ బల్కి వారు తిరిగి వచ్చెడువేళ, నెచటి నెచటి మహిమ లేమి గనిరి
వినఁగఁ బలుకు సకలవిశ్రుతబహువేద, చయ మెఱింగినట్టి సంయమీంద్ర. 77

వ. అని విన్నవించిన మీవారల కమ్మహాత్ముం డిట్లనియె నట్లుమహాదేవుపాదపద్మంబులు
చిత్తంబున నిడికొని నిర్భీతులై యుట్లనిరి. మహానుభావా భూలోకంబున కరుగు
టకు నూచిత్తంబు లొప్పకయున్నవి. మేము చనుట కోప మనిన నప్పరమేశ్వ
రుండు వారలకిట్లనియె. 78

మ. జగతిం బావనభూస్థలిం బ్రకటితా స్వద్రత్తి లీలోల్లస
న్నగరాష్టాదశపాలనప్రభువులై నానాప్రకారంబులన్
నగరస్వాము లనంగ నుండుఁడు మహానందంబు సంధిల్లఁ దే
నగరేశేశ్వరమూర్తిఁ గైకొని ప్రసన్నత్వంబునం [illegible] 79

వ. అనిన వైశ్యమును లమ్మహాదేవున కిట్లనిరి. 80

గీ. స్వామియాజ్ఞాప్రకారంబు సంతతంబు, శిరమునను దాల్చి యుందుము ధరణిలోన
నెట్టులోర్తుము సకలలోకేశి యైన, సర్వమంగళపాదదర్శనము మాని. 81

వ. అనిన నద్దేవుం డిట్లనియె. 82

క. అనిశము మదీయసంగతి, వనజాంబక గౌరి వింధ్యవాసిని యనుపే
రను నిల్చి మిమ్ముఁ బ్రోచును, ఘనసంపద లిచ్చి యధికకారుణ్యమునన్. 83

క. నియతపౌరిడిన్ సమధిక, శ్రియమున బ్రహ్మాంశభవుఁ డతిమాన్యుఁ డై
జయ మొసఁగి భాస్కరాఖ్యుఁడు, దయతో మీకును బురోహితత్వము చేయున్.

క. కుల మభివృద్ధిగ నీవన, లలరించుచు నలప భాస్కరాఖ్యుండును నై
యిలలో జనియించి ఘన, త్కులసుకన్య మెలఁగు బ్రదుకఁగోరియు నెపుడున్.

వ. అని యానతిచ్చిన మహాప్రసాదం బని మొక్కి వీడ్కొని విష్ణుదేవుని సన్ని
ధికిం జని. 86

శా. ఆనందంబున వైశ్యశేఖరులు సాష్టాంగప్రణామంబులన్
శ్రీనాథుం గరుణావలోకన శుభక్రీడావిహారోన్నతు
న్నానావైభవమణిహర్మ్యుని జగన్నాథున్ జయోపేతు సు
జ్ఞానస్వాంతుని వే నుతించి రభివాంఛాదానచాతుర్యునిన్. 87

సీ. శ్రీరమ్యసంతతోదారవిభాసిత, సకలలోకోద్భవస్థానచతుర
ప్రణతార్థివాసవప్రముఖదేవకిరీట, వరమణి విలసితచరణకమల
కౌస్తుభమాణిక్యకమలాలయాకాంతి, లలితవక్షస్థలోల్లాసిహృదయ
సద్భక్తలోకవాంఛాఫలప్రద దేవ, యాత్రరక్షాపరాయణ ముకుంద

తే. పుండరీకాక్ష వైకుంఠ భువనవంద్య
యనఘ దాసానుదాసుల మైనమమ్ము
గరుణ భావించి రక్షించు కమలనాథ
ఘనత లక్ష్మీకటాక్షంబు గలిగియుండ. 88

మ. అని భక్తి న్నుతియించు వైశ్యులఁ గృపార్ద్రాలోకనప్రౌఢి ని
ట్లనియె [illegible] సుపర్వశిల్పికృతనవ్యాప్తాదశగ్రామముల
లనవిఖ్యాతి ననేకకాలము మహోల్లాసంబుతో భూస్థలిం
ఘనులై యుండుఁడు సర్వమాన్యు లయి లోకస్తుత్యచారిత్రులై. 89

క. దనుజారి యిట్లను జనార్దననామములోడ [illegible]బున గమలో
[illegible] నొసఁగుచు నహరహంబు లోకము మెచ్చన్.

గీ. భక్తు లున్నచోటఁ బరమానురక్తితో
హరుఁడు నేము నుండు మహరహంబుఁ
గాన మీరు ధరకుఁ గమనీయగతి నేగి
మహితభక్తియుక్తి మనుఁడు మిగుల. 91

క. శ్రీమన్నారాయణుఁడు మ,హామదమున నొసఁగినట్టియద్భుతవరముల్
ప్రేమంబునఁ గొని గౌరర,మామహిళలమను నెఱిఁగి మహిమ దలిర్పన్. 92

క. హరిహరులహృదయకమలము, లరయంబున నిల్పి భక్తుల నుతించి సురా
గ్రరమణునిం బొగడి సుధీ,వరుల నుతించుచును గదలువారై యచటన్. 93

వ. అంత నవ్వైశ్యను లమ్మహాదేవుకడకుం జని మాకు సహాయంబుఁ గావలయు నని
ప్రార్థించిన మీకు విశ్వకర్మను బ్రహ్మను సహాయం బిచ్చితి నని పలికిన వీడ్కొని.

మ. చని వేగంబున నార లగ్గిరికి సాష్టాంగంబు గావించి గొ
బ్బున శైలంబులు జాహ్నవీనదులుం దెంపున్ దేవతావర్గమ
ధ్యనటత్కౌతుకయక్షరాక్షసమునివ్యాపారముల్ చూచుచున్
గని రాచెంత వియన్నదీజనితరంగత్తుంగవీచ్యోఘముల్. 95

క. అచిత్రవిచిత్రంబుల, కౌచాతుర్యముల కలరి యవగాహను లై
వేచను దెంచిరి యూనలఁ, జూచుచు హిమనన్నగంబుఁ జూచిరి వేగన్. 96

క. నగపతికిని మ్రొక్కుచు హిమ,నగ మటు దాఁటి కదలి సనాతనబుద్ధిన్
నగపతిధైర్యు లయోధ్యా,నగరం బటుఁ జూచుచును వినమితప్రభులై. 97

వ. మఱియు హరిద్వారంబును సింధుసరయూనదులును త్రివేణీసంగమంబును నాసి
కాత్రియంబకంబును గాళేశ్వరంబును వృద్ధగంగాతీరంబును జూచి పుష్పకంబు
డిగ్గ రని సాలంకాయనముని తరువాతివృత్తాంతంబు సెప్పుటకై యుపక్రమిం
చుటయును. 98

ఉ. పండితభాస్కరార్యనుతిభాస్కరు లంచితభోగశాసనా
ఖండలు లంగనాకుసుమకార్ముకు లూర్జితవన్యశేముషీ
కుండలిరాట్సమాను లవికుంఠితధైర్యులు బ్రహ్మపాలనో
ద్దండదయాపయోధు లతిధార్మికు లుత్తమవైశ్యు లిమ్మహిన్. 99

మాలిని. సగణనగరశంభుస్వామిపాదాబ్జసేవా
నిగమవిధివిధేయుల్ నిత్యధర్మాన్వపాయుల్
సుగుణగణవిశాలుల్ శోభనోద్యోగశీలుల్
ప్రగణితపెనుగొండప్రఖ్యు లారవ్యముఖ్యుల్ 100

గద్య. ఇది శ్రీసరస్వతీవిలాసచరణసరసీరుహనిష్యందమకరందబిందుసందోహమధుర ధురీణమధుకరాయమానమానససరసకవితావిలాస బొల్లనాచార్యపుత్ర భాస్కరాచార్యనామధేయప్రణీతంబైన వైశ్యపురాణంబునందు మన్మథుండు శివునిచే దహింపఁబడుటయు రతీవిలాపంబును మదనపునర్జీవంబును పార్వతీదేవితపోనిష్ఠయు శివుండు వివాహార్థంబు సప్తఋషులనంపుటయు శివునివివాహంబును శివుండు పత్నీసమేతుండై కైలాసంబున కరుగుటయు గంగాదినదీప్రభావంబును ననుకథలం గలది చతుర్థాశ్వాసము.

శ్రీగణేశాయనమః.

శ్రీశారదాంబాయైనమః.

శ్రీవైశ్యపురాణము.

పంచమాశ్వాసము.

మద్ద్విసనాకసంఖ్యా
గ్రామగ్రామణులు కీర్తిరమణులు సత్య
ప్రామాణికులు మహద్ధృతి
నామప్రాభవులు బాలనగరవరేణ్యుల్. 1

వ. అక్కణ్ణంపుడు. 2

క. అక్కథకుం డిట్లనియె న, ణిక్కులనాయకులకు మృదునీతికళాస
మ్యక్కులనాచాతురి పెం, పెక్కఁగ వినుఁ డనినయంత నిట్లని రర్యుల్. 3

మ. అగరాజాత్మజనాయకుం డనినయట్లారాత్రి వేవేగ నా
నాగసౌసూర్యరథంబు వమ్ముగతితో సొంపొందుచుం జిత్రమౌ
నిగమార్ధస్థితధర్మరూపమయుమౌ నిపుష్పకారూఢులై
గగనంబంమున రావొపంగిరి మహాకౌతూహలం బొప్పఁగన్. 4

క. ఆరీతి నదీనదవి, స్తారాహార్యాధపతిని దర్శించుచు మా
నానీతటఁ బూర్వాంబుధ, తీరంబునఁ బుష్పకంబుడిగి యట మఱియున్. 5

క. ప్రాదపద్యంబున నేమని, ముద మొప్పఁగ నిల్చి రిష్టమున మఱి వారె
ద్యోదిపని గానవచి రదియు, విదితముగాఁ జెల్పు వేదవేదాంతనిధీ. 6

వ. అనిన వైశ్యఋషులకు సాలంకాయనఋషి యిట్లనియె నట్లక్కాలనం గలయా
శ్చర్యంబులవలోకించి బ్రహ్మకిట్లనిరి. 7

చ. కమలిని యొక్కనాళమునఁ గాంచనదీధితు లుల్లసిల్లుచున్
విపులము లైనపుష్పములు వేక్కత్రయం బటు గానవచ్చినం
దమకము నొంది చిత్రగతిఁ దద్వణిగన్వయనాథు లబ్జనం
గమలజ యివ్విధంబయిన కారణమే మది యాన తీదగున్. 8

వ. అనిన వైశ్యులకు విరించి యిట్లనియె. 9

చ. కలఁడు పులస్తినాఁగ ముని కాంతుఁడు యజ్ఞముసేయ భక్తికై
యెలమి మహేశ్వరుండు గిరిజేశ్వరి శార్ఙ్గియు నేను గొల్వఁగా
నలఘుత నగ్నికుండమున నద్భుతభంగిఁ బ్రసన్నుఁడై మనం
బలరఁగ వేఁడు వాంఛితపదార్థము లన్న నతండు మ్రొక్కుచున్. 10

ఉ. ప్రాకటమైనవాక్యములఁ బ్రస్తుతి సేసి విశేషభక్తితో
నాకు మనోరథార్థములు నవ్యముగాఁగ ననుగ్రహించి నీ
వేకత సర్వలోకములు నిచ్చ యెఱింగి కృతార్థుఁ డౌటకుం
జేకొని సన్నిధై యిచటఁ జెన్నుగ్రహింప నవశ్య మెంతయున్. 11

వ. అని ప్రార్థించి పలికిన నమ్మహాదేవుం డప్పద్మమూలంబున జ్యోతిర్మయలింగం బై పృథివికి మూలస్థానం బనం బరఁగి మల్లికార్జునేశ్వరుండను బులస్తీశ్వరుండు నను నామంబులఁ బ్రకాశించియుండె నయ్యగ్నికుండంబువలన జ్వలనజ్వాలాజాలంబులు జలంబులై మహాపుణ్యనిలయం బయ్యె నిది పులస్త్యతీర్థంబు దీనిసమీపంబున మీకొక్కనగరంబు నిర్మించెద నని విశ్వకర్మం జూచి పట్టనంబు నిర్మింపు మనిన తత్క్షణంబ. 12

పెనుగొండపట్టణవర్ణనము.

ఉ. ద్వాదశసూర్యవీథుల నుదారత షోడశసోమవీథులన్
మోద మెలర్పఁగాఁ గనకముఖ్యగృహంబు లనేకభంగులన్
అదర మొప్పఁ గేతనమృగాధిపగోపగజాయసంజ్ఞచే
నాదివిగాఁగ నవ్యగతి నంచితసర్గవిధిన్ సృజించినన్. 13

క. వివిధామరగేహంబులు, వివిధామరధర్మహర్మ్యవేదీతతులు
న్వివిధోద్యానవ్రజములు, వివిధపురద్వారభద్రవేదీతతులన్. 14

వ. ఈరీతిని గౌతమీతీరంబునఁ బురంబు సృజియించె నంత విరించియు నవ్వైశ్యవరుల జటావల్కలంబులు పరిహరించి పత్నీసమేతంబుగా మంగళస్నానంబులు సేయించి దివ్యభూషణవస్త్రంబులు ధరియింపఁజేసి ఘనకుధరం బను పేరు గలశారదాపీఠంబు సప్తగోదావరీతీరంబున నియమించి యట వసియించు బ్రహ్మమండలంబులఁ బిలిపించి యమ్మహాగణంబు విన నీభాస్కరాచార్యులవారేకవింశతిపీఠంబులవారు నాయంశంబున నవతరించినవా రని వారలకుం దెలిపి వారలముందర నీవైశ్యవరుల కుల గురువులను బురోహితులను నియమించి కృతార్థులుగండని వైశ్యవరులను నొప్పగించి వారలచే వరంబులిప్పించిన యనంతరంబ యప్పురంబునకుఁ బశ్చిమభాగంబున భూసురవిసరంబును బ్రాగ్భాగంబున రాజన్యసందోహంబును దక్షిణోత్తరభాగం

బుల సచ్ఛాద్రనివహంబులను దక్కినవర్ణంబులవారల యథోచితస్థానంబుల నుండ
నియమించి కోరినవరంబు లిచ్చినయనంతరంబ. 15

క. యక్షేశ్వరుఁ డతిముదమున, నక్షయముగ ధనము లిచ్చి యవనీస్థలి మా
దీక్షాంశంబున మిమ్ముఁ, రక్షింపుదు నని వరంబు రయమున నిచ్చెన్. 16

వ. మఱియును. 17

గీ. మరకతమణిదీప్తమహితమై మించిన, మనుజకేతనంబు మహిమ నిచ్చి
దానధర్మకీర్తిధనదాంశు లన మీరు, వసుధ వెలయుఁ డనుచు వరము లొసఁగె. 18

చ. పురమున కొప్పుఁ దూర్పునను బొల్పుగ గౌతమి దక్షిణంబునం
దమరుగ నంబురాశి సదహంకృతి చెల్వగుపశ్చిమంబునం
బరఁగినగోస్తనీనదివిభాసితమై తగు నుత్తరంబునన్
అరయ వసిష్ఠగంగయును సమాగతమైనప్రాదంబు నెప్పుడున్. 19

క. సీమాంతరములు దీర్చుచు, సామర్థ్యంబునఁ బురంబుఁ జతురత్వమునన్
శ్రీమత్క్షేత్రంబుల నా, రామంబు లనేకవిధుల రచియించి తగన్. 20

క. ఆరామంబుల మహిమల, కారాజీవాసనుండు నద్భుతవృత్తిన్
ధీరత వర్ణన సేయఁగఁ, జారుతరంబయి తనర్చు శంభునికరుణన్. 21

సీ. తరుమూషికాదంతదళితంబులై జాతి, పడి నారికేళసత్ఫలము లంటఁ
దాఁకినపడి నోడి దంచడి వ్రాలెడి, పనసపండులచేత భగ్నమైన
యిక్షుకాండంబుల యేర్పులసందుల, మొదల మిత్రించినముత్తియముల
చెదఁగుగామించెడిపడగండ్ల వర్షంబు, పొరిఁబొరిఁ గురిసిన పోల్కిగాఁగ

తే. చెక్కు లందంద తాకిన నుక్కుదక్కి, యొగయుహంసలముక్కులఁ దగిలెడువడి
రాజనప్రముఖ్యల్లనిక్షేలో రమణఁ దిరుగు, శఫరదంపతు లనఁగల్లు సంతతంబు. 22

వ. మఱియు నచ్చోనంబునం గలనారంగమాతులుంగపున్నాగదాడిమాఖర్జూరచందన
మందార వాసంతికా మల్లికా మంజరీకుంజనిష్యందమకరందధారాప్రవాహలోలక
ల్లోలమాలా క్రీడద్వరాళీమరాళీపత్రచాలనచాతుర్యధుర్యంబు లగుమందానిలబృం
దంబుల కానందంబు నొందు నిందిందిరబృందంబుల పాటలం గలపాటలంబుల
నీడలఁ గ్రీడలం దేలి వేడుకలం గూడి కస్తూరీపూఁబోదరిండ్లకేళలంకుల విహరణం
బొనరింప నింపెసఁగుమధురగంధర్వదంపతీసమంచితవిపంచికాగానంబులఁ బ్రోది
సేయుకలకంఠనినదంబుల ముదంబులం గలిగి యందంద నందనవనచైత్రరథంబులం
బోలునారామంబులుగలిగి యొప్పుచుండు నప్పట్టనప్రాంత సంస్కృతభూభాగంబుల.

సీ. శ్రీరామసంకీర్ణ్యుఁ జిటిబలుగుత్తియు, శ్రీకేసరియు శక్తి శ్రీధరంబు
నీశ్వరప్రీతియు నేనుఁగుకొమ్మును, బోడసంపంగియు నోడవరియుఁ

గస్తూరినికరంబుఁ గర్పూరభోగియుఁ, గావలికాంభోజి కనకగిరియు
దేవాన్న మెలిమియు దేవగన్నియకొట్టి, నీరుచెంచలియు శృంగారభోగి

తే. వంకి ప్రాసంగి సంపంగి వారణాశి, కామధేనువు నారేళి గంద్రగోళి
వెదురుమలయంబు బుడమయు వెలువహింబు, రాచమెచ్చును మొలునంకిరంజనములు.

క. సెనగయుఁ గోధూమంబును, మినుములు ముద్గంబు కంది మెంతియు మిరియం
బనుములు మొదలగుసస్యము, గొనకొని శివుకరుణఁ గొండకోటులఁ బండున్. 25

వ. మఱియు బహువిధవిశేషంబులను బహుగోత్రసమృద్ధం బగుటంజేసి పెనుగొండ
యనునామం బొనర్చి పులస్త్యతీర్థోపరిస్థలంబున దివ్యయంత్రశిలాస్తంభనిర్మిత
ప్రాసాదప్రాకారవలయంబులగు దేవాలయంబులు నిర్మించి యనంతరంబ. 26

క. ఈలోకంబుల కెల్లను, మూలస్తంభం బనంగ ముఖ్యప్రతితిన్
మూలస్థానమహేశ, స్థూలక శివాహానంబు సొంపు దలిర్పన్. 27

క. నెగడినశైవాగమవిధి, నగణితమగుమహిమ లెసఁగ నత్యర్థకీర్తిన్
నగరేశ్వరదేవేశ్వరుఁ, దగ సొంపలరం బ్రతిష్ఠఁ దద్దయుఁ జేసెన్. 28

క. వెలయ జనార్దనదేవుని, గలితమహత్త్వప్రభావుఁ గమలాధీశున్
విలసితవైష్ణవవిధులను, జలరుహగర్భుఁడు ప్రతిష్ఠచతురతఁ జేసెన్. 29

గీ. అరయవింధ్యవాసి ననుమహాశక్తియు, నురుతరాక్షికమల కోనకమల
వివిధగుర్గలు బహువిధభైరవులు నర్థి, బౌరదేవు లనఁగఁ బ్రబలి రంత. 30

క. హరుఁ డట నగరేశ్వరుఁ డై, గిరిజయు నావింధ్యవాసకృష్ణుం డరయం
బరఁగ జనార్దనుఁ డయ్యెను, గరుణించుచు లక్ష్మి కోనకమలగ వెలసెన్. 31

వ. మహాగణపతిపురస్సరంబుగ నెతద్దేవతా ప్రతిష్ఠ లొనరించి విరించి యిట్లనియె. 32

సీ. అఖిలలోకారాధ్యుఁ డైనట్టి శంభుండు, నగరేశ్వరఖ్యాతి నెగడినాఁడు
కైవల్యసుఖదాయి కమలాధిపతి శౌరి, హరిజనార్దనుఁ డయి యలరినాఁడు
శర్వాణి పార్వతి సర్వమంగళ గౌరి, వింధ్యవాసిని యన వెలయుచుండుఁ
గమలాక్షి శ్రీలక్ష్మి కాంతాశిరోమణి, కోరిక లొనగూర్చు కోనకమల

తే. ఘనతఁ బెనుగొండపురవరంబునను మీకు, వరము లొసఁగుచు నుండురువైభవముగ
భవ్యమైనట్టినామూర్తిఁ బ్రబలినాఁడు, భాస్కరాచార్యవర్యుండు ప్రతిదినంబు
వారి సేవించి వెలయుఁడీవిశ్వమునను. 33

వ. మఱియు నానాదేవతానికంబులకు ద్విసప్తతినియోగంబులనిర్ణయించిన యనంతరంబ
యవ్వైశ్యజనులు విరించి కిట్లనిరి. 34

క. మాకోరికి సఫలంబుగ, నేకాలము నిచటనుండుఁ డెంతయు వేడ్కన్
మాకులము వారికెల్లను, బ్రకటముగ గురువు లగుచు బ్రాహ్మణవరులై. 35

వ. అని ప్రార్థించినఁ జతుర్ముఖుం డౌఁగాక యనుచుఁ గోరినవరంబు లిచ్చి యనంతరంబ ధర్మ,ధనద,పాంచాల,నిరవద్య,జగన్నాథ,క్షీరకాసార,దెందులూరు,ఏలా,ఘంటసాల,త్రిగుణిత,ఘనభీమ,విశాల,కళింగ,నృసింహ, వీరనారాయణ,ఆచంట,నగరంబు లనునీసప్తదశగ్రామంబులుం బెనుగొండకు గ్రాసగ్రామంబులుగా నత్యంతశోభితంబై తనర్చె నట్లుప్పద్మసంభవుకృపాతిశయింబున. 36

క. కోటికి నెత్తిన పడగలు, కోటీసి యొకొక్కనింటఁ గొమరొందు ననన్
బాటిగను నిత్యలక్ష్మీ, పేటిగ వర్ణింపవచ్చుఁ బెనుగొండపురిన్. 37

క. ఎంచఁగ నానగరంబులు, వంచింపక తిరిగి రేని వసుధాస్థలముం
గొంచక తిరిగినఫల మని, పంచాస్యుఁడు విశ్వకర్మ ప్రతిన యొనర్చెన్. 38

క. అక్కడఁ గోరి కుబేరుని, నిక్కఁగ యడుగంగ నేల యిలలో వైశ్యుల్
రొక్కము చవుకించుదురా, పెక్కులు వర్ణింప నేల పెనుగొండపురిన్. 39

ఉ. మాడలు నూఱు జీత మొక మానిసికి న్నెలనాళ్ల కట్టడా
మాడకు నూఱుచిన్నములు మానఁగఁ జిన్నము నూఱు కానులున్
వాఁడని క్రొత్తమంచిగలవర్తులు కాసుకు నూఱు సన్నపుం
బ్రోడలు లెక్క ప్రాసఁగులు పోఁకకుఁ బుట్టెఁడు పట్టనంబునన్. 40

క. ఆందోళికాదివాహన,సందోహారూఢసత్పృథ్వీభువునకున్
నిందితునకు నీచునకును, దండడీఁ బెనుగొండపురిని దలపనిక్కలగున్. 41

ఉ. ఈవణిగగ్రహారమిల నేనృపుఁ డైనను సర్వమాన్యసం
భావము నొంది రక్షణము భక్తి నొనర్చినయేని కోటివే
ల్గోవుల నిచ్చుపుణ్య మగు లోలత నీపురమీక త్రోచినన్
గోవధ చేసినట్టియతిఘోరపుఁ బాపము వొందు వారినిన్. 42

వ. మఱియు నట్టిపెనుగొండపురంబు కైలాసంబునుంబోలె నవ్యాహతసకలసంపదలసొంపు మిగిలి యభ్యుదయపరంపరాభివృద్ధి యగుచు మహాసమృద్ధం బయ్యె నయ్యవసరంబున విరించి విశ్వకర్మకుబేరభాస్కరాచార్యులకు నవ్వైశ్యుల నప్పగించి కులసంరక్షణంబునకు నియమించి పుష్పకారూఢుండై నిజనివాసంబున కరిగె నంతనిక్కడ బ్రహ్మోరుసంభవులు దినదినప్రవర్ధమాను లగుచు నిత్యోత్సవంబుల వెలుంగుచుఁ జతుర్దశోత్తరశతసంఖ్యాతవైశ్యమునినిష్ఠాభిజాత్యపవిత్రంబు లగుగోత్రంబులును దద్బ్రహ్మోపదిష్టశివమంత్రజపపరాయణులునై నిత్యంబు నన్యోన్యానువాకధర్మపాలనంబునఁ గృషివాణిజ్యగోరక్షణవృద్ధిజీవనంబుల ననుసంధించుచు శ్రీనగరేశ్వరజనార్దనుల కారుణ్యవిశేషంబునఁ బుత్రపౌత్రాభివృద్ధిఁ గలిగి వెలసిరని సాలంకాయనముని యానతిచ్చిన విని యవ్వైశ్యఋషు లిట్లనిరి. 43

గీ. అందుఁ జిత్రవిచిత్రంబు లైనతెఱఁగు, దెలుపుమని వేఁడ వారికిఁ దెలుపఁదొడఁగె
సరసభాషామనీషవాచానిరూఢి, సంభ్రమం బొప్పఁ జెవులకుఁ జవులువుట్ట. 44

వ. ఇట్లుకృతత్రేతాద్వాపరయుగంబులు చనినసమయంబున. 45

క. సోమాఖ్యుం డగువైశ్యుఁడు, ధీమహిమాంధ్యుం డటంచుఁ దెలియఁగ మహిలో
నేమమున వైశ్యవంశ, శ్రీమంతుం డతఁడు కుసుమసెట్టి ప్రఖ్యాతిన్. 46

సీ. గంధర్వపతి చిత్రకంఠుండు సొంపున, వైశ్యశాపము నొంది వసుధ నతఁడు
సోమవంశంబున సురరాజభోగి యై, రాజరాజనరేంద్రరమ్యపురిని
శుభముహూర్తగ్రహశుభదృష్టి వేళలఁ, బరమపాతివ్రత్యభావ యైన
సర్వలక్షణ యగుశర్వాణిదేవికి, వంశవర్ధనవిష్ణువర్ధనుఁడు

తే. పరఁగ జనియించి జగ మెల్లఁ బాలనంబు, సలుపుచుండెను శ్రీరామచంద్రుమాడ్కి
తల్లిదండ్రుల గురువుల దైవములను, భక్తిఁ గొలుచుచునుండెను రక్తితోడ. 47

వ. అట్టిసమయంబున. 48

సీ. వైశ్యాన్వయఖ్యాత వారిధిచంద్రుండు, పరమమాహేశ్వరభక్తియుతుఁడు
చాతుర్దశోత్తరసప్తశతఖ్యాత, చిరగోత్రమూర్ధాభిషిక్తగుణుఁడు
నగరేశ్వరేశ్వరు నస్మినఫిష్టాంఘ్రు, విహితమహైశ్వర్యవిభవయుతుఁడు
సకలధర్మాధారసంసారవర్తనుం, డుద్వాహకులగోత్రుఁ డుపాంగ్రతుండు

తే. వసుధఁ గుసుమాఖ్యుఁ డన మించి కుసుమగంధి
యనఁగఁ దనపత్నియును దాను ననుదినంబు
బుధజనంబులఁ బోషించి పొలుపు దనర
ధర్మశాస్త్రంబు విచుచుంటఁ దద్వ్యధఁగి. 49

క. గుడియును జెఱువును వనమును, నపరఁగ నల్లిండ్లు నిధియు నంచితకృతియున్
బెడఁగుగ నొనరిచి యంతట, నుడుగక పుత్రార్థి యగుచు నుద్యమ మొసఁగన్. 50

సీ. ప్రాసాదగోపురప్రాకారములతోడ, నమరఁ గట్టించె దేవాలయములు
ధర సార్వకాలంబుఁ బరిపూర్ణజలముగాఁ, జెఱువులు త్రవ్వించెఁ జిత్రగతుల
సహజమాధుర్యమౌ బహుఫలాంచిత మైన, వనములు వేయించె వరుసతోడఁ
బూని షోడశమహాదానంబు లొనరించె, నధికసత్ప్రతిభను నిధులు నిలిపెఁ

తే. జెలఁగి బ్రహ్మప్రతిష్ఠలు చేసియుంతఁ, దనచరిత్రంబు జగ మెల్ల వినుతిసేయఁ
గృతులఁ జెప్పించి దిక్కులఁ గీర్తి నిలిపెఁ, గులములోపల జగజెట్టి కుసుమసెట్టి. 51

క. కుసుమప్రభునికులాంగన, కుసుమాంబయు దానధర్మకుశలత మెఱయన్
వసుధాజనములు పొగడఁగ, నసదృశగతి మెలఁగుఁ బతికిననురూపముగన్. 52

సీ. పసిఁడికలశములఁ బశిమళోదకముల, సద్భక్తిఁ బతికిని జలకమార్చి
తడియొత్తి లాతిమెత్తనివస్త్రము లొసఁగి, నిచ్చి గంధంబు మేనఁ బూసి
నిష్ఠఁ గులోచితానుష్ఠానములతోడ, దేవపూజావిధి దీర్చి యంత
సరవితో నాదిత్యసత్కార మొనరించి, బంధుజనంబులు పంక్తినుండ
తే. సలలితామృతభోజ్యంబు సరవిఁ బెట్టి, కుశలచారిత్ర యైనట్టికుసుమగంధి
యతులవిఖ్యాతిఁ బతిహితం బాచరించు, సకలబంధుజనంబులు సంతసింప. 53

వ. అంత నొక్కనాఁడు. 54

చ. పొసఁగిన పట్టెమంచమునఁ బువ్వులపాన్పున వేడ్క మీఱఁగా
రసికత భర్తయుండ ననురాగముతోడను వీడెమిచ్చి తాఁ
బసగలతాళవృంతమునఁ బై చెమటార్చి పదాంబుజాతముల్
పిసుకుచు విన్నయై మనసు భీతిఁ జలించుచు నుండె నమ్రయై. 55

సీ. సకలదుఃఖాంబుధి శమనోదకుం డైన, తనయుఁ గర్భంబులోఁ దాల్తు నొక్కొ
యఖిలతమోబృందహరుఁ డైనసూనుని, గన్నులఁ గాంతితోఁ గాంతు నొక్కొ
యమృతాభిషేకసౌఖ్యప్రాపకుం డైన బాలుఁ గౌఁగిటఁ జేర్పఁ బోలు నొక్కొ
ముద్దుఁ బల్కుల చేత మురిపంబుఁ బుట్టించి తనయుండు మనసును దనుపు నొక్కొ
పుత్రసంతానయుతు నైనపువ్వుఁబోణు, లెన్నఁ డిట్టుల మనసులో నెన్నకుందు
రకట దయసేయుఁ డెయ్యెనువారుఁ డటంచుఁ, జింత నొందుచునుండెను జిగురుఁబోఁడి.

ఉ. అంత నెఱింగి తజ్జ్ఞుఁడగు నాకుసుమాఖ్యుఁడు నాదరంబునం
గాంతను జూచి పల్కె ననుకంప దలిర్పఁగ నీమనంబునం
జింత వహించినట్టునికిఁ జెప్పుము నీకు మనోరథార్థముల్
సంతసమందనిచ్చెద విచారము మానుము దైన్య మేటికిన్. 57

ఉ. దీనులఁ బ్రోవవైతివొ సుధీమతి వేల్పులఁ గొల్వవైతివో
పూనిక నాడితప్పితివొ భూసురకోటికి నిష్టమైనయా
దానము సేయవైతివొ పదంపడి బంధుజనంబు నిన్ను దా
నీనము చేసిరో మనసు చింతకుఁ గారణ మేమి చెప్పవే. 58

వ. అని కుసుమవిభుండు కులాంగన నూఱడించి పలికిన విని కుసుమగంధి పతికి నిట్లనియె. 59

సీ. రహి మించుచున్నయీరత్నభూషణముల, నెల్లకాలము ధరియింపఁగలిగె
ననుభవించితిని దివ్యాన్నపానంబులు, భక్ష్యభోజ్యంబులు ప్రతిదినంబు
నిత్యదానంబులు నిష్ఠతో నొసఁగితి, బ్రాహ్మణోత్తములకుఁ బ్రతిదినంబు
బాంధవజనులకు బహుపదార్థంబుల, నిచ్చితిఁ గులకాంత లెల్లఁ బొగడ

తే. సిరుల మించితి మీపాదసేవ చేసి, భాగ్యసంపదఁ గలరె నాపాటిసతులు
ఎక్కుడైయుంటి నా కింక నొక్క కొదవ, పుత్త్రిలాభంబు లేమికిఁ బొక్కుచుందు.

సీ. అనుదినంబును దేవతారాధనక్రియా, పరతంత్ర నై యుంటి భక్తితోడ
ముత్తైదువుల కెల్ల మ్రొక్కి చెప్పినరీతి వ్రతముల నోఁచితి వరుసతోడ
అనివారితంబుగ నతిథిజనంబుల, కన్నంబుఁ బెట్టితి హర్ష మొదవ
బహుదక్షిణలు పెట్టి గ్రహయజ్ఞములు పెక్కు, లొనరించితిని విప్రజనులతోడ
తే. పుణ్యకర్మోచితస్నానభూరిదాన, ధర్మముల నాచరించితిఁ దత్త్వమతినిఁ
బొందలేనైతి నేమిటఁ బుత్త్రలాభ, మనుచుఁ దలపోయుచుందు నాయాత్మలోన.

సీ. సత్పుత్త్రవతిగాఁగ శైశవక్రీడల, సొంపుగాఁ గన్నులఁ జూడ లేదు
బాలురమాధుర్యభాషావిశేషముల్, వీనుల కింపుగా వినఁగ లేదు
వెలయఁగ నాఁడుబిడ్డలకు నల్లుండ్రకు, నిష్టపదార్థము లీయ లేను
కమనీయధర్మార్థకామమోక్షములకు, నాస్పదం బైనపుణ్యంబు లేదు
తే. నైహికాముష్మికఫలంబు లందరాదు, హాయనిక్కపుచేత సకలసౌఖ్యములు గలిగి
ననఘ సత్పుత్త్రుఁ డేయుపాయమునఁ గల్గు, నావిధానంబుఁ దెలిసి నాకానతిమ్ము.

వ. అనినఁ గుసుమసెట్టి యిట్లనియె. 63

క. ఈలోకసుఖముకంటెను, నాలోకసుఖంబె మేలు నాత్మజుకొఱకై
యేలా నీకు విచారము, చాలును ధర్మంబు మనకు జలజాతాక్షీ. 64

క. అనుటయు సతి పతి కిట్లను, ఘనదానతపోజపములఁ గలిగినఫలముల్
విను మది లోకాంతరమునఁ, దనయుం డిహపరసుఖంబుఁ దడయక యిచ్చున్.

వ. అనినఁ గుసుమగంధికిఁ దత్పతి యిట్లనియె. 66

సీ. అఖిలధర్మంబుల నాచరింపఁగ వచ్చు, నన్ఘుండై మానుష్యయత్నమునను
దేవాసురుల కైన భావింపఁగారాని, తనయసంప్రాప్తి నా దైవికంబు
నీమనోహర మైన నిజపుత్త్రసంలబ్ధి, కలుగు నుపాయంబుఁ దలఁచువాఁడ
వెలయు సంతతిలబ్ధి విద్వజ్జనులచేత, దెలిసి తదీయోపదేశమునను
తే. సకలజనసన్నుతోదార సత్కుమార, లాభ మొనరింతు హృదయవిలాస మైన
యుక్తి సాధింతునని కాంతనూఱడించె, మృదులమాధుర్యవాగ్వృత్తిసదయుఁడగుచు.

క. అనిపలికినఁ గుసుమాంబిక, మనమున సంతోషపూర్ణమగ్న యగుచు స
త్తనయులఁ గాంచెడి వేడుకఁ, దనపతి దైవంబుగాఁగఁ దలఁచుచు నుండెన్. 68

వ. ఆరాత్రి సుఖశయానుఁడై నిద్రించి మఱునాఁ డుదయంబున మంగళపాఠకగానంబులవలన మేల్కాంచి కుసుమసెట్టి శివస్మరణసేయుచుఁ గాశీక్షేత్రాదిపుణ్యస్థానంబులను హేమకూటశ్రీశైలాదిపర్వతంబులను గంగాదినదులను హరిబ్రహ్మలను

నారదమార్కండేయగౌతమకపిలభృగువసిష్ఠాదిమునుల నరుంధతీలోపాముద్రాది పుణ్యాంగనలను నలహరిశ్చంద్రాదిమానవేంద్రులను దలంచి లేచి యగ్రభాగంబున బృందావనకపిలధేనువులం గని నమస్కరించి ప్రాతస్స్నాన సంధ్యావిధులం దీర్చి సర్వాభరణభూషితుండై శుభముహూర్తంబున బ్రాహ్మణాశీర్వాదంబులు గైకొని వారలకుఁ దాంబూలంబు లొసంగి బంధుజనపరివృతుండై నగరేశ్వరజనార్దనస్వాములకు నతిపూర్వకంబుగా దండప్రణామంబులాచరించి సమస్తమంగళాలంకృతం బైననగరేశ్వరస్వామి భోగాగారముఖమండపముం జేరి. 69

మ. పరమజ్ఞానగరిష్ఠులన్ బహుతపఃప్రారంభగంభీరులన్
గరిమాధఃకృతభోగిపుంగవులఁ దర్కప్రౌఢతామాన్యులన్
గురువేదాదిపురాణశాస్త్ర విలసద్గోష్ఠీపరిజ్ఞాతలన్
వరధర్మాత్మకులం గృపారససుధావార్ధిప్రులన్ విప్రులన్.

సీ. బహుకాంతిభాస్కరు భాస్కరాచార్యుని, బద్మనాభనిభునిఁ బద్మనాభు
భీమప్రతాపుని భీమనాథుని వామ, దేవుని నమ్మహాదేవు శివుని
సారస్వతాఖ్యుని షణ్ముఖు సర్వదే, వాఖ్యుని గణనాయకాఖ్యు రుద్రు
శంకరాచార్యుల శంభువిరూపాక్షు, బ్రహ్మ నీలగ్రీవు భైరవేంద్రు
తే. వంశు లైనట్టి ద్విజులను నధికభక్తి, యుతుల వైశ్యుల సాధుల నొప్పుమిగులు
నిదితనగరేశకల్యాణ వేదియందు, నమ్మహాసభఁ జూపట్టెఁ గుసుమసెట్టి. 71

⟶ కుసుమసెట్టి పుత్రకామేష్టియత్నము. ⟵

వ. అట్టిదివ్యసభం గాంచి యాకుసుమసెట్టి ప్రదక్షిణపూర్వకంబుగా దండప్రణామంబు లాచరించి కృతాంజలియై యిట్లనియె. 72

క. సంతానముసంసారికి, సంతానంబై తనర్చు సంతతమును స
త్సంతాన మెట్లుగలుగును, సంతసమున నానతిండు సభవా రనినన్. 73

వ. వారలయందు భాస్కరాచార్యుం డిట్లనియె. 74

ఉ. నీవు మహానుభావుఁడ వనింద్యచరిత్ర సుధర్మబుద్ధి చే
నేవిధినైన సంతతుల నేడిటిలోపల నా యొనర్చినన్
దేవహితంబు గావున సుదీర్ఘతఁ జేసినలోకమందు సం
భావనఁ బొందఁ జాలుదువు పాపలు లేరని చింత లేటికిన్. 75

వ. అయినను బుత్రాపేక్ష నడిగితివి గావునఁ దొల్లి యనేకక్షత్రియులు సంతతిలేని వారై పుత్రకామేష్టి యాచరించి సంతానంబు నడసిరి యిపుడేని నీయధ్వరం బాచరింపుము తద్విధం బెట్లనిన నొకలక్షశాలితండులంబులును బదిలక్షలు నానాఫలంబులును ననేకసమిత్కుశపుష్పంబులును సప్తముఖంబుల భద్రగజతుండం

బులచందంబున నాజ్యం బతిప్రాజ్యంబుగా నాహుతుల నొసంగవలయు మఱియు బదివేలగోదానంబులును షోడశమహాదానంబులును చేయవలయును. దీనం జేసి పుత్రవంతుండ వయ్యెద వనిపలికిన మహాప్రసాదం బని మ్రొక్కి యొక్కశుభముహూర్తంబున యజ్ఞశాల గంగాతీరంబున నమర్చి యాభాస్కరాచార్యు నాచార్యకంబునకు నియమించి కొందఱు విప్రుల నుపద్రష్టలఁగాను గొందఱ బుత్త్విజులఁగాను దక్షిణభూసురుల యజ్ఞాంగకర్తలఁగాఁ బ్రార్థించి మహాయంత్రదీర్ఘికల నాజ్యంబు నట్టించి యపరిమిత సమిత్కుశఫలశాలిజాలాక్షతప్రసవక్రముకనాగవల్లీదళపంచగవ్యపల్లవామృత పుణ్యతీర్థనానావిధరత్నసువర్ణచీనిచీనాం బరసుగంధమాల్యాదియజ్ఞోచితసమస్తవస్తువులను బహువిధకుండమండపంబులను యూపస్తంభంబు మొదలుగాఁ గలయజ్ఞోచితవస్తువుల సమకూర్చి పుత్రకామేష్టి సేయం దొడంగిన. 76

సీ. స్ఫుటతరభంగిని బుణ్యాహవాచన, ఘోషంబు లంతంతఁ గొమరుమిగుల
సంగీతస్వరశుద్ధసామగానంబులు, బ్రాహ్మణజనములు పాడుచుండ
శాంతిసంపద నొప్పు సద్బ్రాహ్మణుల మించు, మంజులాశీర్వాదమహిమ లలర
మహితనానావేదమంత్రంబులును మూర్తి, మంతంబులై దీప్తిమంతములుగ
తే. సప్తజిహ్వల ననలుండు సవ్యగతుల
నొనర హవ్యసారంబు లాహుతి గొనంగ
భద్రగజతుండసదృశమహా భవ్యధార
గురిసె నయ్యగ్నిమత్కుండకుమారభూమి. 77

వ. ఇవ్విధంబునఁ బుత్రకామేష్టి సేయుచుండ సప్తాహంబులు చనిన యనంతరంబ.

చ. అనలుఁడు శ్వేతకేతుఁడు మహాధ్వర మొప్పఁగఁ జేయుచుండఁగా
ఘనముగ నాజ్యధార లధికంబుగఁ గ్రోలి యజీర్తి నొందునాఁ
డనఘ మహాప్రతాపుఁ డగునర్జును సొంపున నార్తి దీఱ న
ట్లనుపమశౌర్యుఁ డొక్కఁడుఁ గలండె యటంచుఁ బ్రసన్నమూర్తి యై. 79

వ. ఇట్లుచింతించి యనలుండు కైలాసంబునకుం జని. 80

చ. హరునకు విన్నవించిన మహాకృప నొంది సదాశివుండు దా
నరుదుగ నాత్మశక్తి నఘహారిణి మాక్తికతారహారిణిన్
గర మనురక్తిఁ జూచి సుతకారణ మధ్వర మొప్పఁ జేయు నా
వరవణిగన్వయాఖ్యున కవశ్యము నీవు ప్రసన్నమూర్తి వై. 81

క. కామితఫలముల నొసఁగుము, శ్రీమహితునిగా నొనర్చు శీఘ్రిం బనినన్
సోమకళాధరునాజ్ఞా, సామర్థ్యం బెఱిఁగి శక్తిసంభ్రమ మెసఁగన్. 82

శా. విద్యుత్పుంజము లేక మై యలరెనో విస్ఫారవజ్రాభిహతిన్
భేద్యంబై తెగి మేరుశృంగ మిలపై భీమోద్గతిం గూలెనో
చోద్యం బంచుఁ గ్రతుస్థలస్థితజనస్తోత్రంబు లొప్పారఁగా
సద్యోద్యోదిత మయ్యె నుజ్జ్వలరుచి న్శర్వాణి నిర్వాణియై. 83

గీ. అగ్నికుండమధ్యమాంతరంబున నిల్చి, యద్భుతంబు గాఁగ హరునిపత్ని
తగఁ బ్రసన్న యైనఁ దా నంతటను మ్రొక్కి, శిరమునందుఁ జేర్చి కరయుగంబు.

క. జయజయ సకలాభీష్టద, జయజయ లోకైకమాత జయరిపుఘాతా
జయజయ భవాని పావని, జయజయ నను బ్రోవు మింక జలజాతముఖీ. 85

దండకము. జయజయ శివే మహాలక్ష్మి గీర్దేవతే శక్తి కంకాళి హుంకారిణి ప్రాణరక్షీ కరాళిత్రి నేత్రి త్రిశూలి త్రివేదస్వరూపి భవాని శ్రియం దేహి మే పాహి మాం దేవదేవి త్రయీసర్వదే నిర్వికల్పే సమస్తాపదుద్ధారిణి ధ్యానదీనాపటిష్ఠే గరిష్ఠే వసిష్ఠాదిసంసేవ్యమానాంఘ్రిపద్మే శరణ్యే నమస్తేస్తు తే దేవి తుభ్యం నమస్తే. 86

వ. అనుచు ననేకప్రకారంబుల స్తుతించిన కుసుమాఖ్యుంజూచి యంబ యిట్లనియె. 87

క. సంతసమున నీకాంతుని, సంతానము గల్గు ననుచు సంతసమెసఁగన్
సంతానార్థప్రద మగు, సంతానఫలద్వయంబుఁ జతురత నొసఁగెన్. 88

వ. ఇట్లు మహాశక్తి ప్రత్యక్షంబై వరం బొసంగి యంతర్ధానం బైనఁగుసుమాఖ్యుండు సంతసిల్లి భూసురాశీర్వాదయుక్తంబుగా మంత్రపూతంబుగాఁ దనధర్మపత్నియగు కుసుమాంబ కాఫలద్వయం బిచ్చుతటి నొక్కఫలంబు సమూలంబుగ నుండె మఱి యొక్కటి మూలంబు వదిలియుండె నందున కార్యలు సంశయించుచుండ నామె తత్ఫలద్వయం బనుభవించె. తదనంతరంబు బుత్త్రీవర్గణంబులకు ననేకబ్రాహ్మణులకు భాస్కరాచార్యులకు నిష్టంబు లైనవస్తుసంపద లొసంగి సుఖం బుండె నంతఁ గుసుమగంధి గర్భంబుఁ దాలిచె. 89

క. అనఘసురద్రుమఫలములు, వినుతముగా ననుభవించి విభ్రమగరిమన్
దినవాథుపగిది నొప్పెను, ఘననిధి రత్నైకరత్నగర్భయుఁ బోలెన్. 90

ఉ. చెక్కులు పల్చఁబాఱె నునుజిట్టుములయ్యె మొగంబు వాడె జ
న్నుక్కును నల్పునొందె నడుముం దరులుం జెలువారె నారుసొం
పెక్కె గనుంగవ న్మెఱుఁగు లేర్పడె నొప్పె మనంబు కోరికల్
పెక్కు విధంబులం బొదలె శ్రీ తగ నాతికిఁ జీరచిక్కినన్. 91

క. పొట్టకడుపు మెఱుఁ గెక్కం, జిత్తము జడనుపడఁ దోఁచెఁ జెలికత్తెలతో
మెత్తనినడ మెల్లఁగఁ గని, మెత్తని పాన్పునను నిదుర మెల్లఁగఁ జేయన్.

క. కొమ్మకుఁ బులు పింపయ్యెను, గమ్మని మన్నంతకంటెఁ గడుఁజవి కెక్కన్
దమ్మిమొకమ్మున నెక్కెన, తుమ్మెద లనఁ జన్నుదోయి తుదలొప్పారెన్. 93

క. విశదముగ వైశ్యసంతతి, శశాంకునకు నెలుఁగఁ జెప్పి సఖులింపున స
ర్వశుభంబులుఁ గూర్చిరి త, చ్ఛిశువుఁ గన స్వేదఋచులు చెలి కేలుండన్. 94

గీ. మూఁడునెలలు చలిమిముద్దలు వెట్టిరి, కలుపుగూళ్లు నాలు నెలలు వెట్టి
రిడిరివివిధరుచుల నెనిమిదియవనెల, సతికిఁ జూలు నెలలు జరగునపుడు. 95

గీ. తొలుతఁ బొదలె నెడమపలను నానుదతికిఁ, బిదపఁ గుడిని దిరిగె నెలఁదికంతఁ
జంట జీలు గలిగె సతికి నానాఁటికిఁ, బుత్త్రుఁడే మె యంచుఁ బొంగుచుండ.

క. ఆసతి కాఘనుఁ డష్టమ, మాసంబునఁ గెంగ్లామును నమరఁ బెట్టి మహో
ల్లాసంబున నుండఁగ నవ, మాసంబులు నిండె గర్భమహిమ యెలర్పన్. 97

తే. చన్ను విరియఁ బొదలె జఘనంబు ఘనమయ్యెఁ
బలుకఁ గష్టమయ్యెఁ బడఁతి కప్పుడు
రాజయోగ్య మైనరతనంబు దాఁచిన
పసిఁడిపెట్టె యనఁగఁ బరఁగెఁ గడుపు. 98

గీ. నాభి నెఱియ విరిసె నడుము నొవ్వఁ దొడఁగె, సతులు వేగ మంత్రసానిఁ దెచ్చి
కూడి మెలఁగ దండికట్లును బొదలక, నాతి యంత సుప్రసూత యయ్యె. 99

పుత్త్రజన్మోత్సవము

ఉ. తేజ మెలర్ప నాప్రథమదిక్సతి చంద్రుని జంద్రికాప్రభన్
భూజను లెల్ల మెచ్చఁ గడుఁ బొల్పుగఁ గాంచినరీతి నాతియున్
వేజలజాప్తుఁ డాదిస్థిరవేళ గ్రహంబులు నుచ్చయందు వి
భ్రాజితు లైనవేళఁ గనె భానుఁడుఁ బుత్త్రుని బుత్త్రికామణిన్. 100

క. మందానిలములు వొలయఁగ, బృందారకపుష్పవృష్టి ప్రియమునఁ గురియన్
మందరనినదముతో సుర, దుందుభులును మ్రోసె నపుడు ధూర్జటి కరుణన్. 101

వ. అంత నక్కుసుమసెట్టి. 102

క. నందనునిమూతికొగ్రపహ, మందులకుం జనియు స్నాన మాడియు నంతన్
నందితుఁడై పుత్త్రోత్సవ, మందలు వొగడంగఁ జేసె నాగమఘనితిన్. 103

వ. ఇవ్విధంబునఁ బక్షాంతంబు గడపి జాతాశౌచాంత్యదివసంబునఁ బుణ్యాహవాచన పూర్వకంబుగా నామకరణంబు సేయుతటి నశరీరివాక్[illegible]నికి విరూపాక్షుండును నక్కన్యకు వాసవి యనియు నభిధానంబులొసంగి[illegible]ని యానతిచ్చిన గగనవాణి వాక్యంబుల కందఱునాశ్చర్యంబు నొంది యాకుసుమసెట్టి యుఁ బుత్త్రుల కశరీరివాగ్గదితాభిధేయంబు లిడి యామహోత్సవంబున. బంధువులకుఁ

Vignana ... ary

గట్నంబు లిడి భూసురాశీర్వాదపూర్వకంబుగా మంత్రాక్షత లందికొని వారి కనేకవస్త్రభూషణగంధమాల్యతాంబూలంబు లొసంగి యనిచి బంధుయుక్తంబుగా భోజనంబు లాచరించి సుఖంబుండెఁ దదనంతరంబున దినదినప్రవర్ధమాను లగుచు నాకుసుమసెట్టిపుత్రికాపుత్రులు పార్వతీమైనాకులను లక్ష్మీచంద్రమసులనుంబోలి శైశవక్రీడావిలాసంబులఁ దల్లిదండ్రులకు సంతోషంబొనర్చుచు సమస్తబంధుపరిజనోపలాలనంబునం బ్రవర్ధమాను లగుచుండి రాసమయంబున. 104

క. కుసుమాఖ్యశ్రేష్ఠిసుతుం, డసదృశలావణ్యగరిమ నలరుచు నుండన్
రసికులు నౌనని మెచ్చఁగ, మసలెడిపుత్రకుని జూచి మది నూహించెన్. 105

క. ఇంచుగ నైదేం డ్లయ్యెను, నంచితముగ వీని కక్షరాభ్యాసము సే
యించెద నని యూహించుచు, మంచిముహూర్తంబు నడుగ మహిమోన్నతుఁడై.

క. భూసురవర్యుల నప్పుడు, భాసిల్లఁగఁ బిలువఁ బంచి ప్రాజ్ఞుల నత్యు
ల్లాసమున నుండి యెంతయుఁ దా, సరగునఁ బిలిచెఁ బురహితబ్రాహ్మణులన్.

క. భాస్కరతేజుం డగునా, భాస్కరపండితుని బిలిచి పరఁగంగ మహా
జస్కరు లీయర్భకునకు, సంస్కారము సేయుఁ డనుచు సద్వినయముతోన్. 108

వ. అని యివ్విధంబునం బ్రార్థించిన గంధమాల్యాంబరాదిభూషణంబుల నలంకరించి బాలునిచే నమస్కరింపం జేసి కనకంపుఁబళ్లెరంబులోఁ దండులంబు లుంచి యందు షడక్షరంబులు లిఖియింపంజేసి సమానవయస్కు లగుకొందఱుబాలుర సహపాఠకులుగాఁ గూర్చి విద్యాభ్యాసంబు సేయించుతఱి నాడింభకునకు నీతిధర్మజ్ఞానబీజంబు లుపన్యసించుచుండ రెండుసంవత్సరంబులు జరగుసమయంబున.

గీ. కురుకుమారుల కొంతయుఁ గుంభజుండు
సకలవిద్యలుఁ గఱపినచందమునను
నన్నివిద్యలఁ దగువిరూపాక్షునకును
సఫలముగఁ జెప్పి భాస్కరాచార్యవరుఁడు.

వ. అంత సకలవిద్యాపారంగతుం డైనశిష్యుని బరీక్షించి కుసుమసెట్టి కిట్లనియె.

గీ. కుసుమసెట్టి కపుడు కొడుకును జూపించి, వీనివిద్యఁ జూడు విమలయశుఁడ
కనిన సంతసిల్లి యావైశ్యవరుఁడును, మిగిలె విద్యలెల్ల వీను లలర.

వ. ఇట్లు సంతసిల్లి తనకులసతిని బిలిచి కుమారుఁడు విద్వాంసుఁడయ్యె నిక నుపనయనంబు గావింతమనిన సంతసిల్లె నంత.

సీ. భూసురోత్తములను బొందుగాఁ బిల్పించి, మంచిలగ్నము విచారించవలయు
నన నట్లకాక యౌననుచు నాచార్యుని, రప్పించి యారవ్యుఁ డొప్పుతోడఁ
బంచాంగములు చూచి బాగుగా మాఘశుద్ధంబునఁ బంచమిఁ దనరు లగ్న
మని విన్నవించిన నావైశ్యుఁ డప్పుడు, బంధుల రాఁబంచి పరమప్రీతిఁ

గీ. బురము శృంగార మొనరించి భూరిమహిమ, గృహ మలంకరణంబును రహినొనర్చి
పితృపితామహు లత్యంతప్రీతిఁ దనర, వడుగు గావించె సజ్జనవరులు మెచ్చ.

గీ. భాస్కరాచార్యుఁ డప్పుడు పరఁగ వేద
విధిని సర్వంబుఁ గావించి వేడ్క మీఱ
భవతిభిక్షా మటంచును బలుకఁ దల్లిఁ
దండ్రియును భిక్ష పెట్టిరి తనయునకును. 114

వ. మఱియు బంధుజనంబు నానావిధభూషణంబు లిచ్చిన నవి యాచార్యున కొసంగి సకలభూసురోత్తములకు దక్షిణాతాంబూలంబు లొసంగి నాలుగుదినంబులు జరిగిన యనంతరంబున బంధుజనంబులకుఁ గట్నంబు లిచ్చి యనిపి యబ్బాలుఁ డధ్యయనాదుల నఖిలవిద్యాపారంగతుం డగుటయు నక్కుమారునకు వివాహంబు సేయందలంచి భాస్కరాచార్యుల రావించి సప్తదశపురంబులం దున్నవైశ్యకన్యకలం గాంచి సర్వలక్షణసమేత యై మనోహారిణి యగుకన్యకం జూచి యడిగిరమ్మనిన నాక్షణంబున కదలి సుశకునంబులం గాంచి యాయాపురంబులం గలకన్యల నరయుచు హేలాపురంబునకుం జని యాత్రేయగోత్రోద్భవుం డైనయరిదిసెట్టికూఁతురు రత్నవతి యనుకన్యం గాంచి యతనితో నిట్లనియె. అష్టాదశపురంబుల కధీశ్వరుం డైనప్రభాసగోత్రోద్భవుం డగుకుసుమసెట్టికుమారుం డైనవిరూపాక్షునకు నీకూఁతురు రత్నవతి నిచ్చి వివాహంబు సేయు మన నతం డిట్లనియె. 115

గీ. కుసుమసెట్టికొడుకు కులదీపకుఁడు వాని, కడుగవచ్చుమీర లార్యవరులు
ఇంతకంటె మాకు నెయ్యది తగుచోటు, నిర్ణయింపు లగ్ననిశ్చయంబు. 116

వ. అనిన భాస్కరాచార్యుం డత్యంతానందకందళితహృదయారవిందుం డై క్రమ్మఱఁ బురంబున కేతెంచి కుసుమసెట్టిమందిరంబునకురా నతండు ప్రత్యుద్గతుం డై వందనం బాచరించి యడుగులుగడిగి యున్నతాసనాసీనుం జేసి పదునేడుపురంబులం గలవైశ్యులసేమం బడిగి మీరరిగినకార్య మాయత్తంబాయెనా యని యడిగినఁ దమబంధుగు లాప్తులందఱు సేమంబె. హేలాపురంబునకరిగి కన్నియలం గాంచి యందు నాత్రేయగోత్రసంభవుం డగునరిదిసెట్టికూఁతురు రత్నవతి సర్వలక్షణానవద్యాంగిం గని యావైశ్యోత్తమమందిరంబునకుం జని యతనిచే నర్చనలు గైకొని తగినగద్దియపైఁ గూరుచుండి యాతనిం గని ప్రభాసగోత్రోద్భవుం డగుకుసుమసెట్టి కుమారునకు నీకొమరితె నిమ్మన నతం డత్యానందుండై యొడంబడి లగ్నంబు నిశ్చయింపు మనియె. నీవృత్తాంతంబు నీకెఱింగింప వచ్చితి నని పలికిన నాకుసుమసెట్టి భార్యాసమేతంబుగా సంతోషించి "శుభస్యశీఘ్రం" మ్మనునార్యోక్తి గలదుకావున మీ రాలస్యంబుసేయక కొందఱు వైశ్యవృద్ధుల వెంటంగొని చని లగ్న

నిశ్చయంబు సేసి నిశ్చయతాంబూలంబుఁ బెట్టి రమ్మన నాభాస్కరాచార్యుం
డాప్రకారంబున వెడలి హేలాపురంబునకుం జని యరిదిసెట్టి మందిరంబుం
బ్రవేశించి యాతఁ డత్యంతసంతోషంబున నందఱకు నాసనార్ఘ్యవిధు లిచ్చి
కూర్చుండ నియమించినఁ గొంతసే పిష్టప్రసంగంబులు సేసి యాచార్యుం డతనిం
గనుంగొని. 117

గీ. కుసుమసెట్టిసుతుండు కోమలదేహుండు, ప్రవిమలాత్మకుండు భవ్యయశుఁడు
రూపవంతుఁ డగువిరూపాక్షుఁ డిఁక నీదు, తనయ రత్నవతికిఁ దగువరుండు. 118

వ. కావున 'శుభస్య శీఘ్రం' బనువచనానుసారంబుగా శీఘ్రంబ వివాహప్రయత్నం
బొనరింపు మనిన నట్లైయని లగ్నంబు నిశ్చయింపుం డని తాంబూలం బొసంగి
నిశ్చయతాంబూలాదు లాచరించిన మరలి పెనుగొండపురంబున కరుదెంచి కుసుమా
హ్వయునకుఁ దల్లగ్ననిశ్చయం బెఱింగించె నాలగ్నసమయంబు బాసన్నం బగు
టయు నతండు. 119

సీ. సకలబంధువులను సరవితో రప్పించి, చీనిచీనాంబరశ్రేణి మఱియు
సదమలమణిమయోజ్జ్వలభూషణంబులు, ఘనసారమాదిసుగంధములను
తైలశర్కరగుడతండులాజ్యాదిస,ద్ద్రవ్యము లమరించి ధరణిసురులు
పితరుల నెంతయుఁ బ్రీతి నొందఁగఁ జేసి, గ్రామదైవంబుల రమణఁ గొలిచి

తే. భాస్కరాచార్యుఁ డాదిగా బ్రాహ్మణులను
బంధుజనములు నిరుకడ భద్రదంతి
వాహనంబుల నెక్కి రా వరుస భద్ర
హస్తిపై నెక్కి రావిరూపాక్షుఁ బనిచి. 120

గీ. తాను నుత్తమవాహంబుపైని నెక్కి, రమణతో వచ్చె హేలాపురంబునకును
అంతవృత్తాంతమును విని యరిదిసెట్టి, యెదురుగా వచ్చి తోడ్కొని యేగ నపుడు.

వ. ఇట్లింద్రవిభవంబునఁ గుసుమాహ్వయుఁ దోడ్కొని వచ్చి నానావిధరత్నఖచితం
బగువిడిదిలో నునిచి వారలుం దానును సరససల్లాపగోష్ఠిని గొంత ప్రొద్దు పుచ్చి
దివ్యాన్నపానాదులఁ దృప్తులం గావించి నృత్యగీతాదివిద్యావినోదంబుల నద్దినంబు
గడపి యారాత్రి సుఖసుప్తిం జెంది మఱునాఁడు మంగళస్తుతిపాఠంబుల మే
ల్కాంచి ప్రాతఃకాలకృత్యంబులు నిర్వర్తించి యున్నంత. 122

సీ. పౌరోహితులు వచ్చి పరఁగంగఁ గుసుమాహ్వ, యుని జూచి శుభలగ్న మొనకు మీర
లాయత్తపడుఁ డన నట్టులకా కని, గంధాక్షతలఁ బిలిఁ గ్గ వైశ్య
వరులకు నిమ్మని వారికానతి యిచ్చి, శోభనద్రవ్యము లుపరుచిరముగ
నొనఁ గూర్పఁ బంచి తాహోమాదికృత్యముల్, సేయించి బాంధవశ్రేణికెల్ల

తే. నిష్టమృష్టాన్నములచేతఁ దృప్తినొందఁ, జేసి తనయుని వేగఁ గైసేయుఁ డనుచు
నానతిచ్చినఁ జక్కనియతివ లతని, శీఘ్రముగ మోదమొప్పఁ గైసేసి రంత. 123

వ. అంత నయ్యరిదిసెట్టి యత్యంతసంతోషంబున శోభనద్రవ్యంబుల నొడఁగూర్చి హో
మాదికృత్యంబు లాచరించి బంధువుల నిష్టాన్నతృప్తులం జేసి తనకూఁతు రత్నవతిని
శృంగారింపించి శుభముహూర్తం బాసన్నం బగుటయు గుసుమాహ్వయుని వృద్ధ
బ్రాహ్మణబంధువుల నంపి పిలువం బంచిన నతండు పెండ్లికొమరుని భద్రగజంబుపై
నెక్కించి కరదీపికాసహస్రంబులు వెలుంగ భేరీమృదంగతమ్మటఢక్కాహుడు
క్కాకాహళశంఖారావంబులును గరిబృంహితంబులును దురంగహేషారవంబులును
గవిగాయకపాఠకవైతాళికసందోహసంకీర్తనంబులును విప్రాశీర్వాదనాదంబులును
బుణ్యపణ్యాంగనలకల్యాణపుఁబాటలును నొక్కపెట్టు సెలంగ సౌధాగ్రంబుల
నుండి పురపురంధ్రీజనంబు లాజాక్షతలు సల్ల, నెడనెడ వారకాంతలు గుడియెడ
మభాగంబులం జూచువిటకాండ్రహృదయ మదయంబుగ వీక్షలనోరచూపుల్ సవ
రించుచు నృత్యంబులు సలుప బాంధవస్త్రీలు మార్తికనీరాజనంబులు నివాళింప నరి
దిసెట్టి మందిరద్వారంబు చేరంజన నాతండు బాంధవయుక్తుండై యెదుర్కొని కుసు
మసెట్టికరంబు కరంబునం బొడించి రాఁ దక్కటిబంధుగు లుల్లాసంబునం బొదలు
సల్లాపంబులు సేయ విరూపాక్షుండు గజంబు డిగ్గి ముత్తైదువులు నీరాజనం
బొసంగఁ గల్యాణవేదిం బ్రవేశించి రత్నావతి నలంకరించి తేర యువతీజనంబుల
నియమించిన వార లాపెండ్లికూఁతు నలంకరించి తోడ్తేర నవ్విరూపాక్షుని రత్నా
వతిని చెరమరుగున నునిచి కన్యావరణంబు చదివి యంత సుముహూర్తం బాసన్నం
బైన వధూవరులచేత నొండొరులపైఁ దలఁబ్రాలు వోయించి శాస్త్రానుసారంబుగ
హోమం బొనరించి కులబాంధవగురుజననిజనకులకు నమస్కారంబులు సేయించి
సకలవైదికలౌకికాచారంబులు నిర్వర్తించి నాకబలి యాచరించి యరిదిసెట్టి య
ల్లుని కనర్ఘ్యమణిమయాభరణాంబరాదివస్తువస్తువు లరణంబుల నొసంగి బాంధవు
లకు దివ్యాంబరంబులు కట్నంబు లిచ్చి యర్థుల కీప్సితార్థంబు లిచ్చి యివ్విధం
బునఁ గుసుమాఖ్యుండు వివాహమహోత్సవంబు నిర్వర్తించి మఱలి తనపురంబునకు
వచ్చి గృహప్రవేశాదిశుభకృత్యంబు లాచరించి బంధుజనంబుల బహుమానపుర
స్సరంబుగా వారివారిగృహంబుల కనిచి పరమానందంబున సుఖంబుండె నంత.

చ. వరహితధర్మవర్తనులు పండితభాస్కరవర్గరక్షకుల్
గురునయనీతికోవిదులు గుంభితవాక్యనిరంతరోన్నత
స్థిరతరకౌతుకాగ్రగుణశీలురు శీలవతీసతీమనో
హరులు పురారిపాదజలజాగ్రమదాళులు వైశ్యులిమ్మహిన్. 125

మాలిని. ఘనకనకవికాసుల్ ధర్మసంచారభాసుల్
కనకకుధరధైర్యుల్ కల్పితానల్పచర్యుల్
మనసిజరిపుభక్తుల్ మానినీచిత్తసక్తుల్
వినయఘననివాసుల్ వేద్యపెన్గొండవాసుల్. 126

గద్య. ఇది శ్రీసరస్వతీవిలాసచరణసరసీరుహామకరందబిందుసందోహమధురమధురిమాధురీణమధుకరాయమానమానసరసకవితావిలాస శ్రీబ్రహ్మమునిషి బొల్లయాహ్వాయపుత్త్ర భాస్కరాచార్యనామధేయప్రణీతం బైనవైశ్యపురాణంబునందుఁ బెనుగొండవర్ణనంబును గుసుమసెట్టి పుత్త్రకామేష్టిఁ జేయుటయు వానికిఁ బుత్త్రుండును బుత్త్రికయు జనించుటయు వారికి నామకరణాదివిధు లొనరించుటయుఁ గుమారునికి వివాహంబు సేయుటయు ననుకథలంగలది పంచమాశ్వాసము.

శ్రీగణేశాయనమః.

శ్రీశారదాంబాయైనమః.

శ్రీవైశ్యపురాణము.

షష్ఠాశ్వాసము.

మధ్యాంగీదేశ
గ్రామమహాగిరిపురప్రకాశితబుద్ధి
గ్రామణులు రాజరాజ
శ్రీమంతులు కీర్తివిజితశేషులు వైశ్యుల్. 1

వ. ఆకర్ణింపుఁడు. తరువాతివృత్తాంతం బెఱింగించుటకై సాలంకాయనమునివర్యుండు వైశ్యర్షుల కిట్లని చెప్పందొణంగె. అట్లు వాసవి దినదినప్రవర్ధమాన యగుచుండ నొక్కరాజు తనకువివాహార్థం బక్కన్యనడిగె ననిన విని యవ్వైశ్యు లాఋషివర్యున కిట్లనిరి. 2

క. వాఁ డెవ్వఁ డతనివంశము, పోఁడిమితో వానిపురము పూర్వవిధంబుల్
వేడుకతో నెఱిఁగింపుము, పాడిగ నన వారి కతఁడు పలికెం బ్రీతిన్.

క. శ్రీమార్కండేయముని, స్వామికి నిలయం బనంగ జగతీ దివిప
ద్ధామము రాజమహేంద్రముని, నామంబున నొప్పుఁ బురము రమ్యస్ఫూర్తిన్. 4

సీ. శ్రీగౌతమీదివ్యసింధుపావనతోయ, కణవిమర్దితపౌరకల్మషంబు
ప్రకటమార్కండేయపరమేశకారుణ్య, సంభూతశాశ్వతైశ్వర్యయుతము
దానధారాసారదంతావళోదార, ఘీంకారవైఖరీసంకులంబు
జవవిక్రమక్రియాజనితపౌరుషఘన, ఘనతురంగమవీరకలకలంబు

తే. రత్న ధనధాన్య వస్త్ర హిరణ్య రజిత
సార ఘనసార మృగనాభి చందనాది
రమ్యతరపణ్యవీథికా రాజితంబు
సాంద్రవిభవంబు రాజమహేంద్రపురము. 5

వ. ఆపట్టనంబున కధీశ్వరుండు. 6

ఉ. ధూర్జటిపాదభక్తుఁ డరిదుర్గవిభేదనశౌర్యశాలి న్యా
యార్జితవైభవుండు విబుధావనకల్పకుఁ డార్యసమ్మతుం
డర్జునవంశవర్ధనుఁ డహర్పతితేజుఁడు విష్ణువర్ధనుం
డూర్జితసర్వసంపదల నొప్పును రాజమహేంద్రనాథుఁడై. 7

క. రాజకళాధరభక్తుఁడు, రాజకులోత్తంసుఁ డన్యరాజయశస్తే
జోజయశాలిగ పరఁగును, రాజితచాళుక్యవంశరక్షకుఁ డెలమిన్. 8

విష్ణువర్ధనుఁడు దిగ్విజయంబు సేయుట.

సీ. రాజన్యజయశాలి రాజాధిరాట్పర, మేశ్వరుండును యశశ్శాశ్వతుండు
ధరణి వరాహాంకధన్యప్రభావుండు, కరవాలభీకరఘనభుజుండు
ఆత్రేయమునిగోత్రపాత్రాభిజాత్యుండు, ఖడ్గనారాయణకాంతిపరుఁడు
చాళుక్యకులదుగ్ధసాగరచంద్రుండు విమతభీషణదివ్యవిగ్రహుండు
తే. ప్రబలకదనత్రినేత్రుండు పటుతరప్ర, తాపభాస్కరుఁ డత్యంతధార్మికుండు
చండితోద్దండకోదండగాండివుండు, వంశవర్ధనుఁడగువిష్ణువర్ధనుండు. 9

ఉ. సోమకులాగ్రగణ్యుఁడు విశుద్ధయశోనిధి యన్యరాజతే
జోమహిమాపహారుఁడు వసుక్షితిభృత్సమధీరుఁ డిద్ధల
క్ష్మీమహిమాఢ్యుఁ డైయతఁడు మేదిని నేలుచునుండెఁ జెంపునన్
సామజవైరివిక్రముఁడు సారుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్. 10

సీ. అబ్ధిమేఖల యైనయవనిని బాలించె, బుధవైరివర్గంబు పొడనడంగ
ధారణీప్రజల మోదంబునఁ బోషించె, నఖిలదిక్కులఁ దనయాజ్ఞ నిలిపె
శరణన్ననృపులను శాశ్వతంబుగ నేలె, నెదిరినరాజులమద మడంచె
వర్ణాశ్రమంబులు వరుసతోఁ బాలించె, నోలిసంకరము గాకుండఁ దెలిసి
తే. ఆదినృపులచరిత లఖిలధర్మంబులఁ, దాత యైనధర్మతనయుఁ బోలి
నెగడ నెల్లజనులుఁ బొగడంగ విష్ణువ, ర్ధనుఁడు విభవవిజితధనదుఁ డగుచు. 11

క. జవ్వనపురాజ్యమదమున, నెవ్వరిఁ గైకొనఁడు నిర్జరేంద్రునినైనన్
ఇవ్వసుధ వైరినృపతుల, మువ్వేటం బఱపుఁ బంక్తిముఖుచందమునన్. 12

క. అమరేంద్రవిభవుఁడును రా, జమహేంద్రపురమున నిఖిలజనములతోడం
గుముదాప్తవంశనృపస, త్తముఁ డాస్థానముననుండి తా నతివేడ్కన్. 13

వ. మఱియు నుదయమార్తాండమండితకుంభవిజృంభమాణప్రాసాదమధ్యబహురత్నకీలిత
ప్రభానూనవితానంబును మరకతమణిమయసోపానరచితచంద్రకాంతవేదికాప్రదేశ
వసదవనీతలతిలకంబును మణిగవాక్షమార్గగతమలయసమీరమార్గణోదితమేదినీశ్వర

స్వేదఖేదంబును సువర్ణస్తంభగుంభితముక్తానుధాధౌతనిర్మలకుడ్యస్థలవిరచితచిత్ర
రూపమంగళశృంగారజనితకుతూహలంబును రంభోర్వశీతిలోత్తమాదిబృందారక
సుందరీసందోహకళావిలాస తిరస్కార నిపుణ సౌందర్యలజ్జాభాషావిశేషభావార్థ
కటాక్షవీక్షణప్రణయకలహాదివిలాసమానవమానినీజనసేవితంబును బహుళముక్తా
ఫలరంగవల్లీసముల్లాసితసురభిపుష్పమాలికాలంకృతంబును భరతనిరతనర్తనకామినీ
రమణీయకాగ్రంబున సేవాసమాగతనానాదేశరాజలోకాభిధాననివేదనచతురయా
తాయాతవేత్రధారకవచోజ్జృంభణంబును నగునాస్థానమంటపాభ్యంతరసమున్నత
మణివేదికాస్థాపితసింహాసనాసీనుం డై బహురాగభేదమిశ్రితపంచమస్వరసమం
చితాలాపం బగుసంగీతంబును మంగళగాయకోత్తము లగ్రభాగంబున గానంబొ
నర్ప నుభయపార్శ్వంబుల నుచితమృదుమధురవాక్యకవితాజనసూక్తంబు లాలకిం
చుచు వామభాగస్థితసుందరీజనకరాగ్రవర్తితచామరడోలాయమానమణికంకణసం
ఘాతశింజితంబును హృదయరంజకంబుగా విద్వజ్జనవ్యాఖ్యాయమానభారతాకథా
శ్రవణజనితజ్ఞానుం డై పరాక్రమవంతు లగురాజులకు దిగ్విజయంబు సేయుట యశ
స్కరం బని తలంచి సమీపవర్తు లగునమాత్యులలోఁ గుమారకంఠీరవుం జూచి
యి ట్లనియె. 14

క. జనతురగరథేభభటు, ప్రవరులతో నృపతు లెల్ల రావలె దశమీ
దివసము దిగ్విజయమునకు, నవసర మని చాటఁ బంపు మందఱు నెఱుఁగన్. 15

చ. అనుటయు నట్లకాక యని యాసచివేంద్రుఁడు చాటఁబంచినన్
జనపతు లెల్ల నుబ్బి ఘనసాహసశౌర్యమహాధురీణు లై
యనుగతఘోటకద్విపరథాధికయోగసమన్వితంబుగా
మనుకొని విష్ణువర్ధనునిముందఱ నిల్చిరి చిత్రవైఖరిన్. 16

క. ధీరతఁ బతి నిత్యకృతా, చారుం డైవెడలునట్టిసమయమునందున్
ధీరత మెఱయఁగ నిజభటు, వీరులఁ బ్రస్థానభేరి వేయఁగఁ బంచెన్. 17

సీ. భయరౌద్రసంజాత భైరవాతిక్రూర, ఢక్కానినాదంబు ధిక్కరించి
లయకాలవైష్ణవభయదార్క్ష్యహేషితా, మందనినాదంబు క్రిందుపఱచి
సంవర్తసమయగర్జనపుష్కలావర్త, కాభ్రసద్ఘోషంబు నపహసించి
రఘురామకృతధనుర్భంగసంజాతని, ర్భరనినాదంబుతో రాయిడించి
తే. సకలదేశ సమాగతక్ష్మాతలేశ
చారు హృదయప్రకంప సంజననహేతు
విక్రమకృతాభిచక్రనిర్వక్రమహిమ
విశదముగ మ్రోసెఁ బ్రస్థాన విజయభేరి. 18

సీ. మణిహేమకలశాభిమంత్రోదకంబుల, మంగళస్నానంబు మహిమఁ జేసి
స్థిరమతినగ్నియు దేవతార్చనదీర్చి, యభిమతాహారంబులారగించి
బ్రాహ్మణాశీర్వాదపావనాక్షతములు, ఘనమతి మస్తకమున ధరించి
ఆప్తమంత్రులను శుద్ధాంతరక్షణమున, కనిపియుఁ బురరక్షకు నియమించి
తే. జయము చేకొని యుత్తమాశ్వంబునెక్కి, పౌరకాంతావిలోకవచారుదృష్టి
బహుళపుష్పాంజలిక్షేమభావ మలర, నఖిలదిగ్విజయార్థమై యరిగె నృపతి. 19

మ. రజనీశాన్వయవర్ధనుండు ధృతరాష్ట్రక్ష్మాపనిర్భేదకా
గ్రజుఁడున్ ధర్మగుణప్రవృత్తి రణరంగద్భీమసేనార్భటిన్
విజయుండై తగువిష్ణువర్ధనుఁడు దావిశ్వంభరామండలిన్
విజయోద్యోగము సేయకుండునె మహావీరుల్ ప్రశంసింపఁగన్. 20

వ. ఇట్లు దిగ్విజయార్థంబు గదలె నయ్యవసరంబున. 21

సీ. చతురంగబలవేగసన్నాహపదసముత్థితరజఃపటలంబు దిశలఁ గప్ప
గంధసింధురఘటాకర్ణతాళోద్ధూత, పవనంబు తద్రజఃపటలి నడఁప
బహులరథస్తంభశుంభద్రత్నకేతుకాం, తులు నభంబునఁ జీఁకటులుగఁ జేయ
నురుఖడ్గసంఘర్షణోద్ధూతవిస్ఫులిం, గములు దిక్కులకుఁ బ్రకాశ మొసఁగ
తే. ఘోటకాటోపహేషితకుంజరోగ్ర, మహితఘీంకారఘోషభీమప్రతాప
కార్ముకజ్యారవంబు లొక్కటఁ జెలంగ, సిరులఁ బెంపొంద నారాజు సేన నడచె.

చ. హరులు తరంగముల్ గజములందు మునింగిన శైలసంఘముల్
అరదము లెల్లఁ గచ్ఛపము లందముగా నరులెల్ల మీనముల్
గురుతరమైన సుళ్లు గొడుగుల్ మఱి ఫేనచయంబు లీల నా
శరనిధిఁ బోలె నానృపతి సాగెడువేళ నపారసైన్యముల్. 23

క. ముందఱ బ్రతాప మడరఁగఁ, గ్రందుగఁ జతురంగసైన్యగమనము చేతం
జెంపుపరాగము వెనుకను, స్యందనములు నడువ బలము చతురత వెలయన్. 24

సీ. హయవధూరత్నహేమాదులు కానుకల్, ముందుగాఁ గొని వచ్చి మ్రొక్కునృపులు
శరణాగతత్రాణసంపన్నుఁ డితఁ డని, కొలవడి సేవించి కొల్చునృపులు
పైరి గెల్వఁగ లేనిపోరాట మేలని, పురములు విడనాడి పోవునృపులు
దగ్గఱవచ్చినఁ దబ్బిబ్బు లౌనని, దూరంబుననె చూచి తొలఁగునృపులు
తే. మరలిరే కాని బహువిక్రమముల నెదిరి
నిలువలేరయ్యె బహుశక్తి గలిగియుండి
తొలఁగి రే మనవచ్చును బలిమిగలిమి
ధైర్యదుర్వారవిష్ణువర్ధనునిధాటి. 25

వ. ఇట్లమోఘవీర్యుండై వెడలి చనిచని కార్తవీర్యుఁ డేలెడిమాహిష్మతీపురంబు చేరం
జని యక్కడఁ గంటకపర్వతంబున సేనలు విడియించిన. 26

క. వచ్చినకురువిభురాకకు, మచ్చరమునఁ గురుపురాట మగధాదులు సాం
పెచ్చిన మదమున వారలు, చెచ్చెరఁ దలఁపడిరి వీరశేఖరు లలరన్. 27

వ. ఇట్లిరుదెఱంగులవారు పోరి రాసమయంబున. 28

గీ. విష్ణువర్ధనరాజుతో విగ్రహించి, మడిసి రచ్చటిరాజు లమర్త్యులెంచఁ
కడమ తక్కినరాజులు గర్వ ముడిగి, శరణనుచు మ్రొక్కి రాతనిచరణములకు.

వ. ఇట్లు నర్మదాతీరంబునం గల రాజులెల్లను వెంటరాఁ గదలి నానావిధంబు
లగుదుర్గంబులు సాధించి వారలచే నుపాయనంబులుగొని యచ్చటచ్చట నిజవి
జయస్తంభంబులు నిలిపి చనుసమయంబునం గళ్యాణపట్టణాధీశ్వరుం డగుసా
మంతక్షితీశ్వరుండును దదృశవర్తు లగురాజులును బ్రతిఘటించిన విష్ణువర్ధనుండు
విజృంభించి విజయసింహ విక్రమశాలి వీరసేన సుమంత శాంతనవ చంద్ర
చూడ సింహధ్వజ సునంద నామంద విక్రమ బలోద్ధత భీమవిగ్రహ సముగ్రా
యుధ శుభగ్రీవ మహావీర కంఠీరవ సుబుద్ధి సర్వజ్ఞు లనుమహారాజప్రధాను
లును మఱియు విక్రమనీతిబంధు ప్రభాకరు లాదిగాఁ గల యనేకసేనానాయకు
లును గలసి వారల నిర్జించి తత్పురంబులు గ్రహించి యచ్చోటు గదలి కురుకు
వరాటాంగవంగశకగూర్జరారట్టగాంధారదేశంబులు సాధించి యచ్చోఁ ద్రివేణీ
సంగమస్థానంబునఁ గృతస్నానుండై యచ్చటఁ గదలి యయోధ్యం జేరి య
చ్చటనుండి హరిద్వారంబును నైమిశారణ్యంబునుం గని యవ్వల సింధువు
దాఁటి కుమ్మీదేశంబుఁ జేరి వారల నిర్జించి నవాలక్షపర్వతంబులు చూచి య
చ్చటనుండి యనేకదేశంబులు గడచి శబరపుళిందబర్బరాదిదేశంబులవారి జయించి
యచ్చటనుండి దక్షిణాభిముఖుండై కొంకణదేశంబు ప్రవేశించి పశ్చిమసముద్ర
దేశవాసు లగురాజన్యుల జయించి యచ్చటనుండి సహ్యాదర్దురపర్వతంబుం గడచి
సేతువుం జేరి. 30

క. కనుఁగొనె రాజకుమారుఁడు, వనధిం దద్వనధిఁ గ్రుంకి వచ్చియు రామే
శుని బూజించె నవశ్యము, ధనకనకవిశేషవస్తుతతు లొనఁగూడన్. 31

వ. అచ్చోట వాని. 32

శా. దండింబాండ్యధరాధినాయకులదుర్దాంతోగ్రశౌర్యంబు దో
ర్దండోద్దండతరప్రభావమున శ్రీరంగంబు సేవించి చం
ద్రుం డచ్చోట దురంతకల్మషము దొంతుల్దుల్చి నాకొల్చి రే
రెండం గాచినవాని వంశజుఁడు హాయిం దోఁగి యాపిమ్మటన్. 33

గీ. మహితమైనట్టి శ్రీరంగమండపంబుఁ
జొచ్చి పరవాసుదేవుని జూచి యంతఁ
జిన్మయాకార సర్వేశ శ్రితజనార్తి
హరణ శ్రీరంగనాయక యనుచు మ్రొక్కి.

వ. మఱియు ననేకవిధంబుల స్తుతియించి యచ్చోటు వాసి. 35

గీ. జలమయం బైనయట్టియాజంబుకేశుఁ, డగుమహాదేవు భజియించి యచటినుండి
విశ్రుతము లైనయుభయకావేరులం దుఁ, దానమునకును విష్ణువర్ధనుఁడు వచ్చె. 36

శా. వీరాగ్రేసరనాయకుం డుభయకావేరిం బ్రియంబొప్ప నిం
పారం దానముచేసి దుష్టరిపురాజాధీశు లౌ చోళథా
త్రీరాజేంద్రులఁ జేరఁగాఁ గదలి వారిం గెల్చి శిక్షించె తా
నారూఢిం దగుకుంభకోణమున కాహ్లాదంబునం జేరుచున్. 37

వ. అచ్చటఁ గుంభేశుని దర్శించి మధ్యార్జునంబుఁ జేరి యందుఁ గలమహాదేవుం బూ
జించి చిదంబరంబునకుం జనుదెంచె ననిన వైశ్యు లమ్మహాత్మున కిట్లనిరి. 38

ఉ. అనఘా మౌనికులాగ్రగణ్యక మహాత్మా పుణ్యచారిత్ర స
ద్ఘనుఁ డారాజు చిదంబరంబునను వేడ్కం గాంగ నేమేమి గాం
చెను వచ్చెతఱి నేప్రభావములు కాంచీదేశమాహాత్మ్యముల్
వినని మ్మాతని వెంట నంటిచనునావిఖ్యాతు లౌ రాజులన్. 39

క. అనుమాటకు మునినాయకుఁ, డనుమానము లేక వారికంతఃకరణం
బునను భవిష్యత్కథ వినుఁ,డనుచును మృదుమధురవాక్య మలరఁగఁ బలికెన్. 40

ఉ. శ్రావ్యముగా వినుండు నృపరాజశిఖామణి యైనయట్టికా
రవ్యుఁడు విష్ణువర్ధనుఁడు రాజకళాధరుభక్తుఁ డట్లు శ్రో
తవ్యుఁడు నయ్యె నచ్చటఁ జిదంబరపూర్వరహస్య మెల్ల నూ
రవ్యవరేణ్యులార! రిపురాజవిఘాతు లు బలంబు లన్నియున్. 41

వ. వివరించెద వినుండు పండ్రెండులక్షలు నలుబదిరెండు వేలు కాల్బలంబును నందు రెండు
లక్షలు నిరువది వేలు విలుకాండ్రును రెండులక్షలు పందొమ్మిది వేలు ఖండాయత్తులును
లక్షయు నలబది వేలు గోవసీమపడిగెవాగెలును లక్షయు ముప్పదివేలు కైతలును నైదు
లక్షలమున్నూఱు గుఱ్ఱంబులును త్తమలక్షణంబులు ముప్పదిరెండు వే లుష్ట్రంబులును
నలుబదియైదు వేలు గంధసింధురంబులును నన్నియరదంబులును మొగిలీసుమ్మ దేశ

పాశ్చాత్యులు రెండులక్షలు, రెండులక్షలు నిరువదియెనిమిది వేలు గుఱ్ఱపురౌతులును
నింతటిబలం బవ్విష్ణువర్ధనునియనుచరులై కొలువ దక్షిణదేశంబులు సాధించి మగిడి
వచ్చునెడఁ గావేరీనదితూర్పుసముద్రంబునం గలసినసంగమస్థలంబున కనతిదూరం
బునఁ జిదంబరం బనుమహాస్థలంబు మహిమంబులు మున్ను విన్నవాఁడై తిరుముట్టు
వృద్ధాచలారుణాచలమరకతవల్లీనాథులం గాంచి యచ్చటనుండి కాంచీస్థానంబు
ప్రవేశించి తద్గోపురంబు దర్శించి యేకామ్రనాథుఁ గామాక్షీసహితంబుగాఁ
బూజించి నుతియించి మ్రొక్కి యలిడి వేదవతిం జేరం జని. 42

క. ఆగమవిధిని నృపాలుఁడు, వేగవతిం దానమాడి వేగమె కనె నా
భోగిపతితల్పు నటనా, యాగమవిదు లైనవైష్ణవాగ్రణు లలరన్. 43

క. ధన్యపథస్థుఁడు రిపురా, జన్యు లనం దగినరాజచయముల నెల్లన్
జన్యమునఁ గెలిచినృపమూ, ర్ధన్యుం డాకంచివరదరాజులఁ గాంచెన్. 44

వ. మఱియు శేషగిరి దర్శించి యందలితీర్థంబుల ననగాహంబు జేసి యచ్చటనుండి
వేంకటాచలంబుఁ జేరి. 45

సీ. సద్భక్తి రెండవచక్రవర్తి యొసంగు, డంబైనవరకిరీటము ధరించి
రవివంశజుం డైనరాఘవుఁ డిచ్చిన, గణుతింపరానిభూషలను దాల్చి
తనకు ముత్తాతయాధర్మజుఁ డిడినట్టి, ఘన మైనయొడ్డాణ మనువుపఱిచి
బహుయుగాంతరము భూపాలు రర్పించిన, యమరేంద్రమణులువక్షమునఁ దాల్చి
తే. రూపగాంభీర్యసద్గుణరూఢిమహిమ, నెన్నికొనఁ దైనశ్రీవేంకటేశుఁ జూచి
శరణు శరణని మ్రొక్కి సాష్టాంగ మప్పు, డిడుచు నవ్విష్ణువర్ధనుం డెలమితోడ.

వ. అచ్చటఁ బంచరాత్రంబు లుండి కాళహస్తిఁ జేరి యద్దేవు దర్శించి . పూజించి
నుతియించి యచ్చోటు వాసి చనిచని. 47

ఉ. నందిగిరీంద్రసంభవజనప్రకరౌఘసమూహశైలపా
రందరవజ్రధారతటురంగదభంగురభంగసంగతా
మందసరోజబృందగతమాధుకరీకుల గానశోభితా
నందితతీరభూసరిదనీకినిఁ గాంచెఁ బినాకినీనదిన్. 48

వ. తత్తద్విశేషంబులు గనుంగొనుచు నందుఁ గృతావగాహనుండై కదలి విక్రమసింహ
పురం బనం బరఁగు నెల్లూరు జేరంజని యందలివిశ్వేశ్వరుని దర్శించి యచ్చటినుండి
యుదయగిరిం జేరం జని యందలి రాజన్యులఁ దనవశంబుచేసికొని కదలి యహో
బలంబు సేరి యమ్మహానుభావుం డగునహోబలేశ్వరు దర్శించి యచ్చోటు గదలి. 49
రేనాటం గలధారిణీశ్వరులు పోరే మాని యారాజునా
ధీనం బై నన్నృపాలురుం గదిసి యేతేర న్నిరాఘాటధా

టీనిర్వక్రపరాక్రమక్రమముతో శీవికఁ విజృంభించి యా
భూనాథుం డరిగెం బ్రసిద్ధనృపరాడ్భూపాలురంగొల్వఁగన్. 50

ఉ. ఆలలివిష్ణువర్ధననృపాగ్రణిఁ గన్గొని విస్ఫురజ్ఝరీ
జాలము నోషధీతరువిశాలముఁ బుణ్యలతాలవాలముల్
జాలకశంకరప్రముఖభాసురఖేలము దివ్యమైన శ్రీ
శైలము ప్రాంతవర్ధితరసాలము మాన్యతపోనుకూలమున్. 51

గీ. వనజబాంధవసఖుని సద్బాంధవుండు, శ్రీమహాదేవు మల్లేశుఁ జేరి కొలిచి
భక్తతతికెల్ల ధన మసురక్తి నిచ్చి, కడుఁ బ్రయాణాభిముఖుఁ డయి కదలె నపుడు.

వ. ఇట్లు కదలివచ్చుసమయంబున. 53

మ. అరిరాజన్యు లెదిర్చి నిల్చినను యుద్ధాపేక్ష శిక్షించుచున్
శరణం బన్నఁగృపాళుఁడై యభయహస్తం బిచ్చి రక్షించుచున్
సరవిం గొల్వఁగవచ్చువారలకు నిష్టప్రాప్తి గావించుచున్
ధరలోనం బ్రతివీరశబ్ద ముడిపెం దత్తత్ప్రికారంబులన్. 54

వ. ఇట్లనేక దేశంబులు గెలిచి యనేకనదీనదపర్వతంబులు దాఁటి చనిచని. 55

ఉ. ఆవిభుఁ డంతఁ గాంచె మహితాంచలచంచలచంచరీకసం
సేవితదానగంధవనసింధురజాలము రత్నసానుసం
భావితశీలమున్ విజయభంజితకోమలచండసైంధవ
గ్రామవిశాలమున్ బహుసుఖప్రదకేలము నింద్రకీలమున్. 56

వ. అనంతరంబు కృష్ణానదిం దర్శించి యం దవగాహంబుచేసి మల్లికార్జును దర్శించి మఱియు నందలిమహత్త్వంబుఁ దెలియందలంచి మున్నర్జునుండు తపంబు సేయుచున్నయెడ మూకాసురుండు సూకరరూపంబు ధరియించి యచ్చటి కరుగుదెంచిన దానిం జూచి యర్జునుం డొక్క బాణంబు దొడిగి యేసిన నంత శంకరుండు క్రీడాకిరాతవేషంబు ధరియించి పార్వతియుం దాను నవ్వనంబున సంచరించుచు నవ్వరాహంబుఁ గని తా నొక్కమ్ము సంధించి యేసిన నది ముక్తప్రాణం బయ్యె నట శివుఁ డరుగుదెంచి నిజబాణంబు పుచ్చికొని యర్జునునిపై ననేకబాణపరంపరల నత్తఱి నేసి నొప్పింప నయ్యర్జునుండు మహాకోపంబుచే నమోఘబాణప్రయోగంబు చేసె ని ట్లయ్యిరువురకు నతిఘోరయుద్ధం బయ్యె నప్పు డర్జునుని ధనుఃప్రహారణంబు శివునిజటాజూటమధ్యంబునఁ బెల్లుమని తాఁకుటచేఁ గిరీటికి నిజస్వరూపంబునఁ బ్రసన్నుండైన నప్పు డప్పాండవమధ్యముండు శూలికిం బ్రణమిల్లి, స్వామీ మీరని తెలియక యిట్లు చేసినవాఁడ నైతినని వినయపూర్వకంబుగా ననేకవిధంబుల స్తుతింప నత్తఱి శంకరుండు కృపగలవాఁడై పాశుపతం బొసంగి యర్జును

సౌందర్యాతిశయంబుఁ బార్వతికిం జూపి యంతర్ధానుండయ్యె. నాఁటంగోలెఁ బార్థప్రహారణం బని శివలింగంబునకుఁ జిహ్నంబయ్యె నట్టిప్రదేశం బిది యని భూకాంతులకుం దెల్పుచు నట చని పాంచాలకురుకుకురుగాంధారాదిదేశంబులరాజుల బశ్చిమంబునకుఁ బాండ్యకర్ణాటచోళాదిరాజుల దక్షిణంబునకు సవినయంబుగ ననిపి యందుల నిలిపి యవ్విష్ణువర్ధనుండు గౌతమీస్నానార్థియై కనలి, తన్నదిఁ గనుంగొని కృతావగాహుండై సేనల నచ్చట నిలిపి విజయసింహాముఖులు వెనువెంటఁ గొలువ ముందఱ చనుమనుసమయంబున మార్గంబున దుర్నిమిత్తంబులు గనుంగొని మహేశుని స్మరియించి యంతటఁ గపిలమల్లేశుని దర్శించి పెనుగొండపురప్రాంతంబునకుఁ జనుదెంచుసమయంబున. 57

క. ఆపురవరఘనశృంగా, రోపవనాసన్నభూమి నుత్సాహముతో
భూపతి నిలిచెన్ సేనా, కూపారము రాజకార్యకుశలత మెఱయన్. 58

వ. ఇవ్విధంబునం బెనుగొండపురప్రాంతంబునకుం జని జగన్మోహనం బగునొక్క మహోజ్జ్వలసౌధంబుఁ గని పరమానందహృదయుం డగునవ్విష్ణువర్ధనుండు నిజచతురంగబలంబుల గౌతమీతీరంబున విడియించి యథోచితబలబంధుమంత్రిసమేతుం డై యవ్వనంబు మందగమనంబునఁ బ్రవేశించిన. 59

లయగ్రాహి—

చందనసుగంధు లగుసుందరుల మైచెమట, బిందువుల మాన్పుటకు మందపవనుం డా
నందమున రాఁగ గురివెందవిరులంగు మకరందరసమాన్పడఁగఁ గ్రందుకొనుచున్నిం
దిందిరములుబ్బ మరుఁడందముగఁ బుష్పధను, వందుకొనియేయఁ బ్రియమందిమరులక్ష్మీ
మందిరములై మహిమఁ జెందుగతిఁ దోఁపవనబృందములు కన్నులకు విందులొనరింపన్.

గీ. విష్ణుసన్నిభుండు విశ్రాణభంగులఁ, జైత్రరథముఁ రీతిఁ జతురమగుచు
నందనంబు సొంపు నవ్యమై పొడమెనో, చోద్యమనుచుఁ దిరిగి చూడఁ దొడఁగె. 61

వ. ఇట్లవ్వనంబెల్లను సంచరించునెడ నొక్కసౌధంబుఁ గాంచి వసియించి యున్నంత రాజాగమనంబు వనపాలురవలన నెఱింగి తద్దర్శనోత్సవకుతూహలులై యనర్ఘ్యరత్నభూషణకాంచనాంబరంబు లధికంబులుగాఁ గానికలుగొనుచు రా నుద్యోగించు తఱి బాలనగరంబువార లేతెంచి తద్విశేషపదార్థంబులు వలదని వారించి యిట్లనిరి. 62

సీ. వజ్రగోమేధికవైడూర్యమణిమయ, సౌవర్ణదివ్యభూషణము లిన్ని
చీనిచీనాంబరచిత్రమంజిష్ఠాది, కమనీయపట్టాంశుకంబు లిన్ని
కలితముక్తాహారకంకణాంగదముఖ్య, ప్రకటరత్నాంగుళీయకము లిన్ని
ప్రియసమారోహణక్రీడోచితము లైన, ఘనజవోత్తమతురంగంబు లిన్ని

తే. యనుచు విధియించి కరణంబు లవనిపతికిఁ, జెప్పి రేయిఁ బగటఁ బ్రత్నలఁ జేసిమనలఁ
గస్తిపెట్టుదు రిది బుద్ధిగా దటంచు, బహుధనద్రవ్యవస్తువు ల్పరిహరించి. 63

సీ. ద్రాక్షామధూకపుండ్రేక్షుఖండంబులు, బింబఖర్జూరీకదంబములును
మల్లికాచంపకమాధవకరవీర, సురభిప్రసూనవిస్ఫూర్తి మించి
కర్పూరచందనకాశ్మీరకమనీయ, కస్తూరికాదిసుగంధములును
క్షౌద్రాజ్యదధిగుడశర్కరాక్షీరాది, కాభ్యవహారపదార్థములును
తే. గంపలనుబుట్ట పుటికలఁ గన్నదనియ, నించి వైశ్యులచేతఁ బట్టించుకొనుచు
ధరణిపతిఁ జూడఁ గుసుమాభిధానముఖ్యు, లర్యులేతేరుదుపవనహర్మ్యమునకు. 64

వ. అనిన విని యవ్వైశ్యు లమ్మహారాజుం గాంచుటకు వారలెఱింగించిన క్రమంబున నుప
హారంబులు గొనివచ్చి యుపవనంబుఁ బ్రవేశించి రాజసమ్ముఖమ్మునకు రానున్న సమ
యంబున. 65

వైశ్యులు విష్ణువర్ధనుని దర్శించుట.

వ. నిక్కడ విష్ణువర్ధనుండు మహాసౌధం బెక్కి యచ్చట విద్యాభ్యాసంబు సేయు
చున్న కొందఱు వైశ్యకుమారులం జూచి వారల చదువులు వినుచున్న సమయంబున
వనపాలకు లవ్వైశ్యులు దెచ్చిన కానుకలు రాజుముందఱ నిడి వైశ్యజనులరాక
యెఱింగింప నప్పుడు వార లారాజునకుఁ దొడిబడ దండంబులు వెట్టిన వారల
ననునయించి సౌధంబుమీఁదికిం జని యందుఁ గాంచనమయవేదికయందుఁ గొంత
తడవు నిద్రించి మేల్కాంచి పెనుగొండపురంబంతయు నిరీక్షించి. 66

మ. కనియెం గాంచనరమ్యహర్మ్యవిలసద్గాంభీర్యకుంభప్రభా
కనదుజ్జృంభితదేవతాలయమహాకళ్యాణతూర్యోల్లస
ద్ధ్వనిభూయిష్ఠతరం బపారమహిమావ్యాక్తప్రకారంబు నా
పెనుగొండాఖ్యపురంబుఁ గాంచనమణీప్రేమాస్పదఖ్యాతమున్. 67

వ. కాంచి తనలోన. 68

సీ. మందారదేవతామణికామధేనువిభ్రాజితం బగు దేవపతిపురంబొ
నభినవశంఖపద్మాదినివాసప్రకాశితం బగునలకాపురంబొ
హరినీలపద్మరాగాదిరత్నప్రభావర్ణనీయం బగువరుణుపురమొ
స్ఫటికోపలస్తంభశశికాంతవేదికాశ్లేషంబుచే నొప్పుశివపురంబొ
తే. దివ్యమాణిక్యకాంతిదేదీప్యమాన, సరసహర్మ్యోజ్జ్వలం బగుహరిపురంబొ
ధరణి నెన్నఁడు నిటువంటి పురవరంబుఁ, గనియు వినియును నెఱుఁగ మీకలియుగమున.

ఉ. ఈనగరం బిదెవ్వరిది యింపుగుఁ జెల్లెడిదుర్గ మెంతయో
దీనికి నేమి నామమొకొ దీనికి నిక్కము కర్తయైనవాఁ

డేనరనాయకుండొ నను నెన్నఁడుఁ జూడఁగ రాఁ డటంచు ను
ద్యానవనాంతరస్థతరుణార్యజనంబులఁ జూచి పల్కినన్. 70

వ. వినిబాలకుమారు లిట్లని చెప్పం దొడంగి రని సాలంకాయనముని చెప్పిన యనం
తరకథావృత్తాంతం బెట్లయ్యె నని యవ్వైశ్యు లడుగుటయు. 71

మ. పరదుర్గస్థలదుర్గపట్టనమహాప్రాకారు లత్యంతస
త్కరుణాంభోధిసమాను లాగమకళాగణ్యాగ్రసంరక్షణా
కలనామ్నాయపథప్రచారు లనఘుల్ కల్యాణసత్కీర్తులు
ర్వరఁ బెన్గొండపురీనివాసులు సదావర్ధిష్ణు లిద్ధారిణిన్. 72

మాలిని. జలధివలయితోర్వీచక్రనిర్వక్రకీర్తుల్
జ్వలనిచయవనాంతశ్యారదాసంప్రసాదో
జ్జ్వలమధురవచోసంచారసల్లాపరేఖా
కలితసుజనహర్షఖ్యాతవైజాత్యవైశ్యుల్. 73

గద్య. ఇది శ్రీసరస్వతీవిలాసచరణసరసీరుహామకరందబిందుసందోహమధురమధురిమా
ధురీణమధుకరాయమానమానససరసకవితావిలాస బొల్లనార్యతనూభవ భాస్కరా
చార్యనామధేయప్రణీతం బైనవైశ్యపురాణంబునందుఁ గుసుమాఖ్యునకుఁ గుమారీ
కుమారులు గలిగి దినదినప్రవర్ధమాను లగుటయు విష్ణువర్ధను దిగ్విజయంబును సకల
తీర్థక్షేత్రనదీనదంబులు సంచరించుటయు సేనాపరిగణనంబును గౌతమీస్నా నా
ర్థంబు విష్ణువర్ధనుండు చనుదెంచి పెనుగొండకు వచ్చుటయు నుద్యానవనప్రదేశం
బునను వైశ్యులారాజదర్శనార్థంబు వచ్చుటయు రాజుసౌధంబుమీఁదికిఁ జని
పురంబు చూచుటయు ననుకథలంగలది షష్ఠాశ్వాసము.

శ్రీగణేశాయనమః.

శ్రీశారదాంబాయైనమః.

శ్రీవైశ్యపురాణము.

సప్తమాశ్వాసము.

క. సారస్యవిశేషవి
భాసురవాచాప్రమోద పటువిభవమహా
భూసురసంరక్షణని
ద్యాసురభూజప్రకారధన్యులు వైశ్యుల్. 1

వ. అక్కర్ణిపుండని సాలంకాయనమునికి వైశ్యులిట్లనిరి. 2

ఉ. కారణబాంధవుం డయిన కౌరవవంశవివర్ధనుండు మే
ల్కారిమి నేఁగుదెంచి పెనుగొండ పురోపవనంబునందు శృం
గారవనం బనంగ వర కల్పనగంబులు భూమిఁబుట్ట నా
తీరున నన్నయవ్వనముఁ దేకువఁ జొచ్చి నృపాలుఁ డచ్చటన్. 3

క. కనుఁగొని చిత్రవిచిత్రమ్మునఁ గనుపట్టు వరసౌధము ధరాధీశుం
డనుమోదము ముప్పిరిగొనఁ, మునినాయక యందునుండె మూర్ధన్యుండై. 4

క. అని యానతిచ్చితిరి యా, వనజారికులుండు మాని వర యాసౌధం
బున నుండి యేమి చేసె న,నిన వినుఁ డని మఱియు నమ్మునీంద్రుం డనియెన్. 5

సీ. ఆబాలనగరంబు లవనీశునకు మ్రొక్కి, వినయంబుతోడ నిట్లనిరి పతికిఁ
గమలజు కృప విశ్వకర్మనిర్మిత మైన, భాసిల్లు పెనుగొండ పట్టనంబు
అంబికానాయకుం డగ్రహారంబుగా, మెచ్చి వైశ్యులకెల్ల నిచ్చినాఁడు
సర్వమాన్యంబుగా జగతీశులెల్లను, బాలించుచుందురు భక్తితోడఁ

తే. గలితధనధాన్యసంపదల్ గలిగి మఱియుఁ, బదియునెనిమిదిపురము లీపట్టనమున
కర్థితోఁ జెల్లివచ్చు శివాజ్ఞచేత, విష్ణువర్ధనరాజేంద్ర విభవసాంద్ర.

వ. అని మధురోక్తి బల్కినధరాధిపవర్యుఁడు శాంత చిత్తుఁడై
మెఁనసి సుగంధమూలమున మో మలరించిన కృష్ణసర్పమో

యనఁ దమరోషము న్విడిచి యాత్మ ముదంబునఁ బొంది యున్నచో
వనఫలపుష్పముల్ మనుజవల్లభుముందటఁ బెట్టి రన్నియున్. 6

క. అంతట వైశ్యులు ధరణీ, కాంతునిదర్శించి మ్రొక్కి కానుక లిడినన్
సంతోషించి నృపాలకుఁ, డెంతయు మన్నించె సత్కృపేక్షణ మొలయన్. 7

వ. అనంతరం బారాజునకు వైశ్యు లిట్లనిరి. 8

క. రాజోత్తమ మాపురికిన్, రాజితగతి వచ్చి మమ్ము రక్షింపవలెం
దేజ మెలర్పఁగ నన విని, సౌజన్యంబొదవఁ గదలి సంభ్రమ మెసఁగన్. 9

శా. భేరీభాంకృతు లుల్లసిల్లఁగ మహీభృత్కుంభి కుంభస్థలిన్
దారోదారసుహారమౌక్తికరుచుల్ తారాగతిం బర్వ శృం
గారోదారుఁడు విష్ణువర్ధనమహీకాంతుఁడు సేనారవ
స్ఫారుండై పురి కేగుదేర బదరీ పట్టాంశుకోదగ్రుఁడై. 10

వ. అప్పు డవ్విష్ణువర్ధనవసుంధరారమణుం డుచితపరివారసమేతుండై పురావలోకన జనితకౌతూహలుండై చన నుద్యోగించునప్పుడు మతిమంతు లగువైశ్యులు పూర్వ కారణంబుఁ దలంచి, నీచజనాదియానావరోహణవిరహితంబు గావలయు నని యుక్తిసాధించి పురద్వారంబు మొదలుకొని నగరేశ్వరదేవాలయపర్యంతము జడము గాకుండ విజయస్తంభంబులు నిలిపి దర్పణతోరణంబులు నిర్మించి పరికల్పితమార్గ నిరర్గళమాంజిష్ఠపట్టచీనాంబర పరిచ్ఛాదితాలంకారం బొనర్చినఁ జూచి నిలిచి సంతోషించి యారాజశేఖరుం డాశ్చర్యంబు నొంది యవ్వైశ్యులఁజూచి యీయ మూల్యవస్త్రంబు లీమార్గంబున నేలపఱచితిరి గజతురగఖురవిదళితంబు లగు ననిన వైశ్యులు వినయంబునఁ గృతాంజలులై యిట్లనిరి. స్వామీ నీవు మహారాజవు పాండవవంశవర్ధనుండవు నీవు నిరాఘాటధాటీవైఖరి నివిశ్వవిశ్వంభరావలయంబు దిగ్విజయంబు సేసి మాభాగ్యవశంబున నవధరించితివి దేవపాదారవిందంబులకు మార్దవంబు గావలయు నని యడుగులకు మడుఁగులు పఱచినార మనిన సంతోషితస్వాంతుండై మంత్రిసామంతపురోహితరాజకుమారసహితంబుగా వాహనంబులుడిగ్గి పాదచారియై చని పురంబు ప్రవేశించు నప్పుడు దేవాలయాంతర విజృంభితఘంటా శంఖభేరీమృదంగ వేణువీణాదినిర్హ్రాదంబు మేదురంబై రాజదర్శనోత్సుకోభయ పార్శ్వహర్మ్య వాతాయనస్థలస్థిత సుందరీమణీకలకలంబును నతిసంభ్రమాంత రగవాక్షస్థితయువతీజనగళభేదంబును సత్వరగమనసమయవిశ్లథాంశుకగ్రహణైక హస్తంబును ననుగతశిశుజనగృహీత చేలాంచలంబును బ్రతిగృహద్వారప్రదేశ సంస్థాపిత సువర్ణస్తంభాగ్రజృంభమాణ విచిత్రపట్టాంశుకశోభితంబును విద్యుల్ల తానుకారిదేదీప్యమాన రత్న దర్పణతోరణాలంకృతంబును సారఘనసారమృగమద

ప్రసూన జలసమ్మార్జన విశుద్ధముక్తాఫలరంగవల్లీ విరాజితవిపణిమార్గంబును భూసు
రాశీర్వాదమంగళపాఠకపఠితగద్యపద్యోదాహరణాది చాటుప్రబంధబంధురం
బునునై ప్రవర్తిల్లుచుండఁ బురస్త్రీలు తమలోన. 12

ఉ. ఉన్నతరమ్యహర్మ్యముల నుజ్జ్వలహాటక మండపంబులన్
బ్రన్నని వెండి మాడువుల భవ్యచమత్కృతి గోపురంబులన్
పన్నుగ నెక్కి సుందరులు భావజసన్నిభు విష్ణువర్ధనున్
సన్నుత విక్రమాన్వితు నిశాకరవంశజుఁ జూచి యెల్లరున్. 13

సీ. ఇతఁడుసూ వైరి భూమీశుల నిర్జించి, చెండాడి వచ్చిన దండి మగఁడు
ఇతఁడుసూ కల్యాణపతి నాజిలోపలఁ, బట్టితెచ్చిన జగజెట్టిబిరుదు
ఇతఁడు సూ రాజమహేంద్ర పట్టణమును, రఘువు కైవడి నేలురాజ వరుఁడు
ఇతఁడుసూ భామల కిందిరానందను, చాడ్పునఁ గాన్పించు చతుర మూర్తి
తే. యనుచుఁ బౌరవనిత లంతంత నేతెంచి, చూచుచుండఁ జనులు చూచుచుండఁ
బూర్ణయశుఁడు వచ్చెఁ బురవీథిఁ గురు వంశ, వర్ధనుండు విష్ణువర్ధనుండు. 14

వ. ఇట్లు జనంబులు నుతియించుచుండ రాజమార్గంబునఁ జనుచు శ్రీనగరేశ్వర దేవా
లయగోపురసమీపంబున నిలిచి యుచితాప్తమంత్రిసహాయుండై యాదేవుని గ
ర్భాగారంబు ప్రవేశించి సువర్ణపుష్పంబులఁ బూజించి ప్రదక్షిణక్రియాపురస్స
రంబుగా సాష్టాంగ నమస్కారంబు లొనరించి యనేకవిధంబుల నగరేశ్వరదేవు
నుతియించి తద్దేవతాపరిచారకభక్తజనదత్తప్రసాదంబులు శిరంబున ధరియించి
వెలువడి తన్ముఖమండపాంతర చంద్రకాంతరవేదికా ప్రదేశసంస్థాపితరత్నసింహాస
నాసీనుండై సంతతోత్సవంబుల సేవించి తద్దేవతామాహాత్మ్యంబు వినుచున్నసమ
యంబున గంధాక్షత ధూపదీపతాంబూలంబు లొసంగిన గైకొని యొక్కవీడు
పట్టుచేయించు మనుటయుఁ దక్షిణంబ వార లట్లుచేసిన నమ్మహారాజు పరమాప్త
మంత్రిసహాయుండై నగరేశ్వరు నుద్దేశించి. 15

క. శ్రీకంఠ విరాజితది, వ్యాకార సురేంద్రవందితాంఘ్రిసరోజా
లోకత్రయసంరక్షక, నాకసరిద్వరకిరీటనగరేశ శివా. 16

క. స్ఫటికాక్షమాలికాధర, నిటలాక్ష మహానుభావ నిశ్చలయోగ
స్ఫుట కఠిన తరాది మహా, నటవిభ్రమ దివ్యరూప నగరేశ శివా. 17

క. జగదుత్పత్తిస్థితిలయ, త్రిగుణాత్మక యోగమార్గదీపిత దివ్య
త్రిగుణత్రయ పరమేశ్వర, నగరాజ సుతాధినాథ నగరేశ శివా. 18

క. కుందపురందరసామజ, చందనమందారతుహిన శశిసమవర్ణా
నందనసుశ్రీశోభిత, నందీశ్వర వాహనాఢ్య నగరేశ శివా. 19

క. భక్తజనలోకరక్షక, యుక్తాయుక్తప్రకార యోగవ్యక్తా
వ్యక్తవిధానగుణాధిక, నక్తంచర హరణ యీశ నగరేశ శివా. 20

క. సలలిత కరుణాకర నిర్మల దివ్యజ్ఞాననిధి సమర్థమునిమరు
త్కులరక్షాతివిచక్షణ, నలినాసన వంద్యచరిత నగరేశ శివా. 21

క. పురదనుజాంతకవిక్రమ, శరణాగతరక్షణాఢ్య సర్వజ్ఞ విభూ
నరహృదయాభిమతప్రద, నరవాహనసఖగిరీశ నగరేశ శివా. 22

వ. అని స్తుతియించి తనబంధువర్గంబుల నొక్కచోట నుండ నియమించి తానమ్మహా
సౌధంబును బ్రవేశించిన సమయంబున. 23

క. విడియించి సంభ్రమంబునఁ, దడయక నీరాజనంబు ధరణీశునకున్
గడువడిఁ దెమ్మని పలికినఁ, గడువేడుక నొంది వైశ్యకామిను లంతన్. 24

చ. సురభితవారిసేక పరిశోభితనిర్మలకాంతి దేహులై
సరసవిచిత్రవస్త్రములు చయ్యనఁ గట్టి సుగంధపుష్పముల్
స్థిరకబరీభరంబులను జెన్నువహింపగ భూషణప్రభా
గరిమలు దిక్కుల న్మెఱయఁ గాంతలు తత్కులవృత్తి పెంపునన్. 25

సీ. ఆలోలభృంగవిహారనర్తితకేశ, పాశప్రసూనవిభ్రాజితంబు
జారు కపోలప్రసన్నతావిజ్ఞాత, రమ్యతాంబూల చర్వణ విధంబు
వాసనాప్రకటిత వరచంద్ర మృగనాభి, మదవిలాససుగంధ మర్దితంబు
సరసముక్తాహారకర మణికంకణ, క్వణనప్రకాశితా భరణ మహిమ
తే. గుప్తశృంగారవైఖరి కుశలరీతి, వైశ్యకాంతాజనంబులు వన్నె మిగుల
రమ్యకర్పూర రచితనీరాజనములు, గొనుచువచ్చిరి తుహినాంశుకులునిఁ జూడ.

వ. మఱియును. 27

రగడ. పున్నమచందురు బోలెడుమోములు, చెన్నగు హేమముఁ జెనసినచెక్కులు
లలితచకోరులలాగునఁ గన్నులు, మెలుపగు తేఁటుల మించిన కురులును
మరుచాపమ్మను మార్కొనుబొమ్మలు, కర మొప్పెడు శ్రీకరకర్ణంబులు
తిలపుష్పంబులఁ దెగడు నాసికలు, లలితార్ధేందునిలాంగులలాటము
బింబఫలంబులఁ బెంపగు మోవులు, అంబుధరముతుల్యం బగు జడలును
ఘనవజ్రప్రభ గలదంతంబులు, ననుపమశంఖసమంచితగళములు
చిలుకలపల్కులఁ జెదరుచుమాటలు, తనువులసోగ నై తగువక్షంబులు
బిసచయముల మఱపించెడుబాహులు, కిసలయముల జంకించెడి కరములు
కరికుంభంబులఁ గాదను కుచములు, హరిమధ్యంబుల నదలుచునడుములు
తరగల డీకొనుదట్టపుత్రివళులును, గురునీల ద్యుతిఁ గొమరగు నారులు

ఆవర్తాకృతి నమరెడు నాభులు, పావనపులినము ప్రతి యగుపిఱుందులు
మచ్చికఁ దమలో మాటికి మాటికి, ముచ్చట లాడుచు మోదముతోడను
భావజు మోహనబాణములో యన, దైవమహీజలతాతతియో యనఁ
బొలు పగుపుత్తడిబొమ్మ లొకో యన, నలవికి మించిన యచ్చరలో యన
నతివలు దమలో నతిమోదంబున, క్షితిపతి నటు దర్శించుచు డగ్గఱి
నీరాజనములు నెఱియఁగ నిచ్చుచు, నారీజనులు న్నరపతిఁ బొగడుచు
శిరమున ముత్తెపు సేసలు చల్లుచుఁ, గర మనురక్తిని గానుక లిచ్చుచుఁ
జయజయ వాసవసన్నిభవైభవ, జయజయ ఫల్గున శౌర్యప్రాభవ
చాళుక్యాన్వయ సాగరపావన, కాశీపతిపదకమలవిభావా
రాజకులోత్తమ రాఘవ సద్గుణ, తేజోదినకరధీర జనస్తుత
విరివి మీఱునృపవీరులఁ ద్రుంచితి, ధరణీశుల మదదర్ప మణంచితి
శరణాగతులకు సంపదలిచ్చితి, సరవితోడుతను సాధుల మెచ్చితి
లీయమాత్యవరు లీరాజన్యులు, నీయేనుంగులు నీఘోటకములు
నీయరదమ్ములు నీకేతనములు, నీయోధాగ్రణు లీసైన్యంబులు
నీబాహుబలం బీశౌర్యోన్నతి, యీబహుసంపద లెవ్వరికున్నవి
దీనజనంబుల ధీరతఁ బ్రోవుము, మానవ పతులను మన్ననఁ గావుము
ధాత్రిజనంబులదయఁ బాలింపుము, మిత్రుల బంధుల మేలిమి దొరలును
హితజనులఁ బురోహితవర్గంబుల, సుతులఁ బ్రధానుల శూరుల వీరుల
ధనమును ఘనముగ దగుసంపదయును, జనవును గల్గను సంరక్షింపుము
అనువు భాగ్యము నైశ్వర్యంబును, శ్రీయును గల్గి ప్రసిద్ధ యశంబున
భూజనసుత నరభూమికి నెల్లను, రాజవు నీవయి రాజ్యము సేయుము. 28

వ. అని యిట్లు. 29

ఉ. రాజకులాధినాథునకు రాజనిభానన లక్షితోడని
రాజన మిచ్చి కానుకలు రాసులఁ బోసి శుభోదయోక్తులం
దేజ మెలర్పఁగాఁ దగిన దీవన లిచ్చి చెలంగి నిల్చినన్
రాజస మంది పీడెమును రా జొసఁగంగ ననంతరంబునన్. 30

ఉ. పావనలీల వైశ్యకులభామిను లిట్లు నివాళి సేయుచున్
దీవన లిచ్చిత న్నృపతి దీరత పీడెము నిచ్చునంతలో
నావణి గంగనాగ్రమున నంగజుమోహనబాణమో యనం
గా విలసిల్లు వైశ్యవరకన్యకఁ గాంచె దృఢానురాగుఁడై. 31

క. అప్పుడు మానవనాయకుఁ, డప్పుణ్యాంగనలఁ జూచి హర్షముతోడన్
గప్పురవిడెము లొసంగుచుఁ, దప్పక వీక్షించె నంతఁ దామరసాక్షిన్. 32

చ. ఉడుగణమధ్యమంబున మహోజ్జ్వలకాంతిఁ జెలంగి చెల్వమై
బెడఁ గగుచంద్రరేఖఁ గతిఁ బేర్చుతలోదరి నొక్కకన్యకన్
గడువడి మోహపాశమునఁ గాంచె మనోభవబాణజాలము
ల్వడిపడిఁ దాఁకి జర్జరిత కామ మనోగతితోఁ దలంచుచున్. 33

శా. ఈతన్విం ద్రిపురాంతకుం డసద్భృశుం డీక్షించె నే వర్థిమై
జేతోమోదముతో సహార్యసుతకుం జింతింప నర్ధాంగి మా
యాతవ్యార్థము నేలయిచ్చు భవితవ్యం బంచుఁ దన్మగ్నతన్
జాతాశుం డగువిష్ణువర్ధనధరాచక్రేశ్వరుం డుబ్బునన్. 34

ఉ. బాలను బాలచంద్రముఖిఁ బద్మవిలోచనఁ బద్మగంధినిం
బాలమృణాళకోమలవిభాసితబాహను నీలవేణినిన్
లాలితపుష్పపల్లవవిలాసితగాత్రను బ్రహ్మ నేర్పుమై
నేల సృజించెనో ధరణి నెన్నఁడుఁ జూడ మ దిట్టిబాలికన్. 35

శా. ప్రాలేయాచలకన్యయో మఱియు నాపాథోధిరాట్పుత్రియో
మేలౌ భారతియో శచీతరుణియో మీనధ్వజాత్మేశయో
హేలాబంధురనవ్యవిగ్రహగతిన్నిద్ధాత్రిఁ బొల్పారు నీ
బాలారత్నముఁ జూచినంతనె మహాభావంబు నుప్పొంగెడిన్. 36

వ. అని యమ్మహీపాలుండు పూర్వశాపవశంబున బుద్ధి ప్రేరేప మఱియు నిట్లనియె. 37

సీ. హరిణేందుశరధిజంఘాస్యాక్షి కరికుంభ,హంసభృంగాలకయానజఘన
నలినశంఖావర్తనాభిగళాంఘ్రి యుత్పలవజ్రరంభోరుదశనగంధి
నర్థేందుముకురలతాంగిగండాలిక, వసుశుక హరిమధ్యవచనహస్త

... ...

తే. సర్వలక్షణప్రశస్త వాసవి యను,కన్నె యలరఁ జూచుచున్నయంత
నమ్మృగాక్షిఁ జూచి యమ్మహీరమణుండు, ప్రసవబాణధరునిబారిఁ జేరె. 38

వ. ఇట్లుమదనసంతప్తమానసుండై యక్కన్యకనాపాదమస్తకంబుఁజూచిమఱియువర్ణిం
పందొడంగె. 39

గీ. లలితనవ్యప్రవాళపల్లవసమాన,కాంతి మించె సతీపాదకమలయుగము
సరసరాగాంబురాశిసంచారమునను, నలరఁ దగిలిన యరుణద్రవంబుకరణి. 40

గీ. నవ్యలావణ్యపద్మినీనాళసామ్య,కలితజంఘల నొప్పెఁ దత్కాంతి హంసి
సరసమణిహేమమేఖలాపరిఘ యైన, మదనుపురిలీల జఘనంబు మగువ కొప్పె. 41

వ. అని మఱియును. 66

సీ. చీని చీనాంబరచిత్రవస్త్రంబులు, దండికట్నములు పండ్రెండువేలు
రత్నాంగుళీయకగ్రైవేయహారంబు, లర్థితో నేఁబదియాఱువేలు
కర్పూరకస్తూరికాగంధసారాదు, లగుమంగళద్రవ్య మధిక మిత్తు
బహుధనధాన్యసంపదలచేఁ బెంపొందు, పురములు వైశ్యుల కరయ నిత్తు
తే. భూధరమువంటివిక్రమస్ఫురితసత్త్వ, భద్రదంతావళంబులు బటుజవాధి
కోత్తమాశ్వసహస్రంబు లిత్తు నాకు, మఱఁదు లైనట్టివైశ్యకుమారులకును. 67

గీ. జగతిఁ బెంపొందుసకలదేశములలోన, ముఖ్యమైనట్టిపెనుగొండ ముదముతోడఁ
బదియునెనిమిది గల్గు నప్పట్టనముల్, పసుపునకు నిత్తు వాసవీపద్మముఖికి. 68

వ. అనిన విని యవ్వైశ్యకుమారులు విషాదంబు నొంది యాత్మగతంబున. 69

ఉ. కాలకరాళహేతి నిజకాయము దాఁకినరీతి భీతిచేఁ
దాలిమిదూలు టీవిధము దైవవశం బటుగాక యున్నచోఁ
బాలిక మోహభావమునఁ బార్థివముఖ్యుఁడు గోరుటెట్లు తా
త్కాలికబుద్ధిచే నొకమతంబుఁ దలంతుము నీతివైఖరిన్. 70

క. ప్రబలుఁడు నరపతి ధరలోఁ, నబలను నీమనినఁ గడఁగి యతిమోహితుఁడై
యబలారత్నముఁ గొని చను, విబుధాధిపసముఁడు తనదువీటికి నిపుడున్. 71

ఉ. రాజు సమస్తదేశములరాజుల నోర్చిన విష్ణువర్ధన
భ్రాజితనామధేయుఁ డగు రాజకులాగ్రణి గాన సర్వథా
రాజుల మంచు నీయుగమునందు నృపాలురు హీనములైనబుద్ధిదు
ర్వ్యాజముఁ గూర్తు రంచు నిరుపాధికబుద్ధి కుపాయచిత్తులై. 72

సీ. జవవిక్రమక్రియాసంపన్నుఁ డీరాజు, బలిమి నీసుండ శక్తులము గాము
పుడమి పెనుగొండపురంబు విడిచిపోవుద మన్న, నఖిలదేశములకు నార్యుఁ డితఁడు
ఘనవరి యగురాజు శరణందమంటిమా, యిలభూపతుల నెల్ల గెల్చినాఁడు
కాఁగ నీవాసవకన్యక నిచ్చిన, నపకీర్తి సంఘము నీయవనియందు
తే. నీకపోందు నీకున్న నెగ్గుపుట్టు, నిత్తు మని లగ్ననిశ్చయం బెడఘటించి
యనుపుదము రాజునిబుద్ధి నధికుఁడగుచు, గుజగుజలువోయె నొకకొంతకుసుమసెట్టి.

క. కాలక్షేపము సేయుట, మేలగు నీవేళ ననుచు మిక్కిలిధనముల్
లీలను జోస్యుల కొసఁగి నృపాలాగ్రేసరుని జూచి పలికిరి కణఁకన్. 74

చ. అనఘ పరాక్రమాన్వితుఁడ వర్జునవంశవరేణ్య విష్ణువ
ర్ధననృపరాజచంద్ర నుతధర్మగుణాన్విత దైవికంబుచే
ననుపమవృత్తి వైశ్యులకు నల్లుఁడవైతివి యింక మాకు నీ
చనవు ధనంబు రాజ్యమును సంపదయుం గొదయే తలంపఁగన్. 75

క. అప్పుడు మానవనాయకుఁ, డప్పుణ్యాంగనలఁ జూచి హర్షముతోడన్
గప్పురవిడెము లొసంగుచుఁ, దప్పక వీక్షించె నంతఁ దామరసాక్షిన్. 32

చ. ఉడుగణమధ్యమంబున మహోజ్జ్వలకాంతిఁ జెలంగి చెల్వమై
బెడఁ గగుచంద్రరేఖఁ గతిఁ బేర్చుతలోదరి నొక్కకన్యకన్
గడువడి మోహపాశమునఁ గాంచె మనోభవబాణజాలము
ల్వడివడిఁ దాఁకి జర్జరితకాయమనోగతితోఁ దలంచుచున్. 33

శా. ఈతన్వింద్రిపురాంతకుం డసదృశుం డీక్షించెనే నర్థమై
చేతోమోదముతో సహార్యసుతకుం జింతింప నర్ధాంగి మా
యాతవ్యార్థము నేలయిచ్చు భవితవ్యం బంచుఁ దన్మగ్నతన్
జాతాశుం డగువిష్ణువర్ధనధరాచక్రేశ్వరుం డుబ్బునన్. 34

ఉ. బాలను బాలచంద్రముఖిఁ బద్మవిలోచనఁ బద్మగంధినిం
బోలమృణాళకోమలవిభాసితబాహను నీలవేణినిన్
లాలితపుష్పపల్లవవిలాసితగాత్రను బ్రహ్మ నేర్పుమై
నేల సృజించెనో ధరణి నెన్నఁడుఁ జూడమ దిట్టిబాలికన్. 35

శా. ప్రాలేయాచలకన్యయో మఱియు నాపాథోధిరాట్పుత్రియో
మేలౌ భారతియో శచీతరుణియో మీనధ్వజాత్మేశయో
హేలాబంధురసవ్యవిగ్రహగతిన్నిద్ధాత్రిఁ బొల్పారు నీ
బాలారత్నముఁ జూచినంతనె మహాభావంబు నుప్పొంగెడిన్. 36

వ. అని యమ్మహీపాలుండు పూర్వశాపవశంబున బుద్ధి ప్రేరేప మఱియు నిట్లనియె. 37

సీ. హరిణేందుశరధిజంఘాస్యాక్షి కరికుంభ, హంసభృంగాలకయానజఘన
నలినశంఖావర్తనాభిగళాంఘ్రి యయు, త్పలపద్మరంభోరుదళనగంధి
నఖరేందుముకురలతాంగిగండాలిక, వసుశుక హరిమధ్యవచనహస్త
... ...
తే. సర్వలక్షణప్రశస్త వాసవి యను, కన్నె యలరఁ జూచుచున్న యంత
నమ్మృగాక్షిఁ జూచి యమ్మహీరమణుండు, ప్రసవబాణధరుని బారిఁ జేరె. 38

వ. ఇట్లు మదనసంతప్తమానసుండై యక్కన్యకనాపాదమస్తకంబుఁ జూచి మఱియు వర్ణింపం దొడంగె. 39

గీ. లలితనవ్యప్రవాళపల్లవసమాన, కాంతి మించె సతీపాదకమలయుగము
సరససరాగాంబురాశిసంచారమునను, నలరఁ దగిలిన యరుణద్రవంబుకరణి. 40

గీ. నవ్యలావణ్యపద్మినీనాళసామ్య, కలితజంఘల నొప్పెఁ దత్కాంతి హంసి
సరసమణిహేమమేఖలాపరిఘ యైన, మదనుపురిలీల జఘనంబు మగువ కొప్పె. 41

వ. అని మఱియును. 66

సీ. చీని చీనాంబరచిత్రవస్త్రంబులు, దండికట్నములు పండ్రెండువేలు
రత్నాంగుళీయకగ్రైవేయహారంబు, లర్థితో నేఁబదియాఱువేలు
కర్పూరకస్తూరికాగంధసారాదు, లగుమంగళద్రవ్య మధిక మిత్తు
బహుధనధాన్యసంపదలచేఁ బెంపొందు, పురములు వైశ్యుల కరయ నిత్తు
తే. భూధరమువంటివిక్రమస్ఫురితసత్వ, భద్రదంతావళంబులు బటుజవాధి
కోత్తమాశ్వసహస్రంబు లిత్తు నాకు, మఱఁదు లైనట్టివైశ్యకుమారులకును. 67

గీ. జగతిఁ బెంపొందుసకలదేశములలోన, ముఖ్యమైనట్టిపెనుగొండ ముదముతోడఁ
బదియునెనిమిది గల్గు పట్టనములు, పసుపునకు నిత్తు వాసవీపద్మముఖికి. 68

వ. అనిన విని యవ్వైశ్యకుమారులు విషాదంబు నొంది యాత్మగతంబున. 69

ఉ. కాలకరాళహేతి నిజకాయము దాఁకినరీతి భీతిచేఁ
దాలిమిదూలు టీవిధము దైవవశం బటుగాకయున్నచో
బాలిక మోహభావమునఁ బార్థివముఖ్యుఁడు గోరుటెట్లు తా
త్కాలికబుద్ధిచే నొకమతంబుఁ దలంతుము నీతివైఖరిన్. 70

క. ప్రబలుఁడు నరపతి ధరలో, నబలను నీమనినఁ గడఁగి యతిమోహితుఁడై
యబలారత్నముఁ గొని చను, విబుధాధిపసముఁడు తనదువీటికి నిపుడున్. 71

ఉ. రాజు సమస్తదేశములరాజుల నోర్చిన విష్ణువర్ధన
భ్రాజితనామధేయుఁ డగు రాజకులాగ్రణి గాన సర్వుఁడౌ
రాజుల మంచు నీయుగము రాజులు హీనములైనబుద్ధిదు
ర్వ్యాజముఁ గూర్తు రంచు నిరుపాధికబుద్ధి కుపాయచిత్తులై. 72

సీ. జవవిక్రమక్రియాసంపన్నుఁ డీరాజు, బలిమి నిక్కుండ శక్తులము గాము
పుడమి కీనిపురంబు విడిచిపోవుద మన్న, నఖిలదేశములకు నార్యుఁ డితఁడు
ఘనవరి యగురాజు శరణందమంటిమా, యిలభూపతుల నెల్ల గెల్చినాఁడు
కాఁగ నీవానవకన్యక నిచ్చిన, నపకీర్తి నిండు నీయవనియందు
తే. నీకపోఁదు నీకున్న సెగ్గుపుట్టు, నిత్తు మని లగ్ననిశ్చయం బెడఘటించి
యనుపుదము రాజునిబుద్ధి నధికుఁడగుచు, గుజగుజలువోయె నొకకొంతకుసుమశెట్టి.

క. కాలక్షేపము సేయుట, మే లగు నీవేళ ననుచు మిక్కిలిధనముల్
లీలను జోస్యుల కొసఁగి నృ, పాలగ్రేసరుని జూచి పలికిరి కణఁకన్. 74

చ. అనఘ పరాక్రమాన్వితుఁడ వర్జునవంశవరేణ్య విష్ణువ
ర్ధననృపరాజచంద్ర నుతధర్మగుణాన్విత దైవికంబుచే
ననుపమవృత్తి వైశ్యులకు నల్లుఁడ వైతివి యింక మాకు నీ
చనవు ధనంబు రాజ్యమును సంపదలుం గొదయే తలంపఁగన్. 75

క. దేవరకుఁ గన్య నిత్తుము, పావన మగుమాకులంబు ప్రజ లౌననఁగా
భావించి లగ్నదివసము, శ్రీ వెలయఁగ నిర్ణయింపు సిద్ధాంతులచేన్. 76

వ. అనిన విని యమ్మహీపాలుండు. 77

క. అంతటను నాత్మలోపల, నెంతయు సంతోష మొంది యెలమిని నపుడా
చెంతలన యున్నజోస్యుల, వింతగ రావించి విభుఁడు వేడుకతోడన్. 78

క. సచ్చరితు లైనజోస్యులు, వచ్చినఁ గనుఁగొనియు నృపతి వారికి ననియెన్
విచ్చుఁడు పంచాంగంబులు, హెచ్చుగఁ జూచి శుభలగ్న మిడుఁడి యటన్నన్.

వ. వారును. 80

క. కార్యార్థు లైనవైశ్యుల, కార్యము నాభూమిపాలుకార్యము గలుగన్
ధైర్యంబున మాసావధి, నార్యులు శుభలగ్ననిశ్చయముఁ జేసి రొగిన్. 81

వ. ఇట్లు నిశ్చయించి ప్రభవసంవత్సరమాఘశుద్ధద్వితీయాగురువారంబున జామిత్రశుద్ధ
లగ్నం బొక్కటి జామెక్కిమీఁదఁ గల దనినవాక్యంబులకు సంతసిల్లి పురో
హితజనంబులకు బంధుజనంబులకును దాంబూలదానాదివిధానంబు లొనరించి
కదలుసమయంబున, విందారగించి విచ్చేయుం డనుకులవృద్ధు లగువైశ్యులం జూచి
బాలనగరంబు కిట్లని తలంచిరి. 82

క. సంతసమున కట్నము ల,త్యంతప్రియ మెసఁగ నిచ్చి యనుపక వైశ్యుల్
శాంతమతి నిలిపి [illegible]ని, కాంతుని విందారగించి కదలు మటంచున్. 83

వ. అని చింతించి వైశ్యజనంబులకడకు వచ్చి కులోచితసంజ్ఞ లైనబదులుమాటల
నిట్లనిరి. 84

సీ. నీరాజనంబుల నెఱయ నిప్పించుచో, వనితలతోఁ గూడి వచ్చునంత
జెలుతఁ గనుంగొని చిత్తంబులోఁ బొంగి, వెసతోడ నీరాము నొసఁగుమనియె
నెడచేసినిలిపితి మింతట దోసఁ గయ్యెఁ, బ్రబలుండు ధారిణీపాలకుండు
పుడుగు దమ్ముల మని పొందఁగా బంజుల, మెసఁగ నేతెంచి తా మెట్లుచూచి
తే. ర[illegible]తర మైనబహుపదార్థములు దివ్య, పదకకాంచనరత్నసంపదలు చూచి
యేమి యూనులు చెలఁగునో యీక్షణంబ, పలుకు నేర్పున సుఱిఁగింపవలయు ననుడు.

సీ. నీరాజనంబులు నెఱప రప్పించిన, వనితలతోఁ గూడి వచ్చినట్టి
చెలువను గనుఁగొని చిత్తజాయత్తుఁడై, చెలియపైఁ దనమతి నిలిపె దీని
నెవ్విధంబున మాన్ప నెంతుమా యన్నను, బ్రబలుండు ధారిణీపాలకుండు
కుడున రమ్మంటిమి కుడ్చుచో బంక్తిని, గూర్చుండి మనయొక్కకోపు గాంచి
తే. యేమి యూహలు సేయునో యీక్షణంబ, పలుకు నేర్పున నడిగింపవలయు ననినఁ
గొంద ఱిది యేటియోజన కూడ దిదియుఁ, [illegible]రమ్మని యిటులనఁ గూడు నొ[illegible].

మహాదేవుని ముఖమండపంబునం గూర్చుండి భాస్కరాచార్యప్రముఖపురోహితుల రావించి వారలతో నిట్లనిరి. 105

క. కులమును మానము శుద్ధియు, బలము విచారించి చూడ వైశ్యుల కెందుం
జలమున భూపతు లేచిన, వలరంగా నిలువకున్న నపకీర్తి యగుం. 106

గీ. ప్రతిన పలుకుఁ డనుచుఁ బ్రబలుండె భూపతి, బాలనగరములను బాయ కడుగఁ
బలికి తిరుగరాదు పలుక కుండఁగరాదు, పలుకుబోందు నమ్మఁ బలికినారు. 107

వ. అప్పలుకులు ప్రతిష్ఠింపవలయుంగావున సన్నంపుంగార్యంబు గాదు వినుండ శేష వైశ్యసంఘంబులు గూడవలయు నని నిశ్చయించి సమయమంత్రిని నియోగించినం దత్క్షణంబున నమ్మంత్రివరుండు పదునేడుపట్టనంబుల వైశ్యులకు జాబులు వ్రాయుం డనిన వ్రాయంబొడంగి రెన్నిన. అతిప్రశస్తి ప్రస్తిసమస్తప్రశస్తవస్తువిస్తారితభువనభరణవిజృంభమాణ విశ్వవిశ్వంభరాభారశాతకుంభకుంభిసిధరాతిశయప్రభావచంద్రచంద్రికాప్రభావిజితరజతగిరిశృంగ విహార ... తనానాప్రమథసముదయసముదితానేకతరణిబింబకదంబకిరణస్ఫురణమణిగణమందిరంబును జింతామణిగణద్యుతిసమాకీర్ణంబును మందారపారిజాతహరిచందనసంతానకల్పతరుశృంగారవనవిశేషంబును వివిధపరిమళమిళితగంధవాహబంధురసంచారంబును సర్వర్తునిరంతరమిళితప్రసూనవాసనాభాసమానమత్తమధుకరనికరశోభితసరోవరంబును సహకారఫలరసాస్వాదకలకంఠశుకశారికామధురస్వరంబును మాణిక్యతోరణప్రకాశితంబును నగునిజాంతఃపురస్థలమధ్యస్థితరత్నసింహాసనంబున సుఖాసీనుండై నిజపదకమలసేవాగతకుమారవాహనాలోకనయత్నాభిదభూషాదేశశేషోద్గతనిశ్వాసప్రదీప్తాలికనయనజ్వాలనప్రతాపప్రసన్నాళిబాలశశాంకసుధాసంయోగసంజాతజీవరాజీవానన శిరోమాలికాఫణితపూర్వనిగమాకర్ణనప్రమోదలీలావిలాసమానసుండును నారదాదిసమస్తఋషిగణజేగీయమానుండును మాగధచండీశ్వరకీర్తనీయకీర్తిస్ఫూర్తియుక్తుండును గంగాతరంగకమనీయజటాజూటకీలితశశాంకరేఖావిభ్రముండును మహాప్రచండమార్తాండకోటిప్రభాభాసితుండును సమస్తప్రమథదేవతారాక్షసయక్షగరుడగంధర్వాదిపరివారసేవితుండును దివ్యయోగీంద్రహృత్కమలపూజితుండును నైనశ్రీమన్మహాదేవున కతిప్రియసఖుండును లక్ష్మీస్తనపరిలిప్తకస్తూరికాముద్రాంకితవక్షుండును శ్రీవత్సలాంఛనుండును బతంగపుంగవస్కంధసీమాసముత్కషణకిణాంకితసుకుమారోరుయుగళుండును సకలదేవతారాధ్యుండును బాంచజన్యసుదర్శనకౌమోదకీశార్ఙ్గాదిదివ్యాయుధవిజృంభమాణమహాబాహుండును విన్యస్తకౌస్తుభమణివిరాజితవైజయంతీవనమాలికాసమాక్రాంతనితాంతవక్షుఃస్థలకంఠుండును మందరధరాధరధరణధురంధరుండును గోటిసూర్యతేజుండును నగుశ్రీవిష్ణుదేవునాభికమలమం దుద్భవించినవాం

క. ఈవరకుఁ గన్య నిత్తుము, పావన మగుమాకులంబు ప్రజ లౌననఁగా
భావించి లగ్నదివసము, శ్రీ వెలయఁగ నిర్ణయింపు సిద్ధాంతులచేన్. 76

వ. అనిన విని యమ్మహీపాలుండు. 77

క. అంతటను నాత్మలోపల, నెంతయు సంతోష మొంది యెలమిని నపుడా
చెంతలన యున్నజోస్యుల, వింతగ రావించి విభుఁడు వేడుకతోడన్. 78

క. సచ్చరితు లైనజోస్యులు, వచ్చినఁ గనుఁగొనియు నృపతి వారికి ననియెన్
విచ్చేఁడు పంచాంగంబులు, హెచ్చుగఁ జూచి శుభలగ్న మిడుఁడి య టన్నన్.

వ. వారును. 80

క. కార్యార్థు లైనవైశ్యుల, కార్యము నాభూమిపాలు కార్యము గలుగన్
ధైర్యంబున మాసావధి, నార్యులు శుభలగ్ననిశ్చయముఁ జేసి రొగిన్. 81

వ. ఇట్లు నిశ్చయించి ప్రభవసంవత్సరమాఘశుద్ధద్వితీయాగురువారంబున జామిత్రశుద్ధలగ్నం బొక్కటి జామెక్కినమీఁదట గల దనినవాక్యంబులకు సంతసిల్లి పురోహితజనంబులకు బంధుజనంబులకును దాంబూలదానాదివిధానంబు లొనరించి కదలుసమయంబున, విందారగించి విచ్చేయుఁ డనుకులవృద్ధు లగువైశ్యులం జూచి బాలనగరంబు నిట్లని తలంచిరి. 82

క. సంతసమున కట్నము ల,త్యంతప్రియ మొసఁగ నిచ్చి యనుపక వైశ్యుల్
శాంతమతి నిలిపి రవని, కాంతుని విందారగించి కదలు మటంచున్. 83

వ. అని చింతించి వైశ్యజనంబులకడకు వచ్చి సాలోచితసంజ్ఞ లైనబదులుమాటల నిట్లనిరి. 84

సీ. నీరాజనంబుల నెలయ నిప్పించుచో, వనితలతోఁ గూడి వచ్చునంత
జెలుతఁ గనుంగొని చిత్తంబులోఁ బొంగి, వసతోడ నీరాను నొసఁగుమనియె
నెడసేసినిలిపితి మింతట దొసఁ గయ్యెఁ, బ్రబలుండు ధారిణీపాలకుండు
పుడుగు దమ్ముల మని పొందఁగా బంజుల, మొసఁగ నేతెంచి తా మెట్లుచూచి

తే. రమ్యతర మైనబహుపదార్థములు దివ్య, పదక కాంచనరత్నసంపదలు చూచి
యేమి యూనులు చెలఁగునో యీక్షణంబ, పలుకు నేర్పన సురిఁగింపవలయు ననుడు.

సీ. నీరాజనంబులు నెఱప రప్పించిన, వనితలతోఁ గూడి వచ్చినట్టి
చెలువను గనుఁగొని చిత్తజాయత్తుఁ డై, చెలియపైఁ దనమతి నిలిపె దీని
నెవ్విధంబున మాన్ప నెంతుమా యన్నను, బ్రబలుండు ధారిణీపాలకుండు
కుడువ రమ్మంటిమి కుడ్చుచో బంక్తిని, గూర్చుండి మనయొక్క భామను గాంచి

తే. యేమి యూహాలు సేయునో యీక్షణంబ, పలుకు నేర్పన నడిగింపవలయు ననినఁ
గొంద జెది యేటియోజన కూడ దిదియుఁ, గుడువరమ్మని యిటులనఁ గూడునొక్క.

మహాదేవుని ముఖమండపంబునఁ గూర్చుండి భాస్కరాచార్యప్రముఖపురోహితుల రావించి వారలతో నిట్లనిరి. 105

క. కులమును మానము శుద్ధియు, బలమును విచారింపఁ జూడ వైశ్యుల కెందుఁగా
జలమున భూపతు లేచిన, నలరంగా నిలువకున్న నపకీర్తి యగుఁగా. 106

గీ. ప్రతిన పలుకుఁ డనుచుఁ బ్రబలుఁ డా భూపతి, బాలనగరములను బాయ కడుఁగఁ
బలికి తిరుగ రాదు పలుక కుండఁగరాదు, పలుకు బొందు నమ్మఁ బలికినారు. 107

వ. అప్పలుకులు ప్రతిష్ఠింపవలయుఁ గావున సన్నంపుఁ గార్యంబు గాదు. వినుం డశేష వైశ్యసంఘంబులు గూడవలయు నని నిశ్చయించి సమయమంత్రిని నియోగించినఁ దత్క్షణంబున నమ్మంత్రివరుండు పదునేడుపట్టనంబుల వైశ్యులకు జాబులు వ్రాయుం డనిన వ్రాయఁ బోడంగి రెట్లనిన. ఆదిప్రశస్తి-స్వస్తిసమస్తప్రశస్తవస్తువిస్తారితభువనభరణవిజృంభమాణ విశ్వవిశ్వంభరాభారశాతకుంభకుంభినిధరాతిశయప్రభావచంద్రచంద్రికాప్రభావిజితరజతగిరిశృంగ విహారకృతనానాప్రమథసముదయసముదితానేకతరణిబింబకదంబకిరణస్ఫురణమణిగణమందిరంబును చింతామణిగణద్యుతిసమాకీర్ణంబును మందారపారిజాతహరిచందనసంతానకల్పతరుశృంగారవనవిశేషంబును వివిధపరిమళమిళితగంధవాహబంధురసంచారంబును సర్వర్తునిరంతరమిళితప్రసూనవాసనాభాసమానమత్తమధుకరనికరశోభితసరోవరంబును సహకారఫలరసాస్వాదకలకంఠశుకశారికామధురస్వరంబును మాణిక్యతోరణప్రకాశితంబును నగు నిజాంతఃపురస్థలమధ్యస్థితరత్నసింహాసనంబున సుఖాసీనుండై నిజపదకమలసేవాగతకుమారవాహనాలోకనయక్షుభితభూషాదేశశేషోద్గతనిశ్వాసప్రదీప్తాలికనయనజ్వలనప్రతాపప్రస్రవన్మౌళిబాలశశాంకసుధాసంయోగసంజాతజీవరాజీవానన శిరోమాలికాఫణితపూర్వనిగమాకర్ణనప్రమోదలీలావిలాసమానసుండును నారదాదిసమస్తఋషిగణజేగీయమానుండును మాగధచండీశ్వరకీర్తనీయకీర్తిస్ఫూర్తియుక్తుండును గంగాతరంగకమనీయజటాజూటకీలితశశాంకరేఖావిభ్రముండును మహాప్రచండమార్తాండకోటిప్రభాభాసితుండును సమస్తప్రమథదేవతారాక్షసయక్షగరుడగంధర్వాదిపరివారసేవితుండును దివ్యయోగీంద్రహృత్కమలపూజితుండును నైన శ్రీమన్మహాదేవున కతిప్రియసఖుండును లక్ష్మీస్తనపరిలిప్తకస్తూరికాముద్రాంకితవక్షుండును శ్రీవత్సలాంఛనుండును బతంగపుంగవస్కంధసీమాసముత్కర్షణకిణాంకితసుకుమారోరుయుగళుండును సకలదేవతారాధ్యుండును పాంచజన్యసుదర్శనకౌమోదకీశార్ఙ్గాదిదివ్యాయుధవిజృంభమాణమహాబాహుండును విన్యస్తకౌస్తుభమణివిరాజితవైజయంతీవనమాలికాసమాక్రాంతనితాంతవర్తులకంఠుండును మందరధరాధరధరణధురంధరుండును గోటిసూర్యతేజుండును నగు శ్రీవిష్ణుదేవు నాభీకమలమం దుద్భవించిన వాఁడును సమస్తప్రపంచనిర్మాణకర్మవిచక్షణుండును సకలకళాభిజ్ఞుండును భారతీమనోహరుండును నగు చతుర్ముఖబ్రహ్మకుఁ బుత్రుండు పులస్త్యుండును దత్పుత్రుండు విశ్వవసుండును దతనికిఁ బ్రియతనూజుండును నలకాపురీశాసకుండును నగు కుబేరనియంశసంభవులును బ్రహ్మోరుసంభవులును దపస్సంతోషితసదాశివులును గోకర్ణసముద్భవులును శ్రీమన్మహాదేవప్రసాదలబ్ధవిభవులును యజనాధ్యయనదానకర్మత్రయపాత్రులును గర్భాధానపుంసవనసీమంతజాతకర్మనామకరణాన్నప్రాశనచౌలోపనయప్రాజాపత్యసౌమ్యాగ్నేయవైశ్వదేవసమావర్తనగోదానవివాహాఖ్యషోడశకర్మపరిపూర్ణులును, కృషివాణిజ్యగోరక్షణవృద్ధిజీవనక్రియాగరిష్ఠులును శ్రీనగరేశ్వరదేవజనార్దనదేవపాదపద్మారాధకులును గౌరీలక్ష్మీచరణసేవావిధిజ్ఞులును శ్రీగురుభాస్కరాచార్యాశీర్వచనాతిశయవిశేషసంపూర్ణాతర్కితైశ్వర్యులును ఘనసారతకర్పూరకస్తూరికాకుంకుమమాంజిష్ఠచీనిచీనాంబరముఖసమస్తవస్తుక్రయవిక్రయవివేకవిశారదులును వైడూర్యవజ్రగోమేధికపుష్యరాగమరకతమౌక్తికపద్మరాగనీలప్రవాళాదిరత్నపరీక్షాధికారులును దేవబ్రాహ్మణప్రతిష్ఠాధురంధరులును సాలోక్యసామీప్యపదసంపన్నులును పాండవవంశసంజనితవిష్ణువర్ధనరాజేంద్రప్రతివాదవాతశేషప్రవర్ధమానభూలోకసంపూర్ణకీర్తిప్రతాపులును నానాదేశప్రదేశసంప్రతిష్ఠితదేవాలయారామతటాకాగ్రహారభూసురపరిణయకావ్యనిధిముఖ్యసప్తసంతానాధీశ్వరులును శ్రీగురుభాస్కరాచార్యోత్తమాదిసమస్తభూసురార్పితగృహారామసస్యక్షేత్రపురక్షేత్రకలితాగ్రహారధురంధరులును బ్రతిసంతతసంతర్పితవిప్రసహస్రవిధూతార్తిప్రవర్తకులును అఖండితలక్ష్మీప్రసన్నులును గోటిధ్వజప్రతిష్ఠాపనులును సకలభాషావిశారదులును సత్యహరిశ్చంద్రులును సత్కాంతిచంద్రులును భోగదేవేంద్రులును భాస్కరప్రభాసాంద్రులును పాథోధిగంభీరులును రూపజితకందర్పులును త్యాగకర్ణులును ధర్మధర్మజులును పరోపకారమూర్తులును నుత్తమజన్మావతారులును సుద్యోగాభిరాములును మలయజావల్లభులును మేనత్తికధర్మనిరతులును దేవబ్రాహ్మణపూజావిధేయులును పెనుగొండపురవరశాసకులును నష్టాదశపురనివాసులైన ఛప్పన్నదేశసంచారవ్యాపారులైన సకలపట్టణవిస్తారాలంకారులైన వావివర్తనతప్పనిమహానుభావులైన శ్రీమత్సమస్తసద్గుణసంపన్నులైన మహామేరుసమధీరులైన పెనుగొండపురవర శ్రీనగరేశ్వరముఖమండపంబున ధర్మసింహాసనంబునఁ గులాచారనిర్ణయమునకుఁ గూడికూర్చున్న నగరస్వాములు తమతోఁ బుట్టువులైన తథావిధబిరుదాంకితులగు ధర్మధనదాదిపురనివాసులగు నగరస్వాముల్లకు సన్నేహప్రియపూర్వకంబుగాఁ బుత్తేవలయు లేఖార్థములు. కులాచారధర్మనిర్ణయకారణంబునకుఁ గార్యంబు గలిగియున్నయది. పత్రికాసందర్శనంబున నతిశీఘ్రంబు గా రావలయు నని లిఖియించిన సప్తదశలేఖానికరంబు గూఢచారులైన దూతల కిచ్చి పంచి రంత. 108

ఉ. పుత్రకలత్రతం జూచి పదబంధురనీతికళాధురంధరుల్
గోత్రపవిత్రు లార్యజనగోవిదు లాఢ్యు లపారధీరతా
సూత్రగరిష్ఠు లత్యయవిశుద్ధసువర్ణమణివ్రజంబులం
జిత్రముగాఁగఁ గూర్చుకొని శీఘ్రమునన్ జనుదెంచి రందఱున్. 109

క. వచ్చినకులజనధీరుల, నచ్చెరువుగ నెదురుకొనుచు నానందమునన్
మెచ్చుచుఁ దగ నుపచారము, లచ్చుగ నొనరించి రంత నద్భుతభంగిన్. 110

క. నగరేశ్వరసౌధంబున, నగణితముగ వైశ్యధీరులందఱుఁ గడఁకన్
దగధర్మసభాసదులై, సొగడుకులాచార ధర్మనిర్ణయబుద్ధిన్. 111

వ. ఇట్లరుగుదెంచినవారికిఁ దగినవిడిదలలిచ్చి కొన్నిదినంబులు జరపి యొక్కనాడు భాస్కరాచార్యులతో విచారించి యీవచ్చినవారి కీవృత్తాంతం బెఱిఁగించి ముందు జరపఁదగినయత్నంబు సేయుం డనిన వల్లె యని భాస్కరాచార్యుండు నగరేశ్వరజనార్దనులముఖమండపమునం గూర్చుండి పెనుగొండ మొదలుగఁ గలయష్టాదశపురంబులనుండి వైశ్యులఁ బిలువంబంచి వచ్చినవారిం గూర్చుండనియమించి వారల నవలోకించి దత్తావధానులై వినుం డని యిట్లనియె. 112

సీ. విక్రమాటోపుఁడై విష్ణువర్ధనరాజు, దిగ్విజయముచేసి దీప్తమహిమ
మనపురి కేతెంచి మహిమతోఁ గుసుమాఖ్యు, సుత వాసవాంబ్యాయఁ జూచి కొంత
ప్రేమంబు నిండారఁ బెండ్లియాడెద నంచుఁ, దలచి కామాంధుఁడై తత్తరింప
నిచ్చువారము కన్య నీకుంటిమాయెనా, చత్తు మటంచును జలనసలిపి
తే. బాలనగరాలు వచ్చిరి ప్రతినఁ బలికి, యింక నెబ్బంగి నీకార్యమెట్లటంచుఁ
గలసి యన్యోన్యభాషలఁ గలఁగుబుద్ధులు, చేరియాలోచనంబులు చేయఁ దగును.

వ. నిట్లువైశ్యసంఘంబు లట్టివార్తాసముదయంబు విని కలంగి భయాక్రాంతస్వాంతులై యనంతరంబు ధైర్యంబవలంబించి ధర్మంబును శాస్త్రంబగు నీతిశాస్త్రంబును దలంచి పెక్కండ్రు పెక్కుబుద్ధుల నిట్లనిరి.

క. సోమకులాగ్రేసరునకు, భూమీశున కబల నిచ్చి పొసఁగినకృపచే
సేమంబున బ్రదుకుదమా, యీమని జగడంబు సేయ నేటికి మనకున్. 115

వ. అని కొందఱు పలికిన మఱికొంద ఱిట్లనిరి. 116

సీ. చాళుక్యకులవార్ధిచంద్రుండు భూపతి, యర్హమౌసంబంధ మని తలంపఁ
గలియుగం బిదిగానఁ గడుహీనకులుఁడైన, రాజు నేనని మీఱి రంతుసేయ
యుగయుగధర్మంబు లొక్కొక్కవిధములు, సూక్ష్మధర్మంబుల బోధ్యవిధులు
నీతియు ధర్మంబు నిజకులారూఢియు, వృద్ధానుసారంబు వెదకి వెదకి
తే. దుర్బలప్రబలత నొండు దొరయవలయుఁ, గాన నేయుపాయంబులఁ గన్య నిక
సామభేదాద్యుపాయముల్ సంగ్రహించి, నేర్పు పెంపున మానంబు నిలుపవలయు.

మ. నవరత్నోజ్జ్వలహారముల్ నవలసన్నానావిచిత్రాంబర
ప్రవికాసాంచితశుద్ధకాంచనగజభ్రాజత్తురంగాదులన్
సువిచిత్రంబుగ నిచ్చి రాజులఁ బురన్ శోధించి తద్భృత్యులన్
వివిధోపాయములన్ వశం బగుగతుల్ నిర్మింపఁ గార్యం బగున్. 118

వ. అని విచారించి మిత్రభేదసుహృల్లాభసంధివిగ్రహాముఖతంత్రంబులను సామదానభేదాద్యుపాయంబులను సాధింపరానికార్యంబులు లేవు. తద్విధానజ్ఞులం బ్రతిభావంతు లగుమహానుభావులం బంచి రాయబారంబుఁ జేయింపవలయు నని తత్సభాసదులలోన. 119

సీ. వేదశాస్త్రజ్ఞుల వివిధపురాణజ్ఞు, లను సదాచారవర్తనుల మఱియు
నీతికళాజ్ఞాననిష్ఠాగరిష్ఠుల, మాధుర్యవాక్ప్రౌఢిమానవిదుల
మాయాప్రతిష్ఠుల మహితప్రతాపుల, నిర్భయస్వాంతుల నియతమతుల
నవ్యాహతోక్తుల నద్భుతోద్యుక్తుల, సకలభావజ్ఞుల సత్యధనులఁ
తే. బంచదశసంఖ్యధీరుల భాగ్యయుతుల, నమితధనవస్త్రసన్మాను లలరఁ గూర్చి
కలితవాక్యచయంబుల గారవించి, రాయబారంబుఁ బంపి రుపాయవిదులు. 120

క. అంతట నవ్వైశ్యులు మది, నెంతయు సంతోషమంది యెలమిని ధనముల్
చింతింపఁగ నటుఁ గూర్చియు, వింతగ నారాత్రి గడపి వేకువ నంతన్. 121

వ. మంగళపాఠంబుల మేలుకొన్నవారై ప్రాతఃకాలవర్తనంబులు నిర్వర్తించి నగరేశ్వరజనార్దనులభవనంబుల కేగి పూజానమస్కారంబు లొనరించి ప్రార్థనపురస్సరంబుగా గురునాశీర్వాదమంత్రాక్షతలు గైకొని ప్రయాణోన్ముఖులై యున్నవారలం జూచి. 122

గీ. నృపసమ్ముఖమునఁ జేరి నేర్పుమీఱ, ఖలయు వారల నెమ్మనముల నెఱింగి
సెలవు గైకొని మాటాడవలయుఁ గాని, చెదరిపోకుండఁ జేయుఁడు చెప్ప నేల.

వ. అని పలుయుక్తు లెఱింగింప వారలు తదాజ్ఞావిశేషంబున బహువిధవాహనారూఢులై కదలి గౌతమమహాముని తపస్సామర్థ్యంబునం బ్రవహించిన వృద్ధగంగోత్తరణంబు సేసి రాజమహేంద్రపురప్రాంతంబునఁ బద్మగిరిశృంగంబున సమస్తవైభవవిభ్రాజితం బైనదివ్యమణిహాటకప్రభాపటలప్రచురప్రసిద్ధరమ్యహర్మ్యనివహంబులం గలిగి చంద్రకాంతవితర్దికాస్థలసుధవీమండపప్రముఖ దేవతాగృహక్రీడావన ప్రాకారతోరణరత్నకవాటభద్రశాలాపుష్పధ్వజస్తంభహోమకుండమండపసౌధోత్తరచిత్రభిత్తికావాతాయనాదివిశేషంబులచేత నద్భుతం బగుచున్నయభినవకైలాసంబనం బరఁగు మార్కండేయేశ్వరస్థానంబున మహాగణపతీశ్వరునకు షోడశోపచారంబులు చేసి భైరవాదిదేవతానికాయంబులదర్శించుచుఁ బ్రదక్షిణంబులు సేసి యమ్మహాదేవుని గర్భాగారంబుఁ బ్రవేశించి యిట్లని స్తుతియించిరి. 124

శా. అర్కాధిక్యరుచిప్రకాశుని మహామారీకృతాహీశు ష
ట్తర్కాగోచరు నాద్యునిర్మలజనధ్యానప్రకాశాత్మసో
దర్కార్థప్రదు నిత్యవైభవసుఖస్థాను న్మహాదేవు శ్రీ
మార్కండేయ మహేశు నెంచిరి వణిజ్ఞాన్యుల్ ప్రమోదంబునన్. 125

గీ. మహితహేమపుష్పమణులఁ బూజ లొనర్చి, యఖిలవైభవముల నర్థిఁ జేసి
కదలి తత్పురంబుఁ గడకఁ బ్రవేశించి, చని నృపాలునిమొగసాల నిలిచి. 126

వ. ద్వారపాలుర నుగ్రాక్షమహోక్షులం జూచి తమరాక రాజున కెఱుంగునట్లు విన్న
పంబుసేయుం డనిన వార లరిగి విన్నవించుటకు సమయంబుగాక కొంతతడ వుండి
యంతఃపురంబున నున్నవిష్ణువర్ధనుం జూచి ప్రణామంబు లొనరించి కృతాం
జలులై. 127

గీ. అవధరింపవలయు నవనీతలేశ్వర, విన్నపంబు సేయుచున్నవార
మినసమానతేజ పెనుగొండపురవరుల్, వరగుణాఢ్యు లైనవైశ్యు లిపుడు. 128

క. వినుతమహాసంపదలను, ఘనముగఁ గానికలు దెచ్చి ఘనగాంభీర్య
మ్మున మోసల నిటు నిలుచుచు, వినయంబున నవసరంబు విధ మెట్లన్నన్. 129

వ. నిజాగమనంబు దేవరకు విన్నపంబుసేయవలయునని పలికితి మనిన నెఱింగించితి
మనవుడు నమ్మహారాజేంద్రుండు. 130

మ. పరమానందవికాసమానస శుభప్రారంభజృంభాత్ముఁడై
కర మొప్పం బ్రతిహారరక్షుల కొంగిం గట్నంబు లిప్పించుచున్
వరసద్వైభవభవ్యసంభ్రమగతిన్ వైశ్యాబ్ధిపూర్ణేందులన్
గరిమం దోడ్కొనిరం డటంచుఁ బలికెం గారుణ్యసంధాయి యై. 131

వ. తదనంతరంబ. 132

సీ. ఖచితసౌరభపుష్పకబరీతలంబున, వెలయునుజ్జ్వలశిరోవేష్టనంబు
నవరత్నబహుదివ్యనవ్యభూషణకాంతి, పర్యంతభూములఁ బ్రతిఫలింపఁ
గస్తూరికాసారఘనసారచందన, పరిమళంబుల దిశల్ పరిమళింప
సర్వోత్తమానర్ఘ్యచారుదివ్యాంబర, పటుతరస్ఫురణలు పరిఢవిల్లఁ
తే. బ్రథితశృంగారలక్ష్మ్యధిపతియు నగుచుఁ, గనకరత్నసౌధంబునఁ గాంతిమహిమ
వజ్రసింహాసనస్థుఁడై వన్నె మిగుల, వరుసఁ గొలువుండె నవ్విష్ణువర్ధనుండు. 133

కొలువువర్ణన సీసమాలిక:—

పటులాటమగధాధిపతులు వింజామర, లలరింపఁ జోళవంగాధిపతులు
ముక్తాఫలచ్ఛత్రములు పట్టి ద్రవిడుండు, శుభరత్నఖచితమహాసురటి వీవఁ
గుంతలుం డడపంపు గొర్కాలతో ధరియింపఁ, బసిడిపళ్లెము పట్టబర్బరుండు

మణిదర్పణము పట్ట మద్రుండు భోజుండు, చనువున రత్నంబు సరిగఁ దాల్పఁ
గాళింగబంగాళకాశ్మీరకాంభోజు, లురువేత్రహస్తు లైయొప్పమిగుల
సౌరాష్ట్రనేపాళకేరళకన్నోజు, లవధారువిన్నపా లర్థిఁ జేయఁ
గురురుమహారాష్ట్రగూర్జరపాంచాలు, రనయంబు జయజయధ్వనులు సేయ
యవనకొంకణసింహళాధీశు లంతంత, నతిభక్తి నవసరం బర్థి మెలఁగ
తే. మఱియుఁ దక్కినదిక్కుల మనుజవిభులు, నియతిసేవావిధిజ్ఞులై నెఱయఁ గొలువ
నాదిమబ్రహ్మసదృశు లౌనార్యవిభులు, చారువిక్రమకీర్తులు సన్నుతింప. 134

చ. తరుణులు పల్లవాధరలు తామరసాక్షులు నీలకుంతలల్
సరసిజగంధు లున్నతకుచద్వయ లాస్యసుధాంశుబింబ ల
త్యురుకటిభార లంచితకృశోదర విద్ధపదాంబుజోజ్జ్వలల్
పరమవిలాసినీమణులు పద్మిను లొప్పులపుష్పగంధులున్. 135

వ. మఱియు ననేకసౌభాగ్యవతు లగువిలాసినీజనులు గొలువఁ గొలువుండి చెలువు
మిగిలివిజయసింహవిక్రమశాలివీరసేనసుమంతశాంతనచంద్రచూడసింహధ్వజసుమం
దనామందవిక్రమబలోద్ధతభీమాగ్రహసముగ్రాయుధశుభగ్రీవమహాధీరకుమారకంఠీ
రవు లనుషోడశప్రధానులును ప్రచండబలప్రముఖోద్దండమహాభుజదండదండనా
యకులును విక్రమనీతియుగంధరు లగుసేనాధిపతులును నతిరథమహారథార్ధరథు
లనం బరఁగిన రథికనికాయంబులును మహాయోధవీరులును నిరర్గళబాహాటోప
దీపితు లగునపరిమితవీరభటులును సముద్ధతభుజసత్త్వసాహసచిత్తు లగువీర
రాహుత్తులును దిగ్దంతిసమానంబు లైనగజవ్రజంబులును సూర్యరథ్యసమానంబు
లైన తురంగంబులును గనత్కనకరత్నఖచితస్యందనంబులును ఋగ్యజుస్సామాథర్వ
వేదవేదాంతవైశేషికభాట్టప్రాభాకరాదిశాస్త్రపద్మహంసు లగువిద్వాంసులును
నీతిశాస్త్రాధిపతులును రంభాద్యప్సరస్సమాన లగుమదనహేళిమంజువాణీరత్న
తిలకరత్నావతివిశాలాక్షిశృంగారిణిదివ్యాంగిబింబాధరిపద్మావతిపద్మగంధికంబుకంఠిత
నుమధ్యనిమ్ననాభివసంతమంజరిలావణ్యవతికలావతు లనంబరఁగిననర్తకీకాంతలు నా
ట్యంబు సలుపఁ బంచమహాశబ్దంబులు ఘుమఘుమాయమానంబు లై చెలంగఁ
బాండవవంశవర్ధనుం డైనయవ్విష్ణువర్ధనుండు ద్వీపసప్తతి వినియోగాధీశ్వరుం డై
వరాహలాంఛనాదిబిరుదధ్వజ విలాసంబు లలరఁ గొలువుండునవసరంబున నవ్వైశ్య
వరులు తమ తెచ్చిన నానారత్నకాంచనరథాశ్వగజాద్యుపాయనంబులు సమర్పించి
యాభూపాలశిరోమణిం గనుంగొని. 136

క. ధీరత నింపొనవ నను, స్కారంబులు సేసి నిలిచి ఘనతరమహిలో
నేరాజుల కీభాగ్యము, లీరీతి న్మహిమ నలరు నెవ్వని కనుచున్. 137

క. మున్నివసుమతి నేలిన, యన్నరనాథులతలంపు లాజయలక్ష్మీ
సన్నాహమహాకీర్తులు, సన్నుతముగ నీకుఁ జెల్లు సర్వజ్ఞమణీ. 188

క. ధరఁ గలవర్ణాశ్రమముల, నురువడి నొకటొకటిఁ గలయకుండఁగ నెలమిన్
బరఁగిన ధర్మస్థితితో, స్థిరముగ రాజ్యంబు సేయ దేవరకె తగున్. 139

వ. అని సన్నుతించుచున్నయవ్వైశ్యోత్తములం గనుంగొని చిత్తంబునం గృప దళు కొత్త నుత్తుంగసంగతకుతూహలంబు క్రొత్తక్రొత్తలై తత్తరింప వాసవాకన్యకా వివాహం బవదరింప రమ్మని తోడ్కొనిపోవుటకై వచ్చినారు గావలయు ననుచు విజయసింహాద్రిప్రధానుల నందఱం జూచి మదీయసింహాసనసమానంబు లగుగద్దియ లందఱకు నిడి వివిధోపచారంబులు సేయుం డనిన వార లట్లు కాక యని కమ నీయరత్నసింహాసనంబులు వెట్టించి కూర్చుండ నియమించిన నాగద్దియలం జూచి వైశ్యులా రాజున కిట్లనిరి. 140

క. రాజులు గూర్చుండెడియీ, రాజితనవరత్నహేమరత్నాసనముల్
నైజములా మాకేటికి, రాజన్యకులావతంస రక్షితసుజనా. 141

వ. అనిన విని సస్మితవదనారవిందుం డై సమస్తరాజ్యధురంధరుండును సకలకళానిపుణుండును నైనవిజయసింహుం డనునమాత్యశిఖామణి రాజానుమతంబున నవ్వైశ్య జనుల కిట్లనియె. 142

గీ. రాజుమామ లీరు రాజరాజాంశులు, రాజ్య మేలఁదగినరాజు లనఁగ
మీరె రాజు లింక మేదినీమండలి, రాజు లెవ్వ రనుచు రమణఁ బలికె. 143

క. వల్లమునిగోత్రధీరుఁడు, నుల్లసితుఁడు గణిపిసెట్టి యూరవ్యులతోఁ
దెల్లముగఁ బలికె నప్పుడు, ఫుల్లసితాననముతోడఁ బూజ్యుల మనుచున్. 144

వ. అనిన విని యందఱు సుఖాసీను లై రంత. 145

సీ. కానుకల్ ప్రియమునఁ గైకొని వైశ్యుల, డగ్గఱ గనకపీఠముల నునిచి
తడయక కర్పూరతాంబూలములు వెట్టి, క్రమముతో వేర్వేఱ గారవించి
పరిణామమే యూరుభవులార మీకును, భద్రమే వాసవీపద్మముఖికిఁ
గల్యాణమునకు లగ్నము చేరువయ్యెనే, శోభనద్రవ్యముల్ జొకవడెనె
తే. కడమ గలిగినఁ జెప్పుఁడు కాంచనములు, భద్రగజములు హయములు పాడిపసులు
పటము లాదిగఁ గన్య కపారమైన, యుంకువిచ్చెద ననిన నాయూరుభవులు. 146

వ. రాజున కిట్లనిరి. 147

క. చక్కఁదనము నృపకన్యలు, పెక్కుం డ్రీభూమిఁ గలుగఁ బృథివీశ్వర నీ
వెక్కడ వైశ్యకుమారిక, లెక్కడఁ గక్కురితిమాట లేలా మీకున్. 148

వ. అనిన విజయసింహుండు రాజానుమతంబున నిట్లనియె. 149

ఉ. ఇందుకులాంచితాభరణుఁ డిన్నిజగంబుల నేలఁజాలు సం
క్రందనతుల్యుఁ డాతనికిఁ గామిను లెందఱు లేరుధాత్రి మీ
నందనమీఁద నేటికో మనం బొకయించుక నిల్పె నిందు మీ
రందఱుఁ బుణ్యవంతులు మహాధనవంతులు నైతి రుర్విలో. 160

క. వైవాహికశుభకరను, శ్రీవినుతసమస్తవస్తుశృంగారముల
న్నావిరి నొనఁగూర్చితిరే, భూవరుఁడును గదలివచ్చుఁ బొందు దలిర్పన్. 151

క. మీరందఱుఁ జనుదెంచిన, కారణ మది యేమి మిగులఁ గదలుఁ దురుగతిన్
ధీరత మేలొఁ జెపుడా, సారస్వము మీఱ వైశ్యసత్తములారా. 152

వ. అని యమాత్యవరుం డిట్లాడిన చాతుర్యవాక్యంబు లుల్లసిల్ల వైశ్యులలోన. 153

చ. మునికులగోత్రసంభవుఁడు మోద మెలర్పఁగ మాళిసెట్టి యి
ట్లనియెను మీరు మమ్ము నపహాస్యము సేయఁగ నేల ధాత్రిలో
ననఘచరిత్రులైనవసుధాధిపు లెవ్వరు వైశ్యకాంతలన్
మునుపు వివాహమైరె సచివోత్తమ యేలవృథాప్రయత్నముల్. 154

వ. అనిన విన్ని. 155

క. అమకాశ్యాఖ్యునిఁ గనుఁగొని, యామంత్రివరేణ్యుఁ డనియె నద్భుతమతి యై
సోమాన్వయ సంబంధము, సామాన్యమె మీకులంబుసారం బయ్యెన్. 156

క. అన సచివునిఁ గని కనలుచు, మనమున నాభీలగోత్రమల్లాఖ్యుఁ డనెన్
విను నృప సంబంధముచే, ఘన మగు నాఘనత కేమి కారణ మరయన్. 157

క. మాకులము విడచి పొందెడు, ప్రాకటవిభవంబు లేమి పని వైశ్యులకున్
లోకేశ్వరుఁ డగువిభునకు, మాకన్యకఁ గోరఁ దగునె మంత్రివరేణ్యా. 158

వ. అనిన మఱియొకమంత్రివర్యుం డిట్లనియె. 159

సీ. వైశ్యాన్వయంబున వసుధాధిపతులకు, సంబంధ మర్హంబు శాస్త్రభంగిఁ
గాదనువచనంబు గల్గినఁ జెప్పుడు, నిర్వహింపఁగలేని నేర్పు లేల
సతులు వేవురు గల్గి సత్కృపానిలయుండై, కన్యాశిరోమణిఁ గడఁకఁ జూచి
తలఁపుచేయుటఁ జేసి ధన్యులై ప్రబలుచు, నావిరాజసుఖంబు లనుభవించి
తే. నిత్యవైభవభంగుల నెగడుఁ డెలమి, నఖిలవిద్వత్కవీంద్రుల నడిగి యైన
మనమునం దనుమానంబు మాని శుభము, శీఘ్ర మొనరింపుఁ డూరక చింతయేల.

మ. అని వాగ్వైఖరిఁ బల్కి మించఁగను దా నత్యుగ్రభావంబునం
గనుఁగొంచున్ వారశిష్టగోత్రవారదాఖ్యాధీశుఁ డేపారఁగా
ననియెన్ శాస్త్రము లేల చూడ భువిలో నర్యాంగనం బెండ్లియై
వినుతిం బొందిన రాజు లేయుగమునన్ లేరీ విమర్శింపఁగాన్. 161

గీ. అనిన నపహసించి యమ్మంత్రి యిట్లను,
సర్వజాతకాంత నంగజాఖ్య
రాష్ట్రి మెఱుఁగఁగ ధృతరాష్ట్రుఁడు పెండ్లాడి,
యుత్సవంబుతో యుయుత్సుఁగనఁడె. 162

వ. అనిన విని మఱియొక్క వైశ్యుండు. 163

క. ఎరసెట్లగోత్రధీరుఁడు, నరనాథునిమంత్రితోడ నారాఖ్యుఁ డనున్
ధర నది ద్వాపరధర్మం, బిరవుగ నీ విట్లుపలుక నిపుణత్వంబే. 164

వ. అని పలికిన విక్రమశాలి యనుప్రధాని యిట్లనియె.

క. మీకును దెలిపెద వినుఁడీ, ప్రాకటముగ విప్రజాతిభామను బెండ్లై
లోక మెఱుంగఁగ వెలయఁడె, శ్రీకలితుం డగు యయాతి చిరతరకీర్తిన్ 166

వ. అప్పలుకులు విని సమస్తపురాణపారీణుండు. 167

మ. ఘనమైత్రేయసుగోత్రుఁ డావరవణిక్కాంతుండు నాగాహ్వయుం
డనియెం గామిని దేవయాన కచుచే నత్యుగ్రశాపంబునన్
మనుజాధీశ్వరుభార్య యయ్యె కనుక న్మాపాప కే శాప మి
వ్వనజాక్షీ గణింపఁగాఁదగునె పూర్వద్వాపరప్రక్రియన్. 168

వ. అనిన వీరసేనుం డనుమంత్రివరుం డిట్లనియె. 169

చ. జలనిధి మేరదప్పిన నిశాకరబింబము త్రోవదప్పినన్
బలువిడి ధాత్రి గ్రుంగినను భాస్కరుఁ డిట్లుదయింపకుండినం
గులగిరి సంచరించినను గూర్మము భూమి భరింపకుండినన్
బలికినఁ బొంక నేరరు కృపాకరు లైతగు వైశ్యులెప్పుడున్. 170

వ. ఇట్లనినవాక్యంబులకు సంతసించి సభాసదు లారౌరయనిసంస్తుతించిరి. అమ్మంత్రి మఱియు నిట్లనియె నదియునుం గాక గౌతమీనదికి నంపిపోయిన మీబాలనగరంబు లిమ్మహారాజేశ్వరుని వెంటఁ బరమాప్తులై వచ్చి రందు సరససల్లాపంబు లాడినమాటలు దలంచికొండు పట్టివాగ్వాదంబు లేమికారణంబు. ధర్మసూక్ష్మంబు లనేకవిధంబులు గలవు మీ రెఱుంగనిధర్మంబు లేదు సంతుష్టచిత్తులై కన్య నొసంగి మహారాజుకృపావిశేషంబునం బ్రదుకుం డనియెడంబఱచుసమయంబున. 171

గీ. శ్రీలకాఖ్యగోత్రసింధుశశాంకుండు, సోమిసెట్టి పలికె సొంపుమిగుల
నిది నైపంబు చేసి యిబ్బంగి నన నేల, ధనము గొనుఁడు మాకుఁ దగినపాటి. 172

వ. అని పలుకుసోమాఖ్యుం గనుంగొని వీరసేనుం డనుదండనాథుం డిట్లనియె. 173

క. ధన మెన్నఁడు మిముఁ గొన మని, ఘనముగ శాసనము లిచ్చి కలకాలంబున్
మను మని మాన్యము సేతుమె, ధన మెంతటిమాట గాఁగఁ దడవితి రనఘా. 174

వ. అనిన విని. 175

క. గోసీలగోత్రజాతుఁడు, వాసిగఁ గందలుఁడు పలికె వసుమతి మము స
ర్వేశుఁడు జపమాన్యులుగాఁ, జేసి ప్రతిష్ఠించినాఁడు సిద్ధస్ఫురణన్. 176

వ. అనిన సుమంతుం డనుప్రధాని యిట్లనియె. 177

క. దైవములు సేయుమాన్యము, లీవసుధను సాగు ననుట యిది నిజమైనన్
భూవరుఁడు వేల్పుగాఁడా, నావిష్ణుర్భూపనియెడు నాస్మృతివినఁడే. 178

వ. మఱియు నొకండు. 179

క. ఉత్కలగోత్రజుఁ డుత్తముఁ, డతనికి నిట్లనియె మంత్రి కంకుశలీలన్
పతి మత్తేభాకృతి ను, ద్ధతుఁడై చరియించె నేని దగ్గఱవలదే. 180

వ. అనినఁ జంద్రచూడుం డనుప్రధాని యిట్లనియె. 181

ఎందుఁ గందులేని యేణాంకపరవంశ, వర్ధనుండు విష్ణువర్ధనుండు
సకలధర్మవేత్త సర్వజ్ఞుఁ డారాజ, శేఖరునకు మేము చెప్ప నేల. 182

వ. అనిన విని మఱియు నొకండు. 183

క. నెఱిమాసాంతలగోత్రుఁడు, నెఱజాణగునద్రిసెట్టి నృపమంత్రి కనున్
వెఱపేమి కన్యనీ మని, మొఱవెట్టఁగఁ బెండ్లి గలదె ముల్లోకములన్. 184

వ. అనిన సింహధ్వజుం డనుదండనాథుం డిట్లనియె. 185

క. మును కన్యనిచ్చెదము నే, మని సత్యముపలికి యిప్పుడానోటనె యీ
మని మొఱవెట్టఁగ నేటికి, నినశేఖరుతోన మొదల నీ మనరాదే. 186

వ. అనిన యనంతరంబ వీరధ్వజుం డనుమంత్రివరుండు కోపోద్దీపితమానసుం డై యిట్లనియె, నీసార్వభౌముండు మీకల్లం డైన నంతకంటెఁ గీర్తియు సౌఖ్యంబును బ్రతాపంబును గలదె. మీకు నైహికాముష్మికంబులు సిద్ధించు వేఱ్వేఱ మాటలాడకుండుండు మీ రీశ్వరప్రసాదలబ్ధవిభవులరు, మీకు సమస్తశాస్త్రజ్ఞానవిశేషంబులు ధైర్యగాంభీర్యమాధుర్యవాక్యంబులు సైజంబులు గావునఁ జెప్ప నేల మీ రాడినమాట తప్పక కన్య నిచ్చుటమేలు రాజునకు మీకంటె నావశ్యక బంధులు లేరు. అదియునుం గాక నింకొక్కటి వినుండు మున్ను గాంచీపురంబునఁ గాంతారవంతుం డనురాజు నిఖిలవిద్యావిశారదుండును మహాతపోధనుండు నగు కేశవాచార్యుం డను విప్రుని కొమార్తను బాణిగ్రహణంబు చేసె నంతకంటె మీకులం బెక్కుడే శుభయత్నంబు సేయుం డని వాలాయించి పలికిన. 187

క. కరుణింపుము మాకుం దర, తరములనుండియు విశేషధర్మముగల ద
చ్చెరువుగ మాతులకన్యా, పరిణయ మిజ్జగమునందుఁ బ్రఖ్యాతముగాన్. 188

వ. అని విన్నవించినవైశ్యులం జూచి విజయసింహుం డిట్లనియె. 189

ఉ. రాజితలీల మీపురము రాజకులాగ్రణి చూడవచ్చినన్
దేజ మెలర్ప మీరు సుదతీజనకృత్యము లైనయట్టిని

రాజవరేణ్యుఁ గన్యకకరగ్రహణార్థము సమ్మతించి ని
ర్వ్యాజముగాఁగ నిచ్చితి రపశ్యము ధర్మము దప్పనేటికిన్. 190

గీ. అనిన మాటకు మంత్రితో ననియె నప్డు, గుణగరిష్ఠుండు పాకాలగోత్రజుండు
తిరుమలాఖ్యుండు నీతిచే సరసు లెంచ, బరమమాధుర్య వినయసంప్రార్థనముగ. 191

క. నగవులకుఁ గన్య నడిగెను, జగతీశ్వరుఁ డనుచు రాజు సంతోషింపన్
మగువను గైకొనుమంటిని, తగునా యటువంటిమాట తథ్యము సేయన్. 192

క. నగ వైనను నిజ మైనను, జగతీశ్వరుఁ డైనఘనునిసంబంధముచేఁ
బొగడొందెను మావంశము, తగుఁ దగ దని తలఁపకుండు తత్సంశయమున్. 193

చ. పరగుణబుద్ధి నీతిజయవంశపరాక్రమకీర్తి సంపదల్
సరియగువారితోడ బుధసమ్మతిచే నుభయానుకూలతం
బరిణయవైభవంబు సలుపం దగుఁగాక భవాదృశక్షితీ
శ్వరులకు వైశ్యకన్యల వివాహము గాఁదగ దెన్నిభంగులన్. 194

వ. అనిన మంత్రివరుం డిట్లనియె. 195

గీ. అవనిపతి కీయకుండిన నధమవృత్తి, యీమహారాజవరునకు నిచ్చినపుడ
మీరు రాజసమానులు మేదినిపయి, నేల హీనాధికత్వంబు లెంచి చూడ. 196

వ. అనిన వైశ్యవరుం డిట్లనియె. 197

సీ. ధర విప్రవరులకుఁ దమతమశాఖల, వైవాహికం బతి పావనంబు
క్షత్రియస్వయంవర గాంధర్వనిజకులో, ద్వాహంబు నృపులకు వర్ణితంబు
బ్రహ్మోరుసంభవప్రఖ్యాతవైశ్యుల, కురుకీర్తి నిజవంశపరిణయంబు
బలిమి నన్యులకన్యకలఁ దెచ్చి పెండ్లాడ, శాస్త్రంబు దలఁపఁ బైశాచవృత్తి
తే. ధర్మశాస్త్రక్రమంబునఁ దత్త్వ మెఱిఁగి, యైహికాముష్మికఫలంబు లతులకీర్తిఁ
గలఁగకుండుట ధారిణీశులకుఁ దగవు, వైశ్యులకు రాజవంశవివాహ మేల. 198

వ. అని పలికి మఱియు నిట్లనియె. 199

సీ. అమరుల భక్షింప నంబుధిఁ బుట్టిన, కాలకూటము నీలకంఠుఁ డడఁచె
వననదీతరుశైలవారాశిజంతుసం, యుతమహీస్థలి భోగిపతి ధరించె
శౌరి తామత్స్యావతారాదిబహువిధ, జననంబు లొంది రాక్షసుల నడఁచెఁ
జంద్రార్కమరుదగ్నిజలధరంబులచేత, రాజిల్లు లోకసంరక్షణంబు
తే. నట్టిదేవాంశసంభవుఁ డనఘమూర్తి, పాండవాన్వయుఁ డిటువంటిపనిఁ దలంచి
కరుణ దప్పుచు వర్ణసంకరము సేయ, దలఁచుచుండఁగఁ గా దనవలదె మీకు. 200

వ. అనిన విని కుమారకంఠీరవుండనుప్రధాని యి ట్లనియె. 201

క. నాలుగుజాతులకన్యల, నోలి వివాహంబుగాఁగ నుచితంబై భూ
పాలునకు వర్ణసంకర, మాలిన్యము లేదు శాస్త్రమార్గములందున్. 202

క. పరకామినీసహోదర, బిరుదాంకితుఁ డన్యసతులఁ బేర్కొనఁ డెపుడున్
వరమతి కన్యక గావునఁ, బరిణయమున కిచ్చగించెఁ బాపము గలదే. 203

వ. అనుమాటలకు వారల నందఱ నివారించి వసిష్ఠగోత్రుం డగు కేశవాఖ్యుం డిట్లనియె.

ఉ. రాజకులైకభూషణుఁడు రమ్యచరిత్రుఁడు విష్ణువర్ధనుం
డీజగ మెల్ల గెల్చి ధరణీపతు లిచ్చినరాజకన్యలం
దేజములోడఁ గైకొనుట ధీరగుణం బటుగాకయున్న ని
ర్వ్యాజము వైశ్యకన్యకవివాహ మనర్హము శాస్త్రవేదికిన్. 205

ఉ. శ్రీగలరాజపుత్త్రికలకుఁ జిత్తమువచ్చినచో వివాహమై
భోగపరాయణత్వమునఁ బొల్పు వహించుట రాజనీతి వే
దాగమశాస్త్రవేత్తలకనర్హము రాజున కీయఁ గన్యకల్
భోగినియౌఁ దదీయ లగుపుత్త్రులు రాజ్యముసేయఁ గర్తలే. 206

వ. అనిన జయధ్వజుం డనుమంత్రి యిట్లనియె. 207

క. మీకులకన్యకుఁ బుట్టిన, యాకొమరుఁడు నిఖిలభూతలాధీశుం డై
కైకొనియెడుఁ బితృసంపద, మీకును సందేహ మేల మీఱె తదాప్తుల్. 208

వ. అనినఁ గరణకులగోత్రుం డగు గౌతమాఖ్యుం డిట్లనియె. 209

క. శంతనువివాహమునకును, గాంతామణి నీయకున్నఁ గాంగేయుఁడు ని
శ్చింత నిజోద్వాహము ని, శ్శాంతమతి న్విడుతు రాజ్యతంత్రం బనియెన్. 210

గీ. ఇట్టి కథలుండ మా కేటి కింతపనులు, వలదు నృపకన్య లుండంగ వైశ్యకన్య
స్వర్ణరత్నవిభూషణోదీర్ణ లయిన, శుద్ధచరితుల కిత్తడిసొమ్ము లేల. 211

క. తలిదండ్రులు చింతిల్లఁగ, గులకన్యక లుండ నన్యకులకన్యకలన్
చలమున వరియించినపతి, వెలయునె యిటువంటిభ్రమలు విడువఁగవలయున్. 212

వ. అనిన శుచిశ్రవుఁ డనుప్రధాని యిట్లనియె. 213

క. సంతతధార్మికుఁ డగుదు, ష్యంతుఁడు శశివంశమందు జన్మించి వన
ప్రాంతమున నున్నయట్టిశ, కుంతలఁ గణ్వఋషిపుత్త్రిఁ గోరి వరించెన్. 214

గీ. అగ్రకులమున జన్మించి యధికు లైన, భూసురోత్తమకన్యలఁ బుచ్చుకొనుట
నీతి నృపులకు మూఁడవజాతి యయ్యె, మీకుమారికఁ గైకొంట మేలుగాదె. 215

చ. అన విని విష్ణువర్ధననృపాగ్రణి వైశ్యులఁ జూచి పల్కె మీ
రనుపమధర్మమార్గచరు లాడినమాటలు బొంకఁ జెల్లునే
వనజదళాక్షి నిందుముఖి వాసవికన్యక నిత్తు మంచు ము
న్ననిపెడునాఁడు నేఁ డనృతమాడినఁ గోమటి నీక తీఱునే. 216

వ. అనిన విని. 217

క. నాభిలగోత్రవంశజుఁ, డాభీలవిరోధరోషణాకృతి బలికెన్
ఈభూమి నున్నసకల, శోభం బగుఁ బెండ్లిగలుగఁ గులములు గలవే. 218

వ. అనిన రాజిట్లనియె. 219

గీ. మల్లిసెట్టి మామ మతిరేల కోపింపఁ, జంద్రవంశజుండ సాంద్రయశుఁడ
మీరు వైశ్యవిభులు మీకన్యఁ బెండ్లిగాఁ, దగును మాకు శాస్త్రధర్మ మగును. 220

వ. అనిన వైశ్యులలో నొక్కండు. 221

చ. చతురత నెంచుపాఖ్యకులచంద్రముఁ డిట్లను గీర్తిసెట్టి నీ
వితరులభంగి ధర్మగుణహీనత నేటికి మమ్ముఁ బల్కు నూ
ర్జితయశము న్నయంబుఁ గులశీలములుం దిగనాడి మేముభూ
పతికిని బాస నిచ్చిన సభాసదులందఱు మమ్ము నవ్వరే. 222

గీ. అనిన విజయసింహుఁ డను వణిగ్వరుతోడ, నూరకిట్లుపలుక నుచితమగునె
ధర్మగుణము విడిచి ధరణీశుఁ డాడిన, మాట యెద్ది యనుచు మండిపడియె. 223

వ. తదనంతరంబ. 224

చ. కొసరక మంత్రికైనగులగోత్రజుఁ డిట్లను భూరిసెట్టి యీ
వసుమతిలోపలం బ్రజలవంక నధర్మము పుట్టెనేనియున్
వసుమతినాయకుం డెఱిఁగి వారలకుం దగుశిక్ష సేయు నా
యసము త్యజించి నిందలకు నాలయమై యిటు సేయఁ బాడియే. 225

వ. అనిన మంత్రివరుం డిట్లనియె. 226

గీ. ధరణిఁ బూర్వనృపులు తనుకంటెఁ దక్కువో, కులమునందుఁ బాపఁ గొన్నవార
లెందరైనఁ గలుగ రెఱుఁగుదు మిందుకై, యిందువంశపతికి నేటి నింద. 227

వ. అనుటయు. 228

క. మెండులగోత్రభవుం డు, ద్దండత నాకపిలిసెట్టి తా నిట్లనియెన్
మండలనాథునిఁ గామాం, ధుం డనఁగా మెలఁగుమంత్రి మాటం దగదే. 229

వ. అనినఁ గోపాటోపంబున మంత్రి యిట్లనియె. 230

క. ఒడ లెఱుఁగ కన్యభామను, గడుసరి యై పట్టువాఁడు కామాంధుఁడు గా
కొడఁబఱిచి పెండ్లియాడెడు, కడుఁబుణ్యుఁడు రాజవరుఁడు కామాంధుండే. 231

వ. అనిన విని. 232

చ. కులవినుతుండు గంధశిలగోత్రజుఁ డిట్లను లోకిసెట్టిలో
కులు దెగడన్నృపాలునకుఁ గోమలి నిచ్చుటిమేని యెప్పుడుం

గులసతి గాదు రాజునకుఁ గోమటికన్నియ భోగకాంత యీ
చెలువ యవంగ నేము విన సిగ్గగుఁ జావఁగఁ జాల మేటికిన్. 233

వ. అనినవిని సుబుద్ధి యనుమంత్రి యిట్లనియె. 234

గీ. హీనజాతివాని కెఱుఁగక యిచ్చిన, సిగ్గుగాక మీకు క్షితిపతికిని
నధికవంశజునకు నాత్మజ నిచ్చిన, వన్నెగాదె మీకు వైశ్యులార. 235

వ. అనుటయు. 236

క. బలిశిష్టగోత్రజాతుఁడు, బలియుం డగుకసిలిసెట్టి పలికెను వినుమా
కులమున కెక్కువ తక్కువ, కులమునఁ గీడేమి వన్నె గూడదు మాకున్. 237

క. కూడ దనసేల యడుగుఁడు, నూడలుఁ దురగములు కరులు మాణిక్యములున్
వేడుక నిచ్చెద మే మని, యాడంగాఁ దగదు మీకు నధిపతియెదుటన్. 238

వ. అనిన మఱియు నొక్కండు. 239

క. సూర్యకులగోత్రసంభవుఁ, డార్యులు విన దుర్గిసెట్టి యపు డిట్లనియెన్
మర్యాద దప్పి యుంకువ, లర్యాంగన కిత్తు మనుట యర్హమె మీకున్. 240

వ. అనిన విజయసింహుం డిట్లనియె. 241

క. శంకువ లొల్లరు రాజని, శంకింపరు మనములోన జననాయకుఁ డీ
వంకరకొంకరమాటలఁ, బంకజముఖి విడువఁ డెన్నిభంగుల నైనన్. 242

వ. అనిన విని. 243

క. తుప్పాలగోత్రసంభవుఁ, డప్పుడు నృపమంత్రితోడ నమృతాఖ్యుఁ డనున్
దప్పక మామేనత్తిక మొ, యిప్పుడు మాకన్యఁ బతికి నిమ్మనుటెల్లన్. 244

వ. అనినమాటకు విక్రమసేనుం డను ప్రధాని యిట్లనియె. 245

క. రాజునకుఁ గన్య నిచ్చినఁ, దేజం బెవ్వరికిఁ గలదొ తెలియను మదిలో
రాజనుమాత్రమె ధరవి, భ్రాజిష్ణుం డతని కిముట భాగ్యము గాదే. 246

వ. అనిన విని. 247

గీ. కనలి చన్నట్లగోత్రుండు గౌరిసెట్టి, పలికె మాకన్య మీనరపతికి నీఁగ
లట్టిసౌభాగ్య మాతేజ మదియె లెస్స, వారికి సారంగి నిచ్చినయట్ల కాదె. 248

వ. అనిన నప్పలుకులకు మంత్రు లిట్లనిరి. 249

క. అటువంటిమాట లేటికి, నిటలాక్షుఁడు సాక్షిగాఁగ నిజముగఁ గన్యన్
బటుభక్తిఁ దనకుఁ బట్టువుఁ, గుటిలాలకఁ గాఁగ మెలఁపుఁ గోర్కులు దీర్పన్

వ. అనినఁ గోపంబున. 251

క. పుచ్చకులగోత్రధీరుఁడు, సచ్చరితుఁడు గోపిసెట్టి సచివున కనియెన్
మచ్చరమున నిటుతగునా, రచ్చల కెక్కించి మమ్ము రాయిడి సేయన్. 252

వ. అనిన సుబుద్ధి యనుమంత్రి యిట్లనియె. 253

గీ. జనవరేణ్యునకును సన్నకసన్నగాఁ, గన్నె నొసఁగు మనినఁ గాదటంచు
వచ్చి మీకు మీర రచ్చకు నెక్కితి, రింత యెఱుఁగి మమ్ము నేల దూఱ. 254

వ. అనిన విని. 255

గీ. పడిగిశిలగోత్రరత్నంబు పాపిసెట్టి, యాయమాత్యునిమాటల కాగ్రహించి
పలికె రఘురామచంద్రునిభార్యఁ జూచి, కాముకుం డైన రావణుఁ డేమి కుడిచె.

వ. అనిన రోషించి విజయుం డిట్లనియె. 256

ఉ. మానవభోజనుం డధికమత్సరుఁ డైన్నృపు డాఁగురించి త
న్మానినిఁ గొంచుఁ బోవు టది మాన్నృపుచర్యకు సాటిచేసెదే
మానిని మృచ్ఛిలించెనె క్రమంబున మాన్నృపుఁ డివ్వసుంధరన్
గానక యిట్టు లాడ నగుఁ గాదనరే వినువార లిమ్మహిన్. 257

వ. అనుటయు. 258

గీ. బుధురకులగోత్రుఁ డిట్లను భోగిసెట్టి, మంత్రి వైయుండి గెలువనిమాటలేల
వావి దప్పి వరించినవనజభవుఁడు, శిరము గోల్పోవు టెఱుఁగవే శివునిచేత. 259

వ. అనిన మంత్రివరుం డిట్లనియె. 260

క. పరమేష్ఠి వావి దప్పిన, హరుఁ డధికుఁడు గాన నణఁచె నది తథ్య మగున్
ధరలోన మీ రెఱుంగఁగ, ధరణీతలభర్త వావిదప్పెనె చెపుడా. 261

వ. అనుటయు. 262

గీ. వినుకులశ్రేష్ఠగోత్రుండు వీరిసెట్టి, విని మహారోషమున మంత్రివిభుని కనియె
గౌతమాంగనఁ గోరి యాఖండలుండు, చెడ్డచేటు మహీస్థలిఁ జెప్పవినవె. 263

వ. అనిన మంత్రిముఖ్యుం డిట్లనియె. 264

క. పరకాంత బలిమిఁ జెఱిచిన, పురుహూతుఁడు చెడియెఁ గాక పురుషాధమ యే
పరకాంతను గోరెను మా, నరపతి యన్యాయపరుఁడె నాకుం జెపుమా. 265

వ. అనిన నవైశ్యులందఱుం గలసి యిట్లనిరి. 266

చ. అనఘుఁడు రాజచంద్రుఁడు మహాత్ముఁడు సంతతికాంక్షనైనఁ బా
వననిజవంశకన్యను వివాహము గాఁదగు భోగకాంక్షకై
నను జగమెల్ల గెల్చి నరనాథుల కన్యలఁ దెచ్చినాఁడు నె
మ్మనమున కిచ్చ యైనఁ బ్రియమానినుల న్వరియింపఁగాఁ దగున్. 267

సీ. అనినమాటకుఁ బ్రధానాగ్రగణ్యుం డైన, విజయసింహుం డిట్లు వెలయఁ బలికె
మహనీయకౌస్తుభమాణిక్య మబ్బిన, నన్యరత్నమునకు నాస యగునె
యతిమనోహర మగునమృత మబ్బినచోట, దీర్ఘికాజలములఁ దుష్టి యగునె
కామధేను వ దింటఁ గలిగినపిమ్మట, మహిషదుగ్ధము మీఁద మనసు గలదె

కన్యకామణి వాసవకన్యయందుఁ, గాంక్ష చేసిననృపుఁ డన్యకాంతలందుఁ
దలఁపు చేయఁడు చలమున బలిమి నైన, నబలఁ గైకొను లోకవిఖ్యాతిగాఁగ. 268

చ. అన విని విష్ణువర్ధననృపాగ్రణి యుగ్రకృశానుతుల్యుఁ డై
మనమునఁ గొంకు లేక వెడమాటలు పల్కెఱు నుచ్చరింపఁగా
వినుచును సమ్మతించెదరు వీరల వేచెఱఁ బెట్టి గ్రామముల్
గొనకొని కాల్చి కన్నియను గొబ్బునఁ దెం డొగిఁ బొండు వేగమే. 269

వ. అన విని. 270

సీ. పాంచాలగోత్రాబ్ధిబంధురసోముండు, నరపతి కిట్లను నాగిసెట్టి
పూర్వాద్రిపర్యంతభూపాలు రిచ్చిన, యజ్జాక్షు లొకనూఱు నైదుపదులు
నున్మత్తు లైనట్టియుత్తరాధీశ్వరు, లిచ్చినచంద్రాస్య లేడుపదులు
పశ్చిమదక్షిణపతు లొప్పగించిన, నారీమణులు వేడ్క నాల్గువేలు
తే. నిట్టిప్రాఁబోండ్లకంటెను నధికమైన, చక్కఁదన మెక్కుడిది కన్యఁ జనదు గోర
మనుజనాయక మంత్రులమాట వినకు, క్షోణిజనమిత్ర పాండవకులపవిత్ర. 271

వ. అనిన రా జిట్లనియె. 272

క. రాజు నొసంగినకన్యలు, తేజోధిక లైన వారి తెఱఁ గెన్నొల్లన్
నాజీవము మీకన్యక, నేఁ జూచినఁగాని నిలువనేరగు మామా. 273

క. చక్కని మెఱుపులఁ గలపుచు, నొక్కటఁ గ్రోలినటుఁ బోసియుం[illegible]రీతిన్
నిక్కము జేసె విరించియుఁ, దక్కినసతు లెల్లఁ గన్యతరమగుస[illegible]లే. 274

వ. అనిన విని. 275

సీ. చేగొట్లగోత్రాబ్ధిశేఖరుం డైనట్టి, కొండిసెట్టిట్లనుఁ గోర్కితోడ
ముఖము చంద్రుం డని మోహాన భ్రమసిన, శ్లేష్మాంబురాశిచూ చెప్ప నేల
పిఱుఁదుచక్కన యని ప్రేమ మోహించిన, మూత్రపురీషాలమొదలిసెలవు
స్తనము లందము లని సతుల మోహించిన, మాంసఖండము గాదె మనుజనాథ
తే. కాన నింతులపై నతికాంక్ష లేల, రాజబుషులు మీపెద్దలు రాజవర్య
వారివర్తన వెలయుము వాదులేల, నవ్యగుణగణ్య జననుతనరవరేణ్య. 276

వ. అనిన రాజి ట్లనియె. 277

క. యోగము మామలు చెప్పిన, బాగుగ నేనెఱిఁగి భామఁ బాసెద నన్నున్
వేగడుఁ జిత్తము పఱియు ను, యోగమె కోరెదును చిత్త ముండదు నియతిన్.

వ. అనుటయు. 279

సీ. శ్రీలయుతనకుల శ్రీహనుమంతన్న, యొదుఁగునే నొయ్యన బెదరు లేక
జక్రవర్తుల మించి చవు లైనరాజ్యంబు, గలిగి దిగ్విజయంబు ఘనతఁ జేసి

యీభూమి పాలించి యింద్రుని నటుమించి, భోగించి దిక్కులఁ బూజ వడసి
కోమటికన్యకఁ గోరుట ధర్మమా, మాకులశోభకా మనుజనాథ
తే. కొనలుసాగనికోర్కులు కోరి లేని, మోహవారాశిఁ బడి నీవు మునుఁగ నేల
కాంతమీఁదిపునాసు మృత్యుకారణంబు, కాన వలదంటి మిది పగగాను దేవ 280
వ. అనిన రాజిట్లనియె. 281
క. కాంతను నీయకయుండినఁ, గంతునిచేఁ బ్రదుకఁ గాని కాలునితోడన్
ఎంతే బలవంతుఁడనై, పంతంబునఁ బోరి గెల్తు బాహాస్ఫురణన్. 282
వ. అనుటయు. 283
సీ. పడగశిలగోత్రుండు భానుసమానుండు, పలికె ధర్మము పుట్ట బాలిసెట్టి
దేవ రెండవజాతితేజోధికుండవు, దిక్కులు గెల్చినధీరమతివి
త్రైవర్ణికుల మేము ధనదాంశభవుల మ, దింతకాలము ధర్మ మిట్లు నడచె
నిప్పుడు నీవేల యీరెండుజాతులు, సంకరంబులు గాఁగ సమయఁ జేయ
తే. వలదు నృపవంశవర్య యీవనితఁ బెండ్లి, యగుట యిదిధర్మవర్తన మగునె చెప్రమ
చెప్పితిమి నేర్చునట్లుగాఁ జిత్తగింపు, మనుచు మ్రొక్కిన నిట్లను నవనివిభుఁడు.
క. వలదని మీరలు చెప్పినఁ, జలమున నేఁ బెండ్లియైన సంకర మౌటం
దెలియఁగఁ జెప్పితి రందఱుఁ, గలఁచిన మన్మథునిఁ బట్టి కాదనలేరే. 285
వ. అనుటయు. 286
సీ. గంధసిగ్గో[illegible]డు సింధుగంభీరుండు, లోకేశుతో నను లోకిసెట్టి
గడియూథముల నాజి గదఁగొని ధరఁ గూల, వేయు నాశౌర్యంబు వెరసి లేదు
వింట నాయుధముల వీరులఁ జెండెడి, బంటుతనము లేదు బవరమందు
ఉప్పుగుడా లక్ష్మి యూరిలోఁ దిరిగెడు, బుద్ధి కోమటికన్యపుత్రు లనఁగఁ
తే. గలిగి యందను క్షాత్రంబు గలుగ దెందు, దేవ యీకన్యఁ బెడ్లిగాఁ దివిరి దేల
ధరణిఁ బాలింపఁ జాలినతనయుఁ గాంచు, సూర్యవంశజఁ గైకొమ్ము సుజనవినుత.
వ. అనుచుండ మఱియు నొక్కండు. 287
క. పట్టపుదేవికిఁ బుత్రులు, పుట్టిరనుచుఁ గన్య నడుగ భువి యేలంగా
నెట్టన వీరు లనేకులు, గట్టిగఁ గులసతులు గలరు కడఁగుము రాజా. 288
సీ. వెనకులగోత్రుండు సన్నుతాచారుండు, పలికె నారాజుతో భద్రిసెట్టి
మీతాత భీష్ముండు మించి రాజుల గెల్చి, కన్యల మువ్వుర ఘనతఁ దెచ్చి
తమ్ములకును బెండ్లిఁ దాఁ జేయవచ్చిన, నందులో నొకపాప యన్నమాట
నేనొక్కరాజున కిల్లాల నని పూని, బాస పొందొనరించి పలికె నపుడు
తే. మగువ నొల్లక యారాజు మరల ననిపె, నట్టిరాజాన్వయుండవ యధిప నీవు
అరయ నరిసెట్లగోత్రున కాదియుండు, నిర్ణయించినపరకాంత నీకు వలదు. 289

వ. అనిన రా జిట్లనియె. 290
క. పెనుగొండకు నేవచ్చుట, ఘనముగ మీకన్య నడుగఁగా నిమ్మనుడున్
మనమున మోహము పుట్టెను, వినుఁ డిఁక మీనేర్పు లేల వెలఁదుక నిండీ. 291
వ. అనుటయు. 292
సీ. వేకులగోత్రుండు విమలచారిత్రుండు, వీరిసెట్టియు జనవిభున కనియె
ద్రుపదభూపాలుండు ధూర్జటివరమునఁ, గన్యకారత్నంబుఁ గాంచి యంత
మత్స్యయంత్రముఁ బన్ని మహిరాజలోకంబు, రప్పింప నర్జునుం డొప్ప మిగిలి
లక్ష్యంబు నేసియు లలనఁ గైకొని వచ్చె, భుజశక్తియుక్తిని భూమిపాల
వరులు బెగడొంద వసుధలో వాసి కెక్క, నట్లు చేసిన సత్కీర్తి యలరుఁగాక
వైశ్యసతిఁ బెండ్లియైనను వసుమతీశ, ధారిణీశులు నవ్వరే ధరణియందు. 293
వ. అనిన విని రా జిట్లనియె. 294
క. ఎక్కడిరాజులు నవ్వినఁ, జెక్కాడుదు వారిఁబట్టి సెలవులు గోతున్
నిక్కము మీ కిట వెఱచెదఁ, దక్కిన నన్నెదురువారు ధరణిం గలరే. 295
క. ఇందఱు వలదని చెప్పిన, సుందరి నిఁక మాన లేను సుడియక దయతో
డం దగ నిచ్చిన బ్రదికెద, నందఱుఁ గాదనక డయ్యా యార్యకులారా. 296
వ. అనిన.
సీ. తెలిఁగొప్ప ననియెవివిరిసెట్లగోత్రుండు, కన్నసెట్టియు రాజుఁ గాంచి యపుడు
దేవర యీకన్య దేవిఁగాఁ గైకొన్న, రెండుకులా ల్లెస్సయుండు ననుచు
శకునంబుఁ జూచినఁ జయ్యనఁ బత్తులు, దావాగ్నిపొదలలోఁ దరియఁ జొచ్చెఁ
బట్టుఁ గొమ్మయు లేదు ఫలసిద్ధి కాదిది, వలదండ్రు పెద్దలు వసుమతీశ
తే. అట్లు గావున నీకన్నె నట్టె మాని, యుండుటయ లెస్స యీకార్య మొప్పదయ్య
చెప్పితిమి మీకు మేలగుఁ జిత్తగింపు, మంచిపని గాదు నీపెండ్లి మాను మధిప.
వ. అనుటయు రా జిట్లనియె. 299
క. శపథము శకునము చెప్పఁగ, నుపశ్రుతి సాముద్రికంబు నుర్వి నివియుఁ దా
ముపమింపఁ గాక మానును, నెపములు సంధింప నేల నేర్పరు లగుచున్. 300
వ. అనిన.
సీ. చందనకులభవ్యసాగరచంద్రుండు, పాపిసెట్టియు రాజుఁ బలికె నిట్లు
మహాదుగ్రకరులచే మదమున నెదిరిన, తూర్పురాజుల నెల్లఁ దూలఁ జేసి
యురుతరాటోపులై యుత్తరం బేలెడి, రాజలోకము నెల్లఁ దేజ మడఁచి
యశ్వఖురోద్ధూళి నర్కుని నడఁగించు, పడమరరాజుల భంగపఱిచి
తే. దక్షిణం బేలునరనాథతనయు లెపుడు, నీపదంబులు సేవించి నిలుచునటులు
దిగ్విజయములు సేకొన్నధీరమతివి, వైశ్యకులకన్య నీ కేల వసుమతీశ. 302

వ. అనినఁ గోపోద్దీపితమానసుం డై రా జిట్లనియె. 303

చ. వదరుచు నిట్టు లిట్టు దలఁచుచు ననివార్యవిరోధముతోడ వైశ్యులం
బెదరఁగనీక మంత్రిగణశేఖరుఁ డైనసుమంత వీరలన్
బెదరఁగనీక సంకెలలఁ బెట్టుఁడు పట్నము చూఱఁబెట్టి యా
సుదతిని బట్టి తెమ్మనిన సుక్కి సుమంతుఁడు రాజుఁ బల్కెడున్.

చ. వలదు నృపాలచంద్ర వరవైశ్యకులంబునఁ బెండ్లియాడఁగాఁ
దలఁచెద వీవు వీరలిటు ధర్మము గా దని మ్రొక్కి వేడఁగాఁ
జల మరి రాజపుత్రికలఁ జక్కనికాంతలఁ దెచ్చి యిచ్చెదన్
వెలఁదుల లక్ష నీ విపుడు వేడుకఁ గొమ్ము నృపాలశేఖరా. 305

వ. అనిన రా జిట్లనియె. 306

గీ. కమ్మ వలచుపసిఁడికళ మించుశశిరేఖ, మెలఁగి యాడ నేర్చు మెఱుపుఁదీవ
పలుక నేర్చినట్టిపసిమిపుత్తడిబొమ్మ, కన్యఁ జూచి మనసు కరఁగె నాకు. 307

ఉ. బాలికఁ జూచినంతటనె భావజుచేఁ బ్రసవాస్త్రపంక్తులం
జాలఁ గలంగె నామనసు సైరణ దప్పి మనోజవహ్నిచేఁ
గాలెఁగ మాన్పు మీవశమె కన్య వరించుట మానుమంటి వీ
వేల సుమంత కాఱడవి నేర్చుదవాగ్నులు చేత నారునే. 308

వ. అనిన శాంతనుం డనుమంత్రిశేఖరుం డిట్లనియె. 309

సీ. ప్రకటతేజోరూపభాస్కరసత్కీర్తి, నిఖిలలోకములందు నిండె నీకు
మదదంతిఘోటకమంత్రిసామంతుల, సందడి నీమొగసాలఁ గలదు
మహితమౌక్తికహేమమాణిక్యనిలంబు, లలరు నీభండారమందు నెపుడు
సురయక్షఖేచరసుదతుల కెనవచ్చు, వనితలు నినుఁ గొల్చు వారసతులు

తే. కానఁ గోమటికన్యక ఘనత గాదు, చక్రవర్తులు రాజులు చనరె మున్ను
వారికాలంబునను రూపవతులు వేరె, వీరి వెలఁదుక నడిగినవారు గలరె. 310

వ. అనిన రా జిట్లనియె.

శా. నీ వీబాలిక మాను మంచుఁ దగునే నిర్బంధముం జేయఁగా
భావం బొక్కటఁ జాల నొచ్చె మరుచేఁ బడ్డట్టినాప్రాణముల్
కావం జాలరు మంత్రు లెవ్వరు దయం గంజాక్షి నెల్లైన నా
దేవిం గా నొనఁగూర్పు శాంతనుఁడ నీధీరత్వ మేపారఁగన్. 311

వ. అనిన మంత్రిశేఖరుం డిట్లనియె. 312

క. భుజబలము పేర్మి క్షత్త్రియు, విజయంబున నిపుడ తెత్తు వేగమె యింతిన్
సుజనగుణశాలి సన్నుత, విజయుఁడ వగు నీకు వైశ్యవెలఁదుక యేలా. 313

వ. అనిన రా జిట్లనియె. 314

మ. సుదతీరత్నము శ్యామనంబు వెసఁ దా జూడాడెఁ బైనుండి యా
మదనుం డేయఁగఁ జొచ్చెఁ బుష్పశరముల్ మర్మంబు భేదిల్లఁగా
ముదితం దెం డిటు మంత్రివర్యులకు నామోదంబు మీ కొప్పదే
చెదరెం జిత్తము వాసవాంగనకు నై చేకూరదా చెప్పఁడా. 315

వ. అన నతులశాంతుఁ డనుమంత్రి యిట్లనియె. 316

చ. వినుము నరేంద్రచంద్ర పటువిక్రమశాలివి సత్యశౌచస
జ్జనగుణధర్మమార్గమున సన్నుతి కెక్కినరాజ వింక నీ
తనయుని రాజ్యభార మిడి తామరసాక్షుల నెంద ఱేనియుం
గొనకొను కామసౌఖ్యములఁ గోమటికన్యకఁ గోర నేటికిన్. 317

క. పరకులమువనితలెల్లను, బరకాంతలు వారియందుఁ బడినసుతులున్
నరకంబునఁ ద్రోతురు మఱి, ధరణి భరింపంగఁ దగరు తత్కులహీనుల్. 318

క. దేవా భోగస్త్రీ యని, భావించియు దీని నీవు బలిమి వరింపం
గా వసుధాధిప తప్పిరి, యీవైశ్యకులంబుఁ జెఱుప నేటికి మీకున్. 319

వ. అని నలువురుమంత్రులు ధర్మంబు గా దనిన విని రా జిట్లనియె. 320

చ. ఇటుమును పెల్ల నీయబలనిత్తురు పొమ్మనికోర్కులుండ నేఁ
డిటుఁదగ వైశ్యకోవిదులు నీమనిచెప్పినగోష మెత్తినీ
నటమటకాండ్రగోమటుల నందఱనుం జెఱసాల బెట్టి మీ
రటుచనికన్యఁదెమ్మనిన నాలస మొందుట మంత్రిధర్మమే. 321

వ. అని యిట్లు పలుకుసమయంబున సేనాధీశ్వరుం డగుసింహసేనుం డిట్లనియె. 322

సీ. తోడరి దిగ్గజములతొండములు ఱెచ్చెఁబట్టి, పడఁద్రోతు నే బాహుబలము మెఱసి
కాలాహివిషములఁ గ్రక్కించి సుక్కించి, కోఱలు విఱుతు నేఁ గొదవ లేక
చేసని మృత్యువుజిహ్వ చీరి మీసంబులు, పెఱుకుదు నే యుగ్రభీమగతిని
లయకాలరుద్రులలాటాగ్ని నఱచేత, నణఁతు నే దిక్చక్ర మవలఁ గదియ

తే. నిట్టిజగజెట్టి నే నుండ నేమి కొఱఁత, దేవర తలంపు గూడంగఁ దీవ్రగతిని
బట్టి తెచ్చెదఁ గన్యతోఁ బణ్యజనుల, నవధరింపుము విన్నపం బవనినాథ. 323

క. పతిహిత మొనరించినయా, పతికి నిహముఁ బరముఁ గల్గుఁ బరమాయువు నూ
ర్జితముగఁ గల్గును ధరలోఁ, బతిహితుఁ డగుమంత్రి కొప్పు బరహితచరితా. 324

వ. అని యిట్లు పలుకుసమయంబున విష్ణువర్ధనుని బుజంబులు తలకడచె వైశ్యులుఁ
చింతాక్రాంతు లై యుండొరులం జూచి యీదాని దమ్ముఁడు వీచు నెఱపెడి
పిఁచు నట్టుగా వినిపింపు మని పురోహితుల నియమించిన వారువారు ప్రయో

గించినట్లు మంత్రులు సమ్మతించిరి. అనంతరంబు సింహాసేనుండు రాజున కిట్లనియె. దేవా యీవైశ్యులపాలికి విప్రుల నంపించి తెలియఁజెప్పి చూత మనిన రాజిట్లనియె. 325

క. పరివారంబును మంత్రులుఁ, గర మరుదుగ నిపుడు గూడి కన్యక నాకే
వెరవునఁ దెచ్చిన మీకును, ధరణి న్సగమేల నిత్తు ధర్మము దప్పన్. 326

వ. అనిన విని సింహాసేనుం డూరకున్న నరనాయకుం డందఱు వైశ్యులచేలాంచలంబులు గొనుట యెఱింగి కోపోద్దీపితమానసుం డై మంత్రుల కిట్లనియె. 327

క. స్వామిద్రోహము తగునే, యేమియుఁ గపటంబు లేక యిప్పటి కైనన్
నామనము నమ్మి యుండక, పామరగుణులార యిట్టి పాపము గలదే. 328

వ. అని 329

చ. ఘనతరరోషి యై నృపతి కర్ణకఠోరము వల్కు వైశ్యులన్
విని తమలోన నందఱు వివేకము దూలి ముఖాలు నల్లనై
మనమున భీతి నొంది యసమానునిపాదయుగంబు పైఁ బడన్
జనవిభుఁ డగ్నిలోన నెయిచల్లినకైవడి మండి యిట్లనున్. 330

మహాస్రగ్ధర. ఘనకోపాటోపదీవ్యత్కఠిన పటులురత్కాలనేత్రాగ్నిబింబం
బన లోకప్రస్ఫులింగప్రచురనిజసభాభ్యుద్భయక్షోభకుం డై
వనజాక్షిం బట్టి తెం డీవణిగధముల నవ్వారి దుర్భాష లాడన్
వినియొప్ప న్సమ్మతింతున్ వెఱచఱవజనుల్ వీండ్రఁ బట్టింతునంచున్. 331

వ. తలంచి. 332

క. సంకెలలఁ బెట్టుఁ డిందఱఁ, బంకజముఖిఁ బట్టి తెండు పట్టనముల ని
శ్శంకం గాల్చెదు పొం డని, జంకించుచు నుగ్రు మెసఁగఁ జారులఁ బలికెన్.

వ. ఇట్లు పలికి కోపోద్దీపితమానసుం డై లేచి ముందఱ నిలిచిన వైశ్యులందఱు భయపడి యేకవాక్యముగా నిట్లనిరి. 334

క. గోకర్ణజనుల మెవ్వరు, మా కపకారంబు చేసి మఱి బ్రదుకరుగా
నీ కీకోపం బేటికి, నీకోపము నేటికార్య మిది యెట్లనుమన్. 335

సీ. పట్టనశ్రేణుల భస్మంబుగాఁ జేసి, స్త్రీసమూహంబులఁ జెఱలఁ బెట్టి
మనుజులందఱఁ జంపి మహిమతో మ్రింగిన, నెంత చేసినఁ గవ్య నీయమీకు
మాకుఁ బ్రాణము తృణమాత్ర మై తోఁచును, నీ కైన నపకీర్తి నిలుచు జగతి
మానధనమె చాలు మా కింకఁ బ్రాణంబు, ధనములు నీసొమ్ము మనుజనాథ
తే. తగవు ధర్మంబుఁ దప్పక దయదలంపు, ధరణిఁ బ్రజలకు రాజులు తల్లిదండ్రు
లండ్రు, సభ్యులు వైశ్యుల మధితగుణుల, మెవరి తెరువునఁ బోనొల్ల మింత యేల.

వ. అని వెఱవక నిష్ఠురోక్తు లాడిన వైశ్యజనంబులఁ జూచి నరపాలుఁడు ప్రధానుల దెస నవలోకించి యీవైశ్యుల శృంఖలల బంధించి దండు వెడలి పురంబులు గాల్చి యందఱను జెఱపట్టి తెం డనిన నాసమయంబునఁ దత్సభాస్థలం బెంతయుఁ గలకలం బయ్యె నంత విజయసింహుం డందఱు వైశ్యుల వేఱుగాఁ గొనిపోయి యుండె నంత దళంబుల నియోగించి రాజు నిజాంతఃపురంబునకుం జనియె నాసమయంబున దళంబులఁ గొంతతడవు నిలువరించి మంత్రివర్యుండు వైశ్యుల బహుప్రకారంబుల ననునయించి కన్యక నిచ్చుట మే లని చెప్పుటయు నయ్యవసరంబున మంత్రిజనులకుఁ దత్కాలోచితంబులు ధనపూర్వకమనస్సమాధానంబులఁ జెప్పి యిక్కార్యం బీవేళఁ జక్కఁజేయుం డనిన విజయసింహుండు రాజాంతఃపురంబుఁ బ్రవేశించి రాజునకు శాంతం బగునట్లుగా నిట్లని విన్నవించె. 337

క. వీరేటికిఁ జెఱఁ జిక్కఁగ, ధీరతఁ బ్రజచేతఁ గన్యఁ దేరం బనుతున్
వీరలు కన్యకుఁ గర్తలు, భారకు లగువైశ్యజనులు బహుళం బచటన్. 338

గీ. అంచుఁ బలికి నృపతి యాజ్ఞావశంబున, వలయు దళము గూర్చి వైశ్యవరులఁ
బంపఁ గదలి వచ్చి బహుభంగిఁ బెనుగొండ, పురము సొచ్చి రంత బుధులు మెచ్చ.

వ. వచ్చినవైశ్యజనంబులముఖావలోకనమాత్రంబున నచ్చటికార్యభంగులు నిశ్చయించి శ్రీనగరేశ్వరముఖమంటపంబున నున్న వైశ్యజనంబులు తద్వృత్తాంతం బంతయుఁ దెలిసికొనివచ్చిన సేనానాయకుల వివిధోపచారంబుల ననునయించి వారలకు నివాసంబులు గల్పించి వారకాంతాజనంబువలనఁ బ్రమత్తులఁ జేయించి సకలసేనాజనంబులఁ గపిలమల్లేశస్థానంబున విడియించిరి మఱియు నిక్కడ నష్టాదశపట్టన నివాసు లగునగరస్వాములకు లేఖలు వ్రాయించి తుదలు హుతాశనకల్పితంబులు చేయించి గూఢచారులచేతం బంపించిన వార లతిత్వరితగతిచేఁ గదలి లేఖలు చూపినఁ దత్క్షణంబ పుత్రమిత్రకళత్రబాంధవసహితంబుగా నాకులధర్మంబు నుద్ధరించుటకై పెనుగొండపురంబునకు వచ్చిరి. అంత వారల మన్నించి యొక్కయేకాంతస్థలంబునకుం జని భాస్కరాచార్యుల రావించి వారలకు సమస్తకార్యంబులు విన్నవించిన వారు భవిష్యద్వర్తమానంబులకుఁ బరమేశ్వరుండు రక్షకుండు గలండు విచారంబునకుఁ బనిలేదు ముందఱికార్యంబులు కులోద్ధారణంబునకుఁ దగినకర్తవ్యంబులు చేయుద మని [illegible] వారలు తత్కార్యపరు లై యుండి రని సాలంకాయనము[illegible] 340

ఉ. భారతపర్వసన్నిభవిభాసితవైశ్యపురాణసత్క[illegible]
సారసుధారసోన్నతరసజ్ఞులు వేదపురాణశాస్త్ర[illegible]
పారమణీయు లాశ్రితవిషాదహరుల్ మధు[illegible]రిపాదిపేం
కేరుహ[illegible]ంగముల్ బుధసఖిత్వవిధేయులు వైశ్యు లిమ్మహిన్. 341

Vignana Ken...
Library
No ....

మాలిని. భవభయహరశంభుస్ఫారపాదాబ్జసేవా
ప్రవిమలహృదయాబ్జుల్ భవ్యవాజ్నిర్జితాబ్జుల్
రవిసమఘనతేజుల్ రాజితోద్రాజరాజుల్
భువనభరితకీర్తుల్ భూనుతు ల్పుణ్యమూర్తుల్. 342

గద్యము. ఇది శ్రీ సరస్వతీవిలాసచరణమకరందనిష్యందసందోహమాధురీధురీణమధుకరాయమానమానసరసకవితావిలాస బొల్లనార్యతనూభవవర్య శ్రీ భాస్కరాచార్యప్రణీతం బైనవైశ్యపురాణంబునందు వైశ్యులు రాజమహేంద్రవరంబునకు వచ్చుటయు రాజసందర్శనంబును ప్రధానులకును వైశ్యులకును సంభాషణంబు నడచుటయు సేనానాయకునియాగ్రహంబును రాజుతో వైశ్యులసంభాషణంబును రాజు కన్య నిమ్మని కఠినముగా ననుటయు రాజకోపంబును నప్పటికి మంత్రిమూలంబునఁ గార్యంబు చక్కపఱిచికొని పెనుగొండకు వైశ్యులు వచ్చుటయు సేనాప్రయాణంబును నష్టాదశపట్టనవైశ్యులయాలోచనంబును నను కథలం గలది సప్తమాశ్వాసము. 343

శ్రీగణేశాయనమః.

శ్రీ శారదాంబాయైనమః.

శ్రీవైశ్యపురాణము.

అష్టమాశ్వాసము.

శ్రీశైలముఖ్యనానా
దేశమహాతీర్థభూప్రతిష్ఠితనగరా
ధీశమహేశ్వరభక్తి
శ్రీశాలులు సుప్రసిద్ధశీలుర వైశ్యుల్. 1

వ. అవధరింపుండు వైశ్యబుషులకు సాలంకాయనబుషి చెప్పందొడంగె నట్లు బాలనగరంబులకు భాస్కరాచార్యుం డిట్లనియె. 2

శా. రాజోత్తంసుఁడు విష్ణువర్ధనుఁడు సర్వక్ష్మాపసంసేవ్యుఁడై
తేజం బందుచు భూమి నేలి పిదపం దీవ్రాంగజోన్మాదుఁడై
సౌజన్యం బుడిగె న్వణిగ్వరులచే శాపంబునుం బొందెడి
వ్యాజం బేటికిఁ జూడుఁ డన్నగతి నయ్యర్కుండు గుంకెం దగన్. 3

వ. తదనంతరంబ సంధ్యాద్యనుష్ఠానంబులు దీర్చి యొక్కయేకాంతస్థలంబున నష్టాదశపట్టన నగరస్వాములు గూడి కార్యాకార్యవివేకంబులు దలపోయుచు నిట్లనిరి. 4

సీ. కలియుగధర్మంబుక్రమము విచారింప, శాస్త్రభంగులు గావు సరణు లిపుడు
గత మైనయన్యాయకార్యంబు మీఁదట, న్యాయమై వర్తించు నంతకంత
పూర్వమర్యాద నీభూమీశుఁ డెవ్వఁడే, కులధర్మమార్గంబు కుఱుచ చేయు
భూదేవతాయూధములు వేడ్కఁ దమతమ, శాఖలందే కాని సతులఁ బెండ్లి
తే. యాడ నొల్ల రదెవ్వరు నర్థి మున్ను, గలియకున్న వివాహంబు కార్యమేల
నుజను లొనరింతు రెందు భూప్రజలు మెచ్చ, మనకు రాజులతోడి సంబంధమేల.

క. భూపతికోపాటోపము, పాపమునకు రోయఁ డెంత బలవంతుండై
పాపం దొమ్మికొని రం డని, రూపారఁగ వీరభటుల నిందఱఁ బనిచెన్. 6

గీ. వారి నింక నిలుప వశమేమియును గాదు, పెండ్లి లగ్నవేళ కిచటఁ గదలి
వెడలవలయుఁ గాన వేగంబునను బాలఁ, దెం డటంచు వచ్చి రుండ నీక. 7

వ. త్వరచేసెదుభటసంఘంబునకుఁ బ్రియంబు సెప్పి మహారాజుతోడి ప్రయోజనంబు సామాన్యంబుగా దతిప్రయత్నంబున నాయత్తపడవలయుఁ బురంబు శృంగారింపవలయుఁ గదలుద మని వారి నొడంబఱిచితిమి ఈరాత్రియందు సమస్తప్రయోజనంబులుం దెలియవలయు నెవ్విధంబుననైనఁ గడకుఁ దొలంగరాదు కావున నొక్కనిశ్చయంబు వలయు వినుఁ డాలస్యంబు పనిలేదు రాజుతోఁ బ్రతిఘటించి తిరుగంబడి బలంబులఁ గూర్చి యుద్ధంబుచేయు శక్తులము గాము. వేదశాస్త్రార్థపద్ధతి విచారించినఁ గులాచారంబును మానంబును బూర్వప్రవర్తనంబును మాని కుపథంబున నడచుట మహాపాతకంబు గావున నివ్విధంబున బ్రదుకరా దని యవ్వైశ్యవిభులు నిశ్చయించి మఱియు నిట్లనిరి. 8

క. మానప్రాణంబులలో, మానం బధికం బటండ్రు మహితవిచారుల్
మానం బాచంద్రార్కము, మానుగఁ బ్రాణంబు తృణము మఱి తలపోయన్. 9

క. కులగోద్విజరక్షణకై, యలరంగాఁ బ్రాణ మిచ్చునతిపుణ్యునకున్
వెలయ సదాశివుఁ డొసఁగును, జెలువుగఁ గైలాసపదము సిద్ధం బనుచున్. 10

గీ. బాలనగరపరుల ప్రతినయుఁ దప్పదు, కన్యతోడమనము ఘనత మండు
నగ్ని సాచ్చి ప్రాణ మర్పింత మభవున, కనుచు నిశ్చయించి రాక్షణంబ. 11

వ. చండప్రచండవిక్రము లను నారెకులఁ బిలువం బంచి నగరంబున నగరేశ్వరదేవునిం గులాభిమానంబులఁ గులాచారనిర్ణయంబు నైహికాముష్మికంబులకును నపేక్షించువార లెవ్వరుగలిగినను సపత్నీకులై యగ్నిప్రవేశంబు సేయుటకు నాయత్తపడి నగరేశ్వరదేవుని ముఖమండపంబునకు రండు. ఈచెప్పిన ధర్మంబు లొల్లనివా రెల్లరును వైశ్యకులబహిష్కృతులు గాన నీపురంబున నుండక వెళ్లుం డని పురవీథులను సందులను జాటుం డని నిశ్చయంబుగాఁ జెప్పి నిజగృహంబులకుఁ జనిరి తదనంతరంబ. 12

క. అలకరితలవరు లుబ్బునఁ, జెలువగు బలువీరణమ్ముఁ జేఘంటికలుం
బలువిడి నధికము గూర్చియు, నెలమిని ఘంటాపథమున కేగిరి కణఁకన్ 13

వ. అచ్చటిభటసంఘంబులఁ గూర్చికొని నిర్భయులై వా రానతిచ్చినయంతకంటె నధికంబులుగాఁ బంచమహావాద్యంబులు మ్రోయించి యత్యుగ్రధ్వనులు సెలంగ నేకవాక్యంబుగా నిట్లనిరి. 14

సీ. విష్ణువర్ధనరాజు వీగ్రహవ్యగ్రుఁడై, కన్నె నిమ్మని పట్టి గాసిఁ బెట్టెఁ
గులము వీడఁగ లేక చెలువుగా మానంబు, నిలుప వైశ్యవరులు నిష్ఠతోడఁ

గన్యకాయుక్తులై కడఁగి సభార్యులై, యగ్నిప్రవేశంబు లర్థిఁ జేసి
ముక్తిఁ గాంత మనుచు మోదంబుతోఁ బల్కి, ప్రతిన చేసిరి గాన భక్తి గల్గి

తే. కులము నగరేశ్వరుండును గోత్రములును, నగరశబ్దంబు మానంబు నయముతోడ
వలయువారుండుఁ డొల్లనివార లెల్ల, వైశ్యకులబాహ్యులై పొందు వసుధ ననుచు.

క. అంగళ్ల వీథిసందుల, సంగతముగ రచ్చపట్లఁ జాటినయంతన్
వెంగలివైశ్యులు తమతమ, ముంగిళ్లను మూఁక లైరి మూకత నిగుడన్. 16

క. అందఱు నక్కడ నక్కడ, దందడిగా మూఁక లగుచుఁ దత్తరపడుచున్
బొందెలుఁగక నిర్దయులై, నిందింపందొడఁగి రంత నీచోద్యుక్తిన్. 17

సీ. ఈకన్య భూమిలో నేటికి జనియించెఁ, గినుకఁ దోఁచిన ధూమకేతుభంగి
సీత పుట్టఁగ లంక చెడ్డట్లు పెనుగొండఁ, జెఱుపఁగాఁ బుట్టె నీశిశు వటంచు
కులమను జలరాశి గొబ్బున మ్రింగఁగఁ, బడబాగ్ని యయ్యె నీపడు చటంచు
నృపతికిఁ దగ నిచ్చి సెమ్మది నుండక, సాహసం బేటికిఁ జత్తు మనుచుఁ

తే. గులమువారలు బ్రమసిరి కుల మదేల, గోత్రము లవేల మానంబుఁ గోర నేల
యిప్పు డెక్కడినగరేశుఁ డేటినగర, మేటిశీలంబు లిందుల కేల చావ. 18

వ. అనుచు ననేకప్రకారంబుల విషణ్ణహృదయులై మఱియు నిట్లనిరి. 19

క. మా కీపెనుగొం డేటికి, మా కీనగరేశుఁ డేల మఱి పురి లేదా
మా కిపుడు చావ నేటికి, మా కీవైశ్యత్వ మేల మానితి మనుచున్. 20

వ. ఇట్లనేకప్రకారంబుల గుములై వాడవాడలఁ బలువిడిఁ దిరుగువారును మన యిండ్లలోఁ గలపాపలలోఁ జక్కనికన్యకం దెచ్చి శృంగారించి యతనిచే రాజ్యం బెల్ల భరింత మనువారును మనకు రాజ్యం బేల యీవైశ్యత్వం బేల యెక్కడ కేనియుం జని తిర్యగ్జాతిలక్షణంబులు ధరించి ప్రాణంబులు రక్షించుకొంద మనువారును మనపాల దైవంబుగల దింత దలంచినవా రెవ్విధంబుననైన రాజకీయభటులచేతఁ బట్టి తెప్పించి గుండంబుల వేయక తెలియఁ జెప్పి మేలు చేసి రనువారును నిక్కన్నియ మీఁదితలఁపు విడిచి యెక్కడికైన నిపుడె చనువారల మనువారును నాలస్యంబు పనిలేదు వెడలవలయు వినుండు వినుం డనువారును బలుకుచో నోరు లెండి రసనాగ్రంబులు తడిలేక పెదవులఁ దడపువారును బదంబులు తొట్రిల డగ్గుత్తిక పెట్టి యశక్తులై పిడుగు వడినగతిఁ గదలనేరక కదలి హా దైవమా యనువారును గటకటా యనుచు గాత్రంబులు కదలుపనేరక యాతురపడుచు దైవంబుల దూఱుచు విలువేల్పులకు జాతరలు సేయుదు మని మీఁదు గట్టుచు నింగిఁ బలుమాఱుఁ దొంగిచూచుచు నిగిడి నిలువక పాఱిపోవుచు ముందఱ గానక తొడివడ నడుగు లిడ నడరి యడవిం బడి మరలుచుఁ దమతమవారలం బిలుచుచు నక్కడక్కడ నిలుచుచుఁ బరమేశ్వరా యింత చేయఁదగునా యని

దైవంబు దూఱువారును మతిగొందఱు విభ్రాంతులై వంత నొంది యొకొళ్లొకా ళ్లు నమ్మక మఖంబులు జల్లన వెల్లివిరిసిన శోకంబున వల్లకల్లోలం బై తల్లులఁ బిల్ల ల డిగ్గవిడిచి చని యొక్కింతసేపునకుఁ దెలివొంది పరువులెత్తి ముందఱఁ జనువా రలఁ దలకడచి తమకుఁదోఁచిన తెఱంగునం దెరువులు పట్టుకొని పోవువారును ని ట్లనేకవిధంబులఁ బురంబు వెడలి దూరంబుగా మనంబులు నిలువక బహువిధమా ర్గంబులం జనిచని. 21

సీ. కమ్మటవా రని కమ్మవారిని జేరి, రిన్నూఱుగోత్రాల హీనమతులు
గోపగొల్లల మంచు గోపులై మున్నూఱు, గోత్రాలవా రేఁగి రాత్రపడుచుఁ
బడమటి కేగిరి భగ్నమై దుష్పత, దూఱిపోఱుటఁ జేసి తూర్పు లనఁగఁ
దూరుపునాటికి దుర్మార్గులై యేగి, రెనుబదిగోత్రాలహీనమతులు
తే. దక్షిణంబును నెడసెను ధరణి యనుచు, నోడి రొకనూటముప్పదిమూఁడుగోత్ర
ములదురాత్ము లుత్తరమున కలిమితోడఁ, బ్రాణభయమున నంతంతఁ బరువులిడుచు.

వ. ఇవ్విధంబునఁ గులాచారంబులు విడిచి చనినయనంతరంబ. 23

ఉ. ధీరులు ధర్మవర్తనులు దీప్తయశోధను లిభ్యపభ్యు లా
చారగరిష్ఠు లంచిత విచారులు శూరులు సత్యసంధు లిం
పారఁ బ్రతిజ్ఞ దప్పనిమహాత్ములు వైశ్యులు సాభిమాను లై
వీరత లుల్లసిల్లఁ గడువేగమునం జనుదెంచి రంతటన్. 24

వ. ఇట్లు పరమోత్సాహంబునం జనుదెంచి నగరేశ్వరునకు నమస్కారంబులు సేసి తన్ముఖమండపంబున నిలిచి భాస్కరాచార్యముఖపురోహితవర్గంబుల రప్పించుకొని వందనంబు లాచరించి వారి కిట్లనిరి. కులాచారధర్మమార్గంబులు విడిచి బహిష్కృతులై పఱచినయార్నూటపండ్రెండుగోత్రంబులవారల విలోకించితిరె యింక ముందరఁ బ్రాణవిసర్జనోన్ముఖులైనవారలచేఁ దాంబూలంబు లందినఁగాని నమ్మ రాదు తద్విధానం బంగీకరించి వీరకంకణంబు లీయవలయు నని ప్రార్థించిన భాస్కరాచార్యుం డిట్లనియె. 25

పరశోభనకాలంబునఁ, గరకంకణధారణంబు కడువిభవంబై
పరఁగినతాంబూలంబులు, నిరవుగ నొనరింప మాకు నిపని తగునే. 26

వ. మఱియు నింకొక్కటి వినుండు మిమ్ములఁ బుత్రవాత్సల్యంబున సంరక్షణ సేసి మీజయంబుఁ గోరిన నేనే యాముష్మికఫలంబు లపేక్షించినట్టి పరమపుణ్యు లైన యీవైశ్యులకు వీరకంకణధారణంబు సేయంజాల శివశివా యని కర్ణంబులు మూసికొనిన నాసమయంబున నవ్వైశ్యు లిట్లనిరి. 27

క. ధరఁగలవర్ణాశ్రమముల, గురువులు మీ రిట్టివిధము గోరుట తగునా
కరుణింపుము గురునాయక, పరమునకును గర్తలైనబంధువు లీరే. 28

వ. కావున మాకు సమస్తవిద్యావిశేషంబు లొనరించి పుత్రపౌత్రాభివృద్ధిగా నాశీ ర్వదించినగురుస్వాము లీ రగుటంజేసి యిట్లనధరింపందగదు జగత్ప్రఖ్యాతంబు గాఁ దద్విధం బంగీకరింపవలయు ననిన నౌఁగాక యని పట్టంతునిర్మితంబు లగు సూత్రంబులను గ్రముకపర్ణషట్కంబులుగఁ జేసి వీరకంకణతాంబూలంబులు పసిఁడిపళ్లెరంబుల నాయితంబు సేసి కరతలంబులం బట్టుకొని గద్గదస్వరంబున నవ్వైశ్యవరుల కిట్లనియె. 29

మ. కులము న్సత్యము శీలము న్నగరముం గోత్రాభిమానంబు నిం
పలరన్ శ్రీనగరేశ్వరు న్వలయువా రగ్నిప్రవేశార్థమై
వెలయం గొం డివె వీరకంకణములున్ వీడెంబులు న్నొల్ల రే
గులబాహ్యు ల్పరివెల్లుఁ డంచు మిగులన్ ఘోషించుచుం బల్కినన్. 30

వ. అమ్మహాత్మునివాక్యంబులు వినిన యాక్షణంబ. 31

క. ధనదాహ్వయుఁ డగుబాలుఁడు, ధనసతి యనుపేరు గల్గుదారయు దానున్
ఘనమగుబాల్యముఁ దలఁపక, చనుదెంచెను వైశ్యవరులసభముందఱకున్. 32

గీ. వచ్చి నియతి నిల్చి వరకంకణంబులు, వీడెములను దెందు విభవ మెసఁగ
ననినమెచ్చి వైశ్యు లందఱుఁ గొనియాడి, రతనిఁజూచిభాస్కరార్యులపుడు. 33

క. మీతలిదండ్రులు వృద్ధులు, మీతాత్పర్యంబుఁ జూచి మెచ్చితి మనఘా
ఖ్యాతికి నింతే చాలును, భూతలమున వైశ్యవంశభూషణ మఱియున్. 34

క. మీ రింకను ననపత్యులు, ఘోరాగ్నిఁ జొరంగవలదు కులమునకర్హుల్
ధారిణి నేకాలంబును, ధీరతతో వెలయుఁ డింక దీప్తప్రభులై. 35

వ. అనిన నతం డిట్లనియె. 36

క. నగరస్వాములు ధరలో, నగణితముగఁ బలికి తిరుగ రనఁగా మహిమ
న్నెగడినప్రతిభలు దలఁపక, తగునే ననుఁ బిన్నఁజేయఁ దలఁచుట మీకున్. 37

వ. అని పలికి యొడంబడక వీరావేశహృదయుం డై వీరకంకణంబు ధరించి వీరతాం బూలం బందిన విస్మయం బంది యచటివైశ్యు లందఱును వీరావేశంబు లావహిల్లఁ గ్రేళ్లుతికి యొకళ్లొకళ్లఁ దలకడచి వచ్చి తమతమ కీయవలయు నని ముందుముందు గా వచ్చుటం జూచి తమకింపవల దని యొకరొకరిఁ బిల్చి వీరకంకణంబుల నొసం గినఁ బరిగ్రహించి యనంతరంబ తమతమగోత్రంబులు లిఖియించుటకుఁ దామ్ర శాసనంబులు నిర్మింపం జేయించి యందు గోత్రంబుల లిఖించి రెట్లనిన. పౌ, స్త్య, గణముఖ, హారీత్స; ఉద్వాహ, నాభిల, తిలక, మైత్రేయ, త్రికశిష్ట, మునికుల

మార్కండేయ, జడురు, గందశిల, దెందక, సూర్యకుల, ఫలక, పదశిష్ట, పృథ్వీ, మాసంతల, విక్రమ, పౌండ్రయాదక, కులశిష్ఠ, శ్రేష్ఠకుండల, సనక, కర్ణాకుల, కరపాల, వద్మిశిష్ట, ఉతకల, మాంజిసీతకుల, అనుపాల, తుప్పాల, అనమాండవ్య, లెన్నాఖ్య, అనంత, పాబాల, ప్రకబలశిష్ట, ప్రకాళ్ల, ఉపమన్యు, ఛందోవాసిష్ఠ, గోశీల, ప్రోవిశిష్ట, పున్నిమాసంతల, ధనగుహ, పారాశర్య, వలిగుహ, రవిశిష్ట, సూష్మాంక, చంద్రచూడ, తోటక, విపరిశిష్ట, శ్రీసోళ్ల, రెంటక, రనుపాల, రారసుల, కామిశిష్ట, హోమశాంత, కామధేను, చెఱుకోల, ఉపలాల, వసంతభ్రమర, మద్దికవసిష్ఠ, అగ్నిముఖ, అభిమంచిక, హాస్తిక, చిత్రాల, చింతక, చింతమశిష్ఠ, చెనశిష్ఠ, జానుకముల, జనకచంద్రక, చంద్రిక, చంద్రకుల, చంద్రముల, ఘనశ్రీల, విక్రమ, కుమారక, మానాదికుల, మన్యుకుల, స్వామిసమాహిత, శిష్ట, ఘంటాఖ్య, ధరంకార, సూరిశిష్ఠ, వేదిశిష్ఠ, శ్రీరంగుల, పోలికుల, మూలకపటన, దీక్షామార, శికచంద్ర, చెన్నకుల, కరకపాల, భీమ, పిప్పలాఖ్య, భీమశిష్ట, ధనద, వారద, కుసుమ, మల్యాఖ్య, సోమాఖ్య, నాగాహ్వాయ, భోగాహ్వాయ, లోక, జగతి, రామ, పార్థివప్రముఖనామంబులం గలవైశ్యవిభుల సపత్నీకులఁగా లిఖియించి తదనంతరంబ యాగోత్రంబులఁగలముఖ్యప్రవరలు, నిశ్చయించి లిఖితంబులు చేయించు విధం బెట్టిదనిన. 88

౧. ప్రభాత, గౌశిష్ట, ధనంజయ, సుమంగ, అతిథి, పంచార్షేయ ప్రవరాన్విత ప్రభాతఋషిగోత్రః— ఇందుకు మఱుఁగు - పెండ్లికులగోత్రము, రవిశిష్ఠ గోత్రము.

౨. మౌద్గల్య, త్రిత్రు, ధార్మ్య, త్ర్యార్షేయ ప్రవరాన్విత మౌద్గల్య ఋషిగోత్రః—ఇందుకు మఱుఁగు- ముఁకుల, మూలకుల, నాభిలగోత్రములు.

౩. ఆత్రేయ, విశ్వామిత్ర, సైన్యక, త్ర్యార్షేయ ప్రవరాన్విత, ఆత్రేయసగోత్రః—ఇందుకు మఱుఁగు, ఎరశిష్ఠ, అరశిష్ఠ, అరసకులగోత్రములు.

౪. పారాశర్య, కృత్స్నవద, శౌనక, భార్గవ, చతురార్షేయ ప్రవరాన్విత పారాశర్యసగోత్రః—ఇందుకు మఱుఁగు-పడగశిల, పాణిశిల, పాంచాల, కామధేను లనునాలుగు గోత్రములు.

౫. వామదేవ, బృహద్దుగ్ధ, మతవతి, త్ర్యార్షేయ ప్రవరాన్విత వామదేవఋషి గోత్రః—మఱుఁగు- ఉపమకుల, ఉపమన్యుకుల, ఉపలాలకుల గోత్రంబులు.

౬. పూతిమాష, జామదగ్ని, భృగు, త్ర్యార్షేయ ప్రవరాన్విత పూతిమాష కులగోత్రః—మఱుఁగు - తురియాటకుల, తులశిష్ఠగోత్రములు.

౭. పౌండ్రక, వాధూలి, సావేద, యాస్క, చతురార్షేయ ప్రవరాన్విత పౌండ్రకఋషి గోత్రః—మఱుఁగు- ప్రోలికుల, పుంశుమాంశుల; ప్రోవిశిష్ఠ గోత్రములు.

౮. జతుకర్ణ, జాబాలి, వైరోహిత్య, వటుక, మాండవ్య, పంచార్షేయ ప్రవరాన్విత జతుకర్ణఋషిగోత్రః—మఱుఁగు- చంద్రమశిష్ట, చంద్రమూలకుల, చంద్రశిష్టగోత్రములుమూఁడును.

౯. సత్యక-వాచీన-యోగ్య - పార్షంశణ - తనూనకపంచార్షేయప్రవరాన్విత సత్యకఋషిగోత్రః—మఱుఁగు-చింతకుల-చింతాల-చింతమశిష్ఠగోత్రములు.

౧౦. వాయవ్య-అప్నువ-ఔర్వ-సావర్ణి-జీవంతి-దేవరాంతకషడార్షేయప్రవరాన్వితవాయవ్యఋషిగోత్రః- మఱుఁగు-వ్రంగమూల-ప్రక్కాల-ప్రకశిష్ఠగోత్రములు.

౧౧. పౌలస్త్య-పాంధన-బృహస్పతి-సర్వస్తంభ-కపిర్హాత-వచస-గార్గ్యసప్తార్షేయప్రవరాన్వితపౌలస్త్యర్షి గోత్రః—మఱుగు-గోశీల- ఉత్తమశీల-శ్రీగోశీల-పునగోశీల-భీమగోశీల - పట్టుగోశీల- వల్లవగోశీల - సత్యగోశీల - నందిగోశీల - సూర్యకుల గోత్రములు.

౧౨. శ్రీవత్స- చ్యవన-ద్వ్యార్షేయ ప్రవరాన్విత శ్రీవత్సర్షి గోత్రః—మఱుగు-శ్రీలకుల-శ్రీరంగగోత్రములు.

౧౩. మైత్రేయ - మృకండు - మండూక - త్ర్యార్షేయప్రవరాన్వితమైత్రేయర్షి గోత్రః—మఱుఁగు-మిథునకుల, మద్దికులగోత్రంబులు.

౧౪. ఉత్తమోజ-గాస్వేత- హవ్య-త్ర్యార్షేయప్రవరాన్విత ఉత్తమోజః కులర్షి గోత్రః-మఱుఁగు, ఉత్తకుల, ఉదశిష్ఠ, గోత్రములు.

౧౫. కాంచన-మైత్రావరుణ శక్తి-పుసమన్య- చతురార్షేయప్రవరాన్వితకాంచనర్షి గోత్రః-మఱుఁగు-చెఱుకుల, చేఁగొట్లగోత్రములు.

౧౬. పవిత్రపాణి-పాలక-తాలక-త్ర్యార్షేయ ప్రవరాన్విత పవిత్రపాణిర్షి గోత్రః-మఱుఁగు-దైసెట్లు, దైశిష్టగోత్రములురెండును.

౧౭. గోపక-యాజ్ఞవల్క్య - బృహదగ్ని-త్ర్యార్షేయప్రవరాన్విత గోపకర్షి గోత్రః-మఱుఁగు-ఇంచుపాహ్వాయ, గొంటకులగోత్రములు.

౧౮. సనక-కాలభేద-వలది-బభ్రులోహిత- చతురార్షేయప్రవరాన్విత సనకర్షి గోత్రః-మఱుఁగు సనకుల, సన్నకులగోత్రము.

౧౯. కణ్వ-అజామిళ-ద్వ్యార్షేయప్రవరాన్విత- కణ్వర్షి గోత్రః—మఱుఁగు-కర్ణాకుల, కాటుకులగోత్రములు.

౨౦. మునిరాజ-సాలంకాయన-శ్యావకృ-శ్యామాత - రయపూరి -పంచార్షేయప్రవరాన్విత మునిరాజర్షి గోత్రః మన్యకుల, మానాభులగోత్రములు వీనికి మఱుఁగు.

౨౧. సుతీక్ష్ణ-శ్యావదత్త-అగ్నిదేవ-శ్యామాతు-కౌశిక పంచార్షేయప్రవరాన్విత సుతీక్ష్ణర్షిగోత్రః-మ-దంతకుల-దెంతకుల గోత్రములు.

౨౨. అగస్త్య-వీతహవ్య-రథచ్యుత-త్ర్యార్షేయప్రవరాన్వితాగస్త్యర్షిగోత్రమ-అనపకుల-అనపాలగోత్రములు రెండును.

౨౩. జరత్కారు-ఆస్తీక ద్వ్యార్షేయ ప్రవరాన్విత జరత్కారృషిగోత్రః మ-చన్నకుల-జానకుల గోత్రములు రెండును.

౨౪. పల్లవ-ఆపస్తంబ-ఆఖ్యమధు-త్ర్యార్షేయప్రవరాన్విత పల్లవర్షిగోత్రః-మ-ఘంటాశుల-గణపకులగోత్రములు.

౨౫. దాల్భ్య-చందన - దైవిక త్ర్యార్షేయప్రవరాన్విత దాల్భ్యర్షిగోత్రః-మ-ఫలకుల-పటనమ-శిష్ఠగోత్రములు రెండును.

౨౬. దుర్వాసః- ధనంజయ ద్వ్యార్షేయ ప్రవరాన్విత దుర్వాసర్షిగోత్రః-మ-దెంతశుల, దెంతాశులగోత్రములు.

వ. ఈ యిరువదియాఱును జంటగోత్రంబులు.

౧. కశ్యప-శృంగి-కైతర-త్ర్యార్షేయప్రవరాన్విత కశ్యపర్షిగోత్రః-మఱుఁగు-గణముఖులగోత్రము.

౨. శాండిల్య-కౌశిక-శ్వవారి-మాండూక చతురార్షేయప్రవరాన్విత శాండిల్యర్షిగోత్రః. మఱుఁగు-తుప్పాలగోత్రము.

౩. గౌతమ-ఆంగిరస-అయోగ్య-ఔచ్ఛిల్య-శుచి పంచార్షేయ ప్రవరాన్విత గౌతమఋషిగోత్రః. మఱుఁగు-గంధశిలగోత్రము.

౪. బౌధాయన-కౌండిన్య- వామదేవ-బృహదుద్ధ-చతురార్షేయ ప్రవరాన్విత బౌధాయనఋషిగోత్రః. మఱుఁగు-బుద్ధికులగోత్రము.

౫. వాలఖిల్య-అఘమర్షణ-సునూపక-త్ర్యార్షేయ ప్రవరాన్విత వాలఖిల్యఋషిగోత్రః. మఱుఁగు-విపరిశిష్ఠగోత్రము.

౬. వసిష్ఠ-ప్రథమ-ఇంద్రప్రాభర-వసు-సంకృతి-పంచార్షేయ ప్రవరాన్విత వసిష్ఠఋషిగోత్రః. మఱుఁగు-వస్తికులగోత్రము.

౭. సౌందర్య-సునూప-పనస-దుమాఖ్య-చతురార్షేయ ప్రవరాన్విత సౌందర్యర్షిగోత్రః- మఱుఁగు-వినుకులగోత్రము.

౮. సుకాంచన-కురుత్సేక-హవ్యసేన-త్ర్యార్షేయప్రవరాన్విత సుకాంచనఋషిగోత్రః. మఱుఁగు-పుచ్ఛకశిలగోత్రము.

౯. వరతంతు-కౌశిక-ద్వ్యార్షేయ ప్రవరాన్వితవరతంతుఋషిగోత్రః. మఱుఁగు మాసంతకులగోత్రము.

౧౦. విశ్వామిత్ర-దేవరాత-ఔలకి-త్ర్యార్షేయ ప్రవరాన్విత విశ్వామిత్రర్షిగోత్రః. మఱుఁగు-విక్రమశిష్టగోత్రము.

౧౧. పింగళ-మనస్తంతు-పాలక-కితాలూక చతురార్షేయ ప్రవరాన్విత పింగళఋషిగోత్రః. మఱుఁగు-ఐనకులగోత్రము.

౧౨. కపిల-శాండిల్య-కాశ్యప-త్ర్యార్షేయ ప్రవరాన్విత కపిలర్షిగోత్రః. మఱుఁగు-మందకులగోత్రము.

౧౩. భారద్వాజ-దాల్భ్య-ద్వ్యార్షేయ ప్రవరాన్విత భారద్వాజర్షిగోత్రః. మఱుఁగు-బలిశ్రేష్ఠగోత్రము.

౧౪. చ్యవన-ఆంగిరస-గౌతమ-త్ర్యార్షేయ ప్రవరాన్విత చ్యవనర్షిగోత్రః. మఱుఁగు-పద్మశ్రేష్ఠగోత్రము.

౧౫. శాత్రేయ-భార్గవ-నైరోహిత్య-వటు-ప్రాచీనపంచార్షేయ ప్రవరాన్విత శాత్రేయఋషిగోత్రః. మఱుఁగు-చనిశిష్ఠగోత్రము.

౧౬. మందపాల-మతంగ-మాలవ-త్ర్యార్షేయ ప్రవరాన్విత మందపాలఋషిగోత్రః. మఱుఁగు-వెన్నకులగోత్రము.

౧౭. మార్కండేయ-జామదగ్ని-జాబాలి-త్ర్యార్షేయ ప్రవరాన్విత మార్కండేయఋషిగోత్రః. మఱుఁగు-మోర్కాలగోత్రము.

౧౮. ఋశ్యశృంగ-రోమహర్ష-తృణబిందు-శృంగి-చతురార్షేయ ప్రవరాన్విత ఋశ్యశృంగఋషిగోత్రః. మఱుఁగు-అనంతకులగోత్రము.

౧౯. ఆశ్వలాయన-వీతహవ్య-ద్వ్యార్షేయప్రవరాన్విత-ఆశ్వలాయనఋషిగోత్రః మఱుఁగు-వెలిశ్రేష్ఠగోత్రము.

౨౦. ఉగ్రసేన-అంబరీష-శతబలి త్ర్యార్షేయ ప్రవరాన్విత ఉగ్రసేనఋషిగోత్రః, మఱుఁగు-కొమిరిశ్రేష్ఠగోత్రము.

౨౧. మౌంజ్యాయన-వైశ్య-ద్వ్యార్షేయ ప్రవరాన్విత మౌంజ్యాయనఋషిగోత్రః. మఱుఁగు-ముంజికులగోత్రము.

౨౨. యాజ్ఞవల్క్య-యాశ్యమాని-హార్యత్స, త్ర్యార్షేయ ప్రవరాన్విత యాజ్ఞవల్క్యఋషిగోత్రః. మఱుఁగు-అభిమంచికులగోత్రము.

౨౩. శండిల్య-శాండిల్య-శౌనక-శుక-చతురార్షేయ ప్రవరాన్విత శండిల్యర్షి గోత్రః. మఱుంగు-శిరిశేష్ఠగోత్రము.

౨౪. అంగిరస-ఆయాచిత-ఔచిత్య-కాంక్షీవత-శుచి-పంచార్షేయ ప్రవరాన్విత అంగిరసర్షి గోత్రః. మఱుంగు-పైండికులగోత్రము.

౨౫. జైమిని-కపిల-మహాదక్ష - త్ర్యార్షేయ ప్రవరాన్విత జైమినిసగోత్రః. మఱుంగు-వెలిగోళ్లగోత్రము.

౨౬. కౌశిక - విశ్వామిత్ర ద్వ్యార్షేయ ప్రవరాన్విత కౌశికఋషిగోత్రః. మఱుంగు-కరపాలగోత్రము.

౨౭. బృహదశ్వ-బృహదుక్థ-భార్గవ-త్ర్యార్షేయ ప్రవరాన్విత బృహదశ్వఋషి గోత్రః. మఱుంగు-పెరిశేష్ఠగోత్రము.

౨౮. కృష్ణ-పింగళ-పిశంగ త్ర్యార్షేయ ప్రవరాన్వితకృష్ణర్షి గోత్రః. మఱుంగు-ధనదకులగోత్రము.

౨౯. గార్గ్య-చ్యవన-మందపాల త్ర్యార్షేయ ప్రవరాన్విత గార్గ్యర్షి గోత్రః మఱుంగు-భ్రమదకులగోత్రము.

౩౦. కౌండిన్య-కౌశిక-ద్వ్యార్షేయ ప్రవరాన్వితకౌండిన్యఋషి గోత్రః. మఱుంగు-ఘనలోలగోత్రము.

౩౧. హారివల్క్య-బృహదశ్వ-గౌతమ- వామదేవ - వామలోచన పంచార్షేయ ప్రవరాన్విత హారివల్క్యఋషిగోత్రః మఱుంగు గోరంటకులగోత్రము.

౩౨. వామదేవ-సనక-సనందన-సనత్కుమార-సనత్సుజాత పంచార్షేయ ప్రవ ప్రవరాన్విత వామదేవఋషిగోత్రః. మఱుంగు-భీమశ్రేష్ఠగోత్రము.

౩౩. సౌపర్ణ-అంగిరస-బుదురు-గౌతమ-చతురార్షేయ ప్రవరాన్విత సౌపర్ణఋషి గోత్రః. మఱుగు-బుదురుకులగోత్రము.

౩౪. సంవర్త-మరీచి - అత్రి-త్ర్యార్షేయ ప్రవరాన్విత సంవర్తఋషిగోత్రః. మఱుంగు-రెంటకులగోత్రము.

౩౫. జమదగ్ని-భృగు-భార్గవ - త్ర్యార్షేయ ప్రవరాన్విత జమదగ్నిసగోత్రః. మఱుంగు-దిత్సమశిష్ఠగోత్రము.

౩౬. సౌపర్ణ-జీవంతి-దేవరాత-త్ర్యార్షేయ ప్రవరాన్విత సౌపర్ణఋషిగోత్రః. మఱుంగు-సూపాలగోత్రము.

౩౭. వ్యాస-వసిష్ఠ-పరాశర-శుక-శౌనక పంచార్షేయ ప్రవరాన్విత వ్యాసర్షి గోత్రః. మఱుంగు-ధనదకులగోత్రము.

౩౮. శుక్ల-సుకేతన-శౌనక-సునంద-చతురార్షేయ ప్రవరాన్విత శుక్లఋషి గోత్రః. మఱుంగు-శ్రీసాళ్లగోత్రము.

౩౯. బుదురు-గౌతమ-ద్వ్యార్షేయ ప్రవరాన్విత బుదుర్వర్షి గోత్రః. మఱుంగు-పెద్దిశెట్టిగోత్రము.

౪౦. వాల్మీక-వాలఖిల్య-వాసంత వైశ్య-కృత్స్న-వాసుదేవ షడార్షేయ ప్రవరాన్విత వాల్మీకఋషిగోత్రః. మఱుంగు-సాంతాలగోత్రము.

౪౧. భృగు-భార్గవ-చ్యవన-త్ర్యార్షేయ ప్రవరాన్విత భృగుఋషిగోత్రః. మఱుంగు-పృథ్వీశేష్ఠగోత్రము.

౪౨. కృత్స్న-త్రిజట-దేవవల్క్య-హారిత-పిప్పల పంచార్షేయ ప్రవరాన్విత కృత్స్నర్షి గోత్రః. మఱుంగు-యిసపకులగోత్రము.

౪౩. పార్థివ-విష్ణువృద్ధ-ప్రవరకృత్స్న - త్ర్యార్షేయ ప్రవరాన్విత పార్థివర్షి గోత్రః. మఱుంగు-ప్రోడయాచకులగోత్రము.

౪౪. శౌనక-హారివల్క్య-శక్ర - త్ర్యార్షేయ ప్రవరాన్విత శౌనకర్షిగోత్రః. మఱుంగు-శనకాలుగోత్రము.

౪౫. శరభంగ-శల్య-సౌరభేయ-శామర్షణ-చతుర-పంచార్షేయ ప్రవరాన్విత శరభంగ ఋషిగోత్రః. మఱుంగు-తుకశిష్ఠగోత్రము.

౪౬. జాబాలి-తృతీయ-మేళియ-త్ర్యార్షేయ ప్రవరాన్విత జాబాల్యర్షి గోత్రః. మఱుంగు-త్రివిక్రమశిష్ఠగోత్రము.

౪౭. మతంగ-పాదలోచన-ద్రోణ - త్ర్యార్షేయ ప్రవరాన్విత మతంగఋషి గోత్రః. మఱుంగు-చిద్రుపిళ్లగోత్రము.

౪౮. వ్యుత్క్రుష్ట-మణిభద్ర-ద్వ్యార్షేయ ప్రవరాన్విత వ్యుత్క్రుష్టర్షి గోత్రః. మఱుంగు-కౌశినులగోత్రము.

౪౯. జంభసూదన-విరూళి-దంష్ట్రినామ త్ర్యార్షేయ ప్రవరాన్విత జంభసూదనఋషిగోత్రః. మఱుంగు-చెంగాలగోత్రము.

౫౦. చక్రపాణి-వృషదశ్వ-అశ్వనామక-త్ర్యార్షేయ ప్రవరాన్విత చక్రపాణి సగోత్రః. మఱుంగు-చక్రమూలగోత్రము.

౫౧ అశ్వలాయన-మషణ-సౌఖ్య-త్ర్యార్షేయ ప్రవరాన్విత అశ్వలాయనగోత్రః. మఱుంగు-అగ్రమూలగోత్రము.

౫౨. కౌంతేయ-భృగు ద్వ్యార్షేయ ప్రవరాన్వి కౌంతేయఋషిగోత్రః. మఱుంగు-కామిశిష్ఠగోత్రము.

౫౩. నారద-పారాశర్య-తుంబురు త్ర్యార్షేయ ప్రవరాన్విత నారదఋషిగోత్రః. మఱుఁగు-పాలకులగోత్రము.

౫౪. సుబ్రహ్మ-సునంద-ద్వ్యార్షేయ ప్రవరాన్విత సుబ్రహ్మర్షిగోత్రః. మఱుఁగు-చందనకులగోత్రము.

౫౫. సనందన-సనత్కుమార-సనత్సుజాత త్ర్యార్షేయప్రవరాన్విత సనందనఋషిగోత్రః. మఱుఁగు-సమశిష్ఠగోత్రము.

౫౬. కాంత్షీవత-వాసుదేవ-శుచి-అత్రి-చతురార్షేయ ప్రవరాన్విత కాంత్షీవతర్షిగోత్రః. మఱుఁగు-క్రమశిష్ఠగోత్రము.

౫౭. తరుణ-ఉపవీత-అనుప్లవ-సాత్యకి-అనుతారణి పంచార్షేయ ప్రవరాన్విత తరుణఋషిగోత్రః. మఱుఁగు-త్రిమూలకులగోత్రము.

౫౮. వరుణ-వారుణ-వైవధ్య-వైరోహిత-వైశ్య- పంచార్షేయ ప్రవరాన్విత వరుణర్షిగోత్రః. మఱుఁగు-శిరిశ్రేష్ఠగోత్రము.

౫౯. సనత్కుమార-సతుండి-శమితానక త్ర్యార్షేయ ప్రవరాన్విత సనత్కుమారఋషిగోత్రః. మఱుఁగు-సురిశిష్ఠగోత్రము.

౬౦. ఔచ్ఛిద్య-శౌలంబ-అఘమర్షణ-త్ర్యార్షేయప్రవరాన్విత ఔచ్ఛిద్యర్షిగోత్రః. మఱుఁగు-ఎనసకులగోత్రము.

౬౧. త్రిజ్వ-హారివల్క్య-జాబాల్య-త్ర్యార్షేయ ప్రవరాన్విత త్రిజటర్షిగోత్రః. మఱుఁగు-ఉసిరికులగోత్రము.

౬౨. శుచి-మను-భృగు-త్ర్యార్షేయ ప్రవరాన్విత శుచిఋషిగోత్రః. మఱుఁగు-ఇలమంచికులగోత్రము.

౬౩. విష్ణువృద్ధ-ప్రవరకృత్స్న-బాదరాయణ-త్ర్యార్షేయ ప్రవరాన్విత విష్ణువృద్ధర్షిగోత్రః. మఱుఁగు-పిప్పలాదిగోత్రము.

౬౪. వైరోహిత్య-వసంత-వాసవ-త్ర్యార్షేయ ప్రవరాన్విత వైరోహిత్యర్షిగోత్రః. మఱుఁగు-వసంతకులగోత్రము.

౬౫. దేవవల్క్య-హారిత - పిప్పల - త్ర్యార్షేయ ప్రవరాన్విత దేవవల్క్యర్షిగోత్రః. మఱుఁగు-దేశిష్ఠగోత్రము.

౬౬. సౌమ్య-మందపాల-రేఫ-రైభ-చంద్రమూల-పంచార్షేయ ప్రవరాన్విత సౌమ్యర్షిగోత్రః. మఱుఁగు-హస్తికులగోత్రము.

౬౭. మాండవ్య-జడభరత-మతంగ-త్ర్యార్షేయ ప్రవరాన్విత మాండవ్యఋషిగోత్రః. మఱుఁగు-ముద్దుకులగోత్రము.

౬౮. జడభరత-జామదగ్ని-ద్వ్యార్షేయ ప్రవరాన్విత జడభరతర్షిగోత్రః. మఱుఁగు-గుండకులగోత్రము.

౬౯. మను-మందపాల-మాతంగ-మరీచి-మాను పంచార్షేయ ప్రవరాన్విత మనుఋషిగోత్రః. మఱుఁగు-మాసకులగోత్రము.

౭౦. శక్తి-త్రితయ-శివభద్ర-త్ర్యార్షేయప్రవరాన్విత శక్తిఋషిగోత్రః. మఱుఁగు-దెరికోలగోత్రము.

౭౧. కపిల-భారద్వాజ-భంజనూదన-త్ర్యార్షేయ ప్రవరాన్విత కపిలర్షిగోత్రః మఱుఁగు-హస్తకులగోత్రము.

౭౨. అత్రి-మరీచి-భృగు-నేత్రపాద-కౌశిక-పంచార్షేయ ప్రవరాన్విత అత్రిఋషిగోత్రః. మఱుఁగు-ఛందోగలగోత్రము.

౭౩. గాలవ-భారద్వాజ-ద్వ్యార్షేయప్రవరాన్విత గాలవర్షిగోత్రః - మఱుఁగు-తుల్విశిష్టగోత్రము.

౭౪. పుండరీక-త్రినయన-చతుష్పాద-వీరసేన-పరిత్య-పంచార్షేయప్రవరాన్విత పుండరీకర్షిగోత్రః- మఱుఁగు తొంటికులగోత్రము.

వ. ఈ డెబ్బదినాలుగు నొంటిగోత్రంబులు.

శ్లో. ఏతే వైశ్యమునిప్రోక్తాః ప్రఖ్యాతేన శతద్వయమ్,
పుత్రపౌత్రప్రదా నిత్యం లభ్యంతే బహువైభవాః.

వ. మఱియు నయ్యవసరంబునందు వీరవ్రతులైన వైశ్యవిభులనిజగోత్రజన్ములైన సమస్తబంధుజనంబులు సమూహంబులుగాఁ గూడి మనకులాచారధర్మంబుల సన్మార్గంబులును, జాతుర్యతాత్కాలికవిశేషంబులుం దెలియుం డనుచు మున్నుఁ దమగురువు లుపదేశించినవిధంబున నిట్లనిరి. 38

క. క్షమ బలము శక్తి జనులకు, క్షమయే బలం బంద్రు భువి నశక్తులకైనన్
క్షమ లోకవశీకర మగు, క్షమకు నసాధ్యంబు లేదు క్షమ కలుగవలెన్.

క. పలుకులఁ బ్రియమును దయయును, దలఁపుచు నేమఱక మిగుల ధైర్యములోడన్
బలవంతుఁ డనఁగ నెఱుఁగుచుఁ, గులధర్మవిధిజ్ఞు లగుచుఁ గొమరొందుఁ డిలన్.

క. శివభక్తియుఁ బురుషార్థముఁ, బ్రవిమలమతి దానధర్మబంధుప్రియతన్
కవిజనపోషణగతియును, నవరతమును మఱవకున్న నతిపుణ్యుఁ డగున్. 41

క. కాలము దేశము మిత్రులఁ, దాలిమితోఁ దనదుబలముఁ దలఁపుచుఁ గడఁకన్
మూలక నేర్పరి యై తా, తాత్కాలికబుద్ధిగలవాఁడు ధన్యుఁడు తలఁపన్. 42

వ. ఇవ్విధంబునఁ గల్గునీతియు ధర్మశాస్త్రంబులును నపారంబులు గల వైనను నొక్క
నూత్నధర్మమార్గంబు గలదు మున్ను శాస్త్రవేత్త యగు భర్తృహరి నీతిధర్మజ్ఞాన
బీజంబు లగుపల్కులు వచించెనో స్వజనులయందును బరిజనులయం దనుకంపయు
దుర్జనులయందు శౌర్యంబును స్త్రీజనులయందు విస్మయంబును విద్వజ్జనులందు
ఋజుగతియును శత్రువులయందుఁ బ్రతాపంబును గురువులందు క్షమయును మా
యావిజనులందు ధూర్తత్వంబును గలిగి యావిద్యావిశేషంబులందు నెవ్వఁడు నేర్ప
రియై విహరించు నతండు ప్రియుండని చెప్పె గావున మనకు సమస్తజ్ఞానంబు
లుపదేశింపఁ గర్తలు మనభాస్కరాచార్యులు, భీమనాథ, వామదేవ, హారి, సర
స్వతి, షణ్ముఖ, సర్వదేవ, జనార్దన, శంకర, శంభు, విరూపాక్ష, బ్రహ్మ, నీల
గ్రీవ, భైరవ, శ్రీధర, వినాయక, లొల్లనాచార్య, దొడ్డాచార్య, మాధవ, పుండరీ
కాక్ష, పద్మనాభ, ప్రముఖుల నెన్నఁ దేమఱకుండుండనిపలికి మఱియు నిట్లనిరి.

గీ. కౌలకంధరుండు గణకతో మనకును, సంగరప్రధాన మొసఁగినాఁడు
వరణ మంచు మనకు నమరులు నెఱుఁగంగ, దాని నడపి విడెముఁ దలఁపవలయు.

క. మదములరఁగ నుద్వాహము, మొదలగుకులకార్యములను మొగి నొనరింపన్
వదలక ద్వాదశసంఖ్యను, సదమలగతిఁ జేయుఁ డిదియె సత్యం బరయన్. 45

వ. అది యేయేప్రకారంబుల నడిపింపవలయు ననిన నెఱింగించెదము సావధానులరై
వినుండు. 46

సీ. సృష్టికిఁ గర్తయౌ శ్రీసదాశివుఁడును, ఘనతమూలస్థాన మనఁబరంగ
త్రిగుణాత్మకుఁ డనంగఁ దేజరిల్లుశివుండు, నగరేశ్వరుం డయ్యె జగ మెఱుంగ
జనుల కాహ్లాదంబు సలుపు శ్రీవిష్ణుదే, వుఁడు జనార్దనుఁ డయ్యె భూరిమహిమ
వింధ్యదేశమునందు విహరించుగిరిసుత, వింధ్యవాసిని యయ్యె విమలమతులు
కోనఁ బావనభూమిఁ గొమరొప్ప వసియించు, సిరికోన కమలసాఁ జెలువుమిగులఁ
గుల మభివృద్ధిగాఁ గోరిక దీపించుఁ, గులగురుభాస్కరకోవిదుండు
చాతుర్దశోత్తరసప్తశతఖ్యాతి, నుద్వాహగోత్రజుఁ డూర్జితుండు
పరహితక్రమముఁ దప్పక చేసె మనగణ, ముఖ్యుండు ప్రాబల్యమునను మెఱయ
తే. పార్వతీయాంశజాతకు వాసవికిని, సుగుణసంపదగలబాలనగరములకు
నూటయిద్దఱకును జగన్నుతుఁడు మహిమ, నెట్టికిని వీడెముల నెత్తుఁ డిట్టి వరుస.

గీ. వాలవదివసంబు వాకబలియుఁ గాఁగ, దండ పసుపుఁ జిమ్మిలుండ లమరఁ
బంచవలయుఁ గాన భక్తి నేకాలంబు, నొకర నిలుపుఁ డిట్టి ఘనయశంబు. 48

గీ. కులములోపల యేనొక్కకోర్కెగాఁగ, సలలితంబుగ నడపింప సమత బుద్ధి
మేలు గలుగును మీకును మేదినిపయి, విలసితంబుగఁ జలుపుఁడీ విభవ మొసఁగ.

క. అకలంకు లైనవైశ్యులు, ప్రకటితముగఁ బలికి మిగులఁ బ్రఖ్యాతముగా
వికలత చేసినవాఁడు న, రకకూపమునందు యమపురంబునఁ గూలున్. 50

క. ఇదియును దప్పక నడిపిన, విదితముగా మీకు శివుఁడు విష్ణుఁ డజుఁడు సం
పదలు సుతపౌత్రకర మి, చ్చెదరు దయాదృష్టిఁ జూచి సిద్ధం బనుచున్. 51

సీ. శ్రీనగరేశ్వరశ్రీజనార్దనదివ్య, మహితోత్సవస్థానమండపమున
వైశ్యు లెల్లరుఁ బాలవైశ్యవర్గముఁ జూచి, పలికి రప్పుడు మృదుభాషణములఁ
గరమొప్ప మాతులకన్యావివాహంబు, వెలయఁ జేయుఁడు కులవృద్ధి కొఱకుఁ
గన్యకాదోషంబు గ్రహమైత్రి కూటరా, శ్యాదిఖేచరయోగభేదములును
తే. దుష్టనక్షత్రజననాదిదోషములును, దలఁపవలదు మే నరికధర్మమునకు
వరుస మేనరికమిచ్చిన వైశ్యవరుఁడు పుత్రపౌత్రాభివృద్ధితోఁ బొలుపుమిగులు.

శా. మేనరికం బనుధర్మ మెక్కుడు ధరన్ మిథ్యావచఃస్ఫూర్తుల
జ్ఞానాధీనతఁ దోసినం గులజనుల్ శాసింపుఁ డాదుర్మతి
న్నానోపాయములన్ ఘటింపవలయు న్నానాటికిం ధర్మమే
స్థానంబంచును నవ్యభంగిఁ దలఁప న్సన్మార్గమా నెంతయున్. 53

చ. కొమ రగుమేనమామకును గూఁతురు పుట్టినయేని నాఁట నే
యమరఁగ మేన యల్లునికులాంగనయౌచు ముహూర్త మప్పుడే
ప్రమదముతోడఁ జేయఁగ శుభం బగు దుశ్శకునంబు దుర్నిమి
త్తములు దలంప కిచ్చుటది ధర్మువు వైశ్యుల కెల్లకాలమున్. 54

క. మేనఱికంబును దప్పక, పూని యొనర్చిన యతండు పుణ్యుం డగునా
మేనఱిక మీక త్రోచిన, హీనుఁడు కులబాహ్యుఁ డగుచు నిలమీఁదఁ జెడున్.

ఉ. లంచము పుచ్చుకొంచును గులంబున మేనఱికంబు దుర్మదం
బంచితవృత్తిఁ ద్రోచినరయంబున నానరుఁ డెన్నిభంగులన్
వంచనతోడ దుర్గతి నవశ్యము నొందును బాపభీతి ని
ప్పించినపుణ్యమూర్తి పరమేశ్వరుసత్కృప నొంది వర్ధిలున్. 56

క. పరఁగఁగ మాతులి గర్భిణి, నిగవొందఁగఁ బెండ్లి చన దదెవ్వరికైన
న్వైరవున మేనఱికంబున, నరయం దీర్ఘంబు నాఁడునంతటిదాఁకన్. 57

క. దత్తపుత్రునకును దగఁ దన్నుఁబోషించు, తల్లియనుజపుత్రుఁ దగ దొసంగ
మేనమామ పుత్రి మేదినియందును, బనియులేదు శాస్త్రపద్ధతులను. 58

చ. ఎసఁగును జ్యేష్ఠపుత్రికయు నించుక పిన్నతనాననుండియున్
విసదృశలీలచేతను గనిష్ఠునిపుత్రిక పెద్దదైనచోఁ

బాసఁగును మేనయల్లునికిఁ బొల్పుగఁ గన్యక నిచ్చుటొప్ప ని
వసుమతి ధర్మమంచు ఘనవర్తను లివ్విధిఁ జేసి రిమ్మహిన్. 59

క. తొలుత వివాహం బైనను, వలనుగ నది తప్పెననుచు వచ్చినయేనిన్
సలలితముగ నివలయును, యిల నల్పదిరేయేండ్లదాఁక సెన్నిక మీఱన్. 60

క. ఎన్నైననపగుణంబులు, కన్నెకు మఱి గలిగెనేనిఁ గడునెయ్యముతోఁ
బన్నుగ మేనల్లునికిని, నున్నతముగఁ గన్నెఁ గొనుట యుచితము ధాత్రిన్. 61

వ. ఇది మనకులంబునకు వాలాయంబై తరతరంబున నుంటయుం గలదు, ఇటువంటి
మేనఱికం బైనను నీయరానిస్థలంబులు గల వవి యెవ్వి యనిన. 62

మ. కులహీనుండు నపుంసకుండు ముసలిం గుజ్జుండు జాత్యంధుఁడుం
బలురోగిన్ బతికంటెఁ బిన్నయయినన్ భార్యాసమేతుండు శ్రీ
వ్వలర స్వెల్లియు నంగహీనుఁడు విహీనాంశుండు శాస్త్రోక్త మై
యిలలో నర్హులు గారు బాలికలఁ దా రీకున్నఁ బుణ్యం బగున్. 63

సీ. తలిదండ్రి లేకున్నఁ దగ నొంటిగాఁ డైన, నల్పరోగియును గృశాంగుఁ డైన
మూఁగయుఁ జెవుఁడును మూర్ఖుఁ డైనను బాప, రతుఁ డైన బాంధవరహితుఁ డైన
మతిహీనుఁ డైనను మఱి పొట్టివాఁ డైనఁ, బీన సైనను గడుఁ బేద యైన
జూదరిగాఁ డైనఁ జూణుగరిగాఁ డైన, రాజులఁ గొల్చిన రట్టుఁ డైన

తే. ననువుదప్పినవాఁ డైన నబలుఁ డైన, దిటవు లేకున్న నత్యంతకుటిలుఁ డైన
మేనవానికి నిటువంటివాని కైనఁ, గన్య నీవలెఁ దద్వరక్రమ మెఱింగి. 64

సీ. తనవంతుపడుచు తనయొద్దన యుండియు నవల వంతు తగ నీయంగాఁ
గని కొనియును రెండపపడు, చు నడుగ మేనఱిక మీరు సుజనులు ధాత్రిన్. 65

క. తనవంతుపడుచు నొల్లక, చని రెండవపడుచు నడుగ సరి నీయంగాఁ
జనదామాతులుఁ డైనను, జనవున నిప్పింపవలదు సతులను వైశ్యుల్. 66

క. మేనఱికమునకు విఘ్నము, పూనినవారలు సహాయముం గొనువారల్
మానక త్రోసినవారల, ధీనయగతిఁ జేయవలయుఁ దెలియఁగ నాజ్ఞల్. 67

క. మెడబలిమి వంతువరుసలు, వడిగాఁ దప్పించినట్టి వైశ్యులు కడుపెం
బడి మేనఱికం బీయని, వెడుగులు కులబాహ్యు లాజ్ఞ చేయఁగ నర్హుల్. 68

క. మునుపు సుతులు లేకుండిన, ననువుగ మఱియొకతెఁ బెండ్లియాడిన సుతులన్
గనిన సవతాలి యనుజులు, దనయుల మేనఱిక మెసఁగ ధర్మము చెల్లున్. 69

వ. మఱియు సవిస్తరంబుగాఁ జెప్పెదము వినుండు. వరునికంటెఁ గన్నియ గడియ తక్కువగానైన జనించిన వివాహంబు చేయ ధర్మంబు కన్యక యున్నతత్వంబున

వరునివామనత్వంబును జూడఁదగదు. ఈడుగాని దని భుజగర్వంబునఁ ద్రోచిన రాజులమంచివలనఁ బోనాడిన ధనమదంబుచేత నైనఁ బహుకృషిరత్నధన ధాన్యాందోళికా చ్ఛత్రచామరదంతితురగభూషణ చీనిచీనాంబర పుత్త్రపౌత్త్రమహదైశ్వర్యంబులఁ గన్నుగానక మేనఱికంబు త్రోసినఁ బరుల కిచ్చిన యితరకన్యకం బుచ్చుకొన్నఁ గన్యకజనకునకు వరునిజనకుండు లంచంబు నొసంగి సమ్మతిపడి యొసఁగితి మనిన వరునిజనకునకుఁ గన్యకజనకుండు లంచం బిచ్చి యుభయుల మేక మైతి మని కలసి మేనఱికంబు త్రోసినఁ గన్యకకు వర్ణంబు లెంచిన వరుండు రూపరి గాఁడని మేనఱికం బైన సమ్మతింపదని లాఁతివారల వివాహంబు చేసిన వంతువరుసలు దప్పించి మేనఱికంబుఁ బుచ్చుకొన్న శకునంబు గాదని కన్యక సురూప గాదని విడచిన నేవిధంబున నైన మేనఱికంబు దప్పించిన పాపాత్ములకు గురుదూషకులకుఁ గులదూషకులకుఁ బితృమాతృద్రోహులకు నాజ్ఞ సేయందగు నాయాజ్ఞాక్రమం బెట్లనిన వినుండు బుత్త్రయంబు నాజ్ఞయును వెనుక భాస్కరాచార్యులకు నగరమువారికినిఁ గులబాహ్యుం డైన యాశిక్షితుండు సాష్టాంగదండప్రణామంబు చేసి సర్వాపరాధక్షమ చేయవలయు నని ప్రార్థించిన వానికిఁ బ్రతిక్రియ చేసెదు క్రమము భాస్కరాచార్యులముద్ర బ్రాహ్మణులవెంటఁ గొనిపోయి కాశీగయాప్రయాగ స్నానంబు లాచరింపంజేసి పంచగవ్యప్రాశనంబు చేయింపవలయుఁ దత్క్రమం బెట్లనిన మొదటిదివసంబున నుపవసింపంజేసి గోమయాహారంబు సేయించి నూఱు గోదానంబు లలంకారసహితంబుగాఁ జేయించి సహస్రబ్రాహ్మణభోజనంబు చేయించి యారాత్రి రామకథలు వినుచు జాగరణంబు చేసి రెండవదివసంబున సంకల్పయుక్తంబుగా గంగాస్నానంబు చేయించి పంచదశగోదానంబు లలంకారపూర్వకంబుగా బ్రాహ్మణుల కిప్పించి పంచశతబ్రాహ్మణభోజనంబు గావించి గోమూత్రం బాహారంబుగా నారాత్రి శివస్మరణ చేయించి జాగరణం బుంచి మూఁడవదివసంబున గంగాస్నానంబు చేయించి యిరువదియైదుగోదానంబులు నిన్నూఱేబండ్రు బ్రాహ్మణులభోజనము చేయించి గోక్షీరం బాహారంబుగా నారాత్రి భాగవతపురాణంబు వినుచు జాగరంబుండి నాలవదినంబున మృత్తికాస్నానంబు చేయించి గోదానంబులు సేయించి బ్రాహ్మణభోజనంబు సేయించి గోదధ్యాహారంబు గొనిపించి పంచమదివసంబున సర్వప్రాయశ్చిత్తంబు సేయించి సాల[illegible]దానంబు లిప్పించి బ్రాహ్మణభోజనంబు గావించి గోఘృతం బాహారంబు గావించి భగవన్నామసంకీర్తనలచే జ్ఞానియై గురూపదేశంబున నారాత్రి జాగరణంబు చేయించి యాఱవదివసంబునఁ బంచగవ్యస్నానంబును హోమంబును జేయించి పిష్టాహారంబుగా జాగరణంబు సేయించి యేడవదివసంబున సుగంధస్నానంబు చేయించి బ్రాహ్మణులకు శివలింగంబుల దానంబు లిప్పించి భస్మధారణంబును ముద్గభక్షణంబును జేయించి శివపురా

ణంబు వినుచు జాగరణంబు సేయించి యష్టమదివసంబున గురుప్రార్థనపూర్వ సంకల్పపూర్వకంబుగాఁ బుష్పఫలజలస్నానంబులు చేయించి బ్రాహ్మణభోజనశేషంబైనయన్నంబు నిడి యారాత్రి రామచరిత్రంబులు వినుచు జాగరణంబుంచి మఱునాఁడు గంగాస్నానంబు లాచరించి భాస్కరాచార్యముద్రాముద్రితుం డైనబ్రాహ్మణునితోఁ గదలి స్వగ్రామంబు ప్రవేశించి భాస్కరాచార్యులైన కులస్వాములకు దండంబులు పెట్టి వారియనుమతి నగరేశ్వరజనార్దనవింధ్యవాసినీకోనకమలవాసవకన్యకాబాలనగరంబులకు మహోత్సవంబులు గావించి నగరేశ్వరునకుఁ బండ్రెండుమణుఁగులకంచును భాస్కరాచార్యులకు గురుదక్షిణగోదానంబు నిరువదైదొసంగి బ్రాహ్మణభోజనం బొనర్చి కులస్వాములకు భోజనంబులు చేయించి గురువులయనుమతిని లవణంబు నుదధియును దాను వడ్డించి వారలయనుమతిం బంక్తిభోజనంబు చేసి గురువులచే గంధాక్షతతాంబూలంబులం జేకొని సభకుఁ బ్రదక్షిణదండంబు లాచరించి వారియనుమతి సుఖంబుండవలయు నిట్లు మేనరికంబు దప్పించినవారికిని దప్పినవారికి నీవిధంబున నాజ్ఞ నడిపింపనివైశ్యులు నిర్మూలులై లోకాపకారులై యుందు రని చెప్పి మఱియును.

సీ. ముదమున వరునిది మొదటిగోత్రంబును, కన్యకతండ్రి నిగన్నతల్లి
పుట్టింటివారిది పొందుగ మూఁడును, దనరంగఁ గూడినమనమరాలు
బాలిక జనయిత్రి మూలగోత్రంబును, బాలుని మూఁడును లీలఁ దల్లి
యౌను వారిద్దఱ లది పిన్నవానిది, రెండును బడుచుది ప్రేమ మూఁటఁ
బెరసి మఱియొక్కటైనను బిడ్డవాని, కూఁతువానిది రెండోది కోర్కె లలరఁ
గొడుకువానిది రెండోది పూర్తియలర, నేకమగు నేని యావాని యత్తయగును.

గీ. రెంట మూఁడింట గోత్రంబు లొంటి వైనఁ, బ్రవర యైనను బంధుల ప్రవరయైన
వరుసతోడుతఁ జేయంగ వలవి గాదు, కన్య నీకున్న మిగులఁ బుణ్యంబు గలదు.

గీ. పితను గోత్రంబు మిగులను బెంపు మీఱఁ
జేయరా దండ్రు మిగులసంచితము గాఁగఁ
గన్యగోత్రంబు మిగులను గ్రమముతోడఁ
బురుషగోత్రంబు మూఁడుగాఁ బొందియున్న
మిథునసమ్మతి మొదలను మేలు చేయు. 78

గీ. పిన్నవానిది రెండోది పిన్నపడుచు, వారిగోత్రంబు మొదటిది వరుసతోడ
మేలుఁదలగుఁ బెండ్లికొడుకునకరయ నదియుఁ, గుఱుకమునని ట్లునెట్టనఁ గోడలగును.

వ. మఱియుఁ గులాచారధర్మంబు లనేకంబులు గలవు. ఋతుకాలపద్ధతియు గర్భాధానాదిషోడశకర్మంబులును యజనాదికర్మత్రయంబును గృషివాణిజ్యగోరక్షణవృద్ధిజీవనంబులును సప్తసంతానధర్మవిశేషంబులును మొదలుగాఁగల వైశ్యకులధర్మంబులు సమస్తంబునుం దెలియం జెప్పి యనంతరంబ భాస్కరాచార్యుల నవలోకించి వైశ్యు లిట్లనిరి. 75

ఉ. మీరు మహానుభావులు సమిద్ధవచోవిభవాభిరాము లిం
పారఁగ వైశ్యవంశము మహాత్మత వృద్ధి నెలర్ప దీవనల్
ధీరత నిచ్చి గోత్రశతదీప్తయశస్థితిశీలమూల మై
వీరత లుల్లసిల్లఁగఁ గవిత్వకృతిం గృతిసేయ టొప్పగుక్. 76

క. మును మా పెద్దచరితము, మునిసాలంకాయనుండు ముదమునఁ జెప్పెఁ
ఘనముగఁ దత్కృతి పొందుగ, ననుగుణముగఁ జేసి చెప్పఁ డాంధ్రోక్తిఁదగన్.

వ. అని చెప్పి భాస్కరాచార్యులకు సబహుమానంబుగాఁ గర్పూరతాంబూలంబు లొసంగి తమకుం గలసమస్తధనంబులు బాలనగరంబుల కొక్కభాగంబును దేవతాగారంబులకుఁ దటాకంబులకు నొక్కభాగంబును విద్వజ్జనకవిగాయకజనంబులకు నౌచిత్యంబుగా నొక్కభాగంబునుగా నిచ్చి యివ్విధంబున నెప్పటియట్ల నడపుం డని బాలనగరంబుల కొప్పగించి భాస్కరాచార్యులకు జాహ్నవీతీరంబునఁ దామరవాడ యనుగ్రామం బగ్రహారంబుగా నిడుం డని చెప్పి పెనుగొండలో నర్థాంశంబు తత్పురదేవతామహోత్సవంబున కొసంగి మిగిలినయర్థంబు గులగురువులైన పండితవర్గంబుల కిమ్మని పురమధ్యంబున శాసనస్తంభంబు నిలిపి భాస్కరాచార్యులకుఁ దామ్రదానశాసనపత్రిక లిఖియింపం జేసిరి. తత్క్రమం బెట్టిదనిన. 78

శ్లో. స్వస్తి శ్రీనగరేశకోనకమలా శ్రీవింధ్యవాసీ జయా
శ్రీవత్సాంకజనార్దనశ్చ సువిశో విఘ్నేశ్వరః శ్రీనిధిః
సూర్యేంద్వారబుధేజ్యశుక్రరవిజస్వర్భానవః కేతవః
సాన్నిధ్యం పెనుగొండపట్టనవరే కుర్వంతు దీర్ఘాయుషః.

శ్లో. కల్యాద్యబ్దగణేఽష్టనేత్రరసదృక్సంఖ్యాగతే వత్సరే
ప్రాప్తేఽబ్దే ప్రభవే తపస్యపి సితే పక్షే ద్వితీయాగురౌ
ఆర్యా భాస్కరపండితాదిధరణీబృందారకేభ్యస్సదా
ప్రీత్యాష్టాదశపట్టనాధిపతిభిః దత్తం శుభం శాసనమ్.

శ్లో. గృహేగృహే విశాం వర్షేవర్షే ద్వాదశగోత్రిణామ్
వివాహేచ వివాహేచ శ్రీమత్సీమంతకర్మణి
పుత్రే పుత్రే సముత్పన్నే కన్యాయా జన్మజన్మని
గద్యాణి కం తదర్థంచ గద్యపద్యాదిసత్క్రియా.
శాంతికే పౌష్టికే చైవ పైతృకే వృద్ధికర్మణి

అన్యస్మి౯ పుణ్యకాలే చ గ్రహణే చంద్రసూర్యయోః
లక్ష్మీనారాయణానంతవ్రతాదిషు సమంతతః
గోత్రప్రవరవిజ్ఞానే కులనిర్వాహకర్మణి.
ప్రతిష్ఠైషాం కృతా వైశ్యాః స్తస్మాత్పండితఆశ్రయః
యథాకాలం యథావిత్తం యథాదేశం తథాచరేత్
విత్తశాఠ్యం నక్రియేత విఫలే ఫలకాంక్షిభిః
అకృత్వా సత్క్రియా స్సాధో నరకే పరిపచ్యతే.
పురాణోక్త ప్రకారేణ కృతవా౯ ధర్మచింతయా
ఆయురారోగ్య మైశ్వర్యం పుత్రపౌత్రప్రవర్ధనమ్
ఐహికాముష్మికం చైవ లభతే నాత్ర సంశయః
పూర్వాశ్రితా౯ పరిత్యజ్య సమీపస్థా౯ కులాగతా౯.
యో దధాత్యన్యవిప్రేభ్య స్తద్దానం నిష్ఫలం భవేత్
ఇత్యుక్త్వా తే విశ స్స్వస్యపుత్రా౯ ధర్మపరాయణాన్
భాస్కరాచార్యపూర్వేభ్యః ప్రదదు ర్ధర్మశాసనమ్
కులోద్ధరణ చారిత్రా౯ బ్రాహ్మణా౯ శృణుయా త్సుధీః.
పాషండాః పతితా శ్శూద్రాః మద్యపాయ్యంత్యజాతిభిః
నశ్రోతవ్యా కథా స్సాకం తేభ్యో దానం నదాపయేత్
స్వదత్తాద్ద్విగుణంపుణ్యం పరదత్తానుపాలనే
పరదత్తాపహారేణ స్వదత్తం నిష్ఫలం భవేత్. 81

సీ. ముదమొప్పఁ గల్యాణమున నైదువిందులు, వేర్వేఱ నొక్కొక్క పెద్దమాడ
వరుస సీమంతోత్సవమునను వరహాయుఁ, దనయుఁడు గల్గఁ బ్రతాప మరయఁ
బుత్రిక జనియింపఁ బొలుపార ధరణంబుఁ, బ్రథమార్తవంబునఁ బరఁగఁ జలివి
వ్రతపితృకార్యదైవతమహోత్సవములఁ, గర్తలు మీఱి విఖ్యాతమునను.
తే. గట్టిగా వర్తనలు దప్పినట్టివారు, ఘోరరౌరవనరకాలఁ గూడి మునిఁగి
పెక్కువర్షంబులెంతయుఁ బెంపు చెడుచుఁ, బుడమిబహుపాతకంబులఁబొందువారు.

సీ. భాస్కరపండితప్రముఖసంఘముతోడ, వినుఁ డంచు వైశ్యు లిట్లనిరి మఱియు
మావంశచరితంబు మహిలోన వెలయించి, పుత్రులరీతిని బొందఁ జేసి
పితృదేవతోత్సవవ్రతశుభములయందు, వర్తనల్ గైకొని కర్తలగుచు
నెవ్వరి నర్థింప కేఁటేఁటఁ దప్పక, గురుపూజ సేయించు కొనుచు నాజ్ఞ
గీ. సీమలకు నెల్ల వెలయ సుశ్రీలతోడ, బాలనగరాల దీవించి ప్రబలఁ గోరి
ప్రవరలెఱిఁగించి కల్యాణపరులఁజేసి, ధాత్రి వెలయింపుఁ డాచంద్రతారకముగ.

వ. అని యివ్విధంబున శాసనంబు లిచ్చి బాలనగరంబులం జూచి యిట్లనిరయ్యా! మీర లీగురుభాస్కరాచార్యుల ననుదినంబును బూజించుచు వీరియాజ్ఞానుసరణంబున నడువగలవార లనిచెప్పి యనంతరంబ తలవరులం జూచి మీర లీనగరేశ్వర దేవాలయంబునకుఁ బడమర మిఱ్ఱుపల్లంబులులేని సమస్థలంబున గుండంబు లాయత్తంబులు సేయుం డనిపలికిన వారు భయంబంది మెల్లన చేరి వైశ్యుల పాదంబులు పట్టుకొని దండంబు లిడి యిట్లని విన్నవించిరి. 84

గీ. మీరు పెంపఁ బెరిఁగి మీపాదపద్మంబు, లనుదినంబుఁ గొలిచి యధికమమతఁ
బొదలి యింక మీరు పోవఁగి ముక్తికి నేగ, నిచట నుండ నొల్ల మెట్టు లయిన. 85

వ. అని యనేకవిధంబుల విన్నపంబులు చేసికొని వారలయనుమతి వడసి వెంటఁ జనుటకై వీరకంకణంబులు ధరియించి గుండంబులు త్రవ్వి యలంకరింపం జేసిరి.

సీ. పన్నీరుచిలికినపదనైనజవ్వాది, కలపినమృగనాభికర్దమంబు
కలయంగనలికినఁ గమనీయ మైమించు, గుండంబులో మేటికొమరుమిగులఁ
దత్పార్శ్వసంధులఁ దద్దయు మెరుగా, వివిధమౌక్తికరత్నవితతి దనర
రంగవల్లులఁ దీర్చి శృంగారభంగులఁ, బటుతరస్ఫురణలు పరిఢవిల్ల
తే. గంధసారద్రుమంబులు ఘనత మెఱయ, గుండములనిండఁ బఱపుచు దండిమిగులఁ
జల్లికర్పూర తైలంబు చతురగతులఁ, గప్పి రంతటఁ గర్పూర మొప్ప మిగుల. 87

వ. ఇవ్విధంబున నలంకరించుచు నానాచిత్రవిలాసంబు లలర మహోన్నతంబు లగుతమకంబులు ముప్పిరిగొనఁ జిత్రవస్త్రతోరణ రంభాస్తంభగుగ్గులు దీపనివారంబుల నొప్పంజేసి రాసమయంబున వైశ్యులు తమకులాంగనలం గని యిట్లనిరి. 88

క. వాసవకన్యాసహితము, గా సరభసనృత్తి మీఱి ఘనశృంగారో
ల్లాసిత లై యుండుఁడు సం, త్రాసానలకీలలకును దార్కొనవలయు౯. 89

వ. అని సాధ్వీసముదయంబులకుం జెప్పి తదనంతరం బావైశ్యవరులు వీరవ్రతంబులు ధరియించి పరమోత్సాహంబున నిట్లనిరి. 90

చ. మనమతిధైర్యవంతులము మానకమానకఘోరవీరత౯
జనులు నుతింపఁ బూనితిమి సాహసవైఖరిఁ జెప్పఁ జిత్రమై
కనలెడునగ్నికుండములఁ గ్రిక్కున వచ్చి యనువ్రిజంబులం
దనరి శివార్పణం బనుచుఁ దద్దయుఁ బూనినసాహసక్రియ౯. 91

మ. విని యొబ్బంగిఁ దలంచునో నయగతి న్వీక్షించి యవ్వాసవి
న్ననమారం గడు నూఱడించి తలఁపు ల్నానావచోయుక్తుల౯
దనర న్నారసి నేర్పు పెంపున మహాధైర్యప్రతాపస్థితుల్
ఘనవశాచి తముసంఘటింపవలయుం గైవల్యసంసిద్ధికి౯. 92

వ. అని మఱియు వెఱ్ఱంగ కంటిమిగాక యవ్వాసవిచిత్తంబును నతిసాహసక్రియయును మన మెఱుంగుదుమె కద యిదియు మృదుమధురవాక్యంబుల ననునయింపుమని కుసుమశ్రేష్ఠిగృహంబున కనిచి బాలనగరంబులం జూచి పురంబుల శృంగారంబు సేయింపుం డనిన వారలు తత్క్షణంబ. 93

గీ. పురము వేడ్క నలంకారములు దనర్పఁ, దమచమత్కృతి నత్యాదరమును మెఱయ
సకలవస్తువితాన సుసంగతముగఁ, జేయుచుండిరి విమలసుశ్రీలు చెలఁగ. 94

వ. అంతఁ గుసుమాయుధుండు నిజమందిరంబునకుం జని పుత్త్రి యైనవాసవి నవలోకించి యిట్లని విలపింపం దొడంగె. 95

శా. నీరూపంబును నీసుమంచితనము న్నీనేర్పు నీముద్దులున్
నీరమ్యం బగురాజహంసగతియు న్నీరాజబింబాస్యమున్
న్నీరత్నావళిహారశోభిగళము న్నీమందహాసంబు నిం
కేరీతి న్మఱువంగవచ్చుఁ జెపుమా యేణాక్షియో వాసవీ. 96

సీ. పాండవవంశసంభవుఁ డగువిష్ణువ, ర్ధనుఁ డేల ధాత్రికి దండు వెడలె
విమతులఁ బరిమార్చి విజయంబుఁ గైకొని, లీలతో మనపురి కేల వచ్చె
వచ్చిన మనమేల వరుసతో నతనికిఁ, బొడసూపితిమి పరిస్ఫురణ మెఱయ
మనతోడఁగూడ సమ్మదలీలతో వచ్చె, నీకన్య మున్న తఁ డేల చూచెఁ
తే. జూచి మోహానలీబ్ధల సొబగు మీఱి, యేలకల్యాణ మగఁ గోరి యిచ్చ నుబ్బె
నింతయును విధివశము గా కింతపట్టు, మనలఁ బ్రేరేచుదురితకర్మంబు కతన. 97

చ. సతతము పెక్కుదానములు సద్ద్విజకోటికి నిచ్చి నూన్నత
వ్రతము లొనర్చి ధర్మము లవారణలీల ఘటింపఁ జేసి శా
శ్వతబహుభోగసంపదలఁ జాలఁగఁ గైకొని నిన్నుఁ బుత్త్రిగాఁ
జతురతఁ గంటి నోసరసిజాతవిలోచన వాసవాంగనా. 98

వ. అని పలికి.

క. అప్పుడు శోకభరంబున, ముప్పిరిగొనఁ గుసుమసెట్టి మోహపుఁ బుత్త్రిం
దప్పక చూచి కలంగుచు, నప్పంకజగర్భు దూఱె నకటా యనుచున్. 100

సీ. కన్య నాయుత్తమాంగా మత్కులంబునఁ, బుట్టింపఁ దగునె యంభోజగర్భ
బాలాలలామను భర్తృశూన్యనుగాఁగఁ, గావింపఁ దగునె యోకాలకంఠ
పుత్త్రికారత్నంబు భోగభాగ్యశ్రీలఁ, బాపంగఁ దగునె యోపద్మనాభ
యీపుష్పకోమలి నెట్లు నిర్దయుఁడవై, యాహుతిఁగొనియెద వగ్నిహోత్ర
తే. దేవతతులార రవిసుధాదీప్తులార, యక్షపన్నగఖేచరాధ్యక్షులార
మానివరులార భూనభోమాన్యులార, దయదలంపక యిటు చేయఁదగునె మీకు. 101

వ. అని పెక్కువిధంబుల నక్కమలగర్భముఖ్యులం దూఱి శోకవిహ్వలహృదయుం డగుచు నక్కన్యామణిరూపంబుఁ దనమదిం దలపోయుచు మూర్ఛిల్లి యొక్కింతసేపునకు సేదదేఱి తన కెదురుగా నేతెంచిన యక్కన్యారత్నంబు నెత్తుకొని కూర్చుండి తనతొడలపై నిడికొని తేఱిచూడఁజాలక చూచినయెడ దృష్టితాఁకునో యని కలంగుచుఁ బలుమఱు తల నిమురుచు నెట్టకేలకుఁ గన్యామణి వినని ట్లనియె. 102

శా. తల్లీ వాసవి వాసవాంగన మహాధైర్యప్రతాపాఢ్య సం
ఫుల్లాంభోజవికాసితాస్య నిను నాపూర్వాదిభాగ్యంబునం
దెల్లం బైనమఖంబునన్ సుకృతినై తేజంబునం గాంచితిన్
ముల్లోకంబులఁ గీర్తి నించితి జనుల్మోదంబునం జెందఁగాన్. 103

క. నగరంబునఁ గలవార్తలు, నగరస్వాముల ప్రతిజ్ఞ నానావిధము
త్తెగినన్నృపాలునితలఁపును, నగణితముగ నెఱుఁగుదమ్మ యంభోజముఖీ. 104

క. మన మేమితలఁచుచుండఁగఁ, దనరారఁగ దైవ మేమి తలఁచెనో పిదపన్
మనుజాధిపుఁ డివ్విధమునఁ, గొనకొని యన్యాయకార్యగోచరుఁ డయ్యెన్. 105

ఉ. నిన్నదె వట్టి తెత్తు మని నిర్దయవృత్తి నృపాలసద్భటుల్
పన్నుగ వచ్చినారు కులపావని వాసవి నీమనంబున
న్విన్నఁదనంబు నొందక వివేకముపొందున ధీరచిత్తవై
సన్నుతకీర్తి నొందవలె సమ్మతి నొక్కతలంపుఁ జెప్పెదన్. 106

వ. అనుచు నక్కుసుమవిభుండు దుఃఖార్ణవంబున మునింగి. 107

గీ. చెప్పలేక కలఁగుఁ జెప్ప నుద్యోగించుఁ, జెప్ప నేటికనుచుఁ జెప్పకుండుఁ
జెప్పకున్న బాలచిత్త మెట్లుండునో, చెప్పవలయు ననుచుఁ జెప్పఁదొడఁగె. 108

సీ. విష్ణువర్ధనుఁడు పృథ్వీతలేందుఁ డిల నెల్ల, నని గెల్చి మనవీటి కతఁడు వచ్చి
నిన్ను నిమ్మని పట్టి నిగ్రహింప మహోగ్ర, బహువిధంబుల మమ్ము బాధచేయ
మానంబుఁ బాటించి మనకులస్వాములు, ప్రాణంబు విడిచి యేఁ బ్రతిభ దనర
వంశసత్కీర్తులు వసుధలో నెగడంగ, నగ్నిప్రవేశంబు లర్థిఁ జేసి
తే. ముక్తిఁ బొందఁ దలంచిరి మోదముల్లర, నీసహాయం బపేక్షించి నిత్యపదము
గలుగు నిట్లని కులమువారలు దలంచి, పలుకు మని నన్నుఁ బంచిరి పలుకులెల్ల.

వ. అని కుసుమవిభుం డదరిపడఁ బల్కిన విని యతనిసాధ్వి యైనకుసుమగంధి శోకపరవశ యై మూర్ఛిల్లి కొంతతడవునకు సేదదేఱి తనముద్దుఁగూఁతు నెత్తికొని పురపురం బొక్కుచు గద్గదస్వరంబున నిట్లనియె. 110

ఉ. నోములు సద్వ్రతంబులును నూతనభంగి నొనర్చి భామినీ
స్తోమము మెచ్చ మాసములు తొమ్మిదిమోసియు నిన్నుఁ బుత్రిగా
నేమముతోడఁ గాంచితిని నీరజలోచన మమ్ము డించి నీ
వేమని యగ్ని కాహుతిగ నేగెదు మా కెఱుఁగంగఁ జెప్పుమా. 111

క. నినుఁ గొడుకుపగిదిఁ గంటిని, వనజారికళావతంసువరమున నీవున్
దనయా సౌభాగ్యంబున, జనియించితి నిన్ను సర్వజనులు నుతింపన్. 112

సీ. పైఁడిగిన్నెలలోనఁ బాలు నేయును బోసి, పంచదార యొకింత మించ వేసి
బహువిధంబుల జోలపాడుచుఁ ద్రావింతు, నీముద్దుపలుకుల నేర్పు మెఱసి
విందు నెయ్యముతోడ వీనులకింపుగాఁ, గలనీ చరిత్రలు కలికి మతుల
వీక్షించి హృదయారవిందంబులోపల, నానంద మొందుదు నద్భుతముగ

తే. నెట్లు నిన్నగ్నికీలల నెఱియ ధాత్రి, యందు నొప్పింతు నక్కటా హరివిరించి
ముఖ్యు లేటికిఁ దెలియరో ముగ్ధ నీదు, మృదులభావంబుఁ దలపోసి మదినివగతు.

గీ. పుత్రకామేష్టి చేసి శంభుని గుఱించి, తనయగా గంటి నిన్ను వృద్ధాప్యమునను
అకట నీమేలు చూడలేదయ్యెఁ బిదప, నిట్టిసంతోష మెక్కడ నణఁగెఁజెపుమ.

వ. అని యిట్లు పరమదుఃఖితు లై యున్నతల్లిదండ్రులం జూచి వాసవకన్యకా సహో
దరుం డైనవిరూపాక్షుం డిట్లనియె. 115

సీ. ప్రియము రెట్టింపఁగఁ బెంచితి విన్నాళ్లు, మాత నిన్నెట్లు నే మఱతు నమ్మ
నిఖిల విద్య లెఱుంగ నేర్పినతండ్రివి, కడువేడ్క నిన్నెట్లు విడుతునయ్య
అభివాంఛితంబు లిమ్మనియెడుచెలియలి, నింక నే నెవ్వరి కిత్తునమ్మ
వేడ్కతో ననుగారవించుబంధువులార, వంతతో నెట్లు వేగింతు నయ్య

తే. యనుచుఁ బలుమాఱు వేర్వేఱ నాత్మఁదలఁచి, ఘనతరం బైనదుఃఖాబ్ధిమునిఁగిలేచి
వేయుభంగులఁ దాఁ బలవింపఁ దొడఁగె, నంతకంతకు నావిరూపాక్షుఁ డెలమి.

వ. అనంతరంబు కుసుమాఖ్యుండు కూఁతుం గనుంగొని యనేకవిధంబుల దుఃఖించి
గద్గదకంఠుం డై మఱియు నిట్లనియె. 117

మ. అనలజ్వాలలఁ జొచ్చునప్పుడు మహాహంకార మేపారఁగా
జను లత్యద్భుతభంగిఁ జూడఁ గడఁకన్ సంరంభజృంభాత్ము లై
ఘనభక్తి న్మది శంకరుం దలఁచుచుం గారుణ్యభావమ్మునన్
మనవైశ్యాన్వయ మెల్లఁ బావనముగా మన్నించి రక్షింపుమీ. 118

క. నీవలనను మనవంశము, ధీవినుతం బై ధరిత్రిఁ దేజం బెసఁగం
బావకశిఖలకు భీకర, భావంబులు గాఁగఁ జూచి భయమందకుమీ. 119

వ. అనుచు ననేకవిధంబుల బోధించుచు శోకవివశుం డై యుండె నంతఁ గుసుమగంధి
యు దుఃఖార్ణవమగ్న యై యుండె నయ్యవసరంబునఁ దల్లిదండ్రులను సహోదర
బంధుజనులం జూచి యూఱడించుచు వాసవి యిట్లనియె. 120

శా. ఏలా యజ్ఞులరీతి మూఢమతులై యిబ్భంగి శోకించుచున్
జాలిం బొందకుఁ డింక నన్నుఁ గడఁక న్సంరంభజృంభంబునన్
బాల న్నుగ్రతఁ బట్టి తెం డనునృపున్ వైశ్వానరాలెం భీలమై
కాలోగ్రం బగుశాపఖడ్గమున నేఖండింతుఁ దత్కాంతమున్. 121

ఉ. మీకు విచార మేల బలిమిం జననాథునిభృత్యు లుగ్రులై
చేకొని పట్టవచ్చినఁ బ్రసిద్ధఘనప్రతిభాగ్నివీక్ష ల
స్తోకగతిం దనర్ప భయదుస్సహశాపమహావిజృంభణ
శ్లోకము లెల్ల మెచ్చ భటలోకము నుగ్రత భస్మ. మేర్చెదన్. 122

చ. జ్వలదనలోగ్రకుండమునఁ జయ్యనఁ జొచ్చి యసువ్రజంబుల
న్వెలయ శివార్పణం బనుచు విశ్రుతభక్తి నొనర్చి శంభునిం
గొలిచి వణిక్కులంబుఁ దగఁ గుంభినియం దతిపావనంబుగాఁ
నలరఁగ మీకుఁ బుణ్యగతు లచ్చుగ నిచ్చిన మెచ్చరాదొకో. 123

చ. పొగపున కేమికారణము వైశ్య లనాథ లటంచుఁ గ్రొవ్వునం
బగఁగొని భూతలాధిపుఁడు పాపము సేసిన నెవ్వరడ్డ మీ
జగతిని జావులేనిమనుజవ్రజముం గలదే వణిక్కులం
బగణితకీర్తి నొంద మృతు లచ్చుగ నిచ్చెద దుఃఖ మేటికిన్. 124

క. ఏమియు నెఱుఁగని మూఢత, నే మతిసంసారమ్ముఖ మేలా త్రవ్వన్
భూమిని మును జనువారలు, నేమంబున జగతి నుండ నేరరె చెపుఁడా. 125

గీ. తేజ మొనరించి సుజ్ఞానదీపలక్ష్మి, చేత నజ్ఞానతిమిరంబు చెండి వైచి
శ్రీమహాదేవుఁ గైలాసశిఖరివాసు, నెలమి మెప్పించి కైకొందు నిష్టసిద్ధి. 126

చ. నలపురుకుత్స చంద్రసుతనందన, రంతిగయాంబరీషరా
ములు శశిబిందుపంక్తిరథముఖ్యధరాతలనాథు లోలి దో
ర్బలయుతు లై మహీతలము పాలన చేసిరి గాక కాలముం
గెలువఁగ శక్తు లైరె మది ఖేదము నొందకు తండ్రి యెంతయున్. 127

వ. అనుచు ననేకవిధంబుల నావాసవకన్యాలలామంబు పూర్వకథావిశేషంబుల జ్ఞాన
వైరాగ్యంబు లుపదేశించుచుండె నంత నబ్బాలనగరంబులు పురంబు సముద్భట
చటులవీరాలాపంబును నానాదేవతామందిరద్వారపంచమహావాద్యవాదఘుమ
ఘుమాయరంబును వివిధమణిగణప్రయుక్తకనకధ్వజముక్తాఫలచ్ఛత్రచామర దివ్యాం

బరవితానవిరాజితంబును బుణ్యపణ్యావీథికాంగణకస్తూరికాజలసంప్రోక్షిత మణిరంగ
వల్లికావేల్లితంబును మధురసుధాధౌతశాతకుంభప్రభాధగద్ధగితభూనభఃకకుబంతం
బును సదాశివధ్యాననిష్ఠాగరిష్ఠవీరమాహేశ్వరసంకులంబును నై కైలాసనగంబునుం
బోలె మెఱుంగులం బొదలి కీర్తితైశ్వర్యం బయ్యె నయ్యవసరంబున. 128

క. లలనలు వాసవకన్యా, నిలయమునకు నేగుదెంచి నియమవ్రతనై
చెలఁగుచుఁ బరమానందం, బులు మెఱయఁగ వెలయ సద్విభూత్యనురక్తిన్. 129

సీ. మగువలు పన్నీట మజ్జనంబులు దీర్చి, కమనీయచిత్రాంశుకములు గట్టి
కస్తూరిజవ్వాదికలపముల్ మైఁ బూసి, ఫాలస్థలంబున బాగు మెఱయఁ
దిలకంబు లొగిఁ దీర్చి దివ్యభూషణములు, కడు నొప్పమీఱ నంగమునఁ దాల్చి
చెంగల్వరేకులఁ జేమంతిపూవులు, జడలందుఁ గొప్పుల సంతరించి

తే. తమ్ములమ్ములు సేయుచు దర్పణములు, మంచిఫలములు పాణిపద్మముల మెఱయ
నుడిసి బహువిధగంధము లొసఁగుచుట్ట, వాసవాంగనయింటికి వచ్చి రపుడు. 130

వ. ఇట్లు వచ్చిన. 131

క. కుసుమాంబ సంభ్రమంబునఁ గుసుమసుగంధులను జూచి కోరికఁ బలికెం
బొసఁగఁగ వాసవకన్యను, రసికతఁ గైసేసి రెండు రాజితలీలన్. 132

క. అని చెప్పిన నౌఁగాకని, యనురాగముతోడ నప్పు డంగన లెల్ల
న్వినయమునఁ గన్యకామణి, నెనయఁగఁ గైసేయఁ బూనిరింపులు వెలయన్. 133

క. సంపంగినూనె శిరమున, సొంపునఁ గలయంగ నంటి జొబ్బిల మేనం
బెంపున మైమర్దనగా, వింపుచు నలుగొప్పఁ బెట్టి వేడుకతోడన్. 134

సీ. కస్తూరియును బచ్చకర్పూరమును గోవ, జవ్వాదియును మంచిచందనంబుఁ
బన్నీటఁ బదనిచ్చి పంకంబుగాఁ జేసి, యందుల నటకవి నమరఁబెట్టి
గంగాజలంబులఁ గలయ మజ్జనమార్చి, పంచవర్ణాన్నంబు బడిసి వైచి
దివ్యాంబరంబుల దేహంబు తడి యొత్తి, కుఱులు నున్నఁగ దువ్వి కొప్పు బెట్టి

తే. ధాళధళమగుబహుపుష్పదామకములు, నెఱయఁ గబరీభరంబున నిండఁ దుఱిమి
నొసల మృగమదతిలకంబు పొసఁగఁ బెట్టి, చెంపుమణిదర్పణంబును జేతి కిచ్చి.

క. పాటీరగంధి కన్నులఁ, గాటుక నేరుపునఁ బెట్టి కనకమణిశ్రీ
తాటంకంబులు చెవులఁ బ, టాటోపంబుగ ధరించి రంచితలీలన్. 136

గీ. చెలఁగి కట్టాణిముత్యాలచేరుచుక్క, విశ్రుతం బైనసీమంతవీథియందు
నించి కోమలదివ్యమాణిక్య మైన, ముక్కఱ యపుడు నాసాగ్రమున నమర్చి. 137

సీ. పచ్చలకడియాలఁ బాణిపద్మంబులఁ, గీలించి రత్నసంకీర్ణ మైన
బవిరెలు మృదుకర్ణభాగంబులను బెట్టి, తారహారముల నూతనము లైన

పదకముల్ గళమున భాసురంబుగ వైచి, భుజయుగంబున బాహుపురుల నుంచి
కటితటంబున రత్నకాంచికాదామంబుఁ, జెలువొప్ప నమరించి చిత్రలీల

తే. వంకెలును వీరమద్దియ లంద మైన, మెట్టెలను బెట్టి పిల్లాండ్లు మెఱయఁ బూన్చి
మేనఁ గస్తూరి గంధంబు మిగుల నలఁది, వాసవాంగన నప్డు గైసేసి రెలమి. 138

వ. మఱియు ననేకభూషణంబులు తొడిగిన నావాసవకన్యక చంద్రరేఖయుం బోలెఁ
దేజరిల్లె నయ్యవసరంబున బాలనగరంబులు వసంతంబులు చేయించి యనంతరంబ
కుసుమాంగనయు వాసవకన్యయు నెలవొసంగ వైశ్యకాంతలు నిజమందిరంబుల
కరిగి. 139

గీ. దివ్యబహుగంధగంధితదీప్య మైన, చందనంబులు మేనులఁ జాల నలఁది
మల్లికాదిప్రసూనంబు లమితభంగి, నడర ధమ్మిల్లములయందు ముడిచి రంత. 140

వ. మఱియు ననేకవిధంబు లైన యంబరంబులం గట్టి దివ్యభూషణంబుల ధరియించి
బాలనగరంబులఁ బిలిపించి వారల నాదరించి వసంతంబులాడుట కై యుద్యోగిం
చుటయు వారలు పసిండి కొప్పెరల నిండఁ బన్నీరు నానావిధంబుల నించి వెం
డితొట్లలఁ గర్పూరతైలంబులును జాఁదు మొదలైనవస్తువులును బట్టించి మఱియును
వసంతోచిత నానావిధద్రవ్యంబు లనేకంబులుగాఁ గూర్చి చిమ్మనగ్రోవులు మొద
లైన యనేకచిత్రంబులు గూర్చి వసంతంబులకు రండని బాలనగరంబులు పిలిపించి
రాసమయంబున. 141

శా. సాక్షాదాదిమలక్ష్మివోలె సుషమాసౌభాగ్యభాగ్యోదయం
బీక్షోణిం బ్రభవించె నొక్కొ శుభమత్తేభంబుఁ దానెక్కిన
న్వీక్షింప న్సతులెల్ల భవ్యతురగాన్వీతోత్తమాందోళ లై
యక్షీణప్రభ లుల్లసిల్లఁగ మహాహంకార లై నచ్చినన్. 142

మ. కదలె న్వాసవకన్యకామణి మహోగ్రవ్యగ్రజృంభాస్య యై
సుదతీసంఘము గొల్వ మాగధజనస్తోత్రంబు లేపారఁ గా
విదితచ్ఛత్రపతాకచామరఘటావిభ్రాజమానస్ఫుర
న్మదధారాభినవానుమోద నటనామందామితానంద మై. 143

వ. అప్పుడు. 144

సీ. ధర్మకుంభంబులఁ బట్టినపన్నీరు, జిమ్మనఁగ్రోవులఁ జిమ్ము వారు
ఘనచిత్రవేదికాకమనీయకర్పూర,నీరములు వెదచల్ల చెలఁగువారు
మణిఘటసంపూర్ణమంజులమృగనాభి,పంకంబు లొగి వేసి పరఁగువారు
బహుయంత్రదీర్ఘికాపరిపూర్ణ చందన,జలకేళి యందంద సలుపువారుఁ

తే. గుంకుమప్రసూనాగరుఘుసృణసురభి, వస్తునిచయంబుఁ దగఁ జల్లువారు నగుచు
నవ్యకాంతావణిగ్భాలనగరవరులు, గొలువ నేతెంచె వీథులఁ గువలయాక్షి. 146

సీ. అలరఁగఁ బంచమహాశబ్దములు మ్రోయ, వివిధభంగులరాజవీథి నేగి
రాజిల్లు నగరేశ్వరస్వామిఁ బూజించి, తాత్పర్యమున జనార్దను భజించి
వేడుకతోఁ జని వింధ్యవాసిని గొల్చి, కడుభక్తితోఁ గోనకమల కెఱఁగి
కొదవ లేకుండంగఁ గొఱఁతనోములు నోఁచు, ధారిణీసురలకు ధనము లొసఁగి
తే. యిష్టబంధుజనంబుల కీప్సితార్థ, సంచయము లిచ్చి యర్థులఁ జాలఁ దనిపి
తమ్ము నెప్పుడు దయతోడఁ దలఁపుఁ డనుచు, బాలనగరాల దీవించి ప్రబలఁగోరి.

శా. ఆకన్యామణిఁ జూచి వైశ్యవరు లత్యాశ్చర్యముం బొందుచు
న్లోకశ్లోకశుభోక్తినిత్యకరుణాలోలాత్ములై యుబ్బుచున్
శ్రీకీర్తిస్థితిగా నెదుర్కొని బహుశ్రీవాహనారూఢులై
భూకంపంబుగ వీథుల న్మెఱయుచుం బుష్పాంజలుల్ జల్లుచున్. 147

చ. తరుణులుఁ బ్రాణవల్లభులుఁ దక్కినచూపఱు నుల్లసిల్లుచు
న్వరుస వసంతము ల్సలిపి వాసవకన్య సఖీజనంబులు
న్సరసవచోవిలాసముల సంభ్రమ మొప్ప ననుగ్రహించుసొం
పరుదుగ వింధ్యవాసినిగృహంబున కేగె నుదారమూర్తియై. 148

సీ. అమ్మహాశక్తికి ననురక్తితో మ్రొక్కి, విధిపురస్సరముగా వినుతమహిమఁ
గొఱఁతనోములు నోఁచి కోమరొంద సఖులకుఁ, దద్వ్రతశుభపదార్థంబు లొసఁగి
యిల బాలనగరాలఁ బలుమాఱు దీవించి, చిరవృద్ధి నొంద నాశీర్వదించి
ప్రాణవయస్యలఁ బలుమాఱు వేర్వేఱఁ, బిలిచి కౌఁగిటఁ జేర్చి ప్రియము చెప్పి
తే. తొరఁగుబాష్పాంబుధారలఁ దుడిచి మిగుల, నూఱడించుచు నేర్పుల నొకరి కొకరి
నప్పగించుచు నియతితో నాదరించి, వెలయ దీవించి మన్నించి వేడ్కలలర. 149

సీ. శ్రీజనార్దనమహాశ్రీనగరేశుల, నతిభక్తిఁ బూజింపుఁ డనుదినంబు
భాస్కరపండితప్రముఖపురోహిత, విభులఁ భావింపుఁడు వేడ్కతోడ
నారూఢిఁ గులధర్మమైన మేనత్తికంబుఁ, దప్పక సేయుఁడు దుదారవృత్తి
ధీరతతోడ మదీయసంప్రీతిగా, నుత్సవంబులు సేయుఁ డొప్పు మిగులఁ
తే. బుడమి దుర్జనసంగతి విడువవలయు, నిజకులాచారవర్తన నెఱపవలయు
ననుచు వాసవకన్యక యానతిచ్చి, చెలఁగి వైశ్యుల నెల్ల నాశీర్వదించె. 150

లయగ్రాహి. ఇందిరయుఁ బోలె మకరందజలభరిత మగు
కుందకురువిందములసందడిలకుండం
బొందుపడ వెంద్రుకల నందముగఁ దుఱిమి జయ
మంది విభవం బెసఁగ దుందుభులు మ్రోయన్

సందడిగ వాసవియు మందగతిఁ గదలెఁ జెలు
లందఱు భజింపఁ బెనుపొంద శుభలీల
న్వందిజనము ల్పొగడ సుందరులు చెలఁగ సుర
బృందములు చేరి దివి నొంది కడుఁ జూడన్. 151

వ. అప్పుడు నానావిచిత్రచీనిచీనాంబరంబులు శుద్ధసువర్ణద్రవ్యంబులు నిష్కంబులుఁ బరిమళవస్తువిశేషంబులు వజ్రవైడూర్యగోమేధికాదినవరత్నంబులుఁ జేతులకొలఁది వెదచల్లుచు సురభిద్రవ్యంబుల వసంతంబు లాడుచు వింధ్యవాసినినిలయంబు చేరి యమ్మహాశక్తికి షోడశోపచారంబులఁ బూజ లొనరించి కదలి మూలస్థానమల్లికార్జున శ్రీనగరేశ్వర శ్రీజనార్దనకోనకమలాదుర్గాదిపౌరదేవతానికాయంబుల బహువిధోత్సవంబుల బహువిధద్రవ్యంబుల నొసంగి వేదవేదాంతవేత్తలైనవిప్రులకు విధ్యుక్తదానంబు లిచ్చి పెద్దలు కవిగాయకులు దీవింపఁ గులవృద్ధులైనవైశ్యసంఘంబులు గొలువఁ బెనుగొండపురంబునం గలుగునా బాలగోపాలంబుఁ జూడ నేతేర బాలనగరంబు లుప్పొంగుచు మహోత్సాహంబున నెచ్చరించునట్టిసమయంబున నవ్వాసవకన్యామణి మొదలైనవైశ్యసంఘంబులు భద్రదంతావళంబుల నెక్కి వందిమాగధులు కైవారంబు సేయ వికసితవదనులై కదలి శ్రీనగరేశ్వరనిలయంబునకుఁ బశ్చిమభాగంబున భద్రవేదికాస్థలంబున నవ్వాసవి నిల్చి సింహపీఠంబున వీరాసనాసీనయైననిజదివ్యదేహంబునఁ బ్రకాశమానం బగునట్లుగాఁ గన్యాకుమారీశక్తి దంష్ట్రాకరాళాట్టహాసంబులతో ననేకాయుధంబులు ధరియించి యవ్వాసవిహృదయకమలంబుఁ బ్రవేశించినఁ దత్క్షణంబ దుర్నిరీక్షం బగుఫాలాక్షునిలలాటాగ్ని నిజరూపంబు ధరియించి ప్రబలభయంకరాకారంబుఁ జూపినట్లు విష్ణువర్ధనభూపాలునిమృత్యుదేవత కనిపించినరీతిని మఱియు శుంభనిశుంభచండముండరక్తబీజమధుకైటభులమీఁద భద్రకాళి కనిపించినచందంబున రాక్షసులమీఁద రఘురాముండు చూచుచుండ సీతామహాదేవి కవిసినవిధంబున నుగ్రవ్యాధులమీఁదఁ గృష్ణుండు చూడ సత్యభామ రణంబునకుం గడఁగినట్లు విష్ణువర్ధనమహారాజేంద్రుమీఁద నమ్మహావాసవాంగన దివ్యదేహంబున ననేకాయుధహస్తులై శివదూత లుద్భవింపం జూచి వారందఱు భయకంపితులై యుండి రట్టిసమయంబున వాసవి నలుదిక్కులు విమర్శించినమాత్రంబున వీరరసం బుప్పతిల్లఁ గనుదమ్ము లరుణకమలంబులై కనుపట్టె నట్టిసమయంబున వాసవి యిట్లనియె. 152

శా. కోపాటోపమహోగ్రమూర్తి యగుచున్ ఘోరాగ్ని వీక్షించుచుం
బాపాత్ముం డగువిష్ణువర్ధనమహీపాలుండు దుర్మార్గుఁడై
యీపుణ్యాత్ముల కిట్లు చేసె నకటా యెబ్భంగి ఖండింతు నా
కోపుండుం డగువానిమూర్ధము మహాకాలాగ్నిహోమంబునన్. 153

వ. అని వితర్కించి రఘురామబాణసమానం బైనవాక్యంబున నిట్లనియె. 154

ఉ. ఎప్పుడుఁ గన్యయు న్సతులు నివణిగన్వయసత్యసంధులు
న్నిప్పగునగ్నిజాలముఁ బ్రవేశముసేయుట విన్నమాత్రనే
తప్పక రాజుమస్తకము ధాత్రితలంబునఁ బెక్కువ్రయ్యలై
చెప్ప విచిత్ర మై పడుట సిద్ధ మటంచు శపించె నుగ్రతన్. 155

వ. మఱియుఁ దదనంతరంబునఁ గులవృద్ధులైనవైశ్యులను భాస్కరాచార్యులను వేర్వేఱఁ బిలిచి పొలనగరంబులకు భాస్కరాచార్యుల నప్పగించి వారల విలోకించి ప్రతిజ్ఞ మీఱ ని ట్లనియె.

సీ. మదగజాకృతితోడ మట్టిమల్లాడుదుఁ, బెనుగాలి యై వీచుఁ బెఱికి పోవ
బ్రహ్మరాక్షసి నయి బాధింతు వాకిట, విడువక శూలి యై పడియఁ జూతుఁ
గాళికాదేవి యై ఖండించి చంపుదుఁ, గంగ యై మ్రింగుదుఁ గసిమసంగి
గరుడి యై మీఁది కెగరినను బోరిగొందుఁ, గ్రుంకిన మొసలి యై కదియఁజూతు
సింహంబుచంద మై చెండుదు నఖములఁ, బులిరీతిఁ దమిరేఁచి పొలియఁజూతు
వెలిగాఁడిపాము యై విడువకుండుదు నింటఁ, గంపు యై పెరుఁగుదు గట్టిగాను
మృత్యురూపంబున మితి లేక చంపుదు, జముఁడ యై ప్రాణుల సంహరింతు
తే. నన్ను వట్టింటఁ బూజింపకున్నవారి, భాస్కరాచార్యవర్యులఁ బ్రతిదినంబుఁ
గొలువకున్నట్టినీచులకుల మణంతు, ననుచుఁ బోకలకుండఁ జట్టనుచు తాతఁ
బగులవ్రేయుచు మిగుల నార్భటముతోడ, నగ్నిఁజూచుచు మఱియు నిట్లనుచుఁబలికె.

సీ. మొదలిరాజులనెల్ల మ్రుయ్యేడుమాఱులు, తెగఁజూచు రేణుకాదేవిరీతిఁ
బ్రతిభటపర్వతపక్షంబు లగలించు, తగునింద్రు శతకోటిధారఁ బోలి
తఱిలేని జీవులఁ దరియంగ నాలుక, కసివోవఁ జినుభద్రకాళిరీతిఁ
బటుతరబ్రహ్మాండభాండంబు లవియంగ, మోఁదెడుశితికంఠుమూర్తిపగిది
తే. మనుజపతిచేత జాజ్వల్యమాన మగుచు, నోదవు నాక్రోధవహ్ని కాహుతిగఁ జేతుఁ
గులమువైశ్యులు నను భక్తిఁ గొలువకున్న, భాస్కరాచార్యశిక్షచేఁ బ్రబలకున్న.

సీ. అఱచేతిమాణిక్య మై కోర్కు లీడేర్తు, సిద్ధాంజనంబ యై శిరు లొసర్తు
మ్రానఁ గట్టినకామధేను వై ఫలియింతు, బెన్నిధానంబ యై ప్రియము సేతుఁ
గొంగుపసిండి యై చెంగలింపఁగఁ జేతుఁ, బెరటికల్పకమ యై కరుణ మనుతు
నికటహేమాద్రి యై నిలిచియక్కఱఁ దీర్తుఁ, బహుపుత్రపౌత్రులఁ బ్రబలఁజూతు
తే. సంతతంబును భాస్కరాచార్యులకును, వందనోదారవినయసద్వర్తనలను
హితమొనర్చినవైశ్యుల కెల్ల ననుచుఁ, గరుణ దీవించి వాసవకన్య మఱియు. 159

సీ. చండతరోద్దండదండధరోదగ్ర, మూర్తి యై మాలుతు మొదలు ముట్టఁ
బ్రళయకాలకరాళ పటుపావకోజ్జ్వల, జ్వాల యై కూలుతు వేలఁ గూల
గర్వదుర్వారోగ్రదర్వీకరస్వామి, యాకృతిఁ గఱతును నఱఁగిపోవ
జంభదానవమహాస్తంభకర్కశలస, ద్దంభోళి యై త్రుంతుఁ దల లనంగ
తే. భాస్కరాచార్యవర్యులఁ బ్రతిదినంబు, నుచితపూజల నలరింపకున్నవారి
ననుచు వైశ్యుల నియమించె నాగ్రహమున, గనుఁగొనినవారిమనములు కలఁకవార.

క. మండలమున మనభాస్కర, పండితులం గొలువనట్టిపాపాత్ము లొగిం
జండాంశుఁడు గలకాలము, నుండుదు రతిఘోరనరకయోజితు లగుచున్. 161

క. రాముని బాణము రక్ష, స్తోమంబులఁ దప్పఁ జూచి త్రుంచినరీతిన్
భీమం బై నాశాపము, తామసు లగువైశ్యవరులఁ దాఁకెడు ననుచున్. 162

ఉ. ఇమ్మహిలో వణిక్కుల బహిష్కృతి వేచెడికమ్మవారినిం
ద్రిమరులై యధర్మగతిఁ దేఱిన తూరుపునాటిగోతలు
న్నెమ్మి మదీయశాపపటు నిష్ఠురపావకదగ్ధదేహు లై
యిమ్ముగ భ్రష్టులౌచు జగ మెన్నఁగ నుందు రధర్మవృత్తులన్. 163

క. దరువలు గోవలు ధరలోఁ, గరముగ నిర్మూల మగుచుఁ గడుదుష్టగతిం
దిరుగుచుఁ జెడుదురు గాకని, గురుతరముగ శాపమిచ్చెఁ గుంభిని యద్రువన్.

చ. కులమును బాయుకమ్మదొరగోవలఁ దూరుపునాటిదుష్టులం
గలసి భుజించిరేని తమకంబున విద్యములందిరేనియుం
బలువిడి గోవధంబులను బ్రాహ్మణహత్యయు మద్యసేవయుం
జెలఁగుచు మాంసభక్షణముఁ జేసినపాపము చెందువారికిన్. 165

గీ. మనకులాచారదూరు లై మండలమునఁ, బాఱిపోయినయార్నూటపదియురెండు
గోత్రములవారు వంశసంఘుష్టు లగుచు, నుర్వి నొక్కఁడు వర్ధిల్లకుండవలయు. 166

వ. అనుచు నవ్వాసవకన్యారత్నం బాత్మజనంబుల బంధువర్గంబుల నాజ్ఞాపించి శ్రీనగరేశ్వరభాస్కరాచార్య పండితాజ్ఞాప్రతిపాలనంబు సేయుం డని పొలనగరంబులకుం దెలిపి వారల నాగురువున కొప్పగించి దేవబ్రాహ్మణశ్రీపాదపద్మారాధకు లై పుత్రమిత్రకళత్రపౌత్రులతో వర్ధిల్లుదురు గాక యని దీవించి మఱియును. 167

చ. క్రమకవుటంబు హస్తమునఁ గ్రక్కునఁ బట్టి మహోగ్రమూర్తి యై
సమదగతిన్ శిలాస్థలి నశంకత వ్రక్కలు గాఁగఁ జేసి సం
భ్రమము చెలంగ ధీరగతిఁ బావకచంద్రపయోజమిత్రులుం
గ్రమమున నిత్యసాక్షు లని కన్నియ పల్కెను శాపవాక్యముల్. 168

ఉ. వేదపురాణయుక్తమయి విశ్రుతమైనవణిక్పురాణసం
వాదము విప్రవర్గము లవశ్యముఁ జెప్పఁగ వింట మేలు మ
ర్యాద లెఱుంగలేక కుటిలాత్ములు గర్వమదాంధయుక్తి శూ
ద్రాదుల చెంత విన్నఁ గులహాని యగు న్వసుధాస్థలంబునన్. 169

గీ. విష్ణువర్ధనరాజుతో విగ్రహించి, చెలఁగి యగ్నిప్రవేశంబు చేసినట్టి
నూటయెనుబండ్రచరితంబు నూత్నభంగి, విన్నవారికి వంశాభివృద్ధి యగును. 170

వ. అని పలికి బ్రహ్మదేవు నుద్దేశించి యిట్లనియె. 171

క. మాకులమునందుఁ జక్కని, యీకన్నియపుట్టుకతన నిటు గావలసెన్
లోకేశ యింతనుండియుఁ, జేకొని యిటువంటిసతుల సృజియింపకుమీ. 172

క. ఘనమగుమత్కులమునఁ జ, క్కనికన్నియ వలదు గుణము గలకాంతలు గా
జనియింపఁజేయు మీశ్వర, యని ప్రార్థనచేసె వాసవాంగన కడఁకన్. 173

వ. అని పలికి యాసింహాపీఠంబు నుండి దిగ్గనలేచి యచ్చోటుగదలి సాంద్రతరంబైన మృగేంద్రనాదంబులు చెలంగ వికటాట్టహాసంబు చేసి ప్రస్ఫురితభుజాస్ఫాలనంబు చేసి సారెసారెకు విచ్చలవిడిగా మత్సరంబులు పిచ్చలింప నవ్వాసవాంగన వీరరసం బుప్పతిల్ల హుంకరించి వికవికనవ్వి కేకలువేసి పుట్టింటికిఁ బోయిన తెఱంగునఁ గదలి యతిరయంబునఁ జని బహువిధాలంకారంబులైన తమగమకంబుల నెక్కి యార్చి వీరవ్రతులైనసపత్నీకు లగువైశ్యవరులును జండబలప్రచండబలులును దమతమగమకంబు లెక్కి వీరవ్రతులై సాహసోల్లాసవీరావేశంబులఁ బ్రకాశితసంరంభవిజృంభమాణు లగుచున్నసమయంబున. 174

మ. కులభూభృన్నిచయంబు పెల్లగిలె దిక్కుంభీంద్రము ల్బెగ్గిలెం
గలఁగె న్సప్తసముద్రము ల్బెదరె నక్షత్రేశుఁడున్ భీతిచే
నిలపైఁ జుక్కలు రాలెఁ బక్షినివహం బేపార మ్రోసె న్వడిం
గలయం ధాత్రి వడంకె దేవగణము ల్గంపించె నయ్యుగ్రతన్. 175

వ. అంత విఘ్నేశ్వరనందినాథనందిమహాకాళీవీరభద్రవిజయరుద్రఘంటాకర్ణదారుకర్ణప్రముఖప్రమథగణంబులును బరమభాగవతులును సేవింప లక్ష్మీసమేతుండై శ్రీమన్నారాయణుండును నవబ్రహ్మాదిక్పాలరుద్రాదిత్య నవగ్రహవసుమునిగణంబులును ద్రయస్త్రింశత్కోటిదేవతలును యక్షరక్షఃపక్షిగరుడగంధర్వకిన్నరకింపురుషసిద్ధవిద్యాధరసాధ్యాది సమస్తఖేచరులును నుతింప బ్రహ్మయును రంభోర్వశీమేనకాతిలోత్తమాదిదివ్యసురకామినీనికాయంబులు విమానంబుల నుండి నాట్యంబులు సలుప నారదతుంబురులు వీణెలు ధరియించి గుండక్రియ రామక్రియ మొదలైన యిరువదినాలుగురాగభేదంబుల గానంబులు సేయఁ బార్వతీసమేతుండును నందివా

హనారూఢుండును నాగపాశాంకుశడమరుఖడ్గవరదాభయకురంగాదిలాంఛనంబులు ధరియించి వచ్చి భక్తవత్సలుండును త్రినేత్రుండును జగదాధారుండును సమస్తదేవర్షి బ్రహ్మర్షి రాజర్షిగణసేవితుండును ననేకకోటిసూర్యజ్వాలాజ్వాలత్ప్రభాభరిత దిగంతరవ్యోమభూభాగుండును నై సదాశివుండు గగనమార్గంబున నిలిచి ప్రకాశించుచుండె నయ్యవసరంబున. 176

క. ద్వితయోత్తరశతసంజ్ఞిత, వితతమహాకుండచండవిభ్రమరేఖా
తతబహుళదహనదహన, స్థితకహకహారవము లెసఁగ మింటం బొలిచెన్.

లయగ్రాహి. మండెఁ బెనుమిణుఁగురులు ఖండములఁ దుండముల
నొండొరులఁ జెలఁగి శశిమండలము ద్రుక్కన్
బాండుసుతదగ్ధపటుకాండపవనోగ్రశిఖి
మండలమహానియతకుండకనకోద్య
త్కుండ దివిషజ్జ్వలన మండితసమగ్రభయ,
దాండజకఠోరజలజాండరుచిదివ్య
చ్చండిమఘనానలమునిండిదశదిక్కులనఖండ
గతిఁ బొంగివడి మెండుకొనియుండెన్.

క. ఆకాలప్రళయోజ్జ్వల భీకరకఠినాగ్నిఁ జూచి బెదరక కడఁకన్
జేకొని ధీరత తమగం, బాకంపింపంగ వాసవాంగన యంతన్. 179

వ. అనేకవిధంబు లగునిజకుండంబులమీఁద వీరపత్నిసహితుల నిజవైశ్యకులంబులవారి నెల్ల నవలోకించి చండబలప్రచండులు మనతోడ గుండంబులఁ బ్రవేశించిరి, మఱియు వారలసంతతిజనంబుల నెల్లకాలంబును మీరలు పర్తవచేసి రక్షింపుఁడని యానతిచ్చి యనంతరంబ. 180

చ. ఫెడఫెడనార్చి కుండములఁ జేర్చినమంటలు మింట నంటఁగా
వడిఁ దగ హేమపుష్పమణివర్షము లద్భుతభంగిఁ జాలుగాఁ
గడువడి దివ్యతూర్యములు గ్రక్కున మ్రోయ మహానలంబులోఁ
దడయక ధీరలై యుఱికెఁ దత్పరభంగి సురల్ నుతింపఁగన్. 181

శా. హాహాకారము లుల్లసిల్లఁగ మహాహంకారనిశ్శంకులై
బాహాటోపత నూటయిర్వురు వడిన్ భార్యాసమాయుక్తులై
స్వాహా యంచు నమశ్శివాయ యనుచు న్వాతాగ్నిలోఁ ద్రెళ్లిన
న్నోహో ధ్వానము లుల్లసిల్లె దివిషద్వ్యూహంబు లుప్పొంగఁగాన్. 182

వ. ఆసమయంబున. 188

చ. అనలము చల్లనై జలములాశతకుండముల న్సమగ్రమై
ఘనకమలాకరాకృతులు గైకొని యుండినఁ జూచి వైశ్యులు

స్వనితలుఁ జిత్రభంగిఁ దడివస్త్రము లొయ్యనఁ గట్టుకొంచుఁ జ
య్యన జలకేళి సల్పిరి మహావరసంభ్రమ లీల లుబ్బఁగాన్. 184

వ. ఇవ్విధంబున నగ్నికుండంబులన్నియు నతిశీతలకమలాకరంబులై వడి చెలువు మిగిలి యున్నతటి నమ్మహాజలంబులమీఁద సమీరజనితతరంగంబు లొయ్యనొయ్యనఁ బట్టి యీఁదువారై సమస్తజనంబులు వెఱఁగందిచూడ నవ్వైశ్యులు పత్నీసమేతులై గుండంబులు వెలువడి వచ్చి వైశ్వానరునకుఁ బెక్కువందనంబులు చేసి యిట్లని వినుతించిరి. 185

దైవారగద్యము. జయజయహవ్యవాహన జగత్త్రియసంసేవ్యమానచరణసరసీరుహత్రితయశోభిత సప్తహస్త చతుశ్శృంగ సంగతప్రభావిజృంభణమస్తకద్వయవిరాజమాన నమో వైశ్వానరతుభ్యం నమో దేవదేవ నమస్తే నమస్తే నమః. 186

వ. అని యనేకవిధంబుల నుతియించుచుఁ బునఃపునః ప్రణామంబులు సేయుచుఁ గరకమలంబులు మొగిచి యార్చిపేర్చిన నయ్యగ్నిదేవుం డశరీరవాణిగ నిట్లనియె. 187

ఉ. మీ రతిపుణ్యవారిధులు మిమ్ము నకారణ మేహరింపఁగా
సేరక యున్నవాఁడ రజనీకరశేఖరభక్తియుక్తులై
చేరి శివాపవర్గసుఖసిద్ధి రహించితిరేని నానిజా
కారముఁ జూడుఁ డంచు లయకాలదవాకృతి నిండి మండినన్. 188

వ. సంతసిల్లి వైశ్యు లవ్వైశ్వానరుం గనుంగొని యిట్లనిరి. 189

క. భువనంబుల నీ తేజము, నవిరళమహిమం జనించు ననవరతంబున్
దివిజమునిలోకపూజిత, పవమానసఖుండ మమ్ముఁ బాలింపు దయన్. 190

వ. అని నుతించి యుప్పొంగుచు. 191

చ. తడిసినచీర లూడ్చి నెఱిదారనిచీరలు గట్టి పుష్పము
ల్ముడిచి నవాంగరాగరసముఖ్యసుగంధశరీరులై కడు
న్వడిఁ దమగంబు లెక్కి తెగి వాసవకన్యయు నూటయిర్వురుం
దడయక తత్సతీమణులుఁ దత్పరమానసులై మహోగ్రతన్. 192

క. శివశివశివయని పలుకుచు, బ్రవిమలసద్భక్తి నిలిచి పావకతతిలోఁ
గువలయము వణఁక నుఱికిరి, దివిజులు వెఱఁగంది పొగడ దిక్కులు సెదరన్. 193

వ. తత్సమయంబున. 194

మ. కురిసెన్ దైవతపుష్పవర్షము మహాఘోషంబుతో మ్రోసె నం
బరవీథి న్సురదుందుభిధ్వను లొగిన్ భర్గుండు కన్యామణి
న్వరవైశ్యాన్వయనాథుల న్సులలనా వైశ్యేంద్రసద్భృత్యుల
న్వరుసం దోడ్కొని తద్విమానవిసరాశాసాధ్యులం జేయఁగన్. 195

శా. కైలాసంబున కేగి వైశ్యజనముల్ కైవల్యపాదంబునన్
ఫాలాక్షుం దగఁ గొల్చి నిల్చిరి సుఖభ్రాజిష్ణులై లీలతో
శ్రీ లింపారఁగ వాసవాంగన జయశ్రీరుద్రశక్తీశ్వరీ
స్త్రీలాలాలితభంగిఁ గూడి వెలసె న్నిత్యప్రభావోన్నతిన్. 196

వ. అట్లవ్వాసవియు వైశ్యజనంబులు గుండంబులం బ్రవేశించినయనంతరంబ విష్ణువర్ధనుండు వివాహకౌతూహలస్వాంతుండై తద్విరహతాపంబునఁ బొక్కుచు నిద్రలేక యెట్టకేలకుఁ గనుమొగుడ్చునెడ నత్యంతదీర్ఘకరాళదంష్ట్రాభీకరయైన మృత్యుదేవతం గని భయంపడి వెఱఁగంది లేచి ముందట నూత్నక్రిమిభావంబుగా నుండుటం జూచి తనదుస్స్వప్నంబు మంత్రులకు తెలిగించి నిద్రలేక సత్కథావినోదంబులం బ్రొద్దుపుచ్చుచున్నంత నిక్కడ వేగుటయు. 197

గీ. అంధకారంబుచేతఁ జీకాకుపడిన, ప్రజల కల్లను సంతోషభరితముగను
భాస్కరునిదూత వచ్చె నేర్పడ ననంగ, నరుణుఁ డుదయించెఁ బ్రాగ్దిశాభ్యంతరమున. 199

వ. అనంతరంబ.

చ. తరుణవణిగ్జనంబులు పదంపడి దుఃఖశమోబిలంబులోఁ
బరువడిఁ బ్రుంగుఁడై బ్రమసి పొల్పడ శోకము మాన్ప దక్షుఁడై
కరుణ దలిర్ప వచ్చుసఖుఁడై పడి రాగము గప్ప దిక్కులం
గరముగ నిండిపర్వఁగ వికర్తనుఁ డుద్భవమయ్యెఁ దూర్పునన్. 200

ఉ. అంతట విష్ణువర్ధననృపాగ్రణి భృత్యులు వీతనిద్రులై
కొంతలగేహము ల్వెదలి గ్రక్కునఁ దత్పురిసర్వసంధుల
త్యంతనిశాంతపౌరనికరాశ్వకరీంద్రవిరోధనూష్మమై
వింత లెదిర్చినం బెదరి విస్మయమందుచు విహ్వలాత్ములై. 201

క. వడిఁ జనుదెంచి పురంబున, కడరంగా విష్ణువర్ధనాధిపు నెదుటం
గడగడ వణఁకుచు భయమునఁ, జిడిముడిపడి విన్నపంబు చేసిరి యార్తిన్. 202

గీ. అవనినాథ పెండ్లి కాయత్తపడువార, పోలె వైశ్యవరులు పురములోనఁ
గదలి మధ్యరాత్రి కాంతాసమేతులై, కన్యతోడ నగ్నిఁ గాలి రనిన. 203

చ. స్ఫుట[illegible]నోగ్రవార్త చెవి సోఁకినయంతన ఘోరభంగిగాఁ
బటపటఁ బాసి మస్తకము భంజితమై కడుఁ బెక్కువ్రయ్యలై
పటుగతి నుగ్గులై పడఁగఁ బల్కుచుఁ గన్యకశాపఘాతిచేఁ
గుటిలుఁడు విష్ణువర్ధనుఁడు గూలె ధరిత్రి విచిత్రరూపతన్. 204

వ. ఇట్లు శిరంబు పగిలి భూమిం గూలినఁ దత్క్షణంబ. 205

క. ఉర్వీపతి యప్పుడు గం, ధర్వనిరూపంబు దాల్చి తద్దయు వేడ్కన్
సర్వజనంబులుఁ జూడఁగ, గర్వంబున దివికిఁ జేగెఁ గౌతుక మొదవన్. 206

వ. అంతఁ బెనుగొండపురంబునం దవశిష్టవైశ్యశ్రేష్ఠులు బాలనగరంబులుఁ బుత్త్రాంగనలు బాలికలు నానాజనంబులు శోకాతురులై యనేకవిధంబుల విలపించుచున్నం జూచి భాస్కరాచార్యుండు దుఃఖోపశమనంబులగువాక్యంబులనిట్లనియె.

చ. జ్వలనముఖంబున న్నిలిచి వైశ్యులు చేసినసాహసక్రియం
జలరుహసంభవాదులకు శక్యముగానిపదంబు గల్గె మీ
కులము పవిత్రమై వెలసెఁ గుంభినియందును గీర్తి నిల్చె మ
ర్త్యులకును గర్మబంధములు త్రోవఁగ రా దెటువంటివారికిన్. 208

చ. మనముల శోకదైన్యములు మానుఁడు బంధుకళత్రమిత్రనం
దనులను భక్తితోఁ బ్రతిదినంబును రక్షణమాచరింపుఁ డిం
కను భవదీయమాతృజనకప్రియకార్యము లౌర్ధ్వదైహికా
దినిజనకులోచితక్రియలు ధీరతఁ జేయుఁడు చింత లేటికిన్. 209

వ. అనుచు బహువిధంబుల బాలనగరంబుల ననునయించిన వారలు దుఃఖంబులు మాని నిజగృహంబులకుఁ జనిరి. తదనంతరంబ వారలచేత భాస్కరాచార్యులు విధ్యుక్తప్రకారంబుల నుత్తరక్రియలు సేయించి శోకం బుడిపి కాశీగయాప్రయాగలకుఁ దోడ్కొని చని యచట స్నానంబులు సేయించి మఱియు భూమింగలయుత్తమతీర్థక్షేత్రంబులకుం గొని చని యచ్చటచ్చట వారలచేత స్నానదానాదికృత్యంబు లాచరింపంజేసి పెనుగొండపురంబునకుఁ దోడ్కొని వచ్చి కన్యాశక్తిని బ్రతిష్ఠ సేయించి యనంతరంబ తమపితృనామాంకితంబు లగు శివాలయంబులు నిర్మింప నాజ్ఞాపించి తటాకంబులు కల్పితంబులు చేయించి వనంబులఁ గల్పించి యఖండంబు లైనదీపంబులు పెట్టించి సప్తసంతానంబులు గావించి తత్పుణ్యవిశేషంబున శ్రీనగరేశ్వరజనార్దనవాసవకన్యకాకృపావిశేషంబులఁ దమయాశీర్వచనంబులను బుత్త్రపౌత్త్రాభివృద్ధి యగునట్లు దీవించి దనంతరంబ తత్ప్రకారంబున సుఖులై మీవారందఱు నూటయిబ్బండ్రు నగరస్వాములు తమతమపితృమాతృప్రీతికరంబు లగుపనులు నడపించుచు బహువిధంబు లగుద్రవ్యంబులు విప్రకవిగాయక దీనజనులకు నొసంగుచు సకలవ్రతంబు లాచరించుచు స[illegible]రహితంబగునొక్కగోత్రంబు దక్కఁ దక్కిననూటొక్కగోత్రంబులవారలు సుఖంబుండి రని సాలంకాయనముని యానతిచ్చిన విని యమ్మహాత్మునకు దండప్రణామంబు లాచరించి వైశ్యర్షులు నిజాశ్రమంబులకుం బోయి రని చెప్పి శిష్యసమేతుండై నైమిశారణ్యంబునకుం జనియె నీపుణ్యకథ వినినవైశ్యులకు నుత్తరోత్తరాభివృద్ధి యగు నిది వినుటకుఁ గ్రమవిధానంబు వివరించెద నెట్లనిన. పురాణప్రారంభకాలంబున శక్త్యనుసరణంబుగా బ్రాహ్మణభోజనంబు చేయించి పురాణజ్ఞునకు నొక్క

యుచితాసనం బిచ్చి కూర్చుండ నియోగించి వైశ్యజను లందఱును వచ్చి వందనం బాచరించి భక్తివిశ్వాసయుక్తులై శ్రద్ధచే వినుటకుఁ గూర్చుండవలయుఁ బురాణపుస్తకంబునకు మొదట రెండఖండంబులు కల్పించి ధూపదీపనైవేద్యంబుల నర్చించి పురాణం బుపక్రమింపవలయుఁ బురాణశ్రవణానంతరంబునఁ బునర్ధూపదీపనైవేద్యతాంబూలాదులఁ బూజించి పుస్తకంబు గట్టవలయు నిదిక్రమం బీక్రమంబునఁ జదువక వినక దుర్మదంబున విధిరహితంబుగా నాచరించినజనంబులు బురాణశ్రవణఫలంబు లభింపక పాపాత్ములగుదురు. ఇదియునుంగాక శాంతిచేయు స్థలంబులు వినుండు. పార్వతీపరమేశ్వరవివాహఘట్టంబునను వైశ్యులు పురప్రవేశంబుచేయు సమయంబునను వాసవాంగనాజననంబునను గోత్రసంకేతలిఖితకాలంబునను శాంతిచేయవలయును. దంపతీపూజలుచేయవలయుఁ గుండప్రవేశఘట్టంబునఁ జేయవలసినశాంతి వినుండు. వైశ్యులెందఱుఁ గలరో యందఱు గృహమర్యాదప్రకారంబున వాయనదానంబును దంపతిపూజయు గోదానంబులును బ్రాహ్మణభోజనంబులును విశేషించి చేయవలయుఁ బురాణశ్రవణానంతరంబున యథాశక్తిబ్రాహ్మణభోజనంబును బురాణజ్ఞునకు దివ్యవస్త్రమాల్యాదులచేఁ బూజించి యథాశక్తిసువర్ణపుష్పంబు లొసంగి ఫలమంత్రాక్షతలు గైకొని పురాణంబు శాంతిపూరింపవలయు నీక్రమంబున నడపవలయు నిదిపురాణశ్రవణక్రమంబు దీనిచే వైశ్యులకు సకలసంపత్సమృద్ధియుఁ బుత్త్రపౌత్త్రాభివృద్ధియును గంగాదిసమస్తనదీస్నానపుణ్యంబును గలిగి వాసవాంబికాకటాక్షంబున సుఖంబుందురనిన విని సంతసిల్లి బాలనగరంబులు తత్క్రమంబు నిలిపి రని చెప్పి. 210

ఉ. కేకయమాళవద్రవిళకేరళగూర్జరముఖ్యపట్టన
ప్రాకటకీర్తివర్ధనులు బంధుజనావనపాకశాసనా
నోకహము ల్మహామతు లనూనకృపాకరు లిందుశేఖర
శ్రీకరవిష్ణుపాదసరసీరుహభృంగము లూరుసంభవుల్. 211

మాలిని. కలశజలధికన్యాకాంతపాదాబ్జలిప్తో
న్మలయజఘనవంశోన్మగ్నఫాలస్థరేఖా
విలసితఘనచిహ్నవిష్కృతు ల్నిష్కళంకో
జ్జ్వలవరమతిమంతుల్ శాంతు లీవైశ్యు లుర్విన్. 212

హంసపదవృత్తము. నంద నాగ తామరేంద్రబృంద చారువర్ణనా
నందపూర్ణమానసాబ్జనవ్యభవ్యవిక్రమా
కుంద చంద్రికాప్రకాశకోమలాంగశోభితా
నందివాహనాధిరూఢనాగభూషణోజ్జ్వలా. 213

వనమయూరవిరాజితము.—

పంకజలోచనపద్మజశక్రశుభప్రదనూతనపద్మపదా
శంకరశర్వలసద్ఘనచంద్రశశాంకవృషధ్వజచారునటా
కింకరరత్నణకేళికలాకలకేళివిలాసనుగీర్తిధరా
న్యంకుధరామరవారదముఖ్యవినాయకవందితదివ్యపదా. 214

గద్యము. ఇది శ్రీ సరస్వతీవిలాసచరణసరసీరుహనిష్యందమకరందబిందుసందోహ మాధురీమధుకరాయమానమానససరసకవితావిలాసబొల్లనార్యతనూజవర్య శ్రీగురుభాస్కరాచార్యప్రణీతం జైనవైశ్యపురాణం బనుపేర విలసిల్లుకన్యకాచరిత్రంబునందు వైశ్యులు రాజుచేసిన కాపట్యంబు వినుటయు వచ్చినరాజదూతలకు నివాసంబులు గల్పించి వారాంగనాలోలు లౌనట్లుగాఁ జేయుటయు హోమకుండ ప్రవేశంబు చేయుటకు నిశ్చయించి గ్రామంబునఁ జాటఁ బంచుటయుఁ దద్వార్తవిని యార్నూటపన్నిద్దఱు పలాయితు లగుటయుఁ దక్కిననన్నూట యిబ్బందుౘ వీరకంకణతాంబూలంబు లందుటయు నిజగోత్రలిఖితంబులును భాస్కరాచార్య దానపత్రక్రమంబును బాలనగరంబులకు వైశ్యులు కులధర్మంబులు సూచించుటయు వాసవకన్యకాసమాధానంబును బురశృంగారంబును వీరవసంతంబు లాడుటయును గుండప్రవేశంబును విష్ణువర్ధనుమరణంబును బురాణశ్రవణక్రమసంవిధానంబును బాలనగరంబులు సుఖం బుండుటయు ననుకథలం గల యష్టమాశ్వాసము సర్వంబును సంపూర్ణము.

వైశ్యపురాణము సంపూర్ణము.

'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము. చెన్నపురి.—1920.

ఆంధ్ర గ్రంథములు.

ప్రతి 1-కి రూ. అ.

శ్రీమదాంధ్రభాగవతము - పద్యకావ్యము:—
అనేక వ్రాతప్రతుల సహాయమున చిరకాలమునుండి సంపూర్ణపరిశ్రమముతో బరిష్కరింపఁబడినది. మేలుకాగితములపై స్ఫుటముగ అచ్చొత్తించి మంచి కాలికోబైండు చేయఁబడియున్నది.

					రూ.	అ.
7 సంపుటముల ప్రతి		...	...	1-కి	14	0
3 సంపుటముల ప్రతి		...	...	,,	12	8
ఆది, సభాపర్వములుగల	సంపుటము	...	...		2	4
డిటో అత్యుత్తమప్రతి	,,	...	...		3	8
ఆరణ్యపర్వము	,,	...	...		2	0
డిటో అత్యుత్తమప్రతి	,,	...	...		3	8
విరాటోద్యోగపర్వములు	,,	...	...		2	0
డిటో అత్యుత్తమప్రతి	,,	...	...		3	8
భీష్మద్రోణ పర్వములు	,,	...	...		2	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	,,	...	...		2	0
శాంతిపర్వము	,,	...	...		2	0
అనుశాసనిక అశ్వమేధ అశ్రమవాస మౌసల మహాప్రస్థానిక స్వర్గారోహణ పర్వములుగల సంపుటము		...	...		2	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము		...	...		5	8
యుద్ధషట్కము	,,	...	...		3	8
శాంతిసప్తకము	,,	...	...		3	8
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాదిసూర్యనారాయణశాస్త్రిగారిది			...		0	8
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము		...	...		0	12
తెనుఁగుసమస్యలు, చక్కనికూర్పు		...	...		0	2
భాస్కరరామాయణము, చక్కనికూర్పు		...	...		3	8
డిటో అత్యుత్తమప్రతి		...	...		4	8
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము		...	...		0	8

	ప్రతి 1-కి రూ.	అ.
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు, లక్ష్మణకవికృతము	1	4
డిటో, కాలికోబైండు ,, ...	1	8
నిర్వచనోత్తరరామాయణము, సాధారణప్రతి	0	12
డిటో మేలుప్రతి	1	4
ఉత్తరరామాయణము, కంకంటి. పాపరాజప్రణీతము, సాధారణప్రతి	1	8
డిటో చక్కనికూర్పు, కాలికోబైండు	2	4
డిటో అత్యుత్తమప్రతి	3	8
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనిక్రొత్తకూర్పు... ...	3	0
డిటో అత్యుత్తమప్రతి	4	0
గోపీనాథరామాయణము, 2 సంపుటములు శ్రీమద్రామాయణమునకు సరియైన పద్యము, కవనముమిక్కిలిసొంపు, పీఠికఅతివిపులము ...	5	8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కగ ముద్రితము	0	12
మార్కండేయపురాణము, మారనకృతము	1	12
అచ్చతెనుగురామాయణము శుద్ధప్రతి	1	4
డిటో కాలికోబైండు	1	10
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధములబాగుగనున్నది. (అచ్చగుచున్నది).		
డిటో మేలుప్రతి, రెండువాల్యములు	6	8
డిటో అత్యుత్తమప్రతి, రెండువాల్యములు... ...	8	0
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితముల మీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కగ ముద్రించియున్నాము.	2	0
వసుచరిత్రవిమర్శనము. శ్రీ చినసీతారామస్వామిశాస్త్రికృతము. అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుగలవు	1	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు	8	8
డిటో అత్యుత్తమప్రతి ,, ...	4	8
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁద చక్కగ మరల ముద్రించియున్నారము ...	8	8
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు	0	10
డిటో కాలికోబైండు	0	14

	ప్రతి 1-కి రూ.	
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, పీఠికవిపులము	3	8
కళాపూర్ణోదయము, దళసరికాకితములు	2	4
డిటో అత్యుత్తమప్రతి	4	0
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు	2	4
డిటో ,, అత్యుత్తమప్రతి ,, ...	4	
శృంగారనైషధము శ్రీనాథకవిది, క్రొత్తకూర్పు	0	14
,, కాలికోబైండు	1	4
హరవిలాసము	0	12
డిటో కాలికోబైండు	1	2
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు	1	8
డిటో కాలికోబైండు	1	12
సారంగధరచరిత్రము, చేమకూర. వేంకటకవికృతము	0	8
కవికర్ణరసాయనము, మాంధాతచరిత్ర	1	8
డిటో మేలుప్రతి, కాలికోబైండు	1	14
వరసభూపాలీయము, అట్టబైండు	0	10
డిటో మేలుప్రతి, కాలికోబైండు	1	0
విజయవిలాసము, చేమకూర వేంకటకవి	0	8
డిటో కాలికోబైండు	0	12
రంగారాయచరిత్ర, దిట్టకవి, నారాయణకవిప్రణీతము... ...	0	8
డిటో కాలికోబైండు	0	12
రామాభ్యుదయము, అయ్యలరాజు. రామభద్రకవికృతము ...	1	4
డిటో కాలికోబైండు	1	10
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము	0	6
నీలాసుందరీపరిణయము, కూచిమంచి. తిమ్మకవికృతము	0	
డిటో కాలికోబైండు	0	
పారిజాతాపహరణము, సాధారణప్రతి	0	4
డిటో మేలుకాకితములు, చిన్నసైజు, క్రొత్తకూర్పు ...	0	8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	0	12
డిటో మేలుప్రతి, కాలికోబైండు	1	2
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము	0	8
డిటో కాలికోబైండు	0	14

END OF
TITLE